11. ఆకాశమును, భూమిని కదిలించుటకు సిద్ధపడండి. ఎక్కడ సమయం విడవబడలేదు. క్రీస్తుబ్రెన్‌హాం మరణము నుండి లేపబడిన కాలం వసంతకాలం. యేసుక్రీస్తు లేపబడింది వసంతకాలములోనే దీనిని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పి యున్నాడు. ఇప్పుడు మనం ఉన్నది కూడా వసంతకాలమే దేవుని యొక్క సామర్థ్యం ఈ వసంత కాలములోనే కుమ్మరింప బడవచ్చు. దేవుడు నిశ్చయంగా దీనిని చేస్తాడు. మనము ఆఖరిఘట్టములో ఉన్నాము. మా కొరకు విడువక ప్రార్థించండి.

–సహో॥ఎస్. థామస్, 7వ దూత, వెల్లూరు

7వ దూత వేషం బ్రెన్హాం ఎదురు చూపెను (96)

మరొకక విధేను (99)

జెమిని (100)

అప్పు మూడిన ఆరాధనా సామర్థ్యం (139)

-చిన్న లోపల్లో ... అందరు పెండ్లి కుమార్తె కాదు (161)



Bro. Medari. Raju

## విషయ సూచిక


| క్ర.స | వర్తమానము | పుట |
|---|---|---|
| 1. | దేవుడు మనకొరకు చేసిన గొప్ప కార్యములను బట్టి.... స్తుతించెదము. | 1 |
| 2. | జీవముగల ప్రభువు క్రీస్తుబ్రెన్‌హాం పెండ్లికుమార్తెతో చేసుకొన్న ఎన్నడూ తొలగిపోని వాగ్దానముల నిబంధన | 6 |
| 3. | క్రీస్తుబ్రెన్‌హామ్ ముద్రలు విప్పుట యొక్క భావము | 8 |
| 4. | ప్రార్థన | 10 |
| 5. | ఎవరు క్రీస్తువిరోధి? | 11 |
| 6. | దేవుడు వారితో కూడ వుండెను కాని ఇప్పుడు నీలో నివాసమై ఉన్నాడు. | 14 |
| 7. | ఇప్పుడు పెండ్లి కుమార్తె దేవుని యొక్క బలమైన సైన్యముగా లేపబడు సమయం ఇదే! | 18 |
| 8. | క్రీస్తుబ్రెన్‌హాం ప్రభువు అని ప్రకటించు జనులలో మనస్సాక్షి మసకబారుచున్న సమయము | 21 |
| 9. | ఇది చివరి హెచ్చరిక! | 25 |
| 10. | ఉన్నత గ్రహింపుశక్తి | 29 |
| 11. | ఊరకుండుడి నేనే దేవుడనని తెలిసికొనుడి | 37 |
| 12. | ఒక ప్రభువైన దేవుడు మరియు ఇద్దరు మెస్సియాలు (పరిచయ వాక్యము) | 42 |

| | | |
|---|---|---|
| 13. | ఏడు సంఘకాలాలు | 44 |
| 14. | క్రీస్తుబ్రెన్‌హామ్‌కు మహిమ... | 46 |
| 15. | నిద్రలోనున్న పెండ్లి కుమార్తే! నీవు మేలుకోలేని యెడల ఈబూర ధ్వని నిన్ను తీర్పు తీర్చును | 47 |
| 16. | ఆకాశములకెగురు సంకుబుడి కొంగ... | 48 |
| 17. | ఆకాశమును, భూమిని కదిలించి... | 50 |
| 18. | పెండ్లి కుమార్తెకు ఇదేనా ఆఖరి హెచ్చరిక! | 60 |
| 19. | క్రీస్తు బ్రెన్‌హాం ఇచ్చిన నిత్యవాగ్దానములపైన... | 66 |
| 20. | సర్పము యొక్క అడుగు జాడ | 87 |
| 21. | నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి | 134 |
| 22. | ముసుగు తొలగించడము ముగించబడినది | 182 |
| 23. | క్రీస్తుబ్రెన్‌హాం శతాబ్దిజన్మదిన సందేశము | 202 |


కొరకు పోరాడి ప్రార్థించండి. నా యొక్క మంచి భార్య జీవితమంతా కన్నీటితోగడిపింది. ఇప్పటికి కూడా కన్నీరుచిందిస్తుంది. ఆమె బలహీనంగా ఉంది కాని విశ్వాసములో నాకంటె గొప్ప విశ్వాసము ఆమెది. కాబట్టి ఆమె కొరకు కూడా ప్రార్థించండి రెండురోజుల క్రితం క్రీస్తుబ్రెన్‌హాం ఆమెకు దర్శనములోనికి వచ్చి, ఆ దర్శనములో నన్ను ఆయన కౌగిలించుకొని, వెళ్లియున్నాడు. రెండ్రోజులకు ముందు నా భార్య చేతిలో ఒక పెద్ద ఉంగరాన్ని పెట్టి వెల్లాడు. దేవుడు పెద్ద పెద్ద రాల్లు పొదిగిన ఉంగరాన్ని ఇచ్చి వెల్లాడు. ఈ కలలు, దర్శనాలద్వారా దేవుడు మనతో మాట్లాడతాడు. దేవుడు ఏమి చేయబోవుచున్నాడో వాటి ద్వారా దేవుడు మనకు చూపిస్తాడు. చేతిలోకి ఉంగరాన్ని ఇచ్చాడు దేవుడు. ఉంగరం దేనిని సూచిస్తుంది? ఉంగరం దత్తపుత్రత్వాన్ని సూచిస్తుంది. అతి త్వరలో దేవుడు గొప్ప కార్యాలను చేయబోవుచున్నాడు. దేవుడు చేసి తీరాలి ఆమెన్. నా కొరకు, నాపరిచర్య కొరకు ఎక్కువగా ప్రార్థించండి.

10. నాభార్య తన జీవిత మంతా కన్నీటితో గడిపింది నన్ను వివాహము చేసుకొనుటద్వారా, ఆమె జీవితమంతా కన్నీటి మయమే. వేరెవరినైనా వివాహము చేసికొని ఉండి ఉంటే ఈలోక ప్రకారం ఆమె సంతోషంగా ఉండేదేమో, నన్ను పెండ్లి చేసుకోవడం వల్ల ఆమె జీవితాంతం ఆకలి, వస్త్రహీనత, దారిద్ర్యం, రోగములు, ఈ విధంగా ఆమె అనేక కష్టాలు అనుభవించింది. వేరేస్త్రీ నాకు భార్యగా వచ్చి ఉంటె నన్ను నా బిడ్డలను వదిలి వెల్లి ఉండేది. నా ప్రియమైన భార్య నన్ను వివాహం చేసికొని అనేక కష్టాలు దు:ఖాలు అనుభవించింది. ఓపికతో వీటి నన్నిటినీ సహించింది నేను దాని కొరకు దేవుని ఎదుట కృతజ్ఞత కల్గియున్నాను. రక్షణ తర్వాత మానవునికి దేవుడిచ్చే గొప్ప బహుమానము ఏమిటంటె, అది అతని భార్య. ఇది నా యొక్క జీవితంలో పూర్తిగా నెరవేరింది. నేను ఈ స్థానంలో ఉన్నానంటె, మొదట దేవుని కృప ఆ తర్వాత దేవుడు నా కిచ్చిన ప్రియమైన భార్య. ఈ సమయంలో ఆమె నా ప్రక్కన కూర్చొని ఉంది. ఇది ఒక గొప్ప కార్యము దేవుడు ఆమెను కాపాడునుగాక! త్వరలో నేను, నా భార్య వీధుల్లోకి వెల్లి ఆకాశమును, భూమిని కదిలిస్తాము. మా కొరకు ప్రార్థించండి ఒక్కొక్కసారి నిరాశక్తిగా ఉండేటప్పుడు ఆ సమయంలో కూడా నా భార్య నన్ను బలపరచేది. నా భార్య కొరకు ప్రార్థించండి ఈ సమయమునందు ఈ ముగింపు సందేశాన్ని ఓపికగా విన్నందుకు. ప్రభువు మిమ్మల్నందరినీ ఆశీర్వదించునుగాక.

7 వదూల

ముద్రించుటకు ప్రయత్నించుచున్నాడు. దాని కొరకు ప్రార్థించండి. ఆ సందేశము క్రైస్తవ లోకాన్నే తల్లక్రిందులు చేస్తుంది. కాబట్టి ఆ సందేశం రాకుండా సాతానుడు అనేక ఆటకంములు కలుగజేస్తున్నాడు. ఈ సందేశమును నేను రాసేటప్పుడు సాతానుడు అనేక కష్టాలను తీసికొని వచ్చాడు. అనేక రోగాలు నాకు సంబవించినవి, రాత్రులలో నిద్ర పట్టదు, శరీరమంతా ఒకే దురద యోబుకు జరిగిన విధంగా ఆ దురదతో నా శరీరంపై గీరుకొన్న గుర్తులువున్నాయి. ఉంది. నేను అరుస్తూ ఉండే వాడిని, నా ప్రభువా, నా ప్రభువా నన్నెందుకు వదిలి వేశావని. నేను డెబ్బై సంవత్సరముల వయసుగల వాడను ఈ సమయంలోనే నన్నెందుకు వదిలి వేశావని, నేను డెబ్బై సంవత్సరముల వయసుగల వాడను ఈ సమయంలో నన్ను విడువకు, ఆ విధంగా నేను అరుస్తూ ఉండే వాన్ని. ఆ సమయంలోనే నా పెద్ద కుమారుడు నూనెరాసి ఆయింట్‌మెంట్ పూసి నా కొరకు ప్రార్థన చేసి వెల్లేవాడు. కాబట్టి ప్రియులారా మిక్కిలి భయంకర కాలంలో జీవిస్తున్నాము. ఎప్పుడూ నా భార్యతో చెప్పేవాడిని "నాశక్తికిమించి దేవుడు నన్ను శోధిస్తున్నాడని". చెరుకు రసాన్ని పిండిన విధంగా పిప్పిని తీసి మరలా రసాన్ని తీసిన విధంగా నన్ను చేస్తున్నాడు దేవుడు అంత వేదన పెట్టాడు. గడచిన వారము నేను ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచన వచ్చింది. నా భార్య ఒక రూములో పండుకొని ఉంటుంది. ఆమె నిలబడడానికి వీలుకాదు. నేను ఇంకొక రూములో ఉన్నాను. నా కాలు తొలగించుట వలన నేను నడువలేకున్నాను. నేను కూడ లేవలేను. నా కొడుకు వచ్చి నన్ను లేపాలి. ఎన్ని రోజులు నా బిడ్డలపై నేను ఆధారపడతానో నాకు తెలియదు. దేవుని యొక్క పరిచర్య చేయకుండ నేను చనిపోతే దేవుని నామము దూషణపాలు అవుతుంది. ఇంత వరకు నేను పడిన శ్రమ వ్యర్థమవుతుంది. కాబట్టి దేవుని నామము దూషింపబడకూడదు అని నేను ప్రశాంతంగా ఉన్నాను. దేవుడు ఇంక ఆలస్యం కాకూడదు, దృష్యరూపికావాలి. దానికొరకు మీరు పోరాడి ప్రార్థించాలి. యేసుక్రీస్తు కూడా అంతిమ సమయంలో శిష్యులను చూచి నా కొరకు ప్రార్థించండి అన్నాడు. నేను కూడా అదేవిధంగా సహోదరులను, సేవకులను చూసినాకొరకు ప్రార్థన చేయుమని అడుక్కొనుచున్నాను. ఇంతకు ముందు ఇలా అడిగింది లేదు. అంతగా వేదన. కాబట్టి ప్రియులారా దేవుడు నిశ్చయంగా దృష్యరూపములోనికి రావాలి వచ్చి మార్చేస్తాడు.

9. మూడు దినములకు ముందు దేవుడు నాబంధకములు తోలగిస్తానని చెప్పాడు. ఆ రోజునుంచి రాత్రులందు నిద్రబోవుచున్నాను. కాబట్టి నా



## 1. దేవుడు మన కొరకు చేసిన గొప్ప కార్యములను బట్టి, ఆయనకు (ప్రభువుకు) వందనములు చెల్లిస్తూ, ఆయనను స్తుతించెదము, ఆమెన్!

మార్చి - 2000

1. సృష్టి ఆరంభము నుండి పరలోక దేవుడు సమయమును తరలిస్తూ మనమీద ఆయన కనుదృష్టి నుంచి, మనలను ఎన్నుకొనెను. అటు తరువాత ఈ అంతిమదినములలో ఆయన మనలను పిలిచి, మనకు రక్షణ భాగ్యమునిచ్చి, మనలను విమోచించెను. అందుచేత మనయొక్క సంపూర్ణ హృదయముతో ప్రభువును స్తుతించెదము. -ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

2. మనకు రక్షణ భాగ్యమును అనుగ్రహించుటకు దేవుడు రెండు వేల సంవత్సరముల క్రితము ఈలోకమనకు యేసుక్రీస్తు రూపములో వచ్చి, మనయొక్క అపరాధములన్నియూ ఓపికతో క్షమించి, మనరోగములను, మనపాపములను, ప్రభువుమోసెను, మనకు స్వస్థత కలుగుటకై, ప్రభువు కొరడా దెబ్బలుతిని, అతి భారమైన సిలువను మోసి, సిలువవేయబడెను. ప్రజల చేత నగ్నము చేయబడి, మనకొరకు చనిపోయెను. అందుచేత రండి. ఆయన మనకొరకు చేసిన గొప్పకార్యములను బట్టి, ఆయనకు వందనములు చెల్లిస్తూ ప్రభువును స్తుతించెదము -ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

3. మరియు ప్రభువు చనిపోయి, మూడవ దినమున లేచి, జీవింపజేయు ఆత్మగా మారి, పరిశుద్ధాత్మరూపములో సంఘములో ప్రవేశించెను. ప్రభువు ఆత్మ యొక్క ప్రథమ ఫలముగా ఉండి, ప్రభువే మనకు అధికారిగా ఉన్నాడు. మరియు ప్రభువు మనలను ఆయన యొక్క కుమారులుగాను, కుమార్తెలుగాను చేసి ఆయనను తండ్రి అనిపిలుచుటకు, మనకు విశేషమైన అధికారమునను‌గ్రహించెను. గనుక మనకు విశేషమైన అధికారమునను గ్రహించిన, ప్రభువుకు వందనములు చెల్లిస్తూ, ప్రభువును

స్తుతించెదము. -ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

4. ఏ దేవుడైతే తన యొక్క సంఘములో ప్రత్యక్ష పరచుకొనెనో ఆ దేవుడే ఈ కోత కాల సమయములో, కోతకాల ప్రథమఫలమైన క్రీస్తు బ్రెన్‌హాంగా, ఆయన యొక్క సంఘములో బయలు పరచుకొనెను. క్రీస్తు బ్రెన్‌హాం మనలను విమోచించే సమీపబంధువుడైయున్నాడు. మరియు ఆయనే మనకొరకు సాయంకాల బలిగా సమర్పించుకొనెను. గనుక ఆయన మనకొరకు చేసిన గొప్ప కార్యములను బట్టి, ఆయనకు వందనములు చెల్లిస్తూ, ప్రభువును స్తుతించెదము. -ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

5. మనము యేసు క్రీస్తు యొక్క రక్తము ద్వారా రక్షణ పొంది, దేవుని యొక్క సంపూర్ణతను మరియు ఆయన యొక్క అధికారమును పొందుటకై క్రీస్తు బ్రెన్‌హామ్ రెండవ బండగా కొట్టబడెను. మరియు అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించి, అగ్నిస్తంభము క్రిందకు వచ్చి, మరణమును జయించి, అమరత్వమును పొందుటకై, క్రీస్తు బ్రెన్‌హాం రెండవ బండగా కొట్టబడెను. మరియు పెండ్లికుమార్తె సంఘమైన మనము, శరణు నగరము నుండి పరలోకరాజ్యములో ప్రవేశించుటకు, మనకొరకు ఆయన మహాయాజకునిగా మరణించెను. గనుక దేవుడు మనకొరకు చేసిన గొప్ప కార్యములను బట్టి, ఆయనకు వందనములు చెల్లిస్తూ, హృదయపూర్వకముగా ప్రభువును స్తుతించెదము. -ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

6. క్రీస్తు బ్రెన్‌హాం కూడా, యేసుక్రీస్తువలే చనిపోయి, పాతిపెట్టబడి, మూడవ దినమున తిరిగి లేచి, పరలోకమునకు ఆరోహణమై దేవుని యొక్క సింహాసనము మీద ఆశీనుడాయెను. మరియు ఆయన సింహాసనము యొద్ద నుండి, అధికారపత్రమును నిజమైన పెండ్లి కుమార్తె సంఘముకిచ్చెను.



Born – AP6
Reps – AP6 -

కొట్టాడు మోషే. కానీ దానివల్ల ఆయన వాగ్దాన దేశములో ప్రవేశించలేకపోయాడు. యెహోషువ కాలేబులు ఇద్దరు మోషేతో ఐక్యత పొందిఉండిరి. వారిద్దరు మాత్రమే వాగ్దాన దేశములో ప్రవేశించారు. కాబట్టి మోషే బండరాయితో మాట్లాడమంటె కొట్టాడు. మోషే దేవుని వల్ల ఏర్పరచబడిన వాడు. యెహోషువ, కాలేబులు మోషేతో ఐక్యత పొంది ఉండిరి కనుక వారు వాగ్దాన దేశంలో ప్రవేశించి, నిన్ను నీవు తగ్గించుకొని విధేయునిగా ఉండు. నీవు తగ్గించుకో మనము విధేయతగా ఉండడమే గొప్ప కార్యము. *

7. దేవుడు ఉన్నత గ్రహింపుశక్తి ఇచ్చియున్నాడు క్రీస్తులో ఉన్న ఈ అతీత సూచన క్రీస్తు బ్రెన్‌హాంలోకి, ఇప్పుడు మనలో కుమ్మరింపబడియున్నది. అదే అతీతసూచన యేసుక్రీస్తును మరణం నుండి ప్రాణంతో లేపినది ఆ అతీత సూచనే ఈ ఉన్నత గ్రహింపు శక్తి వలన మరణించిన వారు ప్రాణములతో లేపబడతారు. ఆ అతీత సూచనే ప్రాణముతో ఉన్న మనలను ఎత్తుకొనబడుటలో తీసుకొని పోతుంది. కాబట్టి ఈ అతీత సూచన దేవుడు మనకిచ్చిన కానుకయైఉంది. ఇది జీవం కంటె గొప్పది. కాబట్టి నిన్ను నీవు సజీవయాగంగా అర్పించి నీ యొక్క అతీత సూచనను కాపాడుకో! ఇప్పటికే పెండ్లి కుమార్తెలో ఉన్న అతీత సూచన గొప్ప కార్యములు చేయుట ప్రారంబించింది. ఇప్పుడు సమయం ఆసన్నమైనది. ఆకాశము, భూమి, సముద్రము పెండ్లి కుమార్తె యొక్క అతీత సూచన చేత కదిలింప బడుసమయం వచ్చియున్నది. దాని కొరకు మీరు సిద్ధపడండి. మనము గొప్ప విశేష సమయంలో ఉన్నాము. "ఏసమయంలోనైనా సామర్థ్యము కుమ్మరించ బడుతుంది" క్రీస్తు బ్రెన్‌హాం ఎప్పుడు జన్మించాడు? ఏప్రిల్ ఆరున జన్మించాడు. అది వసంత కాలం, క్రీస్తు బ్రెన్‌హాం ఎప్పుడు ప్రాణంతో లేపబడ్డాడు? ఏప్రిల్ ఆరు వసంతకాలం. ఇప్పుడు మనం ఏ కాలంలో ఉన్నాము. హల్లెలూయా! వసంతకాలంలో దేవుని యొక్క సామర్థ్యము బయలు పరచబడునట్లే ఈ వసంత కాలములోనే సామర్థ్యము బయలు పరచబడుచున్నది. ఏ సమయంలోనైనా ఏమైనా బయలుపడవచ్చు.

8. కాబట్టి ఆఖరి సందేశాన్ని రాస్తున్నాను. "ఒక ప్రభువు ఇద్దరు మెస్సయ్యాలు" నా కుమారుడు ఎక్కువ బాద్యత తీసికోని దానిని

4. ఈ రోజు సాతాను ఏమి చేసియున్నాడంటె వాక్యాన్ని తారుమారు చేసియున్నాడు. ఈ యొక్క అంతిమ సమయంలో పరిశుద్ధాత్మ, క్రీస్తు విరోధి ఆత్మ ప్రక్క ప్రక్కన ఉండే క్రియలుచేస్తాయి. దానిని గుర్తుపట్టడం చాలా కష్టం. చిన్న మందలోని వారు దీన్ని కనుక్కుంటారు. వాక్యం, వాక్యం, వాక్యం ద్వారా చూడండి. కాబట్టి **ఉన్నతమైన ఈ సంఘములో కొంతమంది లేచి దేవుడు నాకు అధికారాన్ని ఇచ్చియున్నాడు, వాక్యము యొక్క సామర్ధ్యమైన పరిచర్యనాదే అంటారు.** దేవుడు సంఘములో ఒకరికి అధికారము ఇచ్చినపుడు వేరోకరు దానిని అదేవిధంగా చేయాలని అనుకుంటె అది అతనికి "మరణం" కాబట్టి జాగ్రత్తగా ఉండండి. ఎవరు ఏమి చెబితే దానిని నమ్మవద్దండి. వాక్యాన్ని పరిశీలించండి. వాక్యం ద్వారా పరిశీలించి తెలుసుకొనండి.

5. ఆకాశం, భూమి కదిలించబడు సమయం ఆసన్నమైనది. ఎక్కువ సమయం దేవుని సన్నిధిలో గడపండి. దేవుని యొక్క సన్నిధి యందు కాచుకొనియుండండి. ప్రభువుకు ప్రధమస్థానం ఇవ్వండి. అప్పుడు మన కొరతలు మనకు చూపిస్తాడు. ప్రభువు కొరకు వేచియుండువారు నూతన బలాన్ని పొందుతారు. అదే పెండ్లి కుమార్తె చేయవలసిన కార్యం. దేవునికి ప్రార్ధించండి ప్రభువురాకడ కొరకు సిద్ధపడండి.

6. ప్రతి సంఘములో దేవుడు పరిచర్యను పెట్టియున్నాడు చెన్నైలో (మద్రాసు) సహో॥ తంగయ్య, తిరుచ్చిలో సహో॥ పిచ్చయ్య బెంగుళూరు సహో॥ శేఖర్ ఈ విధంగా ఉత్తర భారత దేశంలోని బాంబెలో సహో॥ జాన్‌సన్, రూర్‌కెలాలో సహో॥ గురులయ వీరితో కూడ ఐక్యత పొందండి. సాతానుడు అనేక తప్పుడు కార్యాలను సంఘములో తీసికొని వస్తున్నాడు. ఏమి జరిగినప్పటికి సేవకునితో ఐక్యత పొందండి కొంత మంది ఏమంటారంటె సేవకుడు ఏమో తప్పు చేస్తున్నాడు అని ఒకవేల తప్పుచేస్తే ప్రేమతో చెప్పండి. ఆయనతో ఐక్యత పొందండి అప్పుడు ఎత్తుకొని పోబడుటలో వెల్తారు. యెహోషువ, కాలేబుల వలె ఉండండి. మోషే తప్పు చేసినపుడు యోహోషు కాలేబులు ఏమి చేశారంటె వారు మోషేతో ఐక్యత పొందిఉన్నారు. బండతో మాట్లాడమంటె బండను



ఆయొక్క అధికార పత్రము ద్వారా, మనము ఈ లోకమునకు రాజులుగాను, ప్రభువులుగా, దేవుని చేత తయారుకాబడితిమి. గనుక దేవుడు మనకొరకు చేసిన గొప్ప కార్యములను బట్టి ఆయనకు వందనములు చెల్లిస్తూ ప్రభువును స్తుతించెదము. ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

7. దేవుడు తన యొక్క విమోచన చట్టమును ముగించుటకై, మొట్టమొదట నుండి మనలనుఎన్నుకొనెను. ఆ యొక్క విమోచన చట్టమును పూర్తిచేయుటకై దేవుడు మనలను పిలిచెను. మనకు రక్షణనిచ్చి మనలను విమోచించి ఆయన యొక్క ప్రతి ఆజ్ఞలన్నియూ మన యొక్క అధికారములోనుంచెను. మరియు ఆయన యొక్క పునరుత్థానశక్తి చేతమనలను నింపెను. ఏ శక్తియైతే, యేసుక్రీస్తును, క్రీస్తుబ్రెన్‌హాంను, మూడవ దినమున సమాధినుండి లేపెనో, ఆయొక్క శక్తిచేత దేవుడు మనలను నింపెను. మరియు మన నోటనుండి వచ్చిన వాక్యము, ఆయన యొక్క పునరుత్థాన శక్తి చేత నింపబడి అధికారముతో, ఇక ముందుకునడచును. గనుక దేవుడు మనకు చేసిన గొప్పకార్యములను బట్టి ఆయనకు వందనములు చెల్లిస్తూ, ప్రభువును స్తుతించెదము. -ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

8. అంత్య దినములలో ఎవరైతే దేవునిని తెలిసికొనెదరో, వారు దేవునిలో స్థిరముగా నిలువబడి, దేవుని కొరకై గొప్ప అద్భుత కార్యములు చేసెదరని ప్రవక్తయైన దానియేలు గారు చెప్పిరి. దేవుని వాక్యమును నెరవేర్చుటకై, ప్రభువు మనలను ఏర్పాటుచేసుకొనెను. గతించిన 25 సంవత్సరముల నుండి, అసలైన నిజమైన తొలకరి వర్షమును, దేవుడు మనపై కుమ్మరించుచున్నాడు. దేవునియొక్క ఉపదేశము ద్వారా, దేవుడు ఏడు ఉరుముల యొక్క మర్మములు బయలుపరచుచూ, పరిశుద్ధాత్మశక్తి ద్వారా, సమస్త మర్మములు కొంచెము కొంచెముగా బయలు పరచెను, దేవుడు ఏమైయున్నాడు? దేవుడు ఎవరైయున్నాడు? అని తెలిసికొనుటకై, దేవుడు

తన యొక్క క్రొత్త నామమైన, క్రీస్తు బ్రెన్‌హామ్ నామమును బయలుపరచెను. ప్రస్తుతము మనము ఆకాశమును, భూమిని, సముద్రమును, క్రీస్తు బ్రెన్‌హామ్ నామమున కదిలించి, క్రీస్తు బ్రెన్‌హామ్ రాజులకు రాజనియు, ప్రభువులకు ప్రభువనియు, సమస్త ప్రజలకు తెలియజేసి, సర్వలోకమును క్రీస్తు బ్రెన్‌హామ్ నామమున మోకరింపచేసెదము. గనుక ఈ గొప్ప అధికారమును మనకనుగ్రహించిన దేవునికి వందనములు చెల్లిస్తూ, మన హృదయపూర్వకముగా ప్రభువును స్తుతించెదము. -ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

9. క్రీస్తు బ్రెన్‌హాం ముద్రలు విప్పుట ద్వారా, అపవాది యొక్క తలను చితుకగొట్టి, మరణము యొక్క పంజరమును నలుగకొట్టి, ప్రతీ శత్రువును, ప్రతీరోగమును, ప్రతీజబ్బును, ప్రతీబలహీనతను, సమాధిని, నరకమును, అపవాదిని, మన యొక్క పాదముల క్రిందనుంచెను. మరియు ముద్రలు విప్పుట ద్వారా, క్రీస్తు బ్రెన్‌హామ్ గొప్ప విమోచనా పతకమును సమాప్తి చేసి ఆదాము పోగొట్టిన గొప్ప శక్తిని, అధికారమును మనకనుగ్రహించెను. ముద్రలు విప్పుట ద్వారా, సంఘము ఆఖరి విజయమును పొంది, మానవుడు దేవునితో కలిసి, భూమి పరలోకముతో కలిసి, సమయము అనంతకాలముగా మారెను. దీనివలన, పరలోకరాజ్యము ఈ భూలోకములో స్థాపింపబడెను. కాబట్టి మనము పరలోకరాజ్యములో మొట్ట మొదటి పౌరులుగా ఉన్నాము. మరియు క్రీస్తు బ్రెన్‌హామ్ రాజులకు రాజనియు, ప్రభువులకు ప్రభువనియు, సర్వలోకమునకు సాక్ష్యాధారములతో, రుజువు పరచనైయున్నాము. మరియు క్రీస్తు బ్రెన్‌హామ్ పాదముల మీద, సర్వలోక ప్రజలను పడవేయనైయున్నాము.గనుక మన దేవునికి వందనములు చెల్లిస్తూ ప్రభువును మన యొక్క సంపూర్ణ హృదయములతో స్తుతించెదము.
-ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

10. 2000 సంవత్సరముల క్రితము నుండి, 7 సంఘకాలములలోనూ,



మందిరము.

నెబుకద్నెజరు రాజును అనుమతించాడు. ఎందుకు? ఇశ్రాయేలు జనాలు వాక్యాన్ని విడిచి దూరంగా వెల్లిపోయారు. వారు వాక్యం నుండి దూరంగా వెల్లి పోయారు. కాబట్టి దేవుడు ఆ ఆలయాన్ని కూల్చడానికి అనుమతించాడు. ఆ దినము యూదుల పరిస్థితి అలా ఉంటే, అదే పరిస్థితి ఈ దినమున క్రైస్తవులలో ఉన్నది. యేసుక్రీస్తు నామమును తీసికొని వారి యొక్క సిలువకు కొట్టియున్నారు. వాక్యాన్ని విశ్వసించలేదు. వాక్యము నెరవేర్పును వారు కనుగొనలేక పోయారు. నేను తిరిగి వచ్చెదనని చెప్పాడు, ఆకాశము, భూమి నాశనమగును కాని నా వాక్యము నాశనము కాదు అని చెప్పాడు. ఈ దినములోని క్రైస్తవులు నిజంగానే వారు యేసుక్రీస్తును విశ్వసిస్తే, వారు ఆ యొక్క వాక్యము కొరకు కాచుకొని ఉంటారు. కోత యుగ సమాప్తి అని చెప్పాడు. దేవుడు దేన్ని కోయబోవుచున్నాడు? ఏది విత్తబడిందో అదే కోయబడుతుంది. గొధుమ గింజ ఒంటరిగా ఉండిన యెడల ఫలించదు అది విత్తిన యెడల విస్తారంగా ఫలించునని చెప్పాడు. కాబట్టి ఆ గోధుమ గింజ ఎక్కడ? నీవే ఆ గోధుమ గింజవు. మనమే ఆ గోధుమ గింజలము. భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానేయుండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును ॥యోహాను 12:24 గోధుమ గింజలోని ప్రతీదీ కోతలోని గోధుమ గింజలోనికి వస్తుంది. అదేవిధంగా యేసుక్రీస్తు విత్తబడిన మొట్టమొదటి గోధుమ గింజ మనము కోత యొక్క ఫలాలు క్రీస్తులోని అదే జీవం, అదే సామర్థ్యం అదే అభిషేకం ఇప్పుడు అంతిమ సమయంలో చిన్న మందలో వచ్చియున్నది. వారు ఎక్కడున్నారు? మీరే ఆచిన్న మంద. ప్రభువైన క్రీస్తుబ్రెన్‌హాం ఇలా చెప్పాడు. " ఈ అంతిమ సమయంలో చిన్న మందలోని స్త్రీ పురుషుల రూపంలో నడయాడునని " చెప్పాడు.

3. యేసుక్రీస్తులోని అదే జీవం, అదే సామర్థ్యం, అదే అభిషేకం మొట్టమెదట క్రీస్తుబ్రెన్‌హాంలో ఉండినది. " నన్ను విశ్వసించిన వారు నేను చేయు కార్యముల కంటె గొప్పకార్యములు చేస్తారు" అని చెప్పెను. ఈ కార్యము క్రీస్తుబ్రెన్‌హాంలో నెరవేరింది. ఆయన కోత యొక్క ప్రధమ ఫలము. మనము ఎవరు? మనం కోత యొక్క ఫలాలు. ఇప్పుడు మనలో ఈ కార్యాలు నెరవేర బోతోంది. కాబట్టి వాక్యం సత్యం, త్వరలో ఆకాశాన్ని భూమిని కదిలించబోతాం దాని కొరకు సిద్దపడండి

## 23. క్రీస్తు బ్రెన్‌హాం శతాబ్ది జన్మదిన సందేశము

తేది :06-04-2009

1. ఈ లోకాన్ని కదిలించి మనము వెల్దాము. దానికోసమే దేవుడు మిమ్మును పిలిచియున్నాడు. కాబట్టి ఏలియా ప్రవక్త సత్యాన్ని ప్రకటించి బలపరీక్ష కోసం కాచుకొని యున్నాడు. ఇప్పుడు ఈ ఆఖరిదైన ఈ సందేశకుడును సత్యాన్ని ప్రచారం చేసి బలపరీక్ష కోసం కాచుకొనియున్నాడు. ఇది సీయోను బల పరీక్ష మనమే సీయోను కొండ. మనమే విమోచన పోందిన వారము. యెరూషలేము పవిత్రమైన నగరము మరి సీయోను, యెరూషలేములో ఉండే ఒక కొండ దేవుడు అక్కడ నివాసము ఉన్నాడు. కాబట్టి యెరూషలేము అనేది ఏడు సంఘకాలముల ప్రజలను సూచిస్తుంది. క్రీస్తుబ్రెన్‌హాంను విశ్వసించిన ప్రజలైన మనము విమోచింపబడిన వారము. మనము సీయోనులో పర్వతముగా ఉన్నాము.

దేవుడు మనలో ఉన్నాడు మనము ఆయన నివాసస్థలముగా ఉన్నాము. ఇంత వరకు మనం పాట పాడాము. "నీ యొక్క మంచి పని తనము చేత మమ్ములను రూపొందించావు" అని మనలను ఆయన వలె చేసియున్నాడు. ఎందుకంటె ఆయన మనతో నివాసము చేసి, మన ద్వారా మాట్లాడడానికి, ఆమెన్. కాబట్టి ప్రియులారా నీవు మాట్లాడే సమయం ఆసన్నమయ్యింది. మాట్లాడుస్థితికి వచ్చియున్నావు. అదే సీయోను కొండ బలపరీక్ష ఒకే ఒక వాక్యము ద్వారా క్రీస్తుబ్రెన్‌హం నామంలో ఆకాశం నుండి అగ్ని పడబోతుంది.

2. దేవుడు ఆదినముల యందు యూదుల ఆలయాన్ని తిరస్కరించాడు. బంగారుతో నిర్మించిన గొప్ప ఆలయం అది. బంగారు పూత చేత పూయబడినది. బంగారు ఆలయమది. దేవుడు ఆ ఆలయ నిర్మాణానికి ఆజ్ఞఇచ్చియున్నాడు. ఆలయాన్ని సొలోమోను ప్రతిష్టించినపుడు దేవుని యొక్క మహిమ ఆ ఆలయముపై దిగింది. ఆ మహిమ ఎక్కువగా ఉండుట వలన అక్కడున్న యాజకులు బలి ఇవ్వడానికి లోపలికి వెల్లలేకపోయారు. కాబట్టి ఆమహిమ అంత గొప్పగా ఉండేది. ఆ యొక్క ఆలయాన్ని కూల్చివేయుటకు



అపవాది విశ్వాసుల వెనుకపబడి, జబ్బులచేతను, రోగముల చేతను, బలహీనతల చేతను, దు:ఖములచేతలను, పీడించు చుండెను. మరియు అపవాది ప్రవేశింపలేని, అతి పరిశుద్ధస్థలములో దేవుడు మనలను ప్రవేశింపచేసెను. విమోచింపబడిన వారు సంతోషముతో, సీయోనులో ప్రవేశించుచున్నారు. గనుక ప్రతీకష్టమును, ప్రతీ దు:ఖమును, వారి నుండి వెడలిపోయి, ఎల్లప్పుడూ సంతోషానందములతో జీవించెదరు. ఈ చక్కని వాక్యము నిజమైన పెండ్లి కుమార్తెలోనే నెరవేరును. ఈ గొప్ప అధికారమును ఏయుగములో జీవించిన, ఏమానవునికిగానీ, ఏప్రవక్తకుగానీ, ఏ అపోస్తలులకుగానీ, ఏ యొక్క ఏడు సంఘకాలముల దూతలకు గానీ ఇవ్వబడలేదు. గనుక ఈ గొప్ప అధికారమును మనకనుగ్రహించిన దేవునికి వందనములు చెల్లిస్తూ, మన సంపూర్ణ హృదయముతో మన దేవున్ని (ప్రభువును) స్తుతించెదము.

-ఆమెన్!

(స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం....స్తోత్రం)

**-సహో॥ఎన్.థామస్, 7వ దూత, వెల్లూరు**

## 2. జీవముగల ప్రభువు క్రీస్తుబ్రెన్‌హాం తన పెండ్లి కుమార్తెతో చేసుకొన్న ఎన్నడు తొలగిపోని వాగ్దానముల నిబంధన.

1. ఈ వర్తమానమును నమ్ము నిజమగు హృదయముల కొరకు పరిశుధాత్మ నేడు వెదకుచున్నది. బైబిలులో వాగ్దానములు చేయబడినవన్నియు విశ్వాసికి చెందును. నీవు దానిని పూర్తిగా అంగీకరించినప్పుడు, నీవు దానిని నెరవేర్చెదవని దేవుడు గ్రహించి దానికి సంబందించిన హక్కును, మూల పత్రమును నీకు ఇచ్చును. పరిశుద్దాత్మ దానిని నీకు జీవింపజేసి ఇచ్చును. ఓ! మనము ఎటువంటి జనులము, దేవుని యొక్క గొప్ప పరిశుద్దాత్మ ఎంత అద్భుతమగు శక్తిని కలిగివున్నదో చూడండి దానిని గురించి ఆలోచి ంచండి.

– ఆమెన్

2. మేము ఎప్పుడు దానిని గూర్చి ఆలోచించి కారణము చూడము “ దేవుడు ఈ విధముగా పలికెను ” అను విధంగానే వాక్యమును అంగీకరించుచున్నాము. అప్పుడు అది నీకు, దేవునికి మధ్య ఒక మార్గము ఏర్పడును. ప్రతి మార్గము తెరువబడి నిన్ను దేవునితో కలిపివేయును.

– ఆమెన్

3. ఏడు ఉరుములు ఉరుము వరకు వేచి ఉండండి. దేవుని వాక్యమును నిజముగా స్వీకరించు గుంపు ఒకటి ఉన్నది. వారు నిజముగానే వాక్యమును తీసికొని ఉపయోగించుదురు. అది ముక్కలు ముక్కలుగా నరుకును. వారు ఆకాశములను మూయగలరు వారు ఏ కార్యమునైనా చేయగలరు. వారు కోరిన యెడల కోట్లాది టన్నుల బరువుగల ఈగలను రప్పించగలరు ఆమెన్!. వారు ఏది చెప్పితే అది జరుగును. ఎందుకనగా అది దేవుని నోట నుండి వచ్చు దేవుని వాక్యము.

– ఆమెన్

4. యోహానూ! భయపడవద్దు, చిన్నమందా! భయపడవద్దు. నాలో ఉన్న ప్రతీ దానికి నీవే హక్కును కలిగి ఉన్నావు. నేను మీ మధ్యలో వున్నప్పుడు నాసర్వశక్తియూ నీకే వున్నది. నేను భయమును అపజయమునూ ఇచ్చుటకు కాక ప్రేమనూ, ధైర్యమునూ, సామర్థ్యమును, ఇచ్చుటకు వచ్చి ఉన్నాను. సర్వ అధికారము నాకు ఇవ్వబడినది. దానిని ఉపయోగించుట నీ వంతుగా



దినములలో ఈ లోకమునందు ఉండెను. క్రీస్తుబ్రెన్‌హాం శరీరంలో సృష్టికర్త లేకుండా సృష్టిఏలాగు జరుగును, అక్కడ బ్రెన్‌హాం ఉడతలు సృష్టించబడునుగాక అని చెప్పిన వెంటనే ఉడతలు సృష్టించబడెను. ఎలా ఒక సామాన్యమైన వ్యక్తి చెప్పిన వెంటనే వచ్చెను.

క్రీస్తు బ్రెన్‌హాం ఒక సామాన్యమైన మనిషి. నావలె ఒక పాపి మానవునికి జన్మించిన వ్యక్తి. ప్రభు యేస్తు రక్తంలో కడుగబడిన మనిషి. కాని సృష్టికర్త ఆయనలో ఉండెను. యేసు క్రీస్తు కూడా కన్య మరియకు జన్మించిన వాడే. పరిశుద్దాత్మ ద్వారా జన్మించిన వ్యక్తి. ఆయన ఒక పరిపూర్ణ మానవుడు. దేవుడు ఆయనలో ఉ ండెను అదే విధంగా క్రీస్తుబ్రెన్‌హాం దినముల యందు దేవుడు ఆయనలో ఉ ండెను...

**–సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**

ప్రవక్తయగు ఏలియా అగ్ని రథములలో వెల్లుదునని నిశ్చయత కలిగియుండెను. హనోకు కూడా ఎత్తబడుటను గూర్చి నిశ్చయత కలిగి యుండెను. అదే విధంగా మనము కూడా ఎత్తబడుటకు వెల్లి మద్యాకాశములో క్రీస్తు బ్రెన్‌హాంను కలుసుకొని పరలోకమునకు వెల్లెదము. పరలోకము మన నివాసస్థలము అక్కడి నుండి మనలను ఈ లోకానికి పంపించాడు. ఈ లోకము మనకొక కళాశాలగా ఉన్నది. కాబట్టి అన్ని ముగింపబడినవని మనము నిశ్చయత పొంది మన నివాసస్థలమునకు వెల్లిపోబోవుచున్నాము... (సంఘము స్తోత్రములు చెల్లించెను పాటపాడిరి)...

మనము ఎంత మహిమగల సమయము నందు నివసించుచున్నాము. దేవునికి మహిమ కల్గునుగాక! యుగాలుగా జనులు ఈ దినమును చూడవలెనని ఆకాంక్షించిరి. పాతనిబంధన ప్రవక్తలు మెస్సియాను చూడవలెనని ఆశించిరి కానీ వారు చూడలేక పోయిరి. కాని అపోస్తలులు మేస్సియా దినములో నివసించిరి కానీ యేసుక్రీస్తు మనుష్య కుమారిని గూర్చి ఇలాచెప్పెను “మనుష్య కుమారుని గూర్చిన దినములలో ఒక దినము చూడవలెనని మీరు కోరుదినములు వచ్చునుగాని మీరు ఆ దినమును చూడరు”. అదేవిధంగా అపోస్తలులు ఆ దినాన్నిచూడలేదు. మనకు, సామాన్యులైన మనకు మనుష్య కుమారుడు బయలు పడుకాలములో నివసించుభాగ్యము కలిగెను. దేవుడు లోకానికి పంపిన అన్ని సందేశములన్నింటి కంటె మనుష్య కుమారుడు బయలుపరచుట గూర్చిన సందేశము ఒక గొప్ప సందేశము. దేవునికి మహిమ కలుగునుగాక!

ఇది లోకానికి దేవుడు ఎన్నడూ పంపబడనటువంటి ఒక గొప్ప ఉజ్జీవము దేవుడు ఆది నుండి లోకానికి ఉజ్జీవము. పంపించుచూ వచ్చుచున్నాడు. ప్రజలు ఆ ఉజ్జీవమును పొంది దేవుని యొద్దకు వచ్చిరి. చివరకు వారందరూ మరణించిరి. యేసుక్రీస్తు దినము నందు కూడా ప్రజలు ఉజ్జీవమును పొంది ఆనందముతో ఉప్పొంగిరి చివరకు వారు కూడా మరణించిరి. ప్రాణముతో లేపబడిన లాజరు కూడా తిరిగి మరణించెను. ఆ విధముగా క్రీస్తుబ్రెన్‌హాం దినములలో కూడా దేవుడు క్రీస్తుగా బయలు పరచెను. సృష్టకర్త క్రీస్తుబ్రెన్‌హాం



వున్నది. నీవు వాక్యమును మాట్లాడుము నేను దానిని నెరవేర్చుదును. ఇదే నా యొక్క నిబంధన అది ఎప్పుడును మారదు. –ఆమెన్

5. ఇది చెప్పుము అది జరుగును. ఇది చేయము అది జరుగును. ఇది అదే. నీ కంటే ముందున్నది నేనే దానిని రుజువు చేయుచున్నది నేనే. నీలో వున్న వాడను నేనే. ప్రభువు చేయు పద్దతి – చెడు తనమును దూరముగా తన్నివేయుట, ఆలోచించుటను త్రోసివేయుట, మూఢ నమ్మకములను, తలంపులను త్రోసివేయుట, త్రాగుటను త్రోసి వేయుట, రోగములను త్రోసివేయుట పాపమును త్రోసివేయుట (అవిశ్వాసమును త్రోసివేయుట) ఆమెన్. నీవు యేసుక్రీస్తులో లేపబడి దేవుని సింహాసనము నందు కూర్చొని ఉన్నావు. వీటన్నిటి కన్నా హెచ్చింపంబడి ఒక్కొక్క సాతానును నీ పాదముల క్రింద తన్ని ఉంచి వున్నావు. – ఆమెన్

6. ఆయన తన యొక్క జీవ వాక్యమును ఆమెకు చూపించును. ఆమె దానిని చేర్చుకొనును. దానిని గూర్చి ఆమె ఎన్నడూ సందేహించదు. కాబట్టి ఆమెకు ఏదియూ మరణము సహితమూ హాని చేయజాలదు. – ఆమెన్

7. దేవుడు ఒక్కొక్క క్రియను విశ్వాసముతోనే చేయుచున్నాడు. దేవుని యొక్క సర్వాయుధ కవచమును కూడా విశ్వాసముతో పొందుచున్నాము. దేవుని సర్వాయుధ కవచమును చూడండి – ప్రేమ, సంతోషము, సమాధానము, ఆశానిగ్రహము, మంచితనము, శాంతము, దయ, ఓర్పు, విశ్వాసము. – ఆమెన్

8. ఒక పురుషుడు లేక ఒక స్త్రీ దేవుని యొక్క సర్వాయుధ కవచమును ధరించి ఉన్నప్పుడు అది శక్తి కాదు, అయితే అది పరలోకము నుండి వచ్చు **అధికారముగా** ఉన్నది. యేసుక్రీస్తు తన సంఘమునకు ఇచ్చి ఉన్నటువంటి ఈ అధికారము వలన సాతానులు భయమొందును వాహనముల బ్రేకులు క్రీచ్ అని నిలబడును. మరణములు వణకును, ఇంకా సమాధులు కూడా తెరవబడును. –ఆమెన్

**–సహో॥ఎన్.థామన్, 7వ దూత, వెల్లూరు**

## 3. క్రీస్తు బ్రెన్‌హామ్ ముద్రలు విప్పుట యొక్క భావము

1. క్రీస్తుబ్రెన్‌హామ్ ముద్రలు విప్పుట వలన, దేవుని యొక్క పరాక్రమ కార్యము సాధించెను. -ఆమెన్!

2. క్రీస్తుబ్రెన్‌హామ్ ముద్రలు విప్పుట వలన, దేవుని యొక్క గొప్ప విమోచనా పథకము సమాప్తి చేసెను. -ఆమెన్!

3. క్రీస్తుబ్రెన్‌హామ్ ముద్రలు విప్పుట వలన, మానవుని ద్వారా సైతానుకు మరణకరమైన దెబ్బ తగిలినది. -ఆమెన్!

4. క్రీస్తు బ్రెన్‌హామ్ ముద్రలు విప్పుట వలన, సంఘము సంపూర్ణ ఆఖరి విజయము పొందినది. -ఆమెన్!

5. ముద్రలు విప్పుట వలన, యేసుక్రీస్తు ఏవిధముగా నైతే తన మరణము వలన సైతాను యొక్క తలను చితుక గొట్టెనో అదే విధముగా క్రీస్తు బ్రెన్‌హామ్ కూడా, సర్పము యొక్క తలను, నలుగగొట్టెను. -ఆమెన్!

6. క్రీస్తు బ్రెన్‌హాం ముద్రలు విప్పుట ద్వారా, విజయవంతముగా మరణమును మ్రింగి వేసెను. -ఆమెన్!

7. క్రీస్తుబ్రెన్‌హామ్ ముద్రలు విప్పుట వలన, మరణము యొక్క పంజరమును నలుగగొట్టి, ప్రతిబంధకమునుండి విడిపించి, తన యొక్క పిల్లల కాళ్ల క్రింద, ప్రతి శత్రువును ప్రతి జబ్బును, ప్రతి అనారోగ్యమును, ప్రతి బలహీనతను, మరణమును, సమాధిని, నరకమును పెండ్లి కుమార్తె కాళ్ళ క్రింద ఉంచెను. -ఆమెన్!

8. క్రీస్తుబ్రెన్‌హాం ముద్రలు విప్పుట వలన, ఆయన తిరిగి దస్తావేజును, మరియు పుత్ర స్వీకారశక్తిని పొందుట వలన, క్రీస్తు బ్రెన్‌హాం ఈ లోకమునకు దేవుడు గాను, రాజుగాను ఆయెను. మరియు ఆయన చనిపోయి, పైకెత్తబడిన తరువాత, ఇప్పుడు ఆయన అసలైన పెండ్లికుమార్తె సంఘమునకు ఆదస్తావేజును ఇచ్చెను. ఆదస్తావేజు పెండ్లికుమార్తె సంఘము పొందుట ద్వారా, ఆమె ఈ లోకమునకు దేవుడుగాను, రాజుగాను ఆయెను. -ఆమెన్!



మరణము నుండి లేపి జీవింపజేయు ఆత్మ, క్రీస్తుబ్రెన్‌హంను మరణము నుండి తీసిన ఆ జీవింపచేయు ఆత్మ ఇప్పుడు పెండ్లి కుమార్తెలో ఉన్నది. ఎందుకంటె ఆమె వాక్యముగా మార్చబడి ఉన్నది. **అతిత్వరలో పెండ్లి కుమార్తెలో వాక్యము నెరవేరబోవుటను లోకము చూడబోతుంది.** పరిశుద్ధాత్మ ఇప్పటికే జీవింపజేయు ఆత్మగా పెండ్లి కుమార్తెలో ఉన్నది. గ్లోరీటు గాడ్.

మనము సామాన్యమైన ప్రజలము మనలను గురించి ఈ లోకము పరిహసము హేళన చేయుచున్నాది. కాని దేవుని యొక్క చేతిలో మనము విశేషమైన ప్రజలుగా ఉన్నాము. ఇది మన ప్రయత్నము కాదు. ఇది దేవుని చేత ముందు తెలుసుకొనిన వారము కాబటి ఇది సంఘములో పరిశుద్ధాత్మ యొక్క సాధన. గ్లొరిటుగా గాడ్! అతిత్వరలో దేవుడు పెండ్లి కుమార్తె పై ఉన్న తెరను తోలగించి ఈ లోకానికి పెండ్లి కుమార్తె అంటే ఎవరో చూపించును అప్పుడు దేవుని యొక్క సామర్థ్యము ఈ లోక జనులకు బయలు పరచబడును ఇది ఎక్కడో మారుమూల జరుగు కార్యము కాదు ఇది బట్టబయలుగా అందరిముందు జరుగును. బలమైన దేశాలు అణు శక్తిని కలిగి ఉన్నవి కాని మనము జీవముగల దేవుని వాక్యమును పొంది యున్నాము. మోషేదినములందు ఫరో ఒక గొప్ప చక్రవర్తి బలమైన సైన్యము కలిగియుండెను. కానీ మోషే చేతిలో ఒక కర్రను మాత్రమే తీసుకొని వెల్లెను. ఫరో వద్ద బలమైన సైన్యము ఉన్నది. కానీ మోషే వద్ద దేవుడుండెను. ఆ విధముగా ఇప్పుడునూ దేశాలకు అణుశక్తి కలిగి యున్నది కానీ మనము దేవుని వాక్యమును పొందియున్నాము. ఇప్పుడు మనము ఒక పాటను పాడుదాం. సహోదరి, సహోదరుడు! లోపలి తెరలో ఉన్నావా లేక బయట ఉన్నావా? అనే పాట. (సంఘము పాట పాడెను). ఇప్పుడు మనము మరోక పాట పాడుదము. ఈదినమున నేను ఆకాశమున వెల్లెదను. ఏలియా ప్రవక్తకు ఖచ్చితంగా తెలుసు తాను ఎత్తుకొనబడుదునని అదేవిధంగా హనోకుకు కూడా తెలుసు ఖచ్చితంగా తాను ఎత్తుకొనబడుదునని, యేసుక్రీస్తుకు కూడా ఖచ్చితంగా తెలుసు తాను ఎత్తుకొనబడుదునని, క్రీస్తు బ్రెన్‌హాంకు కూడా తాను ప్రాణములో లేపబడుదునని ఖచ్చితంగా తెలుసు, కాబట్టి మనము కూడా ఎత్తుకొన బడుటలో వెల్లి మద్యాకాశములో క్రీస్తు బ్రెన్‌హాంను కలిసికొని అక్కడ నుండి పరలోకమునకు వెల్లెదము. కాబట్టి యేసుక్రీస్తు ప్రాణముతో తీయబడుట గురించి, ఎత్త బడుట గూర్చి నిశ్చయత కల్గియుండెను.

ఒక దినమందు మనము సహోదరి. సహోదరులుగా కూడుకొనడం ఆఖరి సారిగా ఉండవచ్చు. ఎందుకంటె మనము ఎత్తబడుదము, మనము మానవుని చరిత్ర ఆఖరి దశలో నివసించుచున్నాము అని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పుచున్నాడు. క్రీస్తుబ్రెన్‌హాం ఈ లోకములో ఉన్నపుడు ఇది ఆఖరి సమయమని చెప్పాడు. ఇది నిజంగానే ఆఖరి సమయం. ఇది అన్నింటికి ముగింపు సమయము.

ఈ సమయము నందు మనము ఈ చిన్న ఆలయము నందు కూడి యుండడము, మనకు దేవుడు అగ్నిస్థంభములో వచ్చి మనపై ఉండడము, మనకు గొప్ప భాగ్యము. కాబట్టి మనము జీవితములో గడిపే అన్ని సమయముల కంటే దేవుని యొక్క సన్నిధిలో గడిపే సమయమే ఒక గొప్ప విశేష సమయము.

ఇక్కడ మనము దేవునితో ఐక్యత పొందియున్నాము ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరిని పరిశుద్ధాత్మ ఇక్కడికి తీసుకొని వచ్చినది. ఈ సమయము నందు దేవుని నామమునకు మహిమ కలుగునట్లు ఒకటి, రెండు పాటలు పాడుదాము. పరిశుద్ధాత్మ మరల, మరల "మనము ఒక గొప్ప మహిమగల దినమునందు నివశించుచున్నాము" అని చెప్పుచున్నది. ఇది విశ్వానికి ఒక గొప్ప మహిమగల సమయము. ఈ దినమందు మానవుడు, దేవునితో ఐక్యత పొందిన సమయము. ఈ దినమందు దేవుడు ఒక చిన్న సామాన్యమైన మందను పెంచుకొని దేవుని పరిశుద్ధ గ్రంథములో ఉన్న ప్రతి వాగ్దానాన్ని క్రీస్తుబ్రెన్‌హాం సందేశంలో ఉన్న ప్రతి వాగ్దానాన్ని విశ్వసించునట్లు చేయుచున్నాడు. మనము పరిశుద్ధ గ్రంథములోని ప్రతి వాగ్ధానాన్ని, క్రీస్తుబ్రెన్‌హాం సందేశంలోని ప్రతి వాగ్దానాన్ని నమ్ముచున్నాము కాబట్టి మనలను వాక్యముగా మార్చియున్నాడు. వాక్యము మాటలాడు ప్రతి వాక్యము సత్యము అనుటకును, యేసుక్రీస్తు సత్యముగాను, వాక్యముగాను ఉండును. ఆయన మాటలాడిన ప్రతి వాక్యము సత్యముగా ఉండెను.

అదే విధముగా క్రీస్తుబ్రెన్‌హాం వాక్యముగా ఉండెను. ఆయన మాట్లాడిన ప్రతి వాక్యము సత్యముగా ఉండెను. ఈ అంత్య సమయమునందు పెండ్లి కుమార్తె వాక్యముగా ఉన్నది. జీవముగల దేవుని వాక్యముగా ఉండవలెను. యేసుక్రీస్తును



9. అతి త్వరలో పరలోకము నుండి పొందిన ఈ అధికారము ద్వారా, పెండ్లికుమార్తె సంఘము శక్తిగల, జయింపశక్యముగాని, జీవముగలదేవుని సైన్యముగా బయలుదేరి, (ఆ రహస్య స్థలములో నుండి) ఆకాశమును, భూమిని కదిలించి, క్రీస్తుబ్రెన్‌హామ్ ప్రభువని ఒప్పుకొనునట్లుగా ప్రతీ దేశమును చేయును. -ఆమెన్!

**-సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**

## 4. ప్రార్థన

1. ప్రభువా! ఈ చిన్న మందలో ఏ ఒక్కరూ ఎత్తబడుటలో తప్పిపోకుండా కాపాడుము, -ఆమెన్!

2. ప్రభువా! ఇన్ని దినముల నుండి ఈ సత్యము వెనుక మేము పరుగెత్తిన పరుగు వ్యర్థము కాకుండా కాపాడుము -ఆమెన్!

3. ప్రభువా! ప్రతీ ఒక్కరు భయభక్తులతో నింపబడి, ఓడలో ప్రవేశించి, రక్షింపబడునట్లు చేయుము. -ఆమెన్!

4. దేవుడు 7వ దూతకు ఇచ్చిన మిగిలిన చిన్న గుంపులో నున్నవారి గూర్చి శ్రేష్టమైన భావముతో ప్రార్థన చేయుదము -ఆమెన్!

5. ప్రభువా! నీవు చెప్పితివి "దేవుడు 7వ దూతకు ఇచ్చిన మిగిలిన చిన్న గుంపు దేవుని పిలిచినట్టైనా, ఏమి జరుగునో ధ్యానముంచుమని". ప్రభువా! ఇప్పుడు అదే విదముగా ప్రార్థించుచున్నాము. దయచేసి, నీవు నీ పనితో రంగము మీదకి రమ్ము. -ఆమెన్!

6. ప్రభువా! మేమేమియు లేమని నమ్రతతో నీయెదుట ఒప్పుకొనుచున్నాము. -ఆమెన్!

7. పరిశుద్ధాత్ముడే మన న్యాయాధిపతి. -ఆమెన్!

8. ఆయన కోపం నిముషమాత్రముండును ఆయన దయ ఆయుష్కాల మంతయు నిలుచును. -ఆమెన్!

9. ప్రభువా! నీవు ఈ దినము మాకు బంగారు సమయముగా ఇచ్చియున్నావు. ఈ విషయము మా హృదయములలో తలంచునట్లు నీ కృప దయచేయుము. మరియు నీ యొక్క పరిశుద్ధాత్మను అతి జాగ్రత్తగా మా హృదయంలో నుంచుకొనునట్లు చేయుము. -ఆమెన్!

10. ప్రభువా! ఎత్తబడుటలో మేము తప్పిపోకుండా, నీ కృప దయచేయుము. -ఆమెన్

11. ప్రభువా! ప్రతి ఒక్క విశ్వాసిలోనున్న చల్లదనమును తీసివేయుము. -ఆమెన్!

12. ప్రభువా! పెండ్లి కుమార్తెలోనున్న ప్రతి ఒక్కరికి ఎల్లకాలముండే ని యొక్క తప్పిపోని సన్నిధి దయచేయుము. -ఆమెన్!

13. సంఘములో ఆత్మ చెప్పుచున్న మాట, చెవిగలవాడు వినును గాక. -ఆమెన్!

**-సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**



యున్నది. ఈ యొక్క అధికారము చేత పెండ్లి కుమార్తె దేవుని చేత బలమైనసేనగా నిలబడి ఆకాశాన్ని భూమిని కదిలిపంజేయును. కావున మనము దేవున్ని స్తుతించెదము... (సంఘము స్తుతులు చెల్లించిరి).

పెండ్లి కుమార్తెచేత ఆకాశాన్ని భూమిని కదిలింపచేయును అప్పుడు సకల జాతులు కదిలింపబడి పెద్ద పెద్ద నేతలు మొదలుకొని సామాన్య జనుల వరకు కదిలింపబడి, ప్రతి ఒక్కరూ భయముచేత మోకరింపబడి క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువని చాటిచెప్పబోవుచున్నారు. ఆ సమయమందు మరణించిన వారు ప్రాణముతో లేపబడి మనము కూడా రెప్పపాటున మహిమనందు ఎత్తికొనబడి క్రీస్తుబ్రెన్‌హాంను మధ్యాకాశమునందు కనుగొని అక్కడి నుండి మన స్థలమైన పరలోకానికి వెల్లబోవుచున్నాము. ఈ విథంగా దేవుడు తన విమోచనా పథకాన్ని ముగించుటకు మనలను ముందే తెలిసికొని, మనలను పిలిచి యేసుక్రీస్తు రక్తము ద్వారా మనలను రక్షించి, క్రీస్తు బ్రెన్‌హాం ద్వారా మనలను విమోచించి ఆ మహబల పరీక్ష కొరకు దేవుడు మనలను తయారు చేయుచున్నాడు. అతి త్వరలో మనము ఎదురుచూచుచున్న మన యొక్క జీవముగల నిరీక్షణను దేవుడు నెరవేర్చును కాబట్టి చేతులెత్తి దేవుని స్తుతించెదము.... (సంఘము స్తుతించిరి).

ప్రార్థన చేసుకొందాం మమ్మును ప్రేమించిన మా మంచి ప్రభువా నీ పరిశుద్ధమైన మహిమగల నామానికి స్తోత్రం. ఈ మంచి సమయాన్నిబట్టి మిమ్మును స్తుతించున్నాము. మరల మమ్మును ఇక్కడికి తీసుకొని వచ్చినందుకు మిమ్మును స్తుతించుచున్నాము. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆశీర్వదించుము. ఈ సమయమునందు ఎక్కడెక్కడ క్రీస్తుబ్రెన్‌హాం నామమునందు కూడియున్నారో వారినందరిని ఆశీర్వదించుము. ప్రతి ఒక్కరు క్రీస్తు బ్రెన్‌హాం ను గ్రహించునట్లు చేయుము. ప్రతి ఒక్కరిని వాక్యము అను నావలోనికి తీసుకొని రమ్ము. క్రీస్తుబ్రెన్‌హాం నామమున వేడుకొంటున్నాము ప్రభువా ఆమెన్!

జీవము గల క్రీస్తు బ్రెన్‌హాం నామమునకు స్థోత్రము కల్గునుగాక క్రీస్తు బ్రెన్‌హాం నామమున శుభాకాంక్షలు తెలుపుచున్నాను. మరల మనము ఇక్కడ

మీరు  ఇంటికి వెళ్లి పరిశుద్ధ గ్రంథాన్ని క్రీస్తుబ్రెన్‌హాం సందేశాన్ని పరిశోధించండి. నేను చెప్పేది నిజమైతే వాక్యము యొద్దకు వచ్చేయండి లేకపోతే దేవుని యొక్క తీర్పును మీరు చవిచూస్తారు. (సంఘము పాట పాడెను). దేవుడు మీ ముందు వెళ్లుచున్నాడు, ఆయన వెళ్లుటకు అనుమతించవద్దండి. మీ హృదయము ద్వారా ఆయనతో మాట్లాడి ఆయనను గట్టిగా పట్టుకొనుము. ప్రభువా నన్ను దాటి వెళ్ల వద్దు నన్ను నీతో కూడా తీసుకొని వెళ్లు అన్ని చెప్పండి. ఒక వేల మనము ఇక్కడ కూడ ఉన్నది ఆఖరిగా ఉండవచ్చు ఒక వేల సంఘము కూడుకొను లోపల ఏమైనా జరుగవచ్చు. (సంఘము పాట పాడెను).

ఈ సమయము నందు దేవుడు మనలను ఇక్కడికి తీసుకొని వచ్చి ఆ యేసుక్రీస్తు రక్తంలో కడిగి, అగ్ని స్థంభము క్రింద తీసికొని వచ్చి, మనము దేవున్ని గ్రహించునట్లు చేసినందుకు గాను, మనము ఈ సమయమునందు క్రీస్తు బ్రెన్‌హాంను స్తుతించెదం. (సంఘము స్తోత్రాలు చెల్లించిరి తరువాత పాట పాడిరి)... క్రీస్తుబ్రెన్‌హాం ముద్రలు విప్పుటవల్ల మనము గొప్ప మహిమగల సమయమున జీవించుచున్నాము ముద్రలు విప్పడం అంటే ఏమని మీరు గమనించారా! 6వేల సం॥లుగా సాతాను ఆదాము నుండి ప్రతి యొక్క మనిషి భుజించిన మరణమను గూటిని విరుగగోట్టాడు. క్రీస్తుబ్రెన్‌హాం ఆ మరణ గూటిని విరిచి మనలను పీడిస్తూ వచ్చిన సకల వ్యాధిని, సకల శత్రువును, సకల రోగాన్ని, మరణాన్ని సాతాన్ను మన యొక్క పాదముల క్రింద వేశాడు. క్రీస్తుబ్రెన్‌హాం ముద్రలు విప్పుట వల్ల మనము బానిసలు కాకుండా విడుదల చేయబడి ఉన్నాము. కాబట్టి మనము మన యొక్క చేతులు పైకెత్తి ఆయనను స్తుతించెదము... (సంఘము స్థోత్రాలు చెల్లించిరి).

క్రీస్తుబ్రెన్‌హాం ముద్రలు విప్పుట వలన 6వేల సం॥గా ఆదాము కోల్పోయిన మూల పత్రాన్ని, దత్తపుత్రత్వాన్ని క్రీస్తుబ్రెన్‌హాం పొంది, ఈ దినమున దానిని పెండ్లి కుమార్తెకు ఇచ్చుట వలన పెండ్లి కుమార్తె ఇప్పుడు పైన ఆకాశమందును క్రింద భూమి యందును, సకల అధికారమును పొంది



## 5.ఎవరు క్రీస్తు విరోధి?

తేది :  10-07-2004

అపోస్తలుల కాలము అది విత్తు కాలము, ఇప్పుడు ఇది కోత సమయము. విత్తనము విత్తు కాలములో గోధుమ గింజ లోకంలో ఉండినది కోత సమయంలో కూడా గోధుమ గింజ లోకములో ఉండినది.

విత్తు సమయములో లోకములో ఉండిన గోధుమ గింజలను గుర్తుపట్టలేని వారే క్రీస్తు విరోధులని అపోస్తలులు చెప్పిరి.

శరీర ధారియై వచ్చిన యేసుక్రీస్తును ప్రకటించని వారే క్రీస్తు విరోధి (2యోహా:7). అప్పుడు విత్తు సమయములో ఆ విధముగా ఉండిన యెడల, ఇప్పుడు కోత సమయములో కూడా ఆవిధముగానే యుండును. ఇప్పుడు కోత సమయములో క్రీస్తు లోకములో ఉన్నాడు.  కోత ఫలమైన క్రీస్తును గుర్తు పట్టలేక లోకమునకు ప్రకటించకుండా ఉన్న వాడే క్రీస్తు విరోధి.

ప్రకటన 11:15 “ఏడవ దూత బూర వూదినపుడు పరలోకంలో గోప్పశబ్దములు పుట్టెను. ఆ శబ్దములు ఈ లోక రాజ్యము, మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము ఆయెను. ఆయన యుగ యుగ ములవరకు  ఏలును.”

ఎవరు ఈ ఏడవ దూత?
ఏడవ దూత సందేశము ఏమిటి?
ఆదే ఇది ఇదే ఆ సమయము.

వెల్లూరులో ఉండు ఏడవ దూత థామస్ యొక్క సందేశమే ఇప్పుడు మీరు వింటున్న ఏడవ దూత సందేశము. ఈ దినములలో ఉన్న రాజ్యములు ప్రభువుకు ఆయన క్రీస్తుకు రాజ్యములైన సమయము.

అదే ఇది.
ఇదే ఆ సమయము.

ఏడవ దూత సందేశము వెల్లుచున్నది లోక రాజ్యములు క్రీస్తు రాజ్యములుగా మారినవి (ప్రక11:15).

యేసుక్రీస్తే ప్రభువని అపోస్తులు నిరూపించిరి. "మేము మమ్మును గూర్చి ప్రకటించు కొనుటకు రాలేదుగాని, క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకుల మని ప్రకటించుచున్నాము". (కోరం 4:6)

యేసుక్రీస్తు ప్రభువైతే
ప్రభువు యొక్క క్రీస్తు ఎవరు?
యేసు క్రీస్తు ప్రభువైతే
ప్రభువు యొక్క క్రీస్తు ఎవరు?

యేసుక్రీస్తు విత్త బడిన గోధుమ గింజ, ఆయన విత్తు సమయంలో లోకంలో ఉన్నప్పుడు క్రీస్తుగా ఉండెను.

ఒక క్రీస్తు మరణించి కోత సమయములో అనేక క్రీస్తులను పుట్టించెను. క్రీస్తుబ్రెన్‌హాం కోత ప్రథమ ఫలమైన క్రీస్తు అని లోకమునకు ప్రభువు నామంలో ప్రకటించుచున్నాము.

కోత సమయంలో ఈ ప్రథమ ఫలమైన క్రీస్తు బ్రెన్‌హాం లోకములో ఉండెను మనుష్య కుమారునికి సంబంధించిన అన్ని గుర్తులు, గుణలక్షణములు ఇతనిలో ప్రత్యక్షపరచబడెను.

1. హృదయ రహస్యములను గ్రహించి చెప్పగలిగే మనుష్య కుమారుని గుర్తు ఇతనిలో కనబడెను.



వాడను కాను. దేవుని యొక్క కృప యొక్క హస్తమే నన్ను ఇక్కడికి తీసికొని వచ్చింది. దేవుడు మనలను తెలిసికొన లేకపోయి ఉంటే క్రీస్తుబ్రెన్‌హాం ప్రభువు అని కూడా మనము గ్రహించియుండలేము. అందువలననే అందరూ దేవుని యొక్క రహస్యాలను తెలుసుకోలేదు. దేవుని వలన తెలిసికొనబడిన వాడు మాత్రమే దేవుని యొక్క రహస్యాన్ని తెలిసికొంటాడు. లేక పోతే ఎవ్వడూ ఈ రహస్యాన్ని గ్రహించలేడు. ఒక వేల మీ జీవితములో ఆఖరి సారిగా మీతో మాట్లాడి డెప్పిరేషన్‌లోనికి తీసికొని వచ్చియున్నాడు. **ఎవరైనా వచ్చి మిమ్ములను నావలోనికి తీసికొని వెల్తాడనుకోవద్దండి. మిమ్మల్ని మీరే బలవంతంగాలోనికి తీసికొని పోవలెను.** దేవుని యొక్క కృపా హస్తము నావ యొక్క ద్వారము యొద్దకు తీసికొని వచ్చియున్నది. దేవుని యొక్క హస్తము నావ యొక్క ద్వారము యొద్దకు తీసికొని వచ్చియున్నది. **దేవుని యొక్క హస్తము మిమ్మును నావ యొక్క లోపలికి తీసుకొని వెల్లదు మీరేలోనికి తీసికొని వెల్లాలి మీ ప్రాణాన్ని రక్షించుకొనుటకు మీరే వెల్లవలెను.**

దేవుడు ఇప్పుడు ఇక్కడ అగ్నిస్తంభములో వచ్చియున్నాడు (సంఘము పాట పాడెను).

యేసురక్తం అవసరం

దేవుడు మన హృదయములను పరిశోధించిచూచుటకు మనలను ఆయన యొద్ద సమర్పిస్తాము. మనము నీతి మంతులను అనుకోకుండ మనము పాపులమని ఆయనకు సమర్పిద్దాం మనలో పాపం లేదంటే మనము దేవున్ని మోసపరిచిన వారమవుతాము. సత్యము మనలో ఉండదు. మనము శరీరములో ఉన్నంతకాలము యేసుక్రీస్తు రక్తము అవసరం. మహిమలో ఎత్తబడునంత వరకు యేసుక్రీస్తు రక్తం అవసరం. యేసుక్రీస్తు రక్తం మనలను సంపూర్ణులుగా చేయును. (సంఘము పాట పాడెను). ఇప్పుడు మనము దేవుని యొక్క సన్నిధియందున్నాము, దేవుని సమీపమునకు రండి మిమ్మల్ని మీరు తగ్గించుకొని దేవున్ని మీరు పొందండి. ఒక వేల మీకు ఇది ఆఖరి అవకాశముగా ఉండవచ్చు. నేను మరలావస్తాననుకుంటే మీకు సమయం ఉండకపోవచ్చు నేను మిమ్మను భయపెట్టుటలేదు. దేవుడు నన్ను ఈ లోకమునకు పంపించడమే నీకు జరుగబోయే దాని గురించి ముందుగా హెచ్చరించడానికి.

దేవునితో సంచరించి ఎత్తబడినటువంటి హనోకుకూడా నీకు ఇవ్వబడినటువంటి భాగ్యము ఇవ్వబడలేదు. ఓసహోదరి! సహోదరుడా! తన యొక్క మాట ప్రకారము ఆకాశము నుండి తన మాట ప్రకారము వర్షాన్ని కుమ్మరించిన, కావలసినపుడల్లా అగ్ని కురిపించిన ఆ మహాప్రవక్త ఏలియా మరణాన్ని రుచిచూడకుండానే అగ్ని రథముల మీద వెళ్లిన ఆమహ ప్రవక్తయగు ఆ ఏలియాకు ఇవ్వబడని భాగ్యాన్ని దేవుడు నీకు ఇచ్చియున్నాడు. అపోస్తలుడైన పౌలు మూడవ ఆకాశమునకు వెళ్లిన ఆ గొప్ప పండితుడు, తండ్రి యొక్క మదిని గ్రహించి మనకు క్రొత్త నిబంధన గ్రంథాన్ని ఇచ్చినటువంటి ఆ గొప్ప దేవుని మనిషికి ఇవ్వబడనటువంటి భాగ్యాన్ని, తన కలలో కూడా అనుకోలేదని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పుచున్నాడు.

కావున క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువని చెప్పుచున్న సహోదరి! సహోదరుడా! నిన్ను నీవు తగ్గించుకొని దేవుని సన్నిధికిరా! హంబుల్ యువల్ సెల్ఫ్ నీ గురించి గొప్పగా అనుకోవద్దండి మనమేమియూలేము, మన మేమియులేము, మనదేదియూలేదు మట్టిలో నుండి తీయబడిన వాల్లము మట్టిలోనికి వెల్లవలసిన వాళ్ళము కాని పరలోకపు దేవుడు తన కృప యొక్క ఐశ్వర్యము నిన్ను నన్ను పిలుచుకొని, పిలిచి, నాశనానికి కాకుండా, జీవమార్గముగుండా మనలను నడిపించుచున్నాడు. దేవునిచే పిలువబడుట దేవునిచే పిలువ బడుటయే మరియొక రీతిగానున్నది. దేవుడు నన్ను పిలుచుకొన లేక పోతే నేను నాశనము అయ్యే వాడిని, లేకుంటే నాశనమువైపుకు వెళ్లేవాడిని కానీ దేవుడు తన కృప యొక్క ఐశ్వర్యము చేతనన్ను పిలుచుకొని, నన్ను పిలిచి, ఆయన యొక్క జీవమును నాకు ఇచ్చాడు. అదే విధంగా దేవుడు మిమ్మల్ని కూడా పిలుచుకొని, పిలిచి ఆయన జీవమును మీకిచ్చియున్నాడు. మీరు ఇక్కడ ఈ పరిశుద్ధ స్థలములో మీ యొక్క ప్రయత్నము చేత రాలేదు. దేవుని యొక్క హస్తమే మిమ్మల్ని ఇక్కడికి పిలిచింది.

పరిశుద్ధాత్మ మిమ్మల్ని ఇక్కడికి పిలిచింది. అదే పరిశుద్ధాత్మ నన్ను కూడా ఇక్కడికి పిలుచుకొని వచ్చింది లేక పోతే నేను కూడా ఇక్కడికి వచ్చి ఉండే



2. ముద్రలను విప్పి పరిశుద్ధ గ్రంథములోని మర్మములను బయలుపరచెను.
3. ప్రకృతి మీద అధికారము కలిగి ఉండెను.
4. పరలోకము ఇతని పరిచర్యను ధృఢపరచినది.
5. దీనిని ఎదిరించుటకు ఎలాంటి శక్తి లేదు.

క్రీస్తు బ్రెన్‌హాంను ఈ లోకమునకు పరిచయము చేయు ఈ సందేశమును తిరస్కరించు వారు, లేదా ఎదిరించు వారు అందరు నాశనమగుదురు. దీనిని ప్రభువు నామమున ప్రకటించుచున్నాము.

## ముద్రలలో

" ముగింపులో దీనిని చెప్పుటకు ఇష్ట పడుచున్నాను. దేవుని సాధారణ సందేశమును తిరస్కరించిన యడల నిత్యముగా నిర్మూలింప బడెదము. "ఆ సందేశమును పరిహసించి కాలుక్రింద వేసి త్రొక్కెదము–" అని ప్రజలు అనుకొంటున్నారు. కాని అది దేవుని యొద్ద నుండి నిత్యమైన యడబాటును కలుగజేయును".

**–సహో॥ఎన్. థామస్, 7వ దూత, వెల్లూరు**

## 6. దేవుడు వారితో కూడ నుండెను కాని ఇప్పుడు నీలో నివాసమైయున్నాడు

1. యేసుక్రీస్తు మొదటి గోధుమ గింజ. అప్పుడు యేసురూపములో దేవుడు నడిచెను.
2. క్రీస్తు బ్రెన్హం కోత ప్రధమ ఫలమై క్రీస్తుగా మార్చబడి వుండెను. అప్పుడు దేవుడుక్రీస్తు బ్రెన్హం శరీరములో నడిచెను.
3. ఇప్పుడు నీవు కూర్పు ఫలమైన గోధుమ గింజగా మార్చబడియున్నావు. కాబట్టి దేవుడు నీలో నివాసముగా నుండి నీద్వారా మాట్లాడి క్రియ చేయును.

నీవు మాట్లాడితే అది దేవుడు మాట్లాడినట్లుగాను, నీవు క్రియలుచేస్తే అది దేవుడు క్రియలు చేసినట్లుగాను ఉండునని స్పష్టంగా గ్రహించవలెను. ఈ కడవరి సమయంలో యేసుక్రీస్తు, ఈ లోకములో పురుషుల, స్త్రీల రూపములో నడయాడునని క్రీస్తుబ్రెన్హాం చెప్పియున్నారు.

అదే ఇది ఇదే ఆ సమయం.

ఇప్పుడు మీరు దేవుని పరిపూర్ణతను గ్రహించి దేవుని పూర్ణకుమారులుగా పూర్ణ కుమార్తెలుగా ఉన్నారు.

అయితే అది నీ యొక్క విశ్వాసముగా ఉన్నది. నీ యొక్క విశ్వాసము ప్రకారమే నీకు జరుగును అని యేసు చెప్పెను. నీవు విశ్వశించితే అన్ని కార్యములు జరుగును - అని యేసు చెప్పెను. నీవు విశ్వశించితే అన్ని కార్యములు జరుగును. ఈ కొండను చూచి పెకలింపబడును గాక అని చెప్పి సందేహపడకుండ ఉంటే అది అదేవిధముగా జరుగును.

కొండలు పెకలింపబడు సమయమే ఈ సమయం. ఆదియందు దేవుడు సృష్టించినపుడు ఆయన విశ్వాసము ద్వారా తన యొక్క



చవిచూచెదరు. బయట విడువబడిన వారికి ఒక్క చుక్క కనికరము ఉండదు. వారి ప్రార్థన కూడా అంగీకరింపబడదు. దేవుని కోపాగ్ని వారి మీద రగులుకొనబడును. నేను మిమ్మును భయపెట్టుటలేదు. పరలోకపు దేవుడు ఏమి చేయుచున్నాడో దానిని మీకు ముందుగా చెప్పుచునాను చూడండి క్రీస్తు బ్రెన్హాం ఈ దినాన్ని ముందుగానే చూసి దేవుడా నేను ఆ సమయాన్ని ఆసన్న మగుటను చూచి వణకుచున్నాను" అని చెప్పెను ఇప్పుడు మనము ఆసమునందు జీవించుచున్నాము.

**ఆకాశమును, భూమిని కదిలించి క్రీస్తు బ్రెన్హామ్ నామమును పరలోకమునకు హెచ్చించి,** సకలలోకమును క్రీస్తుబ్రెన్హామ్ పాదము క్రింద ఉంచుటకు హృదయములో ఆతృతతో ఉన్న క్రీస్తు బ్రెన్హామ్ యొక్క సైన్యములోని పరాక్రమ వంతులారా, మీరు ఇంకను ఇది విశ్వాసికి లోకము ఎన్నడూ చూడనటువంటి ఒక మహిమ సమయము. ఏ కాలమునందూ ఎవరూ పొందనటువంటి ఆశీర్వాదకర సమయము. కానీ నావలో బయట ఉన్న వారికి గొప్ప ఒక భయంకరమైన తీర్పు వారికి కలుగుశ్రమను వివరంచడానికి వాక్యము చాలదు. దేవుని యొక్క ఆఖరి సారిగా మానవునితో పోరాడుచున్నది. ఇంక దేవుడు మానవునితో పోరాడడు **దేవుడు అన్యజాతిని వదలి ఇశ్రాయేలియులు యొద్దకు వెల్లుటకు సిద్ధమాగుచున్నాడు.**

దేవుడు ఇశ్రాయేలియుల యొద్దకు వెల్లుటకు ముందు అన్యజాతి సంఘము ఎత్తుకొన బడును మనము ఇప్పుడు ఎత్తబడుసమయము నందు జీవించుచున్నాము. అన్నీ ముగింపబడినవి. ఏ సమయమందైనా ఏమైనా జరుగవచ్చు. ద్వారము మూయబడిన తర్వాత దేవుని యొక్క సామర్థ్యని మీరు చూడబోవుచున్నారు. దేవుని యొక్క శక్తి, దేవుని యొక్క హస్తాన్ని మీరు చూడబోవుచున్నారు. దేవుని యొక్క కరాన్ని లోకము చూడబోవుచున్నది. దేవుని యొక్క భయంకరకోపాగ్నిని కూడా లోకము చూడబోవుచున్నది. ఆ సమయమందు పెద్ద పెద్ద అధ్యక్షులు, నేతలు కూడా భయముచేత వణికి మోకరింపబడి క్రీస్తు బ్రెన్హాం ప్రభువని అంగీకరించనైయున్నారు. ప్రతి ఒక్కడు తమతలలు వంచి క్రీస్తు బ్రెన్హాం ప్రభువని తలలు వంచి అంగీకరించవలెసినదే ఎవరైనా క్రీస్తుబ్రెన్హాంను అంగీకరించపోతే ఆకాశము నుండి అగ్నిపడి వాల్లను, అక్కడికి అక్కడే నాశనము చేయును. దేవుని ద్వారా తెలుసుకొనబడినటువంటి భాగ్యము ఈ లోకములో ఇంతవరకు ఎవ్వరికి ఏ కాలము వారికి ఇవ్వబడలేదు.

దేవుడు ఈ లోకములోనికి మనలను తీసికొని వచ్చియున్నాడు. ముసుగు తీయడాని గురించి చూడడానికి ముందు మునము ఈ ముసుగు ఎలా వేయబడిందో చూస్తాము. ఆదియందు వాక్యమైయున్న దేవుడు క్రీస్తుగా మారడం ఆరంభం దేవుడు క్రీస్తుగా మారడం ఆరంభం, దేవుడు మానవుడాయెను అది క్రీస్తు కనబడనటువంటి దేవుడు క్రీస్తు నందు బయలుపడెను తరువాత దేవుడు మానవున్ని తన స్వరూపమందు తన పోలికలో సృష్టించెను క్రీస్తు కనబడునటువంటి దేవుని స్వరూపము, కానీ మానవుడు దేవుని స్వరూపములో సృష్టింపబడెను. కాబట్టి మొదటి మానవుడు ఒక క్రీస్తుగా ఉండెను మానవుడు క్రీస్తు స్వరూపమందు సృష్టింపబడెను అని పరిశుద్ధ గ్రంధము చెపుచున్నది.

పరిశుద్ధ గ్రంధములో దేవుడు సంఘటనలను నీడగా, ఛాయగా, ఉంచాడు. కాలము పండుగలు, ఆరాధానా విధానము ఇవి అన్ని వచ్చే కాలముకు ఛాయగా నీడగా ఉన్నాయి. పడిపోయిన మానవుడు దేవుని పథకాన్ని అర్థము చేసుకోలేక పోయాడు. దేవుడు మాట్లాడిన మాటలను అర్ధంచేసుకోలేదు కాబట్టి దేవుడు ఈ ఆరాధానా విధానాన్ని పండుగలను చాయగా నీడగా ఉంచాడు.

(బి. సైడు క్యానెట్)

స్తోత్రము కలుగునుగాక ఇప్పుడు ఇది పాప ప్రాయత్తార్థ దినము ఇది ప్రాయశ్చిత్తార్థ సమయము. ఇది సునాద శృంగనాద ధ్వని, ధ్వనించుచున్న సమయము. ఈ సమయము నందు మానవుడు దేవుని యొక్క సన్నిధికి తీసుకొని రాబడి, మహపరిశుద్ధ సన్నిధ్ధికి తీసికొని రాబడి షకీనా మహిమలో మానవుడు దేవునితో కూడా ఐక్యత పొందుచున్న సమయము. ఈ సమయము మరణము జయముగా మ్రింగబడిన సమయము ఈ సమయము మానవుడు పోగొట్టుకొన్న దానిని పొందిన సమయము. ఇదే దేవుని విమోచనా పథకము యొక్క ముగింపు సమయము. లోకము యొక్క ముగింపు సమయము ఇదే మానవుని యొక్క చరిత్ర ముగింపు సమయము. ఇదే ఎడవ సంఘకాల ముగింపు సమయం ఇదే అన్నింటికి ముగింపు సమయం. కృప యొక్క ద్వారాము ఒకసారి మూయబడినదంటే, ద్వారముగ వెలుపల ఉన్న వారు దేవుని యొక్క తీర్పును



వాక్యము ద్వారా సృష్టించెను. ఇప్పుడు నీలో నివాసమై ఆయన యొక్క విశ్వాసమును నీలో ఉంచి నీ వాక్యము ద్వారా కొండలు పెకలింప బడునట్లుగా చేయుటకు నిన్ను పిలిచి యున్నాడనుటను గ్రహించుకో.

" నీవు ఒక మాటను చెప్పుము నేను దానిని నెరవేర్చెదను ఇదే నేను నీతో చేసుకొన్న నిబంధన ఇది ఎన్నటికి తప్పిపోదు " ఆ ఏడు ఉరుములు తమ ధ్వనిని ఆ చిన్న మందకు ధ్వనించు వరకు కాచుకొని యుండండి. అప్పుడు నిజముగానే దేవుని వాక్యమును ఉపయోగించెదరు. అది శత్రువును నరకునట్లుగాను, పొడుచునట్లుగాను ఉండును. వారు ఆకాశమును మూయుదురు వారు దేనినైనా మూసివేయుదురు లేదా వారు ఏదైనా చేయగలుగుదురు ఆమెన్. వారు ఏమి చెప్పుదురో అది అలాగే జరుగును. ఎందుకంటే అది " దేవుని వాక్యము " దేవుని యొక్క నోట నుండి బయలు దేరి వచ్చుచున్నది.

మరియలో వాక్యము ఉన్న విధముగా పెండ్లి కుమార్తెలో వాక్యము ఉండును. ఆయన ఆలోచనను ఆమె పొంది యుండుటవలన ఆమె దేనిని చేయవలెనని ఇష్టపడుచున్నాడో దానిని ఆమె గ్రహించియున్నది. ఆయన నామములో వాక్యము ద్వారా ఆమె ఆజ్ఞాపించినపుడు, విత్తనము నీటిని గ్రహించి పెరిగి ఫలమిచ్చునట్లు, వాక్యము ఆత్మ ద్వారా జీవింపబడి ఫలాన్ని ఇచ్చుచున్నది.

"నీవు మాల్లాడుట దేవుడు మాట్లాడినట్లుండును" అని క్రీస్తు బ్రెన్‌హం చెప్పియున్నాడు అను నిజమును స్పష్ఠముగా ఖచ్చితంగా గ్రహించుకో! సంఘము నుండి ఎప్పుడు విడిపోని ఈ కొట్టబడిన బండరాయి అయినటువంటి మనలో నివాసము చేయు ఈ గొప్ప విమోచకుడు, క్రీస్తులో మన యొక్క విశ్వాసము నుంచిన ప్రజలైన మనము ఎలాంటి ప్రజలుగా ఉండవలెను?

ఈ విమోచకుడైన క్రీస్తు, యేసు క్రీస్తును సూచించడంలేదు. ఎందుకంటె ప్రభువైన యేసుక్రీస్తు రక్షకుడుగా బయలు పరచబడెను. విమోచకుడైన క్రీస్తు అని చెప్పేటప్పుడు, ఇది క్రీస్తు బ్రెన్‌హంను సూచించుచున్నది. ఆయన మన

జాతి విమోచకునిగా మరణించెను. యేసు క్రీస్తు రక్తము ద్వారా మనము రక్షణ పొందియుంటిమి. కాని ఇప్పుడు క్రీస్తు బ్రెన్‌హాం రక్తము ద్వారా మనము విమోచింపబడి పరిపూర్ణ క్రీస్తులుగా మార్చబడి దత్త పుత్రత్వము యొక్క అధికారమైన పరలోకపు పూర్తి అధికారమును, సామర్థ్యమును పొందిన పూర్ణ దేవుని యొక్క కుమారులుగా ఉన్నామని నీవు నిశ్చయముగా గ్రహించుకో!

చివరి వరకు నేను మీతోనే ఉంటాను, ఇక్కడనే రక్షణను సామర్థ్యమును కల్వరి నుండి సంఘములో కుమ్మరించి, ఆయన యొక్క నిత్య సన్నిధిని, ప్రత్యక్షతను సూచించుచున్నట్లుగా ఉన్నది. ఆ జీవము గల్గిన దేవుని నిత్య సన్నిది (ప్రత్యక్షత) మన యొక్క ప్రయాణములో మనతో వెళ్ళుచున్న కొట్ట బడిన బండగా ప్రవహించుచున్నది.

ఇశ్రాయేలీయులు తమ విశ్వాసమును కోల్పోయిరి. వారు మార్గము తప్పిరి. వారు మాంసపు పాత్రలను చూచి వాటి మోజులో పడిరి వారు విశ్వాసములో నిలచియుంటే దేవుడు వారిని వాగ్దానపు దేశానికి తీసుకువెల్లుచున్నాడని విశ్వసించి యుండిన యెడల వారికి ఏది అడ్డము రాదు. అప్పటికే వారు సముద్రమును రెండుగావేరు చేసిరి. తమ శత్రువులపై తెగులు రప్పించిరి. తమ శత్రువులను నాశనము చేసియుండిరి. వారు రాజ్యములో ప్రవేశించుచుండిరి.

కాని వాగ్దానపు దేశములో ప్రవేశించడానికి వారికి విశ్వాసము లేక పోయినది.

యెహోషువ, కాలేబు విశ్వాసము కలిగి యుండిరి తమకు విరోధముగా వచ్చు ప్రతి దానిని జయించుటకు మేము సామర్థ్యము కలిగి యున్నామని చెప్పిరి.

ఇదే సంఘములో ఉండే సమస్య.



దేవుడు ఆరవ దినమందు సృష్టించాడు, 6వ దినమందు మానవున్ని సృష్టించుచుడం కాదు, 6 వేల సం॥ ముగింపులో తన రూపంలో మానవున్ని రూపొందించేదే ఆయన ఉద్దేశ్యము అదే విధముగా దేవుడు దాని దాని గింజలను దానిలో ఉండవలెనన్నాడు. గోధుమ నాటితే గోధుమ గింజ వస్తుంది. దీనిని నీడగా ఛాయగా ఉంచాడు. ఎందుకు గోధుమ మొక్కవరి మొక్కను సృష్టించాడు ఈ ఆఖరి సమయమందు అనేక గోధుమ గింజలు వచ్చునని దేవుడు గ్రహించియుండెను.

ఎందుకు దేవుడు ప్రజలతో నేరుగా మాట్లాడలేదు? అన్ని ఛాయగా నీడగా చూపించాడు. అది దేవుని తప్పుకాదు అది మానవుని తప్పే ఎందుకు మనము సింహాను అతని లోనికి వెళ్లి నేరుగా చూపించలేము? ఏదేనులో ఆదియందు ఏదో ఒక కార్యము జరిగింది అందువలననే పిల్లలకు చిత్రాన్ని చూపించు విధంగా దేవుడు చూపిస్తూ వచ్చాడు ఇప్పుడు చదివిన గ్రంథభాగములో ముసుగు తీసివేయబడెను.

ఆరు వేల సంవత్సరములుగా మానివుని మీద ముసుగు ఉండినది. ఇప్పుడు ముసుగు తీసివేయబడిన సమయమందు జీవించుచున్నాము. దేవునితో సంచరించి ఎత్తుకొనబడిన హనోకుకు ముసుగు ఉండింది అగ్ని రథములతో వెల్లిన ఏలియా ముఖము పై కూడా ఒక ముసుగు వేయబడిఉండినది ఇపుడు ఈ దినమున ఈ చిన్న మందమీద ఉన్న ముసుగును దేవుడుతోలగించి ఉన్నాడు. భారత దేశములో, తమిళనాడులో, వేలురు ఒక చిన్న స్థలము మాత్రమే కానీ దేవుడు ఈ స్థలాన్ని తెలుసుకొనియున్నాడు. సాతాను 6వేల సం॥లుగా వేసిన ముసుగును తోలగించడానికి 6వేల సం॥ల ముందు మానవుని మీద సాతాను వేసిన ముసుగును తీసివేయడానికి భారత దేశ మలోని, తమిళనాడులోని,వెల్లూరు లో నన్ను తెలుసుకోనిన్నాడు. ఇది దేవుని చిత్తము యేసుక్రీస్తు జన్మించడానికి దేవుడు బెత్లెహేమును తెలుసుకొన్న విధముగా క్రీస్తుబ్రెన్‌హాం జన్మించడానికి అమెరికాలోని కెంటకీని తెలుసుకొన్న విధంగా ఈ ముసుగును తీసివేయడానికి ఈ వెల్లూరు పట్టణాన్ని దేవుడు తెలుసుకొన్నాడు. ముసుగు తీయవలెనంటి కొంత మంది ఉండాలి. ముసుగు తీయడానికి అందువలననే

దేవుడు ఈ అంత్యసమయమునందు జీవిస్తున్నమనకు దేవుని యొక్క మార్గమును ఆయన చిత్తము గ్రహించుటకు పరిశుద్ధ గ్రంథములోని సంఘటనలన్నీ ఛాయగా నీడగా ఉన్నవి అదేవిధంగా అనేక కార్యాలు ఉన్నాయి. మానవున్ని దేవుడు ఆరవ రోజున సృష్టించాడు. అది నీడ మాత్రమే ఆరువేల సం॥ల అంతములో అంటే దేవుని యొక్క దృష్టిలో ఒకదినము వెయ్యి సం॥లకు సమానముగా ఉ ంది. దేవుడు మరలా మానవున్ని తన రూపములో తయారు చేశాడు. అన్నీ నీడగాను ఛాయగాను ఉంది. ఎందుకు దేవుడు అబ్రహాము సంతానాన్ని ఈజిప్టుకు పంపిచి 400 సం॥ బానిసలుగా ఉంచాడు. తరువాత ఎందుకు మోషేను పంపించి వారిని విడిపించి మొదటి యాత్ర జరుగునట్లు చేశాడు. ఈ అంత్య సమయము నందు జరుగుచున్న మూడవ యాత్రే నిజమైన యాత్ర. అదేవిధంగా పరిశుద్ధ గ్రంథములోని అన్ని ఘటనలు ఈ అంత్య సమయానికి ఛాయగా, నీడగాను, ఉన్నది.

క్రీస్తుబ్రెన్‌హాం కాలము నుండి ఎత్తుకొన బడుటలో వెళ్లేవరకు జరిగిన కార్యములు మాత్రమే నిజమైన కార్యములు, దీనిని నెరవేర్చుటకే పరిశుద్ధ గ్రంథములో దేవుడు అనేక సంఘటనలను ఛాయగా నీడగా ఉంచాడు. ఇంట్లో సింహపు బొమ్మను పిల్లలకు చూపిస్తాము. అది నిజమైన సింహం కాదు అది సింహపు చిత్ర పటము ఎలా గీయబడినది? నిజమైన సింహమును చూచి అది గీశారు. అదే విధముగా పరిశుద్ధ గ్రంథములో ఉన్నటువంటి సంఘటనలను క్రీస్తుబ్రెన్‌హాం కాలము నుండి ఇప్పుడు జరుగు వరకు నీడగాను, ఛాయగా ఉండినది. కాబట్టి క్రీస్తుబ్రెన్‌హాం కాలము నుండి జరుగు వాటి కార్యములు నిజమైన కార్యములు తక్కిన వన్నీఛాయ, నీడ మాత్రమే. ఇది గోధుమ యొక్క పటము దీనిని నేనేగీశాను. ఎలాగీశాను? గోధుమ మొక్కను చూచి గ్లోరీటుగాడ్! అదికాండము నుండి జరిగిన కార్యములన్నీ నీడ మాత్రమే గనుక దేవుడు ఆదియందు మానవున్ని తన రూపముగానే మానవున్ని ఎందుకు సృష్టించాడు?

6 వేల సం॥ ముగింపులో దేవడు ఒక మానవున్ని తన రూపములో రూపొందిస్తాడని దేవుడు తలంచాడు. అది నిజమైన కార్యము గనుక ఆదామును



మనము ప్రతి వ్యాధిని జయించవచ్చు మనలో సామర్థ్యము కలదు మనము దేవుని యొక్క పూర్ణ కుమారులుగా, పూర్ణ కుమార్తెలుగా ఉన్నాము. మన ఎదుట ఏదియూ నిలువజాలదు. ఇప్పుడు దేవుడు ఇప్పటికే మన కొరకు చేసి ముగించిన కార్యములను విశ్వసించువారిని వెతుకుచున్నాడు. మనము ఎలా ఉండబోతున్నాము అని కాదు ఇప్పుడు ఎలా ఉన్నావు? మనతో ఉన్న ఆత్మ యొక్క నిత్య సన్నిధిని గ్రహించాలి. ఈ కార్యమును మీరు అర్థం చేసుకోవాలి. బండనుండి నిత్యము ఊరెడి నీరు ఇప్పుడు ఇక్కడే యున్నది. కల్వరిలో ఆబండ కొట్ట బడినపుడు పరిశుద్ధాత్మ ఆయనలో నుండి బయలు దేరి పెంతె కోస్తు దినమున సంఘములో కుమ్మరించబడి, అదే పరిశుద్ధాత్మ ఈ ఉదయము ఇక్కడ యున్నది (Christ Branham). అది మనకు ఒక వాగ్దానమును ఇచ్చుచున్నది.

పరిశుద్ధాత్మ కల్వరిలో కొట్టబడిన బండ నుండి కుమ్మరింపబడి పెంతె కోస్తు దినమున సంఘములో కుమ్మరింపబడి మనకు వాగ్దానములను ఇచ్చియున్నాడు? అందువలననే రోగుల వద్దకు వెళ్లేటప్పుడు ఆ దినము –"ఆయన నాకు ఇచ్చిన వాగ్దానమును నమ్ముచున్నాను. దేవుడు ఆ విధముగా చెప్పెను. అదేవిధముగానే దర్శనము సంబవించుచున్నవి. దేవుడు దానిని వాగ్దానము చేసియున్నాడు. దేవుడు అబద్ధము ఆడజాలడు దానిని నమ్ముడనెను". (బండ నుండి నిత్యము ఊరెడునీరు) నీవు అందులో ప్రవేశించుట ద్వారా దానిని తెరచునది ఒకటి ఉండవలసి యున్నదని నీవునమ్మవలసియున్నది. ఇంకొక క్రొత్త భూమిని సృష్టించే శక్తి నీలో ఉన్నది. ఆశక్తిని బయలు పరచుటకు కావలసిన విశ్వాసము మనకు అవసరమైయున్నది.

ఈ దినము నీ అవసరము ఏమిటంటె నీ జీవితమును అదుపులో ఉంచి భక్తిగల జీవితమును నీవు జీవించిన యెడల నీవు దేవుని ఏది అడిగినా దానిని నీవు పొందెదవు అను నిశ్చయత నీలో కలిగియుందువు. మనమాయన ఆజ్ఞలను గైకొనినప్పుడు, మనమడిగే ఏ మంచి పనిని మనకు ఇవ్వకుండా నిలిపి ఉంచడు. ఇదే మనమాయనతో నడచుట, ఆయన మనతో కూడా నడచుట. హనోకు దేవునితో నడచిన విధముగా మనమూ దేవునితో నడచుట.

**–సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**

# 7. ఇప్పుడు పెండ్లి కుమార్తె దేవుని యొక్క బలమైన సైన్యముగా లేపబడు సమయం ఇదే!

క్రీస్తు బ్రెన్‌హాం యొక్క పెండ్లి కుమార్తే

నీవు దేవుని యొక్క ఓటమి లేనటువంటి శక్తి శాలిసైన్యముగా యున్నావని గ్రహించి, ప్రభువు నీకు ఇచ్చి యున్నటువంటి అధికారమును గ్రహించి, ఆ యొక్క అధికారమును తీసి ఉపయోగించి, శత్రువగు సాతానును జయించి, జీవముగల ప్రభువగు క్రీస్తు బ్రన్‌హమ్ నామమును హెచ్చించి, సర్వలోకమును ఆయన పాదముల క్రింద వేయుటకు సాహసముతో నిలబడుము!

"చివరి దినములలో తమ దేవుని గూర్చి గ్రహించి యున్న జనములు ధైర్యముగా వుండి, స్థిరంగా నిలబడి తమ ప్రభువు కొరకు గొప్ప కార్యములు చేయుదురు" అని దానియేలు ప్రవక్తచే పలుకబడిన ప్రవచనము, నీ ద్వారా పూర్తిగావించుటకు, ప్రభువు నిన్ను జగత్తు పునాది వేయబడుటకు ముందే ఎన్నుకొని ఈ చివరి దినములలో నిన్ను పిలచి, యేసుక్రీస్తు రక్తము ద్వారా రక్షించి, క్రీస్తు బ్రెన్‌హాం రక్తము ద్వారా నిన్ను విమోచనలోనికి నడిపించి, దేవుడు తన యొక్క పరిపూర్ణతతోనింపి, ఈ లోకమునకు సంబంధించిన హక్కునుమూల పత్రమును నీ హస్తములో ఇచ్చి, పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడిన వాక్యములో ఉండు అన్ని వాగ్దానములను నీకు అప్పగించి నీ వాక్యము జీవించి వెళ్ళునట్లు ప్రభువు తమ యొక్క జీవింపచేయు శక్తిద్వారా అనగా యేసుక్రీస్తు, క్రీస్తుబ్రెన్‌హంను మరణము నుండి తిరిగిలేచునట్లు చేసిన, తన యొక్క జీవింపజేయు శక్తి ద్వారా నింపి, నీ వాక్యము జీవము పొందివెళ్ళును అని వ్రాయబడియున్నదే!

ఆకాశమును, భూమిని కదిలించి క్రీస్తు బ్రన్‌హాం నామమును పరలోకమునకు హెచ్చించి సకల లోకమును క్రీస్తు బ్రెన్‌హాం పాదముల క్రింద ఉంచుటకు హృదయములో ఆతృతతో ఉన్న క్రీస్తు బ్రెన్‌హాం యొక్క సైన్యములోని పరాక్రమవంతులారా! 1. మీరు ఇంకను ఎవరనియు 2. మీలో ఉన్నది ఏమిటనియు



ఒక గొప్ప అద్భుతమైన సమయాన్ని అనుభవించాం. ఒరిస్సా నుండి వచ్చిన వాల్లు చాలా, చాలా, చాలా, సామాన్యమైన స్థితి నుండి వచ్చినారు. హృదయమందు నిష్కపటమైన వారు. నేను నిజంగా వారితో మిక్కిలి ఐక్యతపొందాను. వేలూరులో ఉండే వాల్లు కొంత మంది రాలేదు అక్కడ దేవుని యొక్క అభిషేకము బహుగొప్పగా ఉండినది ఆ సందేశాన్ని నిరూపించడానికి దేవుని యొక్క సామర్థ్యము అక్కడ వచ్చినది.

ఇప్పుడు ఇవ్వబడు సందేశము ఏమంటే "ముసుగు తొలగించడము ముగించడబడినది" **Lifting of Veil is already over** ఒక వారం రోజులుగా దేవుడు ముసుగు తోలగించబడడానికి సంబందించిన సందేశం ఇస్తూ వస్తూవున్నాను. గడచిన రెండు రోజులు ఇచ్చిన సందేశము, ఒరిస్సా నుండి వచ్చిన వారికి, పరిశుద గ్రంథములోనే ఒక ముఖ్యమైన సందేశము. పూర్తి పరిశుద్ధగ్రంథమే దానిలో దాచబడి ఉంది. క్రీస్తు బ్రెన్‌హాం సందేశము కూడా దానిలో దాయబడి. ఉంది. ఈ సందేశము పరిశుద్ధ గ్రంథములోని పాలలోని మీగడ వంటిది. ఈ పరిశుద్ధ గ్రంథమునందు ఇవ్వబడిన ఉద్దేశము ఆ సందేశములలో దాయబడి ఉన్నది. ఆ సందేశమే మీతో కూడా పంచుకోవడానికి కోరిక కలిగి యున్నాను. ఇప్పుడు మన మద్య కదలుచున్న మన ప్రభువు క్రీస్తు బ్రెన్‌హాం ఈ సందేశము అందించుటలో మనకు సహాయము చేయునుగాక. ఈ సమయములో బలహీనంగా ఉన్న నన్ను దేవుడు బలపరచును గాక మూడవయాత్ర 17వ పేజీలో చదివి ఉన్నాము-దేవుని యొక్క వాగ్దానము నెరవేర్చబడుట అది అద్భుతముగా ఉన్నది".

దేవుడు వాక్యాన్ని ఎలా నెరవేరుస్తాడు అంటే ముందు వాగ్దానమిస్తాడు, తరువాత వాగ్దానాన్ని నెరవేరుస్తాడు. అది నెరవేర్చి, దానిని పరిశుద్ధ గ్రంథములో వ్రాసియున్నాడు. దీనిని మీరు నోట్ చేసికోండి. దేవుడు అబ్రహముకు చెప్పాడు, నీ సంతతి 400 సం॥లు బానిసలుగా ఉంటారని తరువాత వారిని విడిపించెదననెను. దీనిని మోషేద్వారా చేసెను. జాగ్రత్తగా గమనించండి. దేవుడు వాగ్దానాన్ని నెరవేర్చి పరిశుద్ధ గ్రంథములోనే ఉంచియున్నాడు. ఈ అంత్య సమయమునందు జీవిస్తున్న ప్రజలు ఆవాగ్దానాన్ని నెరవేర్చ బడుటను చూచి

మీరు వెళ్లిపోవచ్చు. నేను మిమ్ములను బలవంతముచేయుట లేదు. దేవుని ప్రేమను బట్టి చెప్పుచున్నాను. మీరు ప్రభువును ఇంతకు ముందు వెతకనట్లు ఇప్పుడు వెతకండి **ప్రతి ఒక్కరి జీవితములో దేవునితో సంబందము ఉంచుకొనండి. దేవునితో ఐక్యత పొందుడి.** అంటే ఉద్యోగాన్ని వదలమని నేను చెప్పుట లేదు. ఏంచేస్తున్నారో అది చేయండి కుటుంబ వ్యవహారాలన్నీ గమనించండి. కానీ ప్రతీ దినము దేవుని సన్నిధియందు ఒంటరిగా ఒక గంట సేపు గడపండి. దేవున్ని ప్రేమిస్తే మీరు ఇది చేస్తారు. కుటుంబ ప్రార్థన వేరే, ఉదయం 9గం॥ మధ్యాహ్నము 12గం॥ సాయంత్రం 3గం॥లకు చేసే ప్రార్థన వేరే, రాత్రి సమయమందు చేసే కుటుంబ ప్రార్థనవేరే. ఒకగంట సేపు గడపండి. దేవున్ని ప్రేమిస్తే మీరు ఇది చేస్తారు. దేవునితో మీరు ఒంటరిగా ఐక్యత పొందాలి. ఎక్కువ సేపు గడిపితే ఇంకా మంచిది. మీరు ఈ విధంగా చేయకపోతే నేను ఖచ్చితంగా చెప్పగలను మీలో దేవుని ప్రేమ లేదని. ఇది ఇతరుల మంచికి చెప్పుట లేదు మీ మంచికే చెప్పుచున్నాను. కొంత మంది దీనిని చేయడం లేదు. ఇక్కడికి వస్తారు, పాటలు పాడి కేకలు వేస్తారు, సంస్థాగత సంఘములో చేసినట్లు, ఇది తప్పు దేవునితో ఐక్యత పొందండి. దేవుడు మీకు అతి సమీపములో వచ్చి ఉన్నాడు. దేవుడు పెండ్లి కుమార్తెకు ఇది నిజమని దేవుడు నిరూపిస్తున్నాడు. దీనిని మీరు పోగొట్టుకుంటే మీరు ఒక దిక్కు నుండి మరొక దిక్కుకు వెల్లవచ్చు. తలక్రిందులుగా నిలబడవచ్చు, కానీ దీనిని చూడలేరు. ఇప్పుడు ఆసమయము ఆసన్నమైనది. ప్రజలు ఈ సందేశమును ఎలా విశ్వసిస్తున్నారో, ఎలా విశ్వసించాలో ఆరీతిగా విశ్వసించడం లేదు. వేలూరులో ఉన్న ఈ చిన్న మంద దేవుడు విశ్వసించిన రీతిలో విశ్వసించి ఉంటే ఈ రోజు కూటానికి అందరూ వచ్చి ఉండేవారు. కొంతమంది చెప్పవచ్చు నేను ఇంట్లోనే ప్రార్థన చేసుకొంటానని. కాని మీ ప్రార్థన నీ ఇంటి గడప దాటి వెల్లదు. మీ ప్రార్థన అంగీకరింపబడదు. ఎందుకంటే దేవుడు సంఘములో ఏది సాధించాడో దానిని గ్రహించలేదు ఇంట్లో క్రీస్తుబ్రెన్హాం ఫోటోపెట్టుకోవచ్చు, కానీ ఆలయానికి రాకపోతే దేవుని నుండి నిన్ను నీవే దూరము చేసికొనుచున్నావు. ఇక్కడ కూర్చొన్నవారు చాలా మంది చిత్తూరు నుండి వచ్చిన వారు. బయటి ఊర్లనుండి వచ్చినవారు. ఇప్పుడు సందేశానికి వద్దాం. ఒరిస్సా నుండి ప్రియమైన పరిశుద్దులు వచ్చివెలిరి వారితో



3. మీలో ఉన్నటువంటి శక్తి ఏమిటనియు 4. మీలోని అధికారము ఏమనియు 5. పరలోక రాజ్యములో మీ స్థానము ఏమనియు 6. మిమ్మును ఎదురించు శక్తి ఈ లోకములో లేదన్న సత్యమును స్పష్టముగాను, నిశ్చయముగాను గ్రహించి, యుద్ద భూమిలో ఓడింపబడని పరాక్రమ వంతులుగా అడుగిడుటకు మీరు ప్రకాశవంతమైన (ఎఫెసి 1:17) మనోనేత్రములను పొందుటకు ఈ చిన్న సందేశమును ఇప్పుడు మీకు వ్రాస్తున్నాను.

ఈ భాగ్యము ఏ కాలములో ఏమానవునికి పాత నిభందన ప్రవక్తలకు, ఆది అపోస్థలులకు, సంఘ దూతలకు ఏడు సంఘపు కాలములో నివసించిన ప్రజలకు ఇవ్వబడనటువంటి భాగ్యము అని నీవు మొట్ట మొదటిగా గ్రహింపవలెను.

ఈ భాగ్యము క్రీస్తుబ్రెన్హాం రక్తము ద్వారా విమోచింపబడి ప్రధాన దూత స్థితికి తీసుకొని రాబడి క్రీస్తుబ్రెన్హాం రక్తము క్రింద అతిపరిశుద్ద స్థలములోనికి తీసికొని రాబడి షెకీనా మహిమలో ఉన్నటువంటి మీకు మాత్రమే ఇది స్వంతముగానున్నది.

ఈ దినములందు వీటిని స్పష్టముగా గ్రహించి ధైర్యముతో పరాక్రమముతోను కార్యములను చేయుటకు క్రీస్తుబ్రెన్హాం **" The ever Present water from the rock "** బండ నుండి నిత్యము ఊరెడి నీరు అనే నీ కిచ్చిన సందేశమును ప్రతి రోజు అనేక సార్లు చదివి ప్రభువు నామమును మహిమ పరిచి దీనిని స్వతంత్రించుకొనుము.

ఈ సందేశమును ఆంగ్ల పుస్తకము నుండి ప్రతి పంక్తిని తెలుగులో (153-160 పేరా) విశదీకరించెదను.

ఎంత వరకు ఎంత మీ విశ్వాసమును బయలు పరచెదరో అంతకు అంత శక్తిని పొందుదురు. ఎందుకంటె మీలో ఆకాశము మరియు భూమి యొక్క సామర్థ్యము నివాసముగానున్నది.

" దేవుడు మీలో నివసించుచున్నాడు." అన్న ఈ నిజమును ఏదో అని స్పర్శ జ్ఞానము లేని విధముగాను తీసికొనకూడదు. ఈ వాక్యములను నిశ్చయముగాను స్పష్టముగాను అర్ధము చేసికొనుటకు పరిశుద్ధ గ్రంథములో కొన్ని గుర్తులను చెప్పుచున్నాను.

" యెహోవా నూను కుమారుడును మోషే పరిచారకుడైన యెహోషువకు ఈలాగు సెలవిచ్చెను. నీవు బ్రతుకు దినము లన్నిటను ఏమనుష్యుడును నీఎదుట నిలువలేక యుండును. నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడై యుందును" (యెహోషువ 1:1-17)

యెహోవా గిద్యోనుకు తోడై యుండెను (న్యాయధిపతులు) ప్రభువు కడవరి ఆలయమును కట్టిన యూదా నాయకుడైన జెరుబ్బాబేలుకు ప్రధాన యాజకుడైన యెహోషువకు కూడా తోడై యుండెను. యెహోవా పాత నిబంధన ప్రవక్తలకు తోడైయుండెను.

ఏడు సంఘ కాలములలో అపోస్తలులు మరియు పరిశుద్ధులపై దేవుడు తన యొక్క సకల సంపూర్ణతను సంఘములో కుమ్మరించకుండ అత్మయొక్క ప్రధమ ఫలమైన స్వాస్థ్యము యొక్క సంచకరువును మాత్రమే కుమ్మరించెను. పరిపూర్ణ దేవుని కుమారులు కారు వారు. కనుక వట్టి బిడ్డల ఆహారమును భుజించుచుండిరి. **ఉరుముల రహస్యమే దేవుని బలమైన ఆహారము** ఈ కోత సమయములోనే ఈ బలమైన ఆహారమును మనకు ఇచ్చి, బిడ్డలుగానున్న మనలను బలమైన ఆహారమును భుజించునట్లు చేసి మనలను ముదిరిన గోధుమ గింజలుగా చేసి, మనలను పరిపూర్ణ క్రీస్తులుగా చేసియున్నాడు, మనమే పూర్ణ దేవుని కుమారులుగా ఉన్నాము.

నీవు పూర్ణ దేవుని కుమారునిగా ఉన్నావు. యేసుక్రీస్తులో ఉన్న అదే అభిషేకము అదే అధికారం నీలో పరిపూర్ణముగా కుమ్మరించబడియుండుటను గ్రహించుకొనుము పాత నిబంధన ప్రవక్తలకు, నీకు ఉన్న వ్యత్యాసము అర్థంచేసికో!

**-సహో॥ఎన్.థామస్, 7వ దూత, వెల్లూరు**



తండ్రియొద్ద నుండి వచ్చాను తిరిగి తండ్రి యొద్దకేవెళ్ళిపోవు చున్నానన్నాడు. ఆ సమయాన్ని ఆయన గ్రహించి యుండెను అదేవిధముగా క్రీస్తు బ్రెన్‌హాం తన పరిచర్య యొక్క ముగింపును గ్రహించి యుండెను. "లీడర్‌షిప్" అనే సందేశాన్ని ఆయన ప్రసంగించిన తరువాత స్టేజి మీదికి వచ్చి ఇదేనాయొక్క ఆఖరి సందేశము కావచ్చు అని ఆయన తన చేతినెత్తి ఊపి, ఆయన అందరికి గుడ్‌బై...శెలవు.. అని చెప్పాడు. ఎందుకంటె ఆయనకు ఆ సమయము తెలుసు. **అదే విధముగా నిజమైన పెండ్లి కుమార్తె తాము వెల్లు సమయమును నిశ్చయంగా గ్రహించును.** ఎందుకంటె, యేసుక్రీస్తులో ఉన్న అదే అభిషేకము క్రీస్తు బ్రెన్‌హాంలోనికి వచ్చింది. క్రీస్తు బ్రెన్‌హాంలోని అదే అభిషేకము పెండ్లి కుమార్తె లోనికి వచ్చింది. యేసుక్రీస్తు భూమిలో నాటబడినటువంటి మొదటి గింజ, క్రీస్తుబ్రెన్‌హాం కోత యొక్క ప్రథమ ఫలముగా ఉన్నాడు. అదే ఆత్మ, -కానీ వేరు వేరు శరీరాలలో, అదే దేవుడు కానీ వేరువేరు శరీరాలలో. దేవుడు ఆత్మ రూపములో ఉన్నాడు. ఆయనను ఎవరూ చూడలేదు, చూడరు, చూడబోరు. కానీ ఎవ్వరూ చూడనటువంటి దేవుడు. ఎవ్వరూ దెగ్గరకు వెల్లనటువంటి వెలుగులో నివసించే దేవుడు ఈ రోజు పెండ్లి కుమార్తెలో నివశిస్తున్నాడు.

యేసు క్రీస్తులో ఉన్న అదే దేవుడు, క్రీస్తుబ్రెన్‌హాంలో ఉన్న అదేదేవుడు ఇప్పుడు చిన్న మందలోనికి వచ్చి యున్నాడు. దేవునికి మహిమ కలుగునుగాక! అందువలననే క్రీస్తు బ్రెన్‌హాం అంత్యదినమందు భూమి మీద నడయాడునని చెప్పెను. అంత్య దినమందు పెండ్లి కుమార్తె రూపంలో ప్రభువు భూమి మీద నడయాడునని చెప్పెను. అనేక ప్రవచనములను ఒకటి తరువాత ఒకటి నెరవేర్చి ముగిస్తున్నాడు. ప్రియులారా! ఈరోజు అనేక ప్రవచనాలు నెరవేర్చ బడినవి అనేక కార్యములను దేవుడు మనకు బయలు పరచియున్నాడు. ఇంకా అనేక కార్యములను గ్రహించలేకున్నాము.

కనుక చెప్పే విషయాన్ని మనసు ఉంటే గ్రహించండి. ఈ సందేశము నిజముగా దేవుని వద్ద నుండి వచ్చినది అని తలిస్తే మిమ్మును మీరు తగ్గించుకొని వాక్యమును విధేయతతో గ్రహించి దాని ప్రకారము జీవించండి, అట్లు లేనియెడల

ప్రసాధింపబడలేదు అని ఎవరుచెప్పుదురు? -ఇది 2800సం॥ ముందు జరిగిన ఒక సంఘటన. దేవుడు వాగ్దానము చేసి దానిని నెరవేర్చి మనకు దానిని పరిశుద్ధ గ్రంథములో ఉంచి యున్నాడు. నిజమైన సంఘటనలు జరుగుననడానికి సాక్ష్యంగా ఆయన నీడగాను ఎంత అద్భుతముగా ఉంచియున్నాడు. ప్రభువుచిత్తమైతే చంద్రుడు, సూర్యుడు ఏలాగు ఒక గురుతులుగా ఉన్నారని ఈ రోజు చెప్పబోతాను.

ఒక్క నిమిషము ప్రార్థన చేస్తాము-మమ్మును ప్రేమించు మా మంచి ప్రభువా మీసామర్థ్యము కల్గిన నామమునకు స్తోత్రము. ఈ మహిమకరమైన సమయమునకై మిమ్మును స్తుతించుచున్నాము. పరలోకమందున్న దేవుడు ఇక్కడికి దిగి వచ్చి మమ్మును ఆవరించి ఉండుటకుగాను మిమ్మును స్తుతించుచున్నాము. ఇక్కడికి వచ్చినటువంటి ఒక్కొక్కరి కొరకు మిమ్మును స్తుతించుచున్నాము. ప్రభువా ఎక్కడైతే క్రీస్తు బ్రెన్‌హాం నామమున ఆరాధించుచున్నారో మీరు అక్కడ ఉండి వారిని ఆశీర్వదింపవలెనని ప్రార్థించుచున్నాను. ఈ దినమునందు ప్రతి ఒక్కరూ దేవునికి సమీపముగా జీవించునట్లు చేయుము. ఈ దినము నుండి ప్రతి ఒక్కరు మీలో లీనమై కోడి పిల్లలు ఆశతోవచ్చినట్లు గ్రహించిన వెంటనే తల్లి రెక్కలక్రింద ఆశ్రయంపొందు విధముగా, మేము మీలో ఆశ్రయము పొందునట్లుగా మేము వాక్యములోనికి వచ్చునట్లు ప్రతి ఒక్కరికి జ్ఞానము ప్రసాదించుము. మీరు ఇచ్చిన వాక్యము కొరకు మిమ్మును స్తుతించుచున్నాము. క్రీస్తుబ్రెన్‌హాం నామమున ప్రార్థిస్తున్నాము. ఆమెన్ (సంఘము పాటపాడెను).

దేవుని నామమునకు మహిమ కలుగును గాక! జీవము గలిగిన క్రీసుబ్రెన్‌హాం నామమునకు స్తోత్రము కల్గును గాక! జీవముగల దేవుడైన క్రీస్తు బ్రెన్‌హాం నామమున శుభాకాంక్షలు తెల్పుకొంటున్నాను.

ప్రియమైన సహోదరీ, సహోదరులారా! మనము విశేషమైన సమయము నందు జీవించుచున్నాము. ఈ లోకమును వదిలి వెల్లు సమయమునందు జీవించుచున్నాము. ఈ లోకమును వదిలి వెల్లు సమయమునందు జీవించుచున్నాము. ప్రభువైన యేసుక్రీస్తు తన సేవ అంతములో నేను నా



## 8. క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువు అని ప్రకటించుచున్న జనులలో మనస్సాక్షి మసకబారుచున్న సమయము

ఈ రోజులలో పంపబడుచున్న ప్రతిఒక్క చిన్న చిన్న సందేశముల ద్వారా పరిశుద్ధుల కొరతలందు సహాయపడి, ఒకరియందు ఒకరు పొందు గౌరవమును చూడుడి అను క్రీస్తు బ్రెన్‌హమ్ గారి వాక్యమును నెరవేర్చుటకు ప్రతినెల ప్రతిఒక్క చిన్న మందలోనూ తనతన వంతున సహాయములను సహో. పిచ్చయ్య, అనగా సహో, పిచ్చయ్య అను తిరుచ్చిలోని అడ్రసుకు కానుకలను పంపించండి అని తెలిసియుండియు విశ్వాసులు ఆ పనిచేయకుండుట చాలా సిగ్గుచేటుగా ఉన్నది.

వేలూరులోని చిన్న మందకూడా ఈ కార్యమును నెరవేర్చక పోవుట సంఘకార్యమును గమనించు పెద్దలు వారి బాద్యతారహిత గుణమును చూపుచున్నది. సంఘమునకు సిగ్గుగానుయున్నది.

అన్ని సంఘములలోని జనులు అధిక ఇబ్బందిగా జీవించు చుండినను తనవంతు వీలు అయిన వరకు ఖచ్చితంగా ఇవ్వండి మంచి వసతి కలవారు ఇద్దరో లేద ఒక్కరో మిా వంతు సహాయమును పరిశుద్ధులకు ఇచ్చుటకు మనసులేక ఆధనమును దాచిపెట్టు వారుగా వున్నారు.

" ఇయ్యుడి అప్పుడు మిాకియ్యబడును" -లూకా 6:38

" బీదలను కనికరించు వాడు యెహోవాకు అప్పిచ్చువాడు". సామెతలు 19:17

" బీదల కిచ్చువానికి లేమికలుగదు, కన్నులు మూసుకొను వానికి బహుశాపములు కలుగును". -సామెతలు 28:27

ఇటువంటి ప్రభువు (నీతిని) వాక్యమును మీరు గ్రహించని వారుగా ఉన్నారు. పరిశుద్ధుల కొరతలలో సహాయపడకుండ తన ధనమును దాచిన వారి ధనము నశించిపోవు సమయము ఆసన్నమైనది. ఇటువంటి వారు ఎత్తబడుటలో కూడా వెల్లలేరు.

మన ఐక్యములో ఉండిన ఒక సోదరుని యొక్క కుమారునికి అమెరికాలోని వృద్ధ విధవరాలు ధన సహాయము చేయుటకు బాధ్యతను వహించారు. ఆవృద్ధురాలు చాలా పేదరాలు అయినను పేద పిల్లలకు సహాయపడవలెను అని మనుష్యులపై ఉన్న అభిమానముతో తన ఉదయపు వేళ ఆహారమును నిలిపివేసి ఆ యొక్క ఆహారముకు అయ్యే ధనమును సేకరించి ప్రతినెల వరుసగా ఈ బాలునికి పంపించు చుండెను.

ఆపేద విధవరాలు ఇండియాలోని ఒక బాలుడిపై చూపించిన శ్రద్ధవలే ఈ రోజుల్లో క్రీస్తు యొక్క స్థానమును పొందియున్నామని చెప్పుచున్న విశ్వాసులకు కూడా మిగిలిన పరిశుద్ధులపై అటువంటి శ్రద్ధ లేదు అనేది చాలా సిగ్గుచేటు.

ఎటువంటి కష్టములో జీవించియున్నను వారములో ఒకసారి ఉపవాసము ఉండి ఆ డబ్బును సేకరించి నెలకు ఒకసారి సంఘకాపరివద్ద యిచ్చి ఆ ధనమును (సహా॥ పిచ్చెయ్య) అతనికి పంపించవలెను.

సహాయపడు వారు దాని ఫలమును పొందుదురు. తన ధనమును పరిశుద్ధుల కొరతలలో పంచుకొనక తన హృదయమును కఠిన పరచుకొనిన వారును దానికి తగిన ప్రతిఫలమును పొందు సమయము ఇప్పుడు ఆసన్నమైనది.

"ఇదిగో త్వరగా వచ్చుచున్నాను వాని వాని క్రియలచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది. ప్రకటన 22:12

"ఇక నిజముగానే సమయము లేదు! అందువల్ల నీవు అధిక జాగ్రత్త వహించు" కావున నేను అనేక సం॥ములుగా రాత్రింబగల్లు కన్నీరు విడచుచూ ప్రతి మనుష్యునికి మానకబుద్ధి చెప్పితినని మీరు జ్ఞాపకము చేసుకొని మెలకువగా వుండుడి. అపో 20:31



సంవత్సరములుగా దేవుడు తన ప్రేమ హస్తాన్ని ఒక మానవుని సందేశముద్వారా, మరియు ఆలోచన ద్వారా తాకుచూ వచ్చాడు.

దేవుడు ఒక సందేశమును పంపినపుడు, దానిని తిరస్కరించిన వాడు, దేవుని యొక్క కృపను తిరస్కరించును. కాబట్టి అలాంటి తిరస్కరించిన వాడు, దేవుని యొక్క కృపను తిరస్కరించును. **కాబట్టి అలాంటి వాళ్ళ కొరకు భారంతో ప్రార్థించండి. నిజమైన విశ్వాసి చేయు పని అదే.** మారుమనస్సు పొంది నావలోనికి వచ్చునట్లు ప్రార్థించండి. ద్వారము మూయబడిన తరువాత. అయ్యో! వారు విడవబడిరే! అని బాధపడి ప్రయోజనములేదు. ఎవ్వరూ ఏమియూ చేయలేరు. ద్వారము మూయబడక ముందే ప్రార్థించండి. ద్వారము పూర్తిగా మూయబడుచున్నది. ఇప్పుడు మనము లేచి నిలబడి పరిశుద్ధ గ్రంథము నుండి ఒక భాగాన్ని చదువుదాము యెషయగ్రంథము 25:6-9 వరకు "ఈ పర్వతము మీద సైన్యములకు అధిపతియగు యెహోవా సమస్తజనములనిమిత్తము క్రొవ్విన వాటితో విందుచేయును. మడ్డి మీదనున్నద్రాక్షారసముతో విందుచేయును, మూలుగుగల. సమస్త జనముల ముఖములను కప్పుచున్న ముసుగును, సమస్తజనములమీద పరచడిన తెరను ఈ పర్వతము మీద ఆయన తీసివేయును. మరెన్నడునూ ఉండకుండ మరణమును ఆయన మ్రింగివేయును, ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖము మీది బాష్ప బిందువులను తుడిచివేయును. భూమి మీద నుండి తన జనుల నిందను తీసివేయును. ఈ లాగున జరుగునని యెహోవా సెలవిచ్చుచున్నాడు. ఆదినమున జనులీలాగందురు–"ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొనియున్న మనదేవుడు. మనము కనిపెట్టుకొనియున్న యెహోవా ఈయనే ఆయన రక్షణను బట్టి సంతోషించి ఉత్సహింతము".

క్రీస్తుబ్రెన్హాం సందేశము నుండి ఒక చిన్న భాగము మూడవ యాత్ర అనే సందేశము నుండి 17వ పేజి–"దేవుని వాక్యము నెరవేర్చబడుటను చూచినపుడు, అది ఎంత అద్భుతముగానున్నది అది దేవుని ఆత్మవలన

ఎవ్వరూ దేవుని వద్దనుండి తప్పించుకొన లేరు. మీరు గొప్ప భాగ్యము పొందిన వారు ఎందుకంటే, దేవుడు మిమ్మల్ని ఈ భాగ్యములోనికి నడిపించాడు (సంఘము పాట పాడెను). ఇది మిక్కిలి ఆశీర్వదింపబడిన సమయము, ఇది మిక్కిలి భయంకరమైన సమయము ఈ లోకములో ఉండే జనుల గురించి కాదు, క్రైస్తవుల గురించికాదు, ప్రవక్త బ్రెన్‌హాంను విశ్వసించిన వారిని గురించి కాదు. **క్రీస్తుబ్రెన్‌హాం ప్రభువని చెప్పుచూ ఈ సందేశమును గ్రహించిన వారిని గురించి బాధపడుచున్నాను.** వారియొక్క దయనీయమైన స్థితినిబట్టి, ఈ యొక్క దయనీయమైన స్థితినిబట్టి. ఈ యొక్క సందేశాన్ని బలవంతంగా రుద్దడము లేదు. ఎవరికి ఇష్టముందో వాళ్ళు వచ్చి కూర్చోవచ్చు. ఎవరికి ఇష్టంలేదో వారు తిరస్కరించవచ్చు. ఈ సత్యాన్ని విశ్వసిస్తే వాక్యము లోనికి రండి, విశ్వసించకపోతే అది వారి ఇష్టం. ఈ సందేశాన్ని ఎలా అంగీకరిస్తారో దానిని బట్టి మీరు మీ యొక్క ఫలితాన్ని పొందుతారు.

యేసు క్రీస్తు చెప్పలేదా? అన్యాయము చేయువాడు ఇంకనూ అన్యాయమే చేయనిమ్ము, అపవిత్రుడైనవాడు ఇంకనూ అపవిత్రునిగానే ఉండనిమ్ము. "ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను వానివాని క్రియలచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధ పరచిన జీతము నా యొద్ద ఉన్నది". – అతిత్వరలో ఇది నెరవేర్చబడును. **ఒకప్పుడు ఈ చిన్న మందలో ఏకమనస్సును, ఐక్యతను పొందుదురని ఎదురుచూశాను. ప్రార్థించి ప్రయత్నించాను కానీ దానిని వదలి వేశాను. ఎందుకంటే రెండు విధములైన ఆత్మలు పనిచేయుచున్నవి. విశ్వాసులు, విశ్వాసము ఉండేటట్లు నటించే వారు.** **Believers and Make Believers** ఈ సంఘములో ఉన్నారు. అది నీకు దేవునికి ఉన్న వ్యక్తిగత విషయము.

సందేశము ఇచ్చు వానిని చూడవద్దు సందేశమును చూడుము. ఏమీ జరుగనట్లు ఉన్నది, కానీ ఏదో జరుగుచున్నది. దీనిని నిజమైన విశ్వాసి చూసి అర్థం చేసుకోగలుగుతాడు. దేవునికి మహిమకలుగును గాక! ఇన్ని



ఇప్పుడు దేవుని కృప లోకములోనుండి తీసివేయబడినది
దేవుని కృపా స్థానము తీర్పు స్థానముగా మార్చబడినది.
దేవుడు తన కృపా స్థానము విడచి ఇప్పుడు ఈ లోకముకు తీర్పు తీర్చుటకు న్యాయాధిపతిగా వచ్చుచున్నాడు.

"దేవుని కోపాగ్ని చాలా భయంకరమైనదని "క్రీస్తు బ్రెన్‌హాంగారు చెప్పినారు కదా! దేవుని ఉగ్రత అనుకోపము ఇప్పుడు లోకములో దిగి ఉన్నందు వలననే ఎక్కడ చూచినా జనులు రక్త ప్రవాహముతో నశించుచున్నారు.

యుద్ధముల ద్వారా, అక్కడక్కడ బాంబు పేలుళ్ళ ద్వారా, గొప్ప భవనములు కూలుట ద్వారా, కారు, బస్సు, రైలు, బండ్లు, విమానము, పడవలుమునుగుట ద్వారా భూకంపముల ద్వారా, అగ్నిపర్వతములు పగులుట ద్వారా. హత్యల ద్వారా, కరువులద్వారా జనులు నశించుచున్నారు.

లోకమంతటా గొప్ప దేశపు ప్రజలును, రక్షణలేని దానివలన భయంతో అధైర్యముతో జీవించుచున్నారు.

ఇటువంటి కార్యముల ద్వారా దేవుని చేవ్రాత " అన్ని గోడలపై " వ్రాయబడి యుండుట చూచుచున్నారే!

"సందేశముతిరస్కరించబడి, వర్తమానికుడు తిరస్కరింప బడునటువంటి స్థితి ఏర్పడును". అని క్రీస్తు బ్రెన్‌హాంగారు చెప్పియున్నారే!

"దేనిని కోల్పోయిననూ ఎత్తబడుటలో వెళ్ళుటను కోల్పోకుండ నిన్ను కాపాడుకో" ఈ లోక స్నేహమును వదిలిపెట్టుడి.

ప్రతిరోజు ప్రభువు సన్నిదిలో వేచియుండుడి, ప్రభువు యొక్క భయములో జీవించుము మెలకువగల వారుగా వుండి మీ యొక్క దీపములోని నూనెను కాపాడుకోండి.

ఇదిగో పెళ్ళికుమారుడు వచ్చుచున్నాడు ఆయనను కలుసుకొనునట్లు సిద్దము గల వారు మెలకువ కలిగి యుండుడి.

యేసుక్రీస్తు యొక్క జననము కన్నా ఈ ముందు దూత యొక్క దైవ సేవ అతి సాధారణంగా యుండును ఈ క్రీస్తుబ్రెన్‌హాం కలిగిన ఈ సేవను చూచి తప్పి పోకండి.

పైన చెప్పబడిన కార్యమును దేవుని హెచ్చరికగా తెలుపుచున్నాను.

ఈ యొక్క హెచ్చరికలన్నియు దేవునిచే ఎన్నుకోబడినటువంటి 700 మంది పెళ్ళి కుమార్తె పాలిభాగస్తులకు మాత్రమే. మిగిలిన వారందరూ దేవునిచే ముందుగానే విడువబడిన వారుగా ఉన్నారు. జాగ్రత్తగా మారుమనస్సు పొందుము మారు మనస్సు పొందని వారిపై తీర్పు వ్రేలాడుచున్నది.

**–సహో॥ఎస్. థామస్, 7వ దూత, వెల్లూరు**



బయలు పడవచ్చు. ద్వారము మూయబడుటకు ఎదురచూచుచున్నాము. ద్వారము పూర్తిగా మూయబడుచున్నది. ఆస్థితిలో ఇప్పుడున్నాము. దేవుని యెడల భయము కలిగి ఉండండి. మీ యొక్క జీవితాన్ని దేవునికి పరిశుద్ధంగా ఉంచండి. **మీ గురించి గొప్పలు చెప్పుకోవద్దండి. దేనిని గురించి గొప్పలు చెప్పుకోవద్దండి. ఈ మట్టి నుండి తీయబడ్డాము, ఈ మట్టిలోనికి, పోవలసిన వాళ్ళము.** దేవుని కృప యొక్క ఐశ్వర్యము మనలను రక్షించింది. అతి త్వరలో దేవుని యొక్క విమోచనా పథకమును లోకము చూడబోతోంది. ఇంత వరకు చూడలేదు. ఇప్పుడు చూడబోతుంది.

దేవుడు ఇంతవరకు ఈ సత్యము సామాన్యమైనరీతిలో పంపించాడు. కాబట్టి ఈ లోకములో ఉండే జనులు, **క్రీస్తుబ్రెన్‌హాంను విశ్వసించే వారు కూడా ఈ సందేశమును చాలా తేలికగా తేసికొనిరి.** అతి త్వరలో ఈ సందేశము యొక్క గొప్పతనము బయలు పరచబడబోతోంది. మనము ద్వారము పూర్తిగా మూయబడుటకు ఎదురుచూస్తున్నాము. క్రేస్తుబ్రెన్‌హాం ముద్రలు విప్పినప్పుడు కృపయొక్క ద్వారము మూయబడుటకు ఆరంభమైనది అనెను. కాని ఇప్పుడు కృప యొక్క ద్వారము పూర్తిగా మూయబడుచున్నది. ఇది దేవుని యొక్క సామర్థ్యము భూమిపై నడచుటలో మనము జీవించుచున్నాము. మనము సామాన్యమైన ప్రజలము ఇతరుల చేత హేళన చేయబడుచున్నాము. కానీ దేవుడు మనలను పిలచుకొన్నాడు. కాబట్టి దేవుని పెండ్లి కుమార్తె దేవుని యొక్క సామర్థ్యముతో భూమిపై నడచుచున్నది. దేవునికి మహిమ కలుగునుగాక!

అన్ని నాశనము కాబోవుచున్నవి. నిన్న సింహాసనము మీద కూర్చొనిన వాళ్ళు ఈ రోజు కటకటాల వెనుక ఉన్నారు. తమిళనాడులో నిన్నటిదాకా పరిపాలించినవారు ఈ రోజు ఖైదీలుగా జైలులో ఉన్నారు. ఇది అనుకోకుండా జరిగిన సంఘటన కాదు. ఏమి జరుగ బోవుతుందో దానికి ముందే మనకు చూపిస్తున్నాడు.

## 22. ముసుగు తొలగించడము ముగించబడినది

దేవునికి మహిమ కలుగును గాక!

ఇది ప్రభువు చెప్పినట్లు, ఈ ఉజ్జీవములో పాల్గొనిన వారు, ఈ ఉజ్జీవమును నిజంగానే పొందిన వారు అనేకులు. మరణము వారి కాళ్ళక్రింద ఉన్నది. ఇది సామాన్యమగు ఒక సేవ, కాని ఇది దేవుడిచ్చిన ఒక గొప్ప సందేశము, ఇది దేవుడు ఆరువేల సంవత్సరములలో ఇచ్చిన సందేశము కంటే ఒక గొప్ప సందేశము. దేవునికి మహిమ కలుగును గాక. కాబట్టి ఏ కాలములో ఏమానవునికీ ఈ భాగ్యము ఇవ్వబడలేదు. ఈ ఉజ్జీవము పొందిన వారికి ఇవ్వబడినటువంటి భాగ్యము-హనోకుకు ఇవ్వబడనటువంటి భాగ్యము, ఏలియాకు ఇవ్వబడనటువంటి భాగ్యము నీకు ఇవ్వబడినది.

ఇవి ఒట్టి మాటలు కావు ఇది నా అనుభవము, నిజంగానే జీవితాన్ని దేవునికి అంకితం చేసిన వారి అనుభవంగా ఉంది. అతి త్వరలో దీనిని మనము లోకానికి నిరూపించబోవుచున్నాము. మరణము నా పాదముల క్రిందయు మరియూ మీ పాదముల క్రింద ఉన్నది. ఇది మా ప్రయత్నము మీ ప్రయత్నము కాదు. ఇది దేవుని యొక్క గొప్ప సాధన, క్రీస్తు బ్రెన్‌హాం ముద్రలు విప్పడం ఒక గొప్ప సాధన, క్రీస్తు బ్రెన్‌హాం ముద్రలు విప్పాడు కాబట్టి మనము విడుదల పొందాము. మనము బందింప బడినటు వంటి పక్షికాము. బ్రెన్‌హాం మరణపు గూటిని విరిచి మనకు విముక్తి కలిగించాడు. క్రీస్తు బ్రెన్‌హాం ముద్రలు విప్పాడుకాబట్టి సకల శత్రువులను మన పాదముల క్రింద ఉంచియున్నాడు. మానవుడు ముద్రలు విప్పడం దేవుని యొక్క గొప్పసాధన. ఇది సంఘానికి గొప్ప విజయము. యేసుక్రీస్తు తన మరణము, పునరుథానము ద్వారా సాతాను యొక్క తలను నలుగగొట్టాడు. క్రీస్తు బ్రెన్‌హాం ముద్రలు విప్పుటద్వారా మానవుడు సాతాను తలను నలుగగొట్టాడు.

లోకము చూడనటువంటి పరిశుద్ధాత్మ యొక్క సామర్థ్యము బయలు పరచబోతుంది. ఏ సమయము లోనైనా దేవుని యొక్క సామర్థ్యము





ప్రభువు నందు ప్రియమైన వారలారా!

మహాశక్తి గల జీవము గల మన ప్రభువైన క్రీస్తుబ్రెన్‌హం నామమున మీకు శుభాకాంక్షలు.

ప్రభువు ఆజ్ఞాపించిన ప్రకారము చివరి హెచ్చరికగా ఈ చిన్న సందేశమును పంపుచున్నాను. ఎత్తబడుటలో తీసుకొని పోవుటకు ఒకే మార్గము తగ్గించుకొనుట (హీనస్థాయి గల)(వినయము) కావున ప్రతి ఒక్కరు " వినయము, తగ్గించుకొనుట" అను వస్త్రమును ధరించుకొనండి. బైబిలు చెప్పుతుంది-ఎవరైతే పరిహారదినపు పండుగ సమయంలో తగ్గించుకొనలేదో వారందరు నాశనమయిరి.

ఈ చివరి హెచ్చరిక మీరు పొందుట ద్వారా ప్రతి ఒక్కరు మేల్కొని, డెస్పిరేషన్లోనికి రండి. పెందలకడనే లేచి ప్రార్థించండి. **భార హృదయముతో పెండ్లికుమార్తెలోని ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థించండి.** నీలో వున్న నూనెను కాపాడుకొని భద్రపరచుకొనుము. నూనెలేని వారు ఎవరో వారందరు నూనెతో నింపబడుడి. మీలోని దైవ ప్రేమను కనబరచుచూ ప్రేమ, సమాధానముతో జీవించండి. అవసరతలో ఉన్న వారికి సహాయం చేయండి. మందమతులు కాక జాగ్రత్తగా మేల్కొల్పుతో వుండుడి. కీడుకు ప్రతికీడు చేయక మంచిని చేయండి.

దేవుడు నీతో చెప్పిన ప్రతి దానికి లోబడుడి. ఎన్నడూ వెతకనంతగా మరి ఎక్కువగా ప్రభువును వెతకండి. ప్రార్థన ద్వారా వాక్యమును చదువుట ద్వారా, స్పోకెన్ వర్డ్ చదువుట ద్వారా ప్రభువునందు నిలుచుట ద్వారా ప్రభువును వెతకండి. **సమయము ఆదా చేసుకొనండి. వ్యర్థమైన మాటల నుండి దూరంకండి.**

దేనిని గురించి చింత చెందవద్దు చెడు ఆత్మ (సాతానుని) త్రోవలు గమనించి దేవుని వాక్యముతో వానిని ప్రతిఘటించి జయించండి.

నీ జీవితములో ఏదైన అనారోగ్యము లేదా సమస్యలు మరియు ఉద్రిక్తతలు వచ్చిన, దేవుడు ఇచ్చిన అధికారముతో " ఈలాగు వ్రాయబడియున్నది" అని చెప్పి జయించి పూర్తి ధైర్యముతో నిర్భయముగా ముందుకు సాగండి. దేవుడు (ప్రభువు) నీ ద్వారా గొప్ప కార్యములు చేయాలని ఎదురుచూస్తున్నాడు. నీవేమో అధికారాన్ని ఉపయోగించకుండా ఉన్నావు.

అతి త్వరలో దేవుని గొప్ప రాకడ రానున్నది. నావ యొక్క తలుపు పూర్తిగా మూయబడుచున్నది. నావలో లేని వారు త్వరగా నావలోనికి రండి. నావకు బయటి వారిపై దేవుని యొక్క భయంకరమైన న్యాయ తీర్పు పడనైయున్నది.

దేవుని హెచ్చరికను నీచముగా వ్యర్థమైనదిగా ఎంచకండి. మొదట హెచ్చరిక పంపకుండా ఆయన ఏమియు చేయడు. మీ హృదయమును కఠిన పరచుకొనవద్దు. దేవుని హెచ్చరికకు వినయ హృదయము గల వారుగా ఉండండి. దేవుడు చెప్పిన ప్రతిది చేయుటవలన హనోకు దేవునితో నడిచెను. హనోకు వలె నీవు కూడా దేవునితో నడిచినట్లయితే హనోకు దేవునియొద్దకు ఎత్తబడినట్లు నీవును ఎత్తబడుదువు.

సంఘములో పనిచేయుచున్న అబ్షాలోము ఆత్మను గురించి జాగ్రత్తపడుము. అబ్షాలోము ఆత్మ కపట ప్రేమతో మాట్లాడి, ఆ కాలములో వాక్యముగా ఉన్న వారిని దావీదు నుండి వేరు చేసెను. చివరికి ఆ ఆత్మ అబ్షాలోమును, అతని ప్రజలను నాశనమయిరి. ప్రతి ఆత్మను యోచించి వంచన, మోసము చేయు ఆత్మనుండి దూరముగా ఉండుము. వాక్యముతో ఐక్యమయి త్వరలో నావలోనికి రమ్ము.

దావీదు నా యిష్టానుసారుడైన మనుష్యుడని దేవుడు సాక్ష్యమిచ్చెను. దావీదు వలె దేవుని ఇష్టానుసారుడైన కుమారుడుగా, కుమార్తెగా వుండి, ప్రభువును కలసికొనుటకు సిద్ధపడుడి.

"మనము దీనిని చేసి తీరాలి! ఓ దయచేసి దీనిని చేయండి. చెవియొగ్గండి! మిగిలిన కార్యములన్ని రెండవదిగా వుండనీ, మీ యొక్క యిల్లు,



ఎంతసేపుపడుతుంది. అంతే సమయము. కాబట్టి ప్రియులారా మెలకువతో నుండండి. జాగ్రత్తగా నుండండి. దేని గురించి అధైర్యపడవద్దు. ప్రభువుకు మిమ్ములను సమర్పించి జీవించండి. అదే నిజమైనటువంటి పెళ్ళి కుమార్తె. **ఈ లోకము నుండి తనను వేరుపరచుకొని ప్రభువుకు అప్పగించి ప్రభువు పరిశుద్ధడుగా నున్నట్లు తనను పరిశుద్ధుడుగా గావించుకొని ఇప్పటికే ఒకకాలును మహిమలో వుంచేవారే పెళ్ళికుమార్తె.**

కాబట్టి త్వరలో ఏదో ఒక కార్యము జరుగబోవుచున్నది. సిద్ధముగా నుండండి మెలుకువతో నుండండి. దానిని పోగొట్టుకొనవద్దండి. ప్రార్థన చేసుకుందాం.

జీవముగల దేవుడును, ప్రభువులకు ప్రభువును రాజులకు రాజు అయిన క్రీస్తు బ్రెన్‌హాం యొక్క కృప నిన్న, నేడు, అతిత్వరలో ఆయనను ముఖాముఖిగా దర్శించు వరకు, మన ప్రతి ఒక్కరికి తోడై కాపాడి నడిపించును గాక ॥ఆమెన్॥

మన నమ్మకానికి, మన నిరీక్షణకు పాత్రుడైన క్రీస్తుబ్రెన్‌హాం జీవముగల దేవుడు. ఆయన నామము మహిమగలది. ఆయన వాక్యము సత్యము ఆయన యొక్క చిత్తము నిశ్చయముగా నెరవేర్చబడును. ఈ దినమందు ఆయన బిడ్డలకు దేవుడుగా వున్నాడు. తన బిడ్డలకు వచ్చే చీకటిని వెలుతురుగాను, చెడును మంచిగాను, కన్నీటిని సంతోషముగాను, మార్చుచున్నాడు, క్రీస్తుబ్రెన్‌హాం ఒక్కడికే సకలస్తుతి, మహిమ, రాజరికము ఇప్పుడు ఎల్లప్పుడు వుండునుగాక,

క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువులకు ప్రభువు, రాజులకు రాజుగా అభిషిక్తుడుగా నుండుట వలన ప్రతి ఒక్కరి హృదయం దేశాన్ని పరిపాలించు రాజును మొదలుకొని ప్రతి ఒక్కరి హృదయం క్రీస్తు బ్రెన్‌హాం నామము గురించి భయము చేత పీడింపబడి ప్రతి మోకాలు భయము చేత మోకరిల్లి ప్రతినాలుక క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని అంగీకరించును గాక

**–సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**

వారందరు ఏడవ సంఘకాలము లవొదికయలో మరణానికి వుంచి మనలను మాత్రము దేవుడు ఈ ఎనిమిదవ సంఘకాలమయిన ఎపెస్సుకు తీసుకొని వచ్చియున్నాడు. ఎఫెసు సంఘకాలాన్ని బయటకు తీసుకొని వచ్చి దానిని మహిమ దేశమునకు కలిపివేశాడు.

మనము ఇప్పుడు ఎక్కడ వున్నామంటే **ఇప్పటికే ఒక అడుగు గ్లోరి ల్యాండ్ లో పెట్టాము. ఒక కాలును ఈ లోకములో మరియొక కాలును గ్లోరిల్యాండ్ నందు వుంచి వున్నాము.** కాబట్టి దేవునియొక్క మహిమ నీ మీదకు వచ్చియున్నది. గ్లోరి ల్యాండు వచ్చిన నిత్యము అది ఇదే! ఆ కాలము అది నిత్యము.

ఈ రోజు మనమును ఏమి చేస్తున్నామంటే ఈ ఆఖరి దినములలో దేవుని మర్మములు బయలు పరచబడినపుడు క్రీస్తు బ్రెన్‌హాం ఒక కార్యమును చెప్పాడు. సూర్యుడు పడమర దిక్కున వెళుచున్నాడు ఇక కాలము (చెల్లదు) లేదను ఘట్టానికి వచ్చియున్నాము. చూశారా ఆదినమునందు క్రీస్తుయొక్క పెళ్ళి కుమార్తె క్రీస్తుతో కూడా కలుపబడే ఆ చిన్న మందలోని కూటములో నేను వుండునట్లు చేయమని ఆయన ప్రార్థించాడు. ఈ దినము మనమెవరిగా వున్నాము? క్రీస్తుతో కలుపబడుచున్నటువంటి పెళ్ళి కుమార్తె యొక్క ఒక భాగముగా వున్నాము. ఆలాగయితే మనము క్రీస్తుతో కలుపబడుచున్నాము. మనము దేవునితో కూడా కలుపబడుచున్నాము. ఇప్పుడు కాలము నిత్యముతో కూడా కలుపబడుచున్నది. ఇప్పటికే మనము ఒక కాలును గ్లోరిల్యాండ్ నందు పెట్టివున్నాము.

ఒక చేతిలో నిత్యాన్ని పట్టుకొని యున్నాము. ఈ ఆఖరి దినములందు కాలాన్ని నిత్యాన్ని కలపడానికి దేవుడు మనలను తెలుసుకొనియున్నాడు. ఇప్పుడు మనము ఏమి చేయబోవుచున్నాము. ఇప్పుడు ఇట్లా నడుస్తు వస్తున్నాము కాసేపట్లో ఏమవుతుంది ఇంకొక కాలును కూడా నిత్యత్వములో పెట్టబోవుచున్నాము. అపుడు ఎత్తుకొనబడుట జరుగుతుంది. **వెనుకనున్న కాలు ముందుకు వచ్చిన వెంటనే ఎత్తబడుట జరుగుతుంది.** దానికి ఎంతసేపు పడుతుంది ఈ చాపమీద ఒకకాలు, ఆ చాపమీద ఒక కాలు వుంది. ఈ కాలు తీసి ఇక్కడ పెట్టడానికి



యొక్క భార్య, నీ యొక్క బిడ్డలు, ఏమైన వుండనీ రెండవదిగా ఉంచండి. **దేవున్ని మొదటి స్థానములో ఉంచండి!** సహో. బ్రెన్‌హాం, నా బిడ్డల కంటేనా అన్నిటి కంటేనా? అన్నింటికంటే పైన, దేవున్ని ప్రథమ స్థానంలో వుంచండి. ఆయన మొదటి వాడుగా వుండనీ" **- హెబ్రియులు (పేజీ 52)**

" నీ హృదయములో దేవునికి మొదటి స్థానము ఉండాలి. నీ జీవితములో మొదటి స్థానము, నీవు చేసే ప్రతి కార్యములో దేవునికి మొదటి స్థానము వుండవలెను. రెండ స్థానము అతనికి తగినది కాదు. మనము పొందియున్న అన్నిటిలో శ్రేష్టమైనది. మొదటి స్థానము లోనిదే ఆయనకు తగినది. ఆయన పరిశుద్ధమైన నామమునకు స్తోత్రము. కలుగును గాక."

**హెబ్రియులు (పేజీ-53)**

"............. జనులను క్రీస్తులోనికి తీసుకొని రావడానికి మనము ప్రతి నిమిషము ఎక్కువగా ప్రయాస పడవలెను. మనము జీవము గల రాళ్ళుగా వుండవలెను. మనము ఇప్పుడున్న విధముగా నిర్లక్షముగా వుండకూడదు..... జీవితములో ప్రతి గంట ఆయనను ఆరాధించవలెను."

**-హెబ్రియులు (పేజీ - 38)**

" ఆత్మతో నిండిన సంఘము తనయొక్క పనికిరాని కార్యములను వదిలివేసి ఆత్మలో ముందుకు సాగి, పరిశుద్ధాత్మ తన ద్వారా క్రియలు చేసే స్థితిని చేరుకొని, తన యొక్క ప్రభువును అంగీకరించుటకు సిద్ధముగా నుండుట చూడండి." -దేవుని యొక్క వాక్యమును విని దానిని గుర్తు పట్టి దాని ప్రకారము నడచుట (225)

" ఓ, ఆ మహత్తరమైన పరిశుద్ధ సంఘము, **ఈ మహోత్తరమైన కార్యములను చేయుగల తన యొక్క శక్తిని గ్రహించగలిగితే.** ఈ కార్యములు జరుగునా అని సిగ్గుపడుట దానిని గురించి సందేహించుట, భయపడుట, వణుకుట వంటి కార్యములు కలవు. **ఈ విధమైన కార్యములు ఉన్నంత వరకు సంఘము ధైర్యముగా నిలబడదు.** అన్ని విధములైన

భయముతో కూడిన మాటలు, పరిశుద్ధాత్మ సంఘమును పూర్తిగా ఆవరించినప్పుడు అన్ని విధములైన భయము తొలగిపోవును. సంఘము పొందిన వన్నియు వారికి వెనుకనుండును. వారు సింహాసనము యొక్క ప్రతినిధులుగా ఉన్నారు. నిశ్చయముగా."

– హెబ్రియులు (పేజి 472)

ఓ! క్రీస్తు బ్రెన్‌హాం పెండ్లి కుమార్తె
ప్రతిరోజు ఉదయము దీనిని చదివి, ఈ బూర ధ్వనికి నిన్ను సంపూర్ణముగా సమర్పించుకొనుము. అతి త్వరలో కుమ్మరింపబడనున్న కడవరి వర్షమైన సామర్థ్యమును (శక్తి) పొందుటకు జాగ్రత్తగా మేల్కొని, ఆకాశమును, భూమిని కదిలించి క్రీస్తుబ్రెన్‌హాం నామమును హెచ్చించుటకు సిద్ధపడుదురు గాక.

**–సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**



ఎఫెసు సంఘముగా తీసుకొని వచ్చియున్నాడు. ఏడు సంఘ కాలములలో మొట్టమొదటి సంఘము మాత్రమే ఒక పరిపూర్ణ సంఘముగా నుండినది. ఇప్పుడు మనలను కూడా దేవుడు బయటకు తీసుకొని వచ్చియున్నాడు. ఇంకొక ఎఫెసు సంఘము లేదా ఎనిమిదవ సంఘముగా.

ఈ యొక్క లవొదికయ సంఘకాలము పరిపూర్ణముగా అంధకారములోనికి వెళ్ళినది. ఈ విధంగా అంధకారములోనికి వెళ్ళిన సంఘాన్ని దేవుడు బయటకు తీయలేదు. 8వది లేదా 8వ సంఖ్య నిత్యమైనది. కాబట్టి 8వ సంఘములో వున్నటువంటి మనలను ఎత్తుకొన బడుటలో దేవుడు తీసుకొని వెలుతున్నాడు.

కాబట్టి ఇంకొక సంఘకాలములో దేవుడు మనలను తీసుకొని వచ్చియున్నాడు. 93వ పేరాలో ఇది వ్రాయబడి వుంది. వాక్యము ప్రకారము ఇంకొక ఎఫెసు సంఘము రావలెను. చెప్పబడిన ముఖ్యమైన కార్యము ఏమిటంటే లవొదికయ సంఘ కాలము నుండి ఇంకొక సంఘమును బయటకు తీసుకొనివచ్చి సంఘకాలము ముగింపబడినది **ఇది పెళ్ళి కుమార్తె యుగము.**

1 ఇది పెళ్ళి కుమార్తె యుగము, 2 పక్షిరాజు యుగము, 3 వాక్యము యొక్క యుగము, 4 గోదుమ యుగము, 5 ఎత్తుకొనబడుటలో వెళ్లేయుగముగా యున్నది. ఇదే ఇంకొక ఎఫెసు సంఘకాలము. లవొదికయ సంఘములో వున్నప్పటికి కూడా మనలను బయటకు తీసుకొనివచ్చి దేవుడు ఇంకొక ఎఫెసు సంఘకాలానికి తీసుకొని వచ్చాడు దానిని గురించి ఇలా చెప్పుచున్నాడు.

లవొదికయ సంఘకాలములో వున్నటువంటి వారు నాశనము కావలసిన వారు, కాని పెళ్ళి కుమార్తెను నాశనము కాకుండా ఎలా నడిపిస్తున్నాడంటే సంస్థాగత సంఘము నుండి మహిమా లోకానికి కలపడము ఈ ఎఫెసు సంఘకాలము. కాబట్టి దేవుడు ఏమి చేశాడంటే ఈ లోకములో నున్న ప్రజలందరు అక్కడ వున్నారు. అన్ని సంస్థాగత సంఘాలకు చెందిన

దరిద్రుడుగా వున్నటువంటి స్థితి ఇలాంటి సంఘమును ఆయన తీసుకొని వెళ్ళలేడు. దేవుడు ఎలాంటి మరకలేని సంఘమును నిర్మిస్తున్నాడు. పూర్తిగా అంధకారము లోనికి వెళ్ళిన సంఘమును దేవుడు ఏమి చేశాడంటే దాని నుండి ఇంకొక సంఘమును బయటకు తీసుకొని వచ్చాడు ఏడవ సంఘము నుండి 8వ సంఘమును బయటకు తీసుకొని వస్తున్నాడు.

పరిశుద్ధ గ్రంథములో 8వ సంఘమని ఎక్కడా వ్రాయబడలేదు. కాని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పుచున్నాడు, దేవుడు ఒక ప్రవక్తను లేపినపుడు ఆయనకు విరుద్ధముగా ఎవరయిన మాట్లాడినను అతను పూర్తిగా నాశనమవుతాడు. దేవుడు అతనిని తన నుంచి దూరము చేసుకొని నాశనమునకు పంపుతున్నాడు. ఇప్పుడు లవొదికయ సంఘపు కాలములో క్రీస్తుబ్రెన్‌హాం వచ్చిన తరువాత కూడా క్రీస్తుబ్రెన్‌హాంను విశ్వశించిన వారుకూడా మరణించారు. సిస్టర్ మేడాకు రాయ్‌రాబర్ట్‌సన్ మరణించారు. అనేక పరిశుద్దులు మరణించారు. ఎందుకంటే వారు లవొదికయ సంఘపు కాలములో నుండిరి కాని ఇప్పుడు **ఈ లోకములో దేవుని యొక్క మహిమతో విభజన వచ్చింది.** ఈ విభజనను దేవుడు ఎలా మూసివేశాడంటే ఈ ఆఖరి దినములలో ఇంకొక ఎఫెసు సంఘము వస్తుందని చెప్పాడు. పారడాక్స్ (నమ్మలేని నిజం) అను సందేశములో 93వ పేరానందు.

ప్రకటన 10 మలాకి 4 లూకా 17:22 నందు, వీటిలో చెప్పిన ప్రకారము ఇంకొక ఎఫెసు సంఘము రావలెను. ఎఫెసు సంఘము రాకుండా ఎత్తుకొనబడుట జరుగదు. ఈ సంఘము రాకుండా ఎత్తుకొనబడుటలో వెళ్ళలేము. ఎఫెసు సంఘము వచ్చింది కనుక మనము ఎత్తుకొన బడుటయందు వెళ్ళిపోతాము. మనము ఇంకొక ఎఫెసు సంఘ ప్రజలుగా ఉన్నాము. దేవునియొక్క ఏడు విధముల రహస్యము బయలు పరచడానికి ఇంకొక ఎఫెసు కాలము రావలెను. కనుక ఏడు మర్మాలను దేవుడు బయలు పరచాడు. ఈ చిన్న మంద అయిన మనలను ఇంకొక



## 10. ఉన్నత గ్రహింపు శక్తి

ఆకాశమును, భూమిని సముద్రమును నేలను కదిలింపచేయుదునని పరిశుద్ధ గ్రంథమందు ప్రభువైన దేవుడు వాగ్దానము చేసియున్నాడు.

**– హగ్గయి :2:6**

ప్రభువు సెలవిచ్చునదేమనగా ఇక కొంత కాలానికి మరియొక సారి ఆకాశమును, భూమిని, సముద్రమును, నేలను కంపింపచేతును.

**– హగ్గయి :2:6**

అప్పుడు ఆయన శబ్దము భూమిని కదిలింపచేసెను. కానీ ఇప్పుడు నేనింకొకసారి భూమిని మాత్రమే కాక ఆకాశమును కూడ కంపింపచేతును అని వాగ్దానము యిచ్చాడు.

**–హెబ్రి: 12:26**

**ఇది ఆసమయమా!**

**ఇది ఆ వాగ్దానములు నెరవేర్చబడు సమయమా!**

ఈ కార్యములు ప్రభువు యొక్క రాకడ సమయము నందు మాత్రమే జరుగవలసియున్నది. నేను అన్య జనులనందరిని కదిలింపగా అన్యజనులందరు వచ్చెదరు. నేను ఈ మందిరమును మహిమతో నింపుదును ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు

**– హగ్గయి 2:7**

ఆకాశమును, భూమిని, సముద్రమును నేలను దేవుడు ఎలా కదిలించబోవుచున్నాడు?

ఈ ప్రశ్నకు దేవుని పలుకబడిన వాక్యమైన క్రీస్తుబ్రెనహాం యొక్క పలుకబడిన సందేశములు జవాబు ఇచ్చును.

వధువు యొక్క ఉన్నత గ్రహింపు శక్తి మాత్రమే ఈ కార్యములను చేయబోవుచున్నది!

ఇప్పటికి వధువు తనలోని ఉన్నత గ్రహింపు శక్తి గొప్ప కార్యములు చేయుటకు ఆరంభించియున్నది. ఇప్పుడు ఆకాశము, భూమి, సముద్రమును, నేలను వధువు యొక్క ఉన్నత గ్రహింపు శక్తి ద్వారా కదిలింపజేయు సమయము వచ్చియున్నది.

**ఉన్నత గ్రహింపు శక్తి అంటే ఏమిటి?**

**ఉన్నత గ్రహింపు శక్తి ఇప్పుడు ఎక్కడ ఉన్నది ?**

* నీలో నివసించు దేవుని యొక్క విశ్వాసమే ఉన్నత గ్రహింపు శక్తి!
* ప్రభువైన దేవుని యొక్క సామర్థ్యమే ఉన్నత గ్రహింపు శక్తి!
* ఉన్నత గ్రహింపు శక్తి అనేది నిన్ను కదిలించి ఆ కార్యములు చేయునట్లు చేసే సామర్థ్యము!
* ఉన్నత గ్రహింపు శక్తి ప్రపంచములో ఎన్నడు బయలు పరచబడని గొప్ప సామర్థ్యము.
* ఉన్నత గ్రహింపు శక్తి దేవుని వాక్యముచే జీవించును!
* ఉన్నత గ్రహింపు శక్తి ఒక వ్యక్తిని నేరుగా దేవుని సన్నిధికి తీసుకపోతుంది!
* మనము ఏది అడిగినా దానిని దేవుడు ఇస్తాడని ఉన్నత గ్రహింపు శక్తికితెలుసు!
* ఉన్నత గ్రహింపు శక్తి మిగతా జ్ఞానేంద్రియాల ఆలోచనలను త్రోసి వేస్తుంది.
* ఉన్నత గ్రహింపు శక్తి జరుగలేని కార్యాలను జరిగేటట్లు చేస్తుంది!
* ఉన్నత గ్రహింపు శక్తి దేవుని యొక్క సామర్థ్యమును దృశ్యము మీదికి
* తీసుకొనివచ్చును!
* ఉన్నత గ్రహింపు శక్తి కష్ట సమయములో గొప్ప ఆశ్రయమునిచ్చును!
* పరిశుద్ధాత్మ, ఉన్నత గ్రహింపు శక్తి పరస్పరము దగ్గరకు వచ్చినప్పుడు ఎంతో గొప్పకార్యములు జరుగును!
* ఉన్నత గ్రహింపు శక్తి కాంతి వేగముతో దేవుని యొద్ద నుండి జవాబు తెచ్చును!
* ఒక వ్యక్తి కొరకు మనము ప్రార్థించినప్పుడు మన యొక్క ఉన్నత గ్రహింపు శక్తి వెళ్ళి ఆవ్యక్తిని ఆవరించి కాపాడి అపాయమునుండి విడిపించును!

జార్జి వాషింగ్టన్ అమెరికా అధ్యక్షుని గా ఉన్నప్పుడు అమెరికా వారికి రెడ్ ఇండియన్స్ వారికి యుద్దము వచ్చినది. జార్జివాషింగ్టన్ అమెరికా సైన్యాన్ని నడిపించుచుండెను. ఆయన తలకు టోపి ధరించి గుఱ్ఱము పై కూర్చున్నాడు. రెడ్ ఇండియన్స్ నాయకుడు రెడ్ ఇండియన్స్ సైన్యాన్ని "మీరు అమెరికా సైన్యంతో పోరాడవద్దు కానీ గుఱ్ఱముపై కూర్చున్న వానికి గురిపెట్టండి" అని ఆజ్ఞాపించాడు.



కాబట్టి క్రీస్తు బ్రెన్‌హామే ఆ మహా పరిశుద్ధుడు. చివరగా ఇంకొక కార్యము చెప్పి నేను ముగిస్తాను. భూమి మీద ఈ లోకము, పరలోక దేశమైనటువంటి గ్లోరీ ల్యాండ్ ఇంతకు మునుపు ఒక్కటిగా వుండి వుండేది. మానవుడు పాపముచేసిన వెంటనే అది రెండుగా విభజింపబడి అక్కడ మరణము కలిగినది. తరువాత ఈ భూమి మీద వుండే వారందరూ వచ్చి భూమిలో పడి మరణించారు. పాత నిబంధన కాలము నుండి యేసుక్రీస్తు వరకు వారందరు మరణించి భూమి లోపల వున్నటువంటి (పరదైసు) పారడైజ్‌నకు వచ్చారు. ఈ విధంగా వుంటున్నపుడు యేసుక్రీస్తు వచ్చి ఏమిచేశాడంటే ఆయన మరణించాడు. దేవుడు కాబట్టి మూడవరోజు ప్రాణముతో లేపబడ్డాడు. ఆయన 3వ రోజు ప్రాణముతో లేపబడిన వెంటనే పాతాళములో పరదైసులో వున్నటువంటి ప్రతి ఒక్కరికి కూడా చెరసాల నుండి విముక్తి కలిగించాడు. అట్లు పరలోకానికి తీసుకొని పోయాడు. అప్పుడు యేసుక్రీస్తు వచ్చిన వెంటనే ఏమి చేశాడు. ఆయన వచ్చింది దేవునికొరకు ఈ భూలోకము, పరలోకము మద్యనున్న విభజనను తీసివేయడానికి. మరణాన్ని తొలగించడానికి. దానికొరకే ఆయన వచ్చాడు. తిరిగి భూలోకము పరలోకము ఒక్కటిగా కలుపబడటానికి. ఆయన మరణించిన వెంటనే ఏమి చేశాడంటే ఒక సంఘాన్ని ఏర్పరచాడు. ఆయన జీవముచేత సంఘము ఏర్పడినది. అప్పుడే ఒకటవ సంఘకాలము ఆరంభించబడినది.

ఎఫేసు సంఘపు కాలము, ఈ కాలమునందు నేరుగా వారు వెల్లలేక పోయారు. ఈ మొదటి సంఘకాలము నందు అందరు మరణించారు. మరణించిన వెంటనే వారి శరీరము ఈ భూమిలో కుళ్ళిపోయినది. వారి ఆత్మ క్రొత్త శరీరములో వుంచబడి వారు పరలోకమునకు తీసుకొని పోబడ్డారు.

ఎడు సంఘకాలములలో లవొదికయ సంఘము పూర్తిగా చీకటి లోనికి వెళ్ళిపోయినది. ఈ సంఘము గాఢాంధకారము కలిగిన సంఘము. అది పూర్తిగా చీకటి లోనికి వెళ్ళిపోయినది. క్రీస్తుబ్రెన్‌హాంను విశ్వసించే ప్రజలు కూడా చీకటి లోనికి వెళ్ళిపోయారు. ఈ లవొదికయ గ్రుడ్డిది, దిగంబరుడై

ఈ నిబంధన మందసము నందు 3 కార్యములువున్నవి. 1. మానవుని చేత తయారు చేయబడి దేవుని చేత వ్రాయబడిన పలకలు. 2. బంగారు పాత్రలో వుంచబడినటువంటి మన్నా. 3.అహరోను యొక్క చేతి కర్ర.

1. క్రీస్తు బ్రెన్‌హాం :- మానవునిచేత తయారు కాబడి దేవుని చేత వ్రాయబడిన పలకగా నుండుట ద్వారా ఆయన నిబంధన మందసములో వుంచబడ్డాడు. మానవుని చరిత్రలోనే క్రీస్తుబ్రెన్‌హాం ఒక్కడే మొట్ట మొదటి సారిగా అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించాడు. దీనివలన "మహా పరిశుద్ధుడు" అనే నామాన్ని ధరించుకున్నాడు

ఈ రోజు మనమేమి చేస్తున్నాము, క్రీస్తుబ్రెన్‌హాం కాలమునందు బూరల పండుగ జరుపబడివుంది. పాపపరిహారార్థ దినములో ఆయన లోపలికి వెళ్ళిపోయాడు. అపుడు దాయబడినటువంటి మన్నాను భుజించాడు. ఉరుముల రహస్యాన్ని ఆయన బయలుపరిచాడు. ఇప్పుడు చెప్పిన విధంగా లోపలితెరలోనే షకీనా మహిమ వుండినది. ఆయన లోపలి తెరలోనికి వెళ్ళి అతి పరిశుద్ధ స్థలములో నుండుటవలన ఆ షకీనా మహిమలో నుండెను.

2. పెళ్ళి కుమార్తె :- అయినటువంటి మనము మరుగైన మన్నాగా వుండుటవల్ల దేవుడు మనలను లోపలి తెరకు తీసుకొని వెళ్ళి నిబంధన మందసం లోపల మనలను వుంచాడు.

కాబట్టి షకీనా మహిమ మన పైన కూడా వచ్చివున్నది.ఆ షకీనా మహిమ త్వరలో

3. చనిపోయిన పరిశుద్ధులు :- అహరోను యొక్క కర్ర అయినటువంటి మరణించిన పరిశుద్ధులు. వారి మీద షకీనా మహిమ వచ్చేసరికి వారు ప్రాణముతో లేపబడతారు.



రెడ్ ఇండియన్స్ సైన్యం వారి నాయకుని ఆజ్ఞ ప్రకారం అమెరికా సైన్యముతో పోరాడుట ఆపి అందరూ జార్జి వాషింగ్‌టన్ పైకి కాల్పులు జరిపారు. రెడ్ ఇండియన్ సైన్యమంతా జార్జి వాషింగ్‌టన్ పైకి కాల్పులు జరిపినప్పటికి ఆయనకు ఏదీ తగలలేదు.

వారు కాల్చిన బుల్లెట్స్ అన్నీ జార్జి వాషింగ్‌టన్ దగ్గరకు వచ్చి ఆయనకు తగలకుండా అటు ఇటు ప్రక్కలకు పోయినవి. ఒక సైనికుడు జార్జి వాషింగ్‌టన్ తలకు గురిపెట్టి కాల్చాడు అది తనకు హాని చేయకుండా తలపై ఉన్న టోపిని తీసుకొని పోయినది.

రెడ్ ఇండియన్స్ నాయకుడు జరిగినది చూసి ఎంతో ఆశ్చర్యముతో దిగ్భ్రాంతి పొంది రెడ్ ఇండియన్స్ సైన్యాన్ని పోరాటాన్ని ఆపమని చెప్పి వచ్చి, జార్జి వాషింగ్‌టన్ ముందు మోకరించి "నీ జీవిత రహస్యమేమిటి? అని అడిగాడు. నా యొక్క ఆజ్ఞ ప్రకారము ప్రతి సైనికుడు నీకు గురిపెట్టి కాల్చారు కానీ అది నీకు హాని చేయలేక పోయినది ప్రతి బుల్లెట్ అటు, ఇటు ప్రక్కలకు వెళ్లి పోయినవి. నా సైన్యములో ఒకడు నీ తలకు గురిపెట్టి కాల్చాడు ఆ బుల్లెట్ నీకు ఎలాంటి హాని చేయకుండా ప్రక్కలకు దూరంగా పోయినది. నీ జీవితము యొక్క రహస్యము ఏమిటి"? అని అన్నాడు.

అందుకు జార్జి వాషింగ్‌టన్ - నీవు ఈ అడవిలో ఇంకా కొంత దూరము వెళ్ళితే ఒక చిన్న గుడిసె కనిపిస్తుంది. ఆ గుడిసెలోనికి వెళ్లితే అందులో నెరసిన వెంట్రుకలు గల ఒక ముసలామె మోకరించి ప్రార్థిస్తూ వుంటుంది. ఆమె నా తల్లి. ఆమె యొక్క ప్రార్థనే నాకు ఏ హాని జరగకుండా కాపాడింది-అని చెప్పాడు.

జార్జి వాషింగ్‌టన్ తల్లి యొక్క ఉన్నత గ్రహింపు శక్తి జార్జి వాషింగ్‌టన్‌ను కాపాడినది అని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పాడు.

ప్రపంచ యుద్ధ సమయములో అమెరికా వారు యుద్ధానికి వెళ్ళిన వారి అందరి యొక్క ఏ కుటుంబాలలో కుటుంబ ప్రార్థన కలదో యుద్ధమునకు వెళ్ళిన వారి యొక్క బిడ్డలు తిరిగి క్షేమంగా వచ్చారు. ఏ కుటుంబాలలో కుటుంబ ప్రార్థన లేదో వారి బిడ్డలు తిరిగి రాకుండా యుద్ధములో నశించారు. ఇది అమెరికా వారు యుద్ధానికి వెళ్ళిన వారి ఘనాంకాలు తీయగా ఆ విధంగా చూపించాయని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పారు.

క్రీస్తుబ్రెన్‌హాం చెప్పాడు - ఏ కుటుంబాలైతే కుటుంబ ప్రార్థన చేస్తున్నారో వారి యొక్క ఉన్నత గ్రహింపు శక్తి వెళ్ళి యుద్ధములో వున్న వారి బిడ్డలను కాపాడి క్షేమముగా తిరిగి తీసుకొచ్చినది. ఏ కుటుంబాలలో కుటుంబ ప్రార్థనలేదో యుద్ధములోవున్న వారి బిడ్డలకు దేవుని కాపుదల లేనందున వారు యుద్ధములో నశించారు అని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పియున్నారు.

ఉన్నత గ్రహింపు శక్తి విశ్వాసి యొక్క స్వాస్థ్యము. ప్రభువైన యేసుక్రీస్తులోని ఉన్నత గ్రహింపు శక్తి, అది ఈ చివరి దినములలో క్రీస్తుబ్రెన్‌హాంలోకి వచ్చి ఇప్పుడు నిజమైన వధువుగా వున్న వారిలోనికి వచ్చియున్నది.

ఉన్నత గ్రహింపు శక్తే యేసు క్రీస్తును, క్రీస్తుబ్రెన్‌హాంను మరణము నుండి పునరుద్ధానము పొందునట్లు చేసినది అదే ఉన్నత గ్రహింపు శక్తి చనిపోయిన పరిశుద్ధులను పునరుథానము పొందునట్లు చేయబోవుచున్నది. అదే ఉన్నత గ్రహింపు శక్తి వధువును ఎత్తబడుటలో తీసుకొనిపోబోవుచున్నది. ఆమెన్!

ఓ పెండ్లి కుమార్తే! ఉన్నత గ్రహింపు శక్తే దేవుడు నీకిచ్చియున్న స్వాస్థ్యము. ఉన్నత గ్రహింపు శక్తి నీ జీవితము కంటే ఎంతో ప్రశస్తమైనది. కావున నిన్ను సజీవ అర్పణముగా దేవునికి అర్పించుకొని ఉన్నత గ్రహింపుపొందు.

క్రీస్తుబ్రెన్‌హాం ఆయన యిచ్చిన అనేక సందేశములలో " దేవుడు తన



1. పస్కా పండుగ
2. పులియని రొట్టెల పండుగ
3. ప్రథమ ఫలము అర్పించు పండుగ


లేవికాండము 23లో యెహోవా యొక్క 7 పండుగలను గూర్చి అక్కడ చెప్పుచున్నది.

1. పస్కా పండుగ
2. పులియని రొట్టెల పండుగ
3. ప్రథమ ఫలము అర్పించు పండుగ
4. పెంతెకొస్తు పండుగ

ప్రథమ ఫలములు అర్పించు పండుగ నుండి 7 వారములు వారు లెక్కపెట్టాలి. 1 వారానికి 7 రోజులు, 7 వారాలకు 49 రోజులు, 50వ రోజు పెంతెకోస్తు పండుగ. పెంతెకోస్తు పండుగ దినమున పరిశుద్ధాత్మ కుమ్మరింపబడినది. అపోస్తలులు అక్కడ నుండిరి. రెండవ తెరయొక్క ద్వారము దగ్గర వారు వుండిరి.

వెలుపలి తెర :- న్యాయ ప్రమాణకాలము అది. బలిపీఠము వద్ద యేసుక్రీస్తు వుండెను. 3 పండుగలు అక్కడ నెరవేర్చబడినవి. పెంతెకోస్తు పండుగ దినమున పరిశుద్ధాత్మ కుమ్మరించబడినది. ఈ పెంతెకొస్తు పండుగ వరకు 7 సంఘకాలములు నెరవేర్చబడినవి. పరిశుద్ధ స్థలము వచ్చి 7 సంఘపు కాలములు. క్రీస్తుబ్రెన్‌హాం ఈ లోకములో వుండి ముద్రలను విప్పేటప్పుడు సంఘము పరిశుద్ధ స్థలము వరకు వచ్చియున్నది. ఇదే 7 సంఘపు కాలములు. 7 సంఘపు కాలముల ముగింపులో క్రీస్తుబ్రెన్‌హాం వచ్చి ముద్రలు విప్పాడు. అప్పుడు ఆయన లోపలి తెరకు బయటి వైపు ఉన్నాడు. ఆయన ముద్రలను విప్పేటప్పుడు దేవుడు ఏమిచేశాడు? క్రీస్తుబ్రెన్‌హాంను ప్రథమ ఫలముగా తెలుసుకొని ఆయనను లోపలి తెరకు తీసుకొనిపోయి నిబంధన మందసము లోపలికి తీసుకొనిపోయాడు.

అతి పరిశుద్ధుడిగా, అభిషిక్తుని చేసి యున్నాడు. క్రీస్తుబ్రెన్‌హాం అతి పరిశు ద్ధుడు, యేసుక్రీస్తు పరిశుద్ధుడు అయినపుడు క్రీస్తు బ్రెన్‌హాం మహా పరిశు ద్ధుడు ఎలా అవుతాడని దీనిని గురించి ఆలోచించినపుడు దేవుడు నాకు ఈ యొక్క ప్రత్యక్షపు గుడారమును చూపించాడు ఈ గుడారము నందు మూడు కార్యములున్నివి.



బయటి ఆవరణము, పరిశుద్ధ స్థలము, అతి పరిశుద్ధుస్థలము పాత నిబంధన కాలములో దీనిని వారి కిచ్చాడు. 12 గోత్రపు ప్రజలు బలి ఇవ్వడానికి ఆ వెలుపలి ప్రాకారములో వుండిరి. బయటి ప్రాకారమునందు ఎవరయినా రావచ్చును. కాని అక్కడికి వచ్చిన వారంతా పరిశుద్ధ స్థలము లోనికి వెళ్లలేరు. యాజకులు మాత్రమే పరిశుద్ధ స్థలమునకు వెళ్లేవారు. దీపములను వెలిగించుటకు కార్యక్రమములు చేయుటకు మాత్రమే యాజకులు పరిశుద్ధ స్థలమునకు వెళ్లేవారు. బల్లపై నున్నటువంటి రొట్టెను తీయడానికి రొట్టెను మార్చడానికి వారు వెళ్లేవారు. లేవి గోత్రము వారు మాత్రమే ఆయొక్క పరిశు ద్ధ స్థలమునకు వెళ్లేవారు.

దేవుని యొక్క విమోచన కాలాన్ని దేవుడు మనకు అక్కడ చూపిస్తున్నాడు. బలి అని చెప్పేటప్పుడు యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చినపుడు ఆయన బలిగా అర్పించబడినాడు. అప్పుడు ప్రజలు అంత దూరము వరకు వచ్చి యుండిరి దీనిని గురించి ఇంతకుముందే మీకు చెప్పియున్నాను.

మోషే కాలముతో ప్రజలు వెలుపలి ప్రాకరము వరకు, ప్రత్యక్ష గుడారము యొక్క వెలుపలి ప్రాకారము వరకు వున్నారు. అది మోషే కాలములో. యేసుక్రీస్తు బలిగా అర్పింపబడినాడు కాబట్టి ప్రజలు బలి పీఠము వరకు వచ్చారు.

యూదుల యొక్క మూడు పండుగలు అక్కడ నెరవేర్చ బడవలెను. పస్కా పండుగ దినమున యేసుక్రీస్తు మరణించాడు. రెండవదిగా పులియని రొట్టెల పండుగ యేసుక్రీస్తు తన మరణము ద్వారా పులియని రొట్టెగా తన శరీరాన్ని అర్పించాడు. మూడవది ఆయన ప్రాణముతో లేపబడిన తరువాత ప్రథమ ఫలములయొక్క పండుగ ఈ పండుగలు నెరవేర్చబడినవి.



విమోచన పథకమును పూర్తి చేయుటకు దేవుడు నీ పైన ఆధార పడియున్నాడని మరియు చనిపోయిన పరిశుద్ధులు వారి యొక్క పునరుథానము కొరకు నీ పైన నా పైన ఆధార పడియున్నారని" చెప్పియున్నాడు.

ఇప్పుడు క్రీస్తుబ్రెన్‌హాం లోక దృశ్యము నుండి తొలగించెను. అందువల్ల దేవుడు నిజమైన వధువుగా వున్న వారిపై పూర్తిగా ఆధారపడియున్నాడు. దీనికి ఇది సరియైన ఆధారము. వాగ్దానము నెరవేర్చబడినప్పుడు లేదా నెరవేర్చబడుటకు ముందు దేవుని వాగ్దానములను వివరించి తేటపరుస్తాడు. ఇది బైబిలు సత్యము కావున దేవుడు మనపై వుంచిన గొప్ప బాధ్యతను గ్రహించుదాము. దేవుని వాగ్దానములను నెరవేర్చబడుటకు మనలను సజీవ అర్పణగా దేవునికి అర్పించుకుందాము.

**సంఘము మరియు ఉన్నత గ్రహింపు శక్తి:**

ఈ రోజులలో సంఘాలలో "క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువు" అని నమ్మే వారిలో ఉన్నత గ్రహింపు లేదు. ఎందుకంటే సంఘము నందు ఎంతో గందరగోళము, విభాగాలు, గ్రూపులు ఉన్నాయి. ఈ సందేశము చదివి విన్న తరువాత విశ్వాసులందరు దేవుని వాక్యము ప్రకారము సరిచేసుకొనండి.

దేవుని వాక్యము ప్రకారము సరిచేసుకొనుటకు ఎవరికి మనస్సు లేదో అటువంటి వారిని దృశ్యము మీద నుండి దేవుడు ఖచ్చితముగా తొలగించి వేస్తాడు. ఇది సత్యము.

క్రీస్తుబ్రెన్‌హాంను విశ్వసించే సంఘాలలో దేవుని ప్రేమ వారి యందు లేనందు వల్ల వారి మధ్య గ్రూపులు, ఎంతో గందరగోళము వుండటం చూస్తున్నాము.

దేవుడు తన ప్రేమను ఒక వరముగా ఇవ్వడు. కాని మన దీనత్వము త్యాగముతో అర్పించుట ద్వారా మనము దేవుని ప్రేమను పొందగలము.

త్యాగము వలన మనలను మనము తగ్గించుకోవడము ద్వారా ప్రేమను

పొందెదము. **ప్రతి పరిపూర్ణ మానవునికి దేవుని ప్రేమే తలరాయి.**

దేవుని ప్రేమ బయలు పడుటకు, మనము తగ్గింపు స్వభావము దీనత్వము, సాత్వికము కలిగియుండాలి.

ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకములో ఉన్నప్పుడు- నేను సాత్వికుడను, దీన మనస్సు కలవాడనని చెప్పాడు.

నేను సాత్వికుడను దీనమనస్సు కలవాడను గనుక మీ మీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి.

మత్తయి 11:29

సంఘాలలో అటువంటి ఆధారమైన ప్రాధమిక విషయాలు లేనందు వలన, సంఘాలలో గందర గోళములు మనకు కనిపిస్తున్నాయి.

**పాస్టర్ కొరకు చిన్నమంద లేదు. సంఘము కొరకు పాస్టర్ వున్నాడు. అక్కడ సంఘం లేకుంటే అక్కడ పాస్టర్‌కు కూడా పని లేదు.**

ప్రతి పాస్టర్, సేవకుడు, తప్పక దీనిని గ్రహించాలి. సంఘము లేకుంటే అక్కడ పాస్టర్ పనిలేదు. విశ్వాసుల కొరకు పాస్టర్లు వారి హృదయాలలో నిజమైన ప్రేమ, దీనత్వము కలిగి వుండాలి. పాస్టర్ తప్పక సంఘానికి కృతజ్ఞత కలిగి వుండాలి. **ఈ రోజులలో సంఘాలలో ఏడవ దూత యొక్క సందేశాలను కొంత సేపు టేప్ వర్తమానమును విని ఎక్కువ సమయము ప్రార్థనలో వుంటున్నారు. పాస్టర్ పుల్‌పీట్ యొద్దకు వెళ్ళాల్సిన పనిలేదు. క్యాసెట్ వర్తమానము వినిపించేటప్పుడు అక్కడ ఏడవ దూత లేనప్పటికి పరిశుద్ధాత్మ అక్కడ వుంటాడు. విశ్వాసులు, పాస్టరు తప్పక గ్రహించుకొని ఆ విధంగా నడుచుకోవాలి.** కొన్ని సంఘాలలో క్యాసెట్స్ వర్తమానము వేసి, పాస్టరు, కొంతమంది విశ్వాసులు టీ త్రాగుటకు బయటకు పోయి అవసరమైన మాటలు మాట్లాడుకుంటూ గ్రూపులు, గ్రూపులుగా వ్యర్థమైన మాటలతో తృప్తి పొందుతున్నారు.



దేవుని యొక్క పరిపూర్ణ చిత్తము ఏమిటని గ్రహించి ఆయన ధ్వనికి పరిపూర్ణముగా విధేయులై యుండడము ఈ దినములలో మనలో కనబడవలెను. ఈ సమయము నందు ఆఖరిగా ఒక కార్యాన్ని చెప్పి నేను ముగిస్తున్నాను. దీనిని గురించి చాలా కాలముగా ఆలోచిస్తువున్నాను. **ప్రభువు పరిశుద్ధుడుగా నున్నప్పుడు క్రీస్తుబ్రెన్‌హాం ఎలా అతిపరిశుద్ధుడుగా నుండగలడు?** దీనిని ఎలా వివరించి చెప్పగలము.

దానియేలు 9:24 "తిరుగుబాటును మాన్పుటకును, పాపమును నివారణ చేయుటకును, దోషము నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకును, యుగాంతము వరకుండునట్టి నీతిని బయలు పరచుటకును, దర్శనమును, ప్రవచనమును, ముద్రించుటకును, అతి పరిశుద్ధ స్థలమును అభిషేకించుటకును, నీ జనమునకును, పరిశుద్ధ పట్టణమునకును, డెబ్బది వారములు విధింపబడెను". ఈ వాక్యము యొక్క వివరనే దేవుడు యేసుక్రీస్తు శరీరములో రాకుండా క్రీస్తు బ్రెన్‌హాం శరీరములో వచ్చుచున్నాడని చూపుచున్నది. దేవుడు ఏ శరీరములో రాబోతున్నాడు? దీనిని అర్థము చేసుకునే ఒక సమయములో దేవుడు దానియేలు 9:24 ద్వారా నాకు విషదీకరించాడు అతి పరిశుద్ధున్ని అభిషేకించుటకు దానియేలు యొక్క డెబ్బది వారములు అనే పుస్తకమునందు, అతి పరిశుద్ధుడు అని చెప్పేటపుడు యేసుక్రీస్తు 2000సం॥లకు పూర్వమే అభిషిక్తుడుగా గావింపబడెను. అతి పరిశుద్ధుడు దానియేలు 70 వారముల ముగింపులో అభిషిక్తుడుగా గావింపబడును అని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పియున్నాడు. అతి పరిశుద్ధుడు 70 వారములలో అభిషిక్తుడు కావలెనంటే అది యేసుక్రీస్తు కాదు. అప్పుడు ఇది ఎవరంటే వెయ్యేండ్ల పాలనలో దేవుడు ఉపయోగించుకొనే ఒక శరీరము, వెయ్యేండ్ల పాలనలో దేవుడు ఉపయోగించుకొనబోయే ఒక గుడారము. ఇదే నాకు మొట్ట మొదటిగా కనబడినది. అప్పుడు నేను కనుక్కున్నాను దేవుడు యేసుక్రీస్తుగా రాడు, క్రీస్తుబ్రెన్‌హాం శరీరము నందు వచ్చుచున్నాడని.

అతి పరిశుద్ధుడు ప్రభువు ఈ ఆఖరి దినములలో క్రీస్తుబ్రెన్‌హాంను

వారందరికి సొంత తలంపు ఉంటేకూడా ఆ సమయంలో ఆబ్‌సెంట్ అవుతుంది. వారి తలంపు ఆగిపోతుంది. లేదా క్రియ చేయకుండా నిలిచిపోతుంది. మార్చ్‌ఫాస్ట్ చేయునపుడు వారి భార్య బిడ్డలు అక్కడికి వచ్చి వుంటారు, వారిని చూడలేరు. ఒక వేళ చూస్తే శిక్ష విధించబడుతుంది భార్య చూసి అదిగో మీ తండ్రి వెళుతున్నాడు–అన్న భార్య ధ్వని వింటాడు కాని తిరిగి చూడడు. బిడ్డలు చూచి డాడీ వెలుతున్నాడు డాడీ వెలుతున్నాడు అని అరచివుంటారు బిడ్డల స్వరాన్ని వినివుంటాడు కాని వాటికి చెవిమొగ్గ కూడదు అదే ఆ యొక్క మిలిటరీ.

చాలా మంది ఉంటే కూడా ఒకే తలంపుతో వుంటారు. అదే పెళ్ళి కుమార్తె అదే విధంగా ఆత్మ ఈ రోజు మాట్లాడుచున్నాడు. ఆ శబ్దానికి జాగ్రత్తగా చెవియొగ్గి చిన్న కార్యములందు జాగ్రత్త గలవారై వుండాలి. కాబట్టి ప్రియులారా ఆత్మ ఇప్పుడు చెప్పిన వాటిని చెవిగలవాడు వినునుగాక **అదే నిజమయిన పెళ్ళి కుమార్తె క్రీస్తుబ్రెన్‌హాం రాజుగా వచ్చుచున్నాడని విశ్వసించవచ్చు కాని ఇప్పుడు ఆత్మచెప్పేది అశ్రద్ధ చేస్తే సమస్తాన్ని పోగొట్టుకుంటారు. మీరు ఎత్తుకొనబడుటలో వెల్లలేరు.**

కాబట్టి ప్రభువు కొన్ని కార్యాలద్వారా హెచ్చరిస్తూ వస్తున్నాడు. 6వ తేది పరిశుద్ధులు ఆయన పుట్టిన తేదిని ఎక్కడివారు అక్కడనే చేసుకోవాలని తెలిపాము. ఒక చిన్న మాట పరిశుద్ధాత్మ చెప్పితే కూడా దానిని వెంటనే అమలు చేయాలి. ఈ రోజు ప్రార్థనతో ఉపవాసముతో దేవుని సన్నిధియందు మనకు మనము సమర్పించుకోవాలి. ఇదే దేవునియొక్క చిత్తముగా యున్నది. ఇది సామర్థ్యము కుమ్మరింపబడే సమయము కాబట్టి ప్రార్థనతో ఉపవాసముతో వుండి, **ఉపవాసము చేయలేకపోతే ఎక్కువగా ప్రార్థనలో గడపండి కాబట్టి ఈరోజు దేవునియొక్క ధ్వని ఎందుకు చెప్పుచున్నదంటే ఏ విధంగా మనము ఒక్కటిగా కూర్చబడాలి.** యెహోషువ దగ్గర వుండేవాల్లు ఈ విధంగా చెప్పారు. నీవు చెప్పే ప్రతి వాక్యానికి మేము విధేయులుగా వుంటాము.



అటువంటి వారు అటువంటి కార్యముల నుండి సరిచేసుకోవాలి. లేని యెడల వారిని దృశ్యము నుండి తీసివేస్తాడు. ఇది పరిశుద్ధాత్మ యొక్క ఖచ్చితమైన హెచ్చరిక. సంఘము నందు కూటము జరిగేటప్పుడు ఆ ఇంటిలోని పిల్లలు, సహోదరీలు, వారి ఇంటిలో జరిగే షాప్ బిజినెస్ చూసుకుంటున్నారు.

అటువంటి కార్యములు పరిశుద్ధాత్మను దు:ఖపరుస్తున్నాయి. ఇంటిలో సంఘ కూటము జరిగేటప్పుడు అంగడి (వ్యాపారము) మూసివేయాలి. లేని యెడల అటువంటి వారిపై పరిశుద్ధాత్మ యొక్క గొప్ప ఉగ్రత వస్తుంది.

సంఘము నందు క్యాసెట్స్ వేసినప్పుడు విశ్వాసులు బయటికి పోతే పరిశుద్ధాత్మను నిర్లక్ష్యము చేసినవారవుతారు. అటువంటి వారు దృశ్యము నుండి తీసివేయబడుదురు. ఇది సత్యము.

ఈ చివరి దినములలో యేసు క్రీస్తు భూమిపై చిన్న మందగా స్త్రీ పురుషుల రూపములో నడుచుచున్నాడు. విత్తబడిన గోధుమలోని జీవము సామర్థ్యము అన్నీ కోత యొక్క ధాన్యములో వచ్చిచేరును. ఇది ప్రకృతి యొక్క సరళ సత్యము అదే మాదిరిగా ఈ చివరి దినములలో ప్రభువైన యేసుక్రీస్తులోని అదే జీవము, అదే అభిషేకము అదే సామర్థ్యము అదే అధికారము ఒక చిన్న మంద జనులలో స్త్రీ, పురుషులలో వచ్చి చేరినది. ఇది సత్యము.

దీని వలన మానవుడు పోగొట్టుకొనిన దేవుని పరిపూర్ణత తిరిగి పొందినాడు. ఆ విధముగా విమోచన పథకమును దేవుడు ముగించుచున్నాడు.

సూపర్ చర్చిలలో ఉన్న విశ్వాసులందరు దేవుడు తన సంఘములో సాధించిన క్రీస్తు యొక్క పరిపూర్ణతను నిజమని తప్పక ఒప్పుకొని విశ్వసించాలి. ప్రతి విశ్వాసి ఇతర విశ్వాసులలోని పరిపూర్ణ క్రీస్తును నిజమని ఒప్పుకొనాలి. అప్పుడే విశ్వాసులలో నిజమైన భయము గౌరవము వస్తుంది. అప్పుడు సంఘము ఏకమనస్సు ఐక్యతను పొందుతుంది. ఏకమనస్సు ఐక్యత గల సంఘము మాత్రమే

ఎత్తబడుటలో వెళ్లును. సంఘములో ఈ నిజమైన సహవాసము కొరకు సంఘమునకు వచ్చు ప్రతి ఒక్కరు ప్రేమ, సాత్వికము, దీనత్వమును ధరించుకొనవలెను. **దేవుని సంఘ కూడికలో దేవుని సన్నిధికి వచ్చేటప్పుడు ముందుగా పాస్టర్, మరియు ప్రతి విశ్వాసి దేవుని సన్నిధి యందు ఒంటరిగా వెళ్ళి దేవుని యొద్ద నుండి సాత్వికము, దీనత్వము పొంది అప్పుడు సంఘమునకు వెళ్ళాలి.** ఇది నిజంగానే అంతిమ సమయము. ఎవరు మారు మనస్సు పొంది హృదయము నందు దేవుని ప్రేమ చేతను సాత్వికము, దీనత్వముతో ఎవ్వరు రారో వారిని దేవుడు ఖచ్చితముగా సంఘము నుండి తొలగిస్తాడు.

దేవుడు ఇక ఆలస్యము చేయడు. మారుమనస్సు పొంది వాక్యములోనికి రండి. దేవుని వలన ఎందుకు నాశనము చేయబడాలనుకుంటున్నారు?

**-సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**



కావలసివుంటే దేవుడే వాటిని నీకిస్తాడు. నీకు మోటర్ సైకిల్ కావలెనా దేవుడే నీకు ఆ కార్యాన్ని చేస్తాడు. దాని గురించి నీవు బాధపడవద్దు. ఈ లోకానికి సంబంధించిన ప్రజలు రాత్రంతా వారు నిద్రపోరు వచ్చేనెల ఇల్లు కడతాము తరువాత వడ్డీ ఎంత ఇట్లు ఆలోచిస్తారు.

మనము ఈ సం॥లో ఏ దినములలో జీవించుచున్నాము. దానిని గ్రహించిన మనము ముగింపు సమయములో వున్నాము. జాగ్రత్తగా గమనించండి. ఆ సంఘము ప్రార్థించి ఉపవాసముండి దేవునియొక్క రాకడకొరకు ఎదురుచూస్తూ వుంటుంది. సంఘము ప్రార్థించి, ఉపహసించి సిద్ధపరచబడాలి. తక్కినవన్నీ రెండవ కార్యము. ప్రియులారా దేవుడు ఈ దినములందు మనలను ఒక పెళ్ళి కుమార్తెగా ఒక శరీరముగా కాళ్ళు, కండ్లు, వున్నట్లే పెళ్ళి కుమార్తెను తయారు చేయుచున్నాడు. ప్రతి ఒక్కరు మన ఆలోచన, తలంపు ప్రకారము నడచుకుంటాము. ఆ విధంగా పెళ్ళికుమార్తె కూడా తలంపు (మనసు) ఏమని చెపుతుందో జాగ్రత్తగా వినాలి దేవుని యొక్క తలంపు (మనసు) ఏమని చెబుతుందో దాని ప్రకారము నడచుకోవాలి.

ఆ రోజు దావీదు యొక్క చిన్న కోరికను కూడా వారు ఆజ్ఞగా స్వీకరించారు. అలా స్వీకరించి దానిని నెరవేర్చారు తమ ప్రాణాలనే అర్పించారు. ఈ రోజులలో అక్కడక్కడ చిన్న చిన్న మందలువున్నాయి. తిరుచ్చి, పట్టాబిరామ్, ఒరిస్సా, వెల్లూరు, బెంగుళూరు ఈ విధంగా అనేక చోట్ల వారినందరిని వాక్యములో ఒక్కటిగా కలుపబడవలెనని దేవుడు ఎదురుచూచుచున్నాడు. వారు దేవుని యొక్క ధ్వనికి విధేయులై వుండాలి.

ముఖ్యమయిన పెరేడ్స్ స్వాతంత్ర్య దినోత్సవము, రిపబ్లిక్ దినోత్సవము నందు జరుగుట చూచివున్నాము. ఆ పెరేడ్‌లో ఒకరు హెచ్చరిక ఇచ్చినపుడు వెయ్యి, రెండువేల మంది ఆ హెచ్చరిక విన్నప్పుడు ఆ ఒక్కడు చెప్పిన విధంగానే మిగతా అందరు అక్కడ అట్లే చేస్తారు. వారందరు ఆజ్ఞాపించిన వాని ప్రకారమే నడుచుకుంటారు. రైట్‌టర్న్ అన్నపుడు వారందరు కుడివైపుకు తిరుగుతారు.

**ఉపవాసము, ప్రార్థన, దేవుని సన్నిధిలో వేచి వుండడము, దేవుని ముందు విధేయుడిగా నుండి ఎంత తగ్గించుకుంటావో అంత తగ్గించకా!**

క్రీస్తు బ్రెన్‌హాం ఒక సందేశములో (దానియేలు 70 వారములు) ఎలా సిద్ధ పరచబడాలని తెలిపాడు. 19వ పేజి, దానియేలు దేనికొరకు ఉపవాసముండి ప్రార్థించాడు అంటే చెరసాల నుండి ఎప్పుడు విముక్తి కలుగుతుంది, తమదేశానికి ఎప్పుడు తిరిగి వెళతాము అనే దాని గురించి పుస్తకాలను వెతికి చదివాడు. తండ్రి యొక్క పాపము, తన యొక్క పాపము, రాజుయొక్క పాపములు దేవుని ముందు వుంచి దేవుని కార్యాలను గ్రహించడానికి. ఆ విధంగా వుండేటప్పుడు తనకు ముందు వున్నటువంటి, యిర్మియ యిచ్చిన సందేశములను చదివాడు. ఆ యొక్క ముగింపుకు సమీపముగా వుండడాన్ని ఆయన గ్రహించాడు. దానియేలు ఆ విధముగా గ్రహించాడు అంటే, మనం క్రీస్తు బ్రెన్‌హాంను విశ్వసించుచున్నాము. ఆయన యొక్క వాక్యాలను పరిశోదించి చూస్తున్నాము. ఆ యొక్క సమయము ఎంత సమీపముగా ఉన్నదో గ్రహించడానికి, అట్లే దానియేలు వెతకాడు. ఆయన బూడిదలో కూర్చొని ప్రార్థించాడు. మనం ఈ దినములందు బూడిదలో కూర్చొని ప్రార్థించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే యేసుక్రీస్తు మనకొరకు రక్తాన్ని చిందించాడు.

ఈ లోకకార్యమును బయటకు తరిమివేసి ఆ విధంగా అంటే చదువు నిలిపివేయడము, ఉద్యోగాన్ని వదిలి వేయడము, అలాంటిది కాదు. చదువుచున్నావా చదువుకుంటూ వుండు, నీ కార్యములను నీవు చేస్తా వుండు. ఈ లోక కార్యములను వదిలి వేయడమంటే లోక తలంపులను వదిలివేసి (తీసివేసి) లోకమునకు భారముగా వుండకుండ నీయొక్క హృదయము, నీ ఆలోచన భారముగా వుండకుండ, జీవితంలో ఆ కలత వుండకుండ ఎప్పుడూ తినడము, ఏమి త్రాగటము, ఏమి భుజించడము, ఎప్పుడు స్కూటర్ తీయడము, ఎప్పుడు కారు కొనడము ఇలాంటి ఆలోచనలు లేకుండా, నీకు



## 11. "ఊరకుండుడి నేనే, దేవుడనని తెలిసి కొనుడి" కీర్తనలు 46:10

ఇప్పుడు ఇదే ప్రభువు దినము!
ఇప్పుడు ప్రభువు న్యాయాధిపతిగా వచ్చుచున్న సమయము!

ఇప్పుడు కృపయొక్క ద్వారము మూయబడి నాలుగు నెలలకు పైబడింది. ఇంతకాలము సంఘము పై వ్రేలాడుచున్న తీర్పు ఇప్పుడు సంఘములో దిగుటకు ఆరంభమైనది!

సంఘములో దేవుని భయము లేకుండ, సందేశము ఇచ్చువాని హృదయముతో నిష్కపటమైన హృదయము లేనివారు, అదే వాక్యమునకు భయపడి జీవించకుండా కపటముగా నున్న వారు ప్రభువు యొక్క కృపను పోగొట్టుకొనుచున్నారు.

డిసెంబరు 31వ తేది గాని జనవరి 10వ తేదిగాని ఎలాంటి కూటములు ఉండవు. అక్కడక్కడ ఉన్న సంఘములలో ఆరోజు (31వ తేది) ఎలాంటి కూటము ఉండదు. దీనిని ప్రభువు ఆజ్ఞగా ప్రకటించుచున్నాను.

31వ తేది ప్రతి ఒక్కరు, ఒంటరి వాళ్ళు అయితే కూడ తమ తమ ఇళ్ళలో ప్రార్థించవలెను. వాళ్ళ ఇళ్ళలో కుటుంబముగా ప్రార్థించండి. కుటుంబములోని వ్యక్తి కాని వారిని ప్రార్థనలో చేర్చుకొన వద్దు. ప్రతి ఒక్కరు దేవుని భయభక్తిలోనికి వచ్చి ప్రభువు యొక్క కృపను పోగొట్టుకొనకుండా ప్రభువును గట్టిగా పట్టుకొనండి. ఒక్క చుక్క కృప కూడా లేని ప్రభువు యొక్క కోపము ఇప్పుడు సంఘములో దిగినది. ఇదే క్రీస్తు బ్రెన్‌హాం కళ్ళలో అగ్ని జ్వాలలు రగులు సమయం.
ఇదే విందు ఆరగించుచున్న వానిని బలవంతముగా బయటకు తరిమివేయు సమయం.

ఇదే గోదుమగింజలు పొట్టు నుండి వేరుపరుచు సమయం.
ఇదే బుద్ధిగల కన్యకల వద్దనుండి బుద్ధిలేని కన్యకలను వేరు పరిచే సమయం.
ఇదే కపటస్తుల ముసుగు చింపబడి అందరి కపటము బయటపడే సమయం.
ఇదే తీర్పు సంఘములో ఆరంభమైన సమయం.

"తీర్పు దేవుని ఇంటి యొద్ద ఆరంభమగు కాలము వచ్చియున్నది". 1పేతురు 4:17

"సమూలధ్వంసము వచ్చేయున్నది. జనులు సమాధానముకొరకు విచారించుచున్నారు. గాని అది వారికి దొరకదు. నాశనము వెంబడి నాశనము కలుగుచున్నది. సమాధానము వెంబడి సమాధానము వచ్చుచున్నది. వారు ప్రవక్త యొద్ద దర్శనము కొరకు విచారణ చేయుదురు గాని యాజకులు ధర్మ శాస్త్రజ్ఞులు కాక పోయిరి. పెద్దలు ఆలోచన చేయకయే యున్నారు." -యెహెజ్కేలు 7:25,26.

1. మానవుడు క్షమించినా, దేవుడు క్షమించని సమయం.
2. ఈ లోకములో దేనినైన పోగోట్టుకో, కాని దేవుని కృపను పోగొట్టుకొనవద్దు.

ఇప్పుడు ఇదే పెండ్లి కుమార్తె దేవుని యొక్క బలమైన సేనగా నిలబడు సమయం

క్రీస్తుబ్రెన్‌హాం పెండ్లికుమార్తే! నీవు దేవుని యొక్క ఓడిపోని సైన్యములో పరాక్రమశాలి అని గ్రహించి, ప్రభువు నీకిచ్చిన అధికారమును గ్రహించి, ఆ అధికారమునుఉపయోగించి శత్రువైన సాతానును జీవముగల ప్రభువైన క్రీస్తుబ్రెన్‌హాం నామమును ఆకాశమునకు హెచ్చించి ఈ లోకమంతటిని ఆయన పాదముల క్రింద వేయుటకు పరాక్రమముతో నిలబడుము!

ఇదే ఆ సమయం "తమ దేవున్ని ఎరుగువారు బలము కలిగి గొప్ప కార్యములు చేసెదరు." -అని దానియేలు ప్రవక్త చెప్పిన ప్రవచనము, నీ మూలముగా నెరవేర్చబడుటకు దేవుడు నిన్ను ఈ లోకము సృష్టింపబడుటకు మునుపే నిన్ను ఏర్పరచుకొని ఈ అంత్యదినమున నిన్ను పిలిచి, యేసుక్రీస్తు



ఉపవాసం

ఉపవాసము చేయడానికి నీకు మనసు లేకపోతే ఇంకనూ ఈ లోకంలో వున్నావు. ఎత్తుకొని పోవుటలో వెల్లడానికి నీకు మనసు రాలేదు.

ఎవరయినా సరే వారంలో ఒక్కరోజైనా ఉపవాసము వుండాలి. యవ్వనస్తులు, పెద్దవారు వారంలో ఒక్కరోజైనా ఉపవాసము వుండండి. **ఆ విధంగా ఉపవాసముతో దేవుని యొక్క సన్నిధిలో పడి వుండండి. మన స్వభావము మార్చబడాలి.** మనము దేవుని యొక్క పరిశుద్దతనుపొందాలి. **నీవు మోకరిల్లి ఎవరికోసం ప్రార్థన చేయవద్దు నీ కొరకే చేసుకో. "ప్రభువా నేను ఇంకనూ పరిశుద్దతను పొందాలి. నీ యొక్క స్వభావము నాలోరావాలి. నాయొక్క స్వభావము మారాలి. నన్ను చూసే వాల్లు క్రీస్తును చూడనీ" ఇదే ఏడ్పి ఉపవాసముండే సమయము.** కాబట్టి ప్రియులారా అతి త్వరలో పెళ్ళి కుమార్తె ఒక బిడ్డను కనబోతున్నది. ఆ బిడ్డను కనిన వెంటనే నీయొక్క కష్టాలు, నీకన్నీరు అన్ని తొలగింప బడుతాయి. ఆ సమయమాసన్నమైనది. క్రీస్తు బ్రెన్‌హాం అనే పేరుకుకూడా ఒక అర్థము వున్నది. నా యొక్క పేరుకు కూడా అర్థమున్నది. థామస్ అంటే కవలలో ఒకడని అర్థము క్రీస్తు బ్రెన్‌హాం "ప్రసవ నొప్పులు" సందేశాన్ని ఇచ్చేటప్పుడు ఈ లోకం ఒక కుమారున్ని కనబోతుందని చెప్పాడు. ఆయన దేవుని కుమారుడు.

యేసుక్రీస్తు ఈ లోకంలో వున్నప్పుడు మానవున్ని రక్షణకు నడిపించాడు. కాని ఇప్పుడు కుమారుడు బయటపడిన వెంటనే తీర్పు ఈ లోకంలో కనబడబోవుచున్నది. కాబట్టి ప్రియులారా ఆ యొక్క ముగింపు సమీపమైయున్నది. మనము ఈ దినముల యందు ఆ విధముగా మనలను సిద్దపరచుకోవాలి. రాకడ కొరకు సిద్దపడాలి ఉపవాసముతో, ప్రార్థనతో. పెళ్ళి కుమారుడు మనమధ్యలో వున్నాడు పెళ్ళి కుమార్తె ఎందుకు ఉపవాసం చెయ్యాలి? పెళ్ళి కుమారుని మనము ముఖాముఖిగా దర్శింపలేదు. ఈ దినము ఎందుకు మనము ఎక్కువగా ఉపవాసముండి ప్రార్థించాలి. యోవేలులో వ్రాసిన విధంగా మీయొక్క వస్త్రాలను కాకుండా మీ హృదయాలను చించుకొని దేవుని వద్దకు రండి **క్రీస్తు బ్రెన్‌హాం సందేశములో మీరు చదువండి రాకడ కొరకు ఎలా సిద్దపడాలి.**

మీరు ఎగుర వలసిన సమయము ఆసన్నమయినదనే ప్రభువు దీనిని చూపించుచున్నాడు. ఎగురబడవలసిన సమయము ఆసన్నమైన దంటే సామర్థ్యము కుమ్మరింపడే సమయము ఆసన్నమయినదని అర్థము. సామర్థ్యము కుమ్మరింపబడే సమయము ఆసన్నమయిన దంటే తలుపు పూర్తిగా మూయబడే సమయము ఆసన్నమయినదని అర్థము. మీరు గడచిన వారము చేసినది ఒక గుర్తు. తలుపు పూర్తిగా మూయబడటానికి ఒక గుర్తు అది. దీనిని నేను ఆలోచించి చెప్పుట లేదు. నేను పడుకొనివున్నపుడు ప్రభువు ప్రత్యక్షత (బయలుపాటును) ఇచ్చాడు. నేను దాన్ని గూర్చి ఆలోచించలేదు. ఇంత కాలము ఇవ్వకుండా ఇప్పుడెందుకు ఆ పటాన్ని మీరు నాకిచ్చారు. ఆ ఆర్టిస్టు జపాన్‌లో దానిని తయారు చేయునపుడే మనకోసరమనే తయారు చేశాడు. ఆ పటము జపాన్ నుండి అనేక చోట్ల తిరిగి చివరకు సాదుబ్రదర్ చేతికి వచ్చింది. కాబట్టి ప్రియులారా మీరు నేను ఎగురవలసిన సమయము ఆసన్నమయినది. ఓ ప్రియులారా మన యొక్క కష్టాలు, కన్నీరు తొలగిపోయే సమయము ఆసన్నమయినది. ఇప్పుడు పెళ్ళి కుమార్తె ప్రసవ వేదనలో ఉన్నది. ఎందుకంటే ఇంకొక బిడ్డను కనడానికి.

క్రీస్తుబ్రెన్‌హాం ఈ లోకంలో వుండేటప్పుడు ప్రసవవేదన అనే సందేశాన్ని ఇచ్చాడు. సంఘము ఇప్పుడు ప్రసవవేదనలోయున్నది. ఎందుకంటే కుమారుని కనడానికి ఆయొక్క కుమారుడెవరు? క్రీస్తుబ్రెన్‌హాం. ప్రతి దానికి ఒక అర్థము వున్నది పరిశుద్ధ గ్రంథమందున్న పేర్లన్నింటికి అర్థమున్నది. జేమ్స్, జాషువా అంటే అర్థమున్నది పేతురు అంటే బండరాయి. దావీదు అంటే ప్రియమైన వాడు నయోమి అంటే ప్రేమ. సాలమోన్ అంటే సమాధానానికి సంబంధించిన వాడు. అదే విధముగా ప్రతి పేరుకు ఒక అర్థము కలదు. నా పేరుకు అర్థము కలదు. నీ పేరుకు ఒక అర్థము వున్నది బైబిల్ డిక్షనరీ చూస్తే ప్రతిపేరుకు ఒక అర్థమున్నది. పెళ్ళి కుమార్తె ఈ కాలములో అన్ని కష్టాలను ఎదుర్కుంటున్నది. గడచిన వారము చెన్నై (విశ్వాసులు) పరిశుద్ధులు 3 రోజులు ఉపవాసము వుండిరి. ఒకరు 5 రోజుల ఉపవాసం వున్నారు. అట్లు సంఘమునకు వచ్చి వారు మోకరిల్లారు. ఈ రోజున ప్రభువు మనలో కూడా దానికే ఎదురుచూచు చున్నాడు. ఈ దినాలలో **వారములో ఒక్కరోజయినా ఉపవాసముండ వలెను.** వారంలో ఒకరోజు



రక్తము ద్వారా రక్షించి, క్రీస్తుబ్రెన్‌హాం రక్తము ద్వారా నిన్ను విమోచనలోనికి నడిపించి, దేవుడు తన సకల సంపూర్ణతతో నిన్ను నింపి, ఈ లోకమునకు సంభందించిన హక్కు పత్రమును నీకు ఇచ్చి, పరిశుద్ధ గ్రంథములో పలుకబడిన వాక్యములోనున్న ప్రతి వాగ్దానమును నీకిచ్చి, నీ వాక్యము జీవింపబడి వెళ్లుటకు, దేవుడు తన జీవింపచేయు సామర్థ్యము చేత అనగా ప్రభువైన యేసుక్రీస్తును, క్రీస్తుబ్రెన్‌హామును మరణం నుండి జీవింప చేసిన తన యొక్క జీవింపచేయు సామర్థ్యముచేత నింపి, నీ వాక్యము జీవింప బడివెళ్లును అని వ్రాయబడి ఉన్నది కదా!

1. నీవు దత్త పుత్రత్వము పొందుట వలన నీ యొక్క అధికారము ప్రధాన దూత అధికారము కంటే గొప్పగానున్నది" అని వ్రాయబడియున్నదే!
2. ఈ అంత్యదినములలో వాక్యము జీవింపబడి వెళ్లుచున్నది అని వ్రాయబడి యున్నదే!
3. దేవుడు, నిన్ను శత్రువైన సాతాను కంటే పరాక్రమ శాలిగా చేసియున్నాడు. అని వ్రాయబడియున్నదే.
4. దేవుడు, నీ సకల శత్రువైన ప్రతి వ్యాధిని అనారోగ్యమును, బలహీనతను, మరణమును, సాతానును, పాతాళమును నీ పాదముల క్రింద వేసియున్నాడు. అని వ్రాయబడియున్నదే!
5. నీ యొక్క జీవింపబడిన వాక్యము యొక్క అధికారమును చూచి సాతాను గుంపు భయముతో కేకలు వేయుచున్నది. మరణము వణుకుచున్నది. అని వ్రాయబడియున్నదే!
6. నీ యొక్క జీవింపబడిన వాక్యము ఆకాశములో మెరుపువలే మెరయుచున్నదని వ్రాయబడియున్నదే!
7. నీ యొక్క జీవింపబడిన వాక్యము ఆకాశమును, భూమిని కదిలింపజేయును అని వ్రాయబడియున్నదే!
8. నీ యొక్క జీవింపబడిన వాక్యము సాతానును కట్టివేయుచున్నది అని వ్రాయబడియున్నదే!
9. దేవుని యొక్క వాక్యము మన శత్రువైన సాతానుపై వేయవలసిన

అణుబాంబుగా ఉన్నది అని వ్రాయబడియున్నదే!

10. నీవు ఒక వాక్యము చెప్పు దానిని నేను నెరవేర్చెదను. ఇది నేను నీతో చేసిన నిబంధన ఇది ఎన్నటికి తప్పిపోదని వ్రాయబడియున్నదే!

11. ఆ ఏడు ఉరుములు ఆ చిన్న మందకు ధ్వనించువరకు కాచుకొని యుండండి అప్పుడు వారు వాక్యమును నిజముగానే ఉపయోగించెదరు. వారియొక్క జీవింపబడిన వాక్యము శత్రువును నరుకునట్లుగాను, పొడుచునట్లుగాను ఉండును అనియు, వారు ఆకాశమును మూసివేయుదురు అనియు, వారు కావాలంటే కోట్ల కొలది టన్నుల ఈగలను రప్పింపజేయగలరనియు, వారు ఏమి కావాలన్న చేయుదురు అనియు, వారు ఏమి చెప్పెదరో అది అదే విధముగా జరుగును అనియు, ఎందుకంటే అది దేవుని యొక్క వాక్యము. దేవుని నోటినుండి బయలు దేరి వచ్చుచున్నది. అని వ్రాయబడియున్నదే!

12. నీవు క్రీస్తుబైనహోంను విశ్వసించి, నీ ఆత్మలో అది ఎల్లప్పుడు అల్లాడుచుండిన యెడల ఏదో ఒకటి జరుగును అనియు పాపము, రోగము నిన్ను వదిలి వెల్లును అనియు, ఎండా కాలం నందు ఎండ ప్రకాశించి నప్పుడు భూమి మీద చెల్లా చెదరుగా పరిగెత్తే బొద్దింకలవలే సాతాను గుంపుకూడా చెల్లాచెదురుగా పరుగెత్తును అని వ్రాయబడియున్నదే!

13. "వ్రాయబడియున్నదే" "వ్రాయబడియున్నదే" " వ్రాయబడియున్నదే" " వ్రాయబడియున్నదే" .... అని పలుకుచూ వాక్యమునందు స్థిరముగా నిలబడండి అని అప్పుడు "వాక్యము" జీవింపబడి మనకు బాధలను కలిగిస్తున్న శత్రువైన సాతానును తరుమును అని వ్రాయబడియున్నదే!

14. అరణ్యమునందు, యేసుక్రీస్తు యెదుట సాతాను ఓడిపోయి ఉన్నవిధముగా ఈ అంత్యదినమున పెండ్లి కుమార్తె ఎదుట సాతాను ఓడింపబడి ఉండునూ అని వ్రాయబడియున్నదే!

ఇదే నీవు ఆకాశమును భూమిని కదిలింపజేసే సమయమని గ్రహించి, మేల్కొని నీ కొరతలను చూడకుండా దేవుని సర్వాంగ కవచమును ధరించుకొని, ధైర్యముగా వాగ్దానములను గైకొని స్థిరముగా నిలబడి జీవముగల ప్రభువైన



కదా!అక్కడ పక్షిరాజు కూర్చొని ఉన్నాడా? ఎగురుచున్నాడా? చెప్పండి? అది ఎగురుచున్నది ఒక చెట్టుమీదనా, ఒక ఇంటి మీదనా ఎగురుచున్నది? అది పర్వతము మీద ఎగురుచున్నది.

ఎందుకు ఆయొక్క పటాన్ని నాకు బహుమతిగా ఇచ్చారు. ఏదోనాకు బహుమతిగా ఇచ్చారు. నేను దానిని తీసుకున్నాను. ఎందుకు అది జరిగింది. యేసుక్రీస్తు ఆ ఒలీవ కొండకు వెళ్ళినప్పుడు ఏమి చేశాడు, ఆయన అక్కడకు వెళ్ళినపుడు ప్రజలు ఏమి చేశారు. ఒక గాడిదను తీసుకొని హోసన్నా, హోసన్నా అని అక్కడ చెప్పారు. దానిని ఎందుకు చేశారో చెప్పండి చూద్దాం. వారు ఆ విధంగా ఎందుకు చేశారో వారికే తెలియదు. దేవుని యొక్క ఆత్మచేత ఆవరింపబడి ఆ విధముగా చేశారు. తరువాత వారు తెలుసుకున్నారు. ఈ విధముగా లేఖనములు నెరవేర్చబడవలెనని తెలుసుకున్నారు. అదే విధంగా చిన్న చిన్న కార్యముల ద్వారా దేవుడు ఏదో ఒకటి మనతో చెప్పదలచుకున్నాడు. గడచిన వారం మీరిచ్చిన ఆ పటము గుర్తుగా వున్నది. తెలుసునా? అది ఏమి గుర్తోతెలుసునా? తలుపు పూర్తిగా మూయబడుచున్న దానికి గుర్తుగా వున్నది. అదేమి సహోదరుడా పక్షి రాజు కొండపైన ఎగురుచున్నది అది ఎట్లా తలుపుమూయడానికి గుర్తు అని చెప్పుచున్నారు? ఆ యొక్క పక్షి రాజు కొండమీద ఎగురుచున్నది? అది ఎందుకిచ్చారు? ఎందుకు దానిని బహుమతిగా ఇచ్చారు?

ఎందుకంటే ప్రభువు దానిని నాకు ఇమ్మని ఇప్పించారు. **నేను ఎగురవలసిన సమయము ఆసన్నమైనది. పక్షివలె ఎగురవలసిన సమయము ఆసన్నమయినది.** మీరు, నేను పక్షిరాజువలె ఎగురవలెనంటే, ఎప్పుడు మనము ఎగరబోతాము? తలుపు మూయబడి సామర్థ్యం కుమ్మరింపబడినపుడు మనం ఎగురగలము. **తలుపు మూయబడి, సామర్థ్యం కుమ్మరింపబడినపుడు మనం పక్షిరాజు వలె ఎగరబోతాము. మనము ఎగరవలెనంటే అక్కడ సామర్థ్యం కుమ్మరింపబడాలి. సామర్థ్యం కుమ్మరింప బడాలంటే తలుపుమూయబడవలెను.**

చేయలేరు. దేవుడు చేయవలసినవి అన్ని చేసి ముగించాడు. ఇవ్వ వలసిన సందేశములన్నిటిని ఇచ్చాడు. **ఇక్కడ మీరు, నేను చేయవలసిన కార్యములు మిగిలివున్నవి నీవు సజీవయాగముగా నిన్ను సమర్పించు.** దేవుని యొక్క సన్నిధియందు అధిక సమయాన్ని హెచ్చించు. దేవుని యొక్క సన్నిధియందు వుండు. ఈ దినము నీవు దేనినైనను కోల్పోవచ్చు. కాని కుమ్మరింపబోయే ఆ సామర్థ్యాన్ని నీవు కోల్పోవద్దు. అతి త్వరలో కుమ్మరింపబోయే ఆసామర్థ్యాన్ని నీవు కోల్పోవద్దు. ఇంత కాలంగా మీరు పరుగెత్తుతూ వచ్చారు. ఇంతకాలం వాక్యము కొరకు ఎంతో త్యాగము చేశారు. **కాని ఇప్పుడు వాక్యము యొక్క ఫలములను పొందే సమయములో వున్నాము. దానిని పోగొట్టుకొనవద్దు.** కాబట్టి ఈ దినమందు మిమ్మును సంపూర్ణముగా ప్రభువుకు సమర్పించండి. ప్రభువు మిమ్మల్ని కాచుకుంటాడు. ఎలాంటి ఒక పరిశుద్ధమయిన నడవడిక, దైవభక్తి కలిగియుండవలెను? ఈ విధంగా ఇవన్ని నాశనము కాబడి వుండవలసి వుంది. కాబట్టి మీరు ఎలాంటి పరిశుద్ధమయిన ప్రవర్తన కలిగియుండాలి? దైవభక్తి కలిగియుండాలి? పరిశుద్ధమయిన ప్రవర్తన, దేవభక్తి కలిగియుండాలి. ఓ ప్రియులారా అన్నీ నాశనము కాబోవుచున్నవి. ఈ దినమందు దేవుడు మనలను హెచ్చరించుచున్నాడు.

గడిచిన వారము మనమిక్కడ కూడుకున్నాము ఆ యొక్క "రిసరక్షన్" డే రోజున ఆయనను కొనియాడుటకు కూడి వుంటిమి. క్రీస్తుబ్రెన్‌హాం ప్రాణముతో లేపబడ్డాడని కొనియాడుటకు అక్కడ కూడి వుంటిమి. క్రీస్తు బ్రెన్‌హాం ప్రాణంతో లేపబడక పోతే మీరు ఇక్కడ లేరు, నేను ఇక్కడ లేను. క్రీస్తుబ్రెన్‌హాం ప్రాణంతో లేపబడ్డాడు కనుకనే మనమిక్కడ కూర్చొన్నాము. ఆయన లేపబడిన ఆయొక్క సామర్థ్యముతో మనమిక్కడ కూర్చున్నాము. అప్పుడు అందరు పరిశుద్ధులు నాకు ఒక బహుమతిని ఇచ్చారు. అది ఏమటి? ఒక పక్షిరాజు బొమ్మను నాకు బహుమతిగా ఇచ్చారు. ఆ పటాన్ని మీరందరు చూశారనుకుంటాను. అందరూ చూశారా? అక్కడ పక్షిరాజు ఏమిచేయుచున్నాడు? అక్కడ కూర్చొనివున్నది



క్రీస్తుబ్రెన్‌హాం నామమును పలికి, మేల్కొని నీ కొరతలను చూడకుండా దేవుని సర్వాంగ కవచమును ధరించుకొని, ధైర్యముగా వాగ్దానములను గైకొని స్థిరముగా నిలబడి జీవముగల ప్రభువైన క్రీస్తుబ్రెన్‌హాం నామమును పలికి, నీ యొక్క జీవింపబడిన వాక్యము ద్వారా, చరిత్ర యందు ఎన్నడు జరగని గొప్పకార్యములు చేసి, ఆకాశములను, భూమిని కదిలించి ఈ లోకమంతటిని, రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువైన క్రీస్తుబ్రెన్‌హాం పాదముల క్రింద వేయుటకు పరాక్రమముతో నిలబడమని నిన్ను ఆజ్ఞాపించుచున్నాను.

**–సహో॥ఎస్. థామస్, 7వ దూత, వెల్లూరు**

## 12. ఒక ప్రభువైన దేవుడు మరియు ఇద్దరు మెస్సియాలు (పరిచయ వాక్యము)

ఇప్పుడు ముగింపుగా, ఆఖరిగా, దేవుని యొక్క కదలిక వెల్లుచున్నది. జ్ఞానవంతులు మాత్రమే మేల్కొని ప్రభువును కలుసుకొనుటకు సిద్దపడెదరు. ఈ ఆఖరి సందేశము యొక్క హెచ్చరిక వెంబడి దేవుని యొక్క గొప్ప ఉగ్రత వచ్చుచున్నది.

"దేవుని బూరమ్రోగును, చివరి దూత వర్తమానమిచ్చు కాలములోనే ఆ కడ బూర మ్రోగును. చివరి ముద్ర విప్పబడును కడబూరమ్రోగును. రక్తముతో కడుగబడిన తన సంఘమును, విమోచించబడిన తన స్వాస్థ్యమునుతీసికొనుటకు విమోచకుడు వచ్చును." -ముద్రలు 108 (152)

అదే ఇది !

ఇదే ఆ సమయము!

"సియోనులో బూరను ఊదుడి. నాపరిశుద్ధపర్వతముపై హెచ్చరికను ధ్వనింప చేయుడి! యెహోవా యొక్క దినము వచ్చుచున్నది. భూజనులందరు వణకుదురుగాక"

"సిహంము గర్జించెను, భయపడనివాడెవడు? ప్రభువైన యెహోవా ఆజ్ఞ ఇచ్చియున్నాడు. ప్రవచింపకుండు వాడెవడు?" - ఆమోసు 3:8

ప్రభువు తన బిడ్డలను మేల్కొలిపి తనయొద్దకు చేర్చుకొనుటకు తన చివరి మరియు ఆఖరి కదలికను పంపుచున్నాడు.

కడపటి మందిరము నిర్మించునపుడు దేవుడు సిరియా రాజు యొక్క హృదయాన్ని ప్రేరేపించి యెరూషలేము నుండి బంధీలుగా తీసికొని రాబడిన ప్రజలను తిరిగి యెరూషలేమునకు వెళ్లి దేవుని మందిరము నిర్మించుటకు వెల్లాలని రాజు తనదేశమంతటా ఆజ్ఞను జారి చేయునట్లు దేవుడు చేసెను.

ప్రజలందరు తిరిగి యెరూషలేమునకు వెల్లాలి - అను ఆజ్ఞను వినినప్పటికి, ఎవరు సిద్ధపడినారో వారుమాత్రమే వెల్లారు. మిగిలిన వారు బబులోనులోనే ఉండిరి.

ఇది దేవుని యొక్క ఆఖరి కదిలింపు. ప్రభువు కొంత మంది విశ్వాసులయొక్క హృదయాలను ప్రేరేపించి 1980 సం॥లలో యివ్వబడిన



మాట్లాడటము. కాబట్టి ప్రియులారా మరణించినవారు దేవుని కుమారుని ధ్వనిని వింటారు. అదే ఇప్పుడు జరుగబోవుచున్నది. జరుగుతూవున్నది. ఇంతకు ముందు ఆయన ధ్వనిని విన్నారు ఇప్పుడు లేచి రాబోవుచున్నాడు. ఆరోజు లాజరూ బయటికిరా అని చెప్పిన ధ్వనియే మీ మధ్య ఇప్పుడు ధ్వనించుచున్నది. ఆ రోజు క్రీస్తు బ్రెన్‌హాం ద్వారా ధ్వనింపబడినది, ఇప్పుడు పెళ్ళి కుమార్తెద్వారా ధ్వనింపబడుచున్నది. అదే శబ్దము, దేవుని యొక్క శబ్దము, **ఆయన తన యొక్క రూపములను మార్చుకొని తెరమీద ప్రత్యక్షమవుచున్నాడు.**

రోమీయులకు వ్రాసిన పత్రిక 12వ అధ్యాయం 1వ వచనము "కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు (దేవునికి పరిశుద్ధముగా) సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యతనుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది". మీ యొక్క శరీరాన్ని పరిశుద్ధమును దేవునికి సజీవ యాగముగా అప్పగింపవలెను.

సజీవయాగముగా మీయొక్క శరీరమును సమర్పించవలెను. బలి అంటే మరణించడము. సజీవ యాగము, అపో॥పౌలు తననుతాను సజీవ యాగముగా సమర్పించాడు. ప్రతిరోజు ఈ లోకానికి నేను శిలువ మీద వున్నాను. శిలువ మీద కొట్టబడుచున్నాను. క్రీస్తు నాలో జీవించుచున్నాడు. ఆ విధముగానే మనము జీవించాలి. ఈ లోకమునకు మరణించిన వారుగా, ఈ లోక కార్యములకు, లోక సంబంధమైన మనసుకు మరణించిన వారై, శరీరేచ్ఛకు మరణించిన వారై, ప్రభువు కొరకై మనము జీవించాలి. ప్రియులారా నేనెంత అరచినప్పటికి ప్రయోజనముండదు. మీలో ప్రతి ఒక్కరు దానిని గ్రహించి ఆ విధంగా జీవించాలనే మనస్సువచ్చియుండాలి.

ఒక రోజు వస్తుంది. ఆరోజు ఈ శబ్దాన్ని వినరు. కాబట్టి ప్రియులారా ఈ దినములందు దేవుడు అన్నింటికి ఒక ముగింపును వుంచుకొనియున్నాడు. దీనికి కూడా ముగింపు రాబోవుచున్నది. అప్పుడు ఏడుస్తూవచ్చి మీరేమి

నేను పరిశుద్ధుడుగా నున్నట్లు మీరును పరిశుద్ధముగా నుండుడని వ్రాయబడి వున్నదే. ఆవిధముగా వచ్చిన తలంపు వెంటనే నీలోనుండి వెళ్లిపోతుంది. నీయొక్క హృదయము, నీ నాలుక వాక్యము చేత నింపబడి ముండవలెను. చూడండి. దేవుడు కూడా ఆవిధంగానేనున్నాడు. వేరే మార్గము లేదు. నేను దేవుడను నా యొక్క మాటవిని వెళ్లిపో అని చెప్పి వుండవచ్చు, యేసుక్రీస్తు ఆనాడు చెప్పి వుండనట్లయితే ఈనాడు మనము సాతానును తరిమికొట్టలేము. మనము సాతానును ఏ విధముగా తరమాలనేది యేసుక్రీస్తు ఆరోజే చూపించాడు. ఎందుకంటే ఈలాగు వ్రాయబడివున్నదే, వ్రాయబడివున్నదే అని మనకు చెప్పడానికే శోధనలను తన మీదికి రప్పించుకున్నాడు. అట్లు చెప్పిన వెంటనే సాతానుడు ఓడిపోయిన వాడుగా వుంటాడు. మనము జయించతవలసిన విధానము అదే వ్రాయబడివున్నదే, వ్రాయబడి వున్నదే. ఈ విధంగానే ప్రభువు కొరకు పరిశుద్ధముగా జీవించాలి క్రీస్తు బ్రెన్‌హాం కూడా ఆ విధంగానే జీవించాడు. తన జీవితమంతా ఆ విధముగానే జీవించాడు. క్రీస్తుబ్రెన్‌హాం చెప్పిన వెంటనే కొలరాడో పర్వతము పై మంచు తుఫాను అట్లే ఆగిపోయినది. ఉడుతలు సృష్టింపబడాలని చెప్పిన వెంటనే ఉడుతలు అక్కడే సృష్టింపబడినవి. చనిపోయిన చేపనుచూసి నీలోపోయిన ప్రాణము తిరిగి వచ్చునుగాక అని చెప్పిన వెంటనే తిరిగి వచ్చింది ఎలా వచ్చింది? ఎందుకంటే తనను పరిశుద్ధాత్మకు అప్పగించాడు. దేవుడు పరిశుద్ధంగా వున్న విధంగా క్రీస్తుబ్రెన్‌హాం కూడా పరిశుద్ధంగా కాపాడుకున్నాడు.

క్రీస్తుబ్రెన్‌హాం మాట్లాడినపుడు అది మానవుడు మాట్లాడిన మాటగా లేదు. అది దేవుడు మాట్లాడిన మాటగా ఉన్నది. ఇప్పుడు పెళ్ళికుమార్తె చెప్పేటప్పుడు ఆకాశము నుండి అగ్ని కురియును. ఆ విధంగా ఆకాశము నుండి అగ్ని రప్పించాలి. పర్వతములు అక్కడినుండి తొలగిపోవలెను అని చెప్పిన వెంటనే నిర్మాణాలన్నీ పగులగొట్టబడవలెను. పోగొట్టుకున్న అవయవాలన్ని సృష్టింపబడును అని చెప్పిన వెంటనే, గ్రుడ్డివారు చూపును పొందవలెను అని చెప్పిన వెంటనే జరుగవలెను ఇవన్నియు జరుగబోవుచున్నవి. అది మానవుడు కాదు దేవుడు అతనిలో నుండి



సందేశములను, ఇంతవరకు ఉపేక్షించబడిన వాటిని చదివి, నూతన పరచి, ముద్రించునట్లు చేసెను. అనేకసంవత్సరములుగా అశ్రద్ధ చేయబడి సందేశములయొక్క నిజమైన అర్థమును, గుర్తింపును, ప్రాముఖ్యతను తెలుసుకొనలేక పోయిరి.

ఎంతో ప్రాముఖ్యమైన ఈసందేశము యొక్క నూతనత్వము మాత్రమే ఉజ్జీవ అగ్నిని తీసికొని వస్తుంది. **ఇప్పుడు ఈ ఉజ్జీవ అగ్నిని వ్యక్తినుండి వ్యక్తికి అడవిలోని అగ్నివలె వ్యాపిస్తూ ఉజ్జీవింపచేయుచున్నది.**

ప్రభువు, నాకుమారుని యొక్క హృదయాన్ని కదిలిపంగా ఈ ప్రశస్త సందేశములను చదివి తన హృదయము ఎంతో కదిలింపబడి ఇతరవిశ్వాసులతో పంచుకొనగా వారి హృదయాలుకూడ పరిశుద్ధాత్మ అగ్నిచేత కదిలిపంబడి, వారు ప్రశస్తమైన ఈ సందేశములు గత 20॥ లుగా అలక్ష్యము చేయబడి ఉండుట గురించి ఆలోచించి, వ్యధనొంది, వారి జీవితములను ప్రతిష్టించి, సందేశములను పునర్‌నిర్మించి, నూతన పరచి, పుస్తకరూపములో తీసుకొని వచ్చి, వధువు నందలి విశ్వాసులకు సహాయపడుటకు ఆరంభించిరి. దీని కొరకు ఎంతో ప్రయాసపడిరి. వారు రాత్రి పగలు నిజాయితీగా పనిచేసి సందేశములను అనువదించి తిరిగి వ్రాసినారు.

వారు ఎన్నోప్రయత్నములతో పనిచేసి కొన్ని సందేశములను తీసికొని వచ్చారు. ఈ సందేశములను భాగాలుగా ముద్రించుటకు నా ఆమోదమును, అనుమతిని వారుతీసుకున్నారు.

ప్రపంచమంతట ఉన్న వధువు నందలి విశ్వాసులకు సహాయపడుటకు వారు చేసిన ప్రయత్నములను జీవముగల దేవుడు దీవించును. అడవిలోని అగ్నివలె ఈ ఆఖరి ఉజ్జీవఅగ్ని వ్యాపించి, ముందుగా నిర్ణయింపబడిన విత్తనములైన వారి హృదయాలు వెలిగింపబడి, సీయోను పర్వత బలపరీక్షకు సిద్ధపడి భూమిని ఆకాశమును కదిలింపచేసి, జీవముగల దేవున్ని దృశ్యముమీదికి తీసికొనివచ్చుటకు క్రీస్తు బ్రెన్‌హామే నిజమైన జీవముగల దేవుడు అని ప్రపంచానికి చూపించుటకు, ప్రపంచమంతటిని ఆయన పాదములముందు మోకరింపచేయుదురుగాక!

**–సహో॥ఎన్.థామస్, 7వ దూత, వెల్లూరు**

# 13. ఏడు సంఘ కాలాలు

"యోహానూ భయపడవద్దు. చిన్నమందా భయపడకుము. నావద్దయున్న వాటన్నింటిని నీవు స్వతంత్రించుకొందువు. నేను నీ మధ్య నిలబడునప్పుడు నా శక్తియును, బలమును నీకిచ్చుదును. నేను భయమును,ఓడిపోవు కార్యమును ఇవ్వక, ప్రేమను, ధైర్యమును, సామర్థ్యమును ఇచ్చుటకే వచ్చియున్నాను. నాకు ఇవ్వబడిన సకల అధికారములను నీకే ఇచ్చెదను. నీవు పలుకు కార్యములను నేను నెరవేర్చెదను. నేను నీతో కూడా చేసిన నిబంధన అదియే. అదిఎప్పుడును తొలగిపోదు" అని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పుచున్నాడు.

1. మోషే ఇశ్రాయేలు జనాన్ని ఐగుప్తు దేశము నుండి నడిపించుచూ వచ్చు సమయమున ఎర్రసముద్రము దగ్గరకు వచ్చినప్పుడు ఎదురుగా ఎర్రసముద్రము కుడి ప్రక్క, ఎడమ ప్రక్కన కొండలుయున్నవి. ఈ క్లిష్టపరిస్థితి నందు ఫరోతన రథములతోను, రౌతులతోనుఇశ్రాయేలీ యులను తరుముతూవచ్చెను. ఐగుప్తీయులు ఇశ్రాయేలీయులపై పడుసమయమున ఇశ్రాయేలీయులకు ముందు వెళ్ళుచుండిన అగ్ని స్థంబము వెనుకకు వచ్చి ఐగుప్తీయులు సైన్యమునకు ముందు ప్రాకారమువలె నిలబడినది. ఇశ్రాయేలీయులకు ఎలాంటి ఆపద లేకుండా రక్షించినది.

2. అదే విధముగా ఈ దినములనందు ఒక నిజమైన విశ్వాసికి వ్యాధి గాని, బలహీనత గాని, మరి ఏదోఒక ఏలాంటి కష్టముగాని తీసుకొని వచ్చి విశ్వాసులను భయపెట్టుటకు సాతాను ప్రయత్నించుచున్నాడు. అప్పుడు "నిన్ను విడవను, నిన్ను యెడబాయను - అది ఎన్నటికి తొలగిపోని నా సన్నిధి" అని వాగ్దానము చేసిన దేవుడు, అగ్ని స్తంభము నందు వధువు ప్రక్కనే ఉండి "ఏదియు మీకు హాని చేయదు"- అన్న తన యొక్క వాగ్దానము ప్రకారము పెళ్ళి కుమార్తెను కాపాడును.

3. ఐగుప్తీయులను ఇశ్రాయేలీయులపై పడకుండా అడ్డగించిన అగ్ని స్తంభము ఐగుప్తు సేనలపై బడి నాశనము చేసియుండవచ్చును. దేవుడు ఆ విధముగా చేయలేదు. అగ్ని స్తంభములో ఉన్న ప్రభువు తన సేవకుడైన మోషే దేవుడిచ్చిన అధికారమును ఉపయోగించి, ఇశ్రాయేలీయులను ఆపద నుండి విడిపించవలెనని దేవుడు ఎదురు చూచెను.



ఎక్కడి నుండి అయినా దానిని ప్రయోగించునట్లు చేశాడు. ఇవన్ని భూమి లోపల దాచిపెట్టాడు. స్కడ్డర్ రాకెట్ ద్వారా ఇజ్రాయేలును నాశనము చేశాడు. అరబ్ దేశాలను నాశనము చేశాడు. అమెరికావారు ఏమిచేశారంటే "పేట్రియాట్" అను రాకెట్లను తెచ్చారు. ఎలక్ట్రానిక్ స్క్రీన్ ద్వారా అక్కడ స్కడ్డర్ ఫైర్ అయిన వెంటనే స్క్రీన్‌లో వారికి కనబడుతుంది. కనబడిన వెంటనే పేట్రియట్ రారెట్‌ను అమెరికావారు వదిలిన వెంటనే మద్యాకాశమునకు వెళ్ళి స్కడ్డర్ రాకెట్‌ను ఢీ కొట్టి దానిని నాశనము చేసేది. అప్పుడు ప్రకృతిలో జరిగే ప్రతీకార్యము ఆత్మకు సంబందించిన దానికి ఛాయగా నీడగా వున్నది.

పెళ్ళి కుమార్తె దేవుని పరిశుద్దతతో జీవించాలని అనుకునేటప్పుడు సాతాను ఏమిచేస్తాడంటే వారు పరిశుద్ధతను కోల్పోవు విధముగా దారితప్పే విధముగా మార్గాన్ని అన్వేశిస్తున్నాడు. ఆ విధంగా శోధనలను, సమస్యలను తీసుకొనివచ్చేటప్పుడు నిజమయిన పెళ్ళికుమార్తె ఈ విధముగా చెప్పుకోవాలి. - **"ప్రభువు నామీద ఆధారపడియున్నాడు. ఈ పథకము నెరవేరడానికి దేవుడు నన్ను పిలిచియున్నాడు. ఆయన పరిశుద్దంగా వున్న విధంగా నేను పరిశుద్దంగా వుండాలి. సాతాను తన బలమైన సేనతో వచ్చినప్పటికి కూడా ఎదిరించి అతనికంటే నాలోవున్నవాడు గొప్పవాడని చెప్పుకొని దానిని గ్రహించి తన యొక్క హృదయాన్ని తన నోటిని, వాక్యముచేత నింపబడి వుంటాడు".**

మనకు మోహానికి (మనసుకు) సంబందించిన కార్యములు వచ్చేటప్పుడు తన హృదయములో వున్నటువంటి వాక్యాన్ని తీసి నువ్వు మోహించకుండ వుండుడని వ్రాయబడి వున్నదే అనే దానిని ప్రయోగించి, మనసుకు సంబంధించిన పాటలు వినేటప్పుడు నిన్ను పిలిచనవాడు పరిశుద్దంగా వుండునట్లు నీవును పరిశుద్ధంగా వుండుడని వ్రాయబడి వున్నదే అని, వ్రాయబడి వున్నదే, వ్రాయబడి వున్నదే, వ్రాయబడి వున్నదే నా ఆత్మ శరీరము జీవము పరిశుద్దముగా వుండునుగాక. సాతాను నీవు ఇంటినుండి బయటకు వెల్లకుండ వున్నప్పటికి నీ ఇచ్చకు సంబంధించిన తలంపును తీసుకొనివస్తాడు. నీవు వెంటనే ఏమిచేయాలి.

పోస్టరు అతికించితే పెళ్ళి కుమార్తె కారు. **దేవునికి సమర్పింపబడిన, పూర్తిగా సమర్పించిన ఆయొక్క జీవితము.** దేవుడు పెద్ద కూటముకై ఎదురు చూచుట లేదు. ఇంతపెద్ద భూమిని కదిలించుటకు కూటమి అవసరము లేదు. దేవుని చిత్తానికి అప్పగించుకొనిన ఒకే ఒక మనిషి దేవునికి చాలు, ఈ అంతిమ దినములయందు దేవుడు 700 మందిని తెలుసుకొనియున్నాడు. ఎందుకు దీనిగురించి అప్పుడప్పుడు చెప్పుచున్నానంటే మీ యొక్క బాధ్యతలను మీరు గ్రహించుట కొరకు. మీ బాధ్యతలను మీరు గ్రహించాలి. దేవుడు మీలో నుండి దేనిని ఎదురు చూస్తున్నాడు. సంపూర్ణముగా ఆయనకు మీరు సమర్పింపబడుటకు, సకల ప్రవర్తనయందు పరిశుద్ధముగా జీవించండి. నీయొక్క చూపు పరిశుద్ధంగా ఉండాలి. వినే మాటలు పరిశుద్ధముగా ఉండాలి. నీ యొక్క తలంపు పరిశుద్ధంగా వుండాలి. నీ హృదయతలంపులు పరిశుద్ధముగా యుండాలి. నీవు చేసే క్రియలు పరిశుద్ధంగా వుండాలి. ఇలాంటి వారే నిజమయిన పెళ్ళి కుమార్తె. ఇలాంటి వారే క్రీస్తుకు సమర్పించుకొనిన వారే క్రీస్తు బ్రెన్‌హాం యొక్క పరాక్రమవంతులుగా వున్నారు. వీరు ఎన్నటికి సిగ్గుపడరు. వీరిపై ఇప్పటికే అగ్నిస్థంభము దిగివున్నది. అతి త్వరలో మహిమలోకొనిపోబడుదురు.

కాబట్టి ప్రియులారా ఈ రోజు ఈ విధంగా జీవించాలి దాని కొరకే ప్రభువు మనలను పిలిచియున్నాడు. ఎఫెస్సి 1:4 " యేసుక్రీస్తు ద్వారా తన కుమారులుగా స్వీకరించుటకై మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొని మనము తన ఎదుట పరిశుద్ధులమునై, నిర్దోశులమునై ఉండవలెనని జగత్తు పునాది చేయబడక మునుపే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను" కాబట్టి ఆయన ముందుగా మనము ప్రేమలో పరిశుద్ధులైనవారిగా జగత్తు పునాదికి ముందే మనలను తెలుసుకున్నాడు. దేవునియొక్క విమోచన పథకము ముగించడానికి ఆయన యొక్క పిలుపును గ్రహించి జాగ్రత్త గలిగిన జీవితాన్ని జీవించాలి. అది మనలో వచ్చేటప్పుడు, ఆ గ్రహించగలిగిన శక్తి వచ్చినపుడు మెలకువతో వుండాలి. మన హృదయం, నోరు సిద్ధంగా వుంటుంది. ఈ మద్య జరిగిన గల్ఫ్‌యుద్ధం చూడండి సద్దాంహుసేన్ ఏమిచేశాడు? అణు ఆయుదాలు తీసిపెట్టుకున్నాడు. స్కడ్డర్ అనే రాకెట్లను ఎక్కువ కొనిపెట్టి లారీలలో వుంచుకొని



4. అదే విధముగా విశ్వాసికి వచ్చు దు:ఖమువలన విశ్వాసికి ఎలాంటి ఆపద రాకుండా కాపాడు ప్రభువు, తాను పెండ్లి కుమార్తెకు ఇచ్చిన అధికారమును ఆపద రాకుండా కాపాడు ప్రభువు తాను పెండ్లి కుమార్తెకు ఇచ్చిన అధికారమును ఉపయోగించి వాక్యమును మాట్లాడి విడుదల కల్పించవలెను అని ప్రభువు ఎదురు చూస్తున్నాడు.

5. మోషే ఎర్రసముద్రమును రెండు పాయలుగా విభజించిన తర్వాత ఇశ్రాయేలీయులు ఈ మార్గము గుండా ప్రయాణించిరి. ఫరో ఐగుప్తు సేనలు ఇశ్రాయేలీయులను తరుముతూ వచ్చిరి. ఇశ్రాయేలీయులు ఒడ్డుకు చేరిన తర్వాత ఐగుప్తు సేనలను నాశనము చేయుటకు రెండుగా విభజించబడిన నీళ్ళు ఒక్కటిగా కలిసిపోవునట్లుగా మోషే తన యొక్క కర్రను సముద్రమునకు నేరుగా చూపెను. అప్పుడు రెండుగా నున్న సముద్రము ఒక్కటై ఐగుప్తు సేనలను నాశనము చేసినది.

6. మోషే తన యొక్క వాక్యము ద్వారా సముద్రమును రెండుగా విభజించి ఇశ్రాయేలీయులకు మార్గము చూపెను. అదే విధముగా తన వాక్యము ద్వారా విభజించబడిన సముద్రమును ఒక్కటిగా చేసి శత్రువులను నాశనము చేసెను.

7. ఇప్పుడు పెండ్లి కుమార్తె మాట్లాడు సమయానికి తీసుకొని రాబడినది. దు:ఖము వచ్చునప్పుడు "యేదియు మనకు హాని చేయకుండా ప్రభువు అగ్ని స్థంభము నుండి మనలను కాపాడును". దు:ఖము నుండి విడిపించుకొనుటయు, దు:ఖము తీసుకొని వచ్చు శత్రువును నిర్మూలము చేయుటయు, వధువుకు దేవుడు ఇచ్చిన **"మాట్లాడు అధికారమును ఉపయోగించవలయునని"** దేవుడు ఎదురు చూస్తున్నాడు. ప్రభువు యొక్క ప్రభావముతో శక్తితో పెండ్లి కుమార్తె ఇప్పుడు సర్వాధికారమును కలిగియున్నది. పెండ్లికుమార్తె వాక్యమునకు సర్వము తొలగిపోవలిసిందే. కావున క్రీస్తుబ్రెన్‌హామ్ తన యొక్క సందేశములో "నీవు ఇది చెప్పుము అది జరుగును. నీవు ఇది చేయుము అది నెరవేరును" అని వాగ్దానము చేసియున్నాడు.

8. కావున క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తే ! దేవుడు నీకిచ్చిన అధికారమును ఉపయోగించి, ఆజ్ఞాపించి, శత్రువును జయించి ధైర్యముతో ముందుకు సాగుము. దేనిని గురించి కలత చెంద వద్దు. దేనిని గురించి భయపడవద్దు. ప్రభువు నీతోనూ, నీలోనూ ఉన్నాడు! **-సహో॥ఎన్.థామస్, 7వ దూత, వెల్లూరు**

## 14. క్రీస్తు బ్రెన్‌హాంకు మహిమ

యేసుక్రీస్తును గురించిన ప్రత్యక్షత ఈ భూమిలో మిమ్ములను నామరూపము లేకుండా చేయుటకు సాతాను మిమ్ములను యెడతెగకుండా బాధించుచుండును. దీనిని గుర్తు పెట్టుకొండి. మీకు యెడతెగకుండా బాధలే తప్ప మిమ్ములను ఏ సమయములోను సాతాను ప్రశాంతంగా ఉండనీయదు. ఎందుకంటే మీరు ఒక యుద్ధములో ఉన్నారు. పిక్నిక్‌కు వెళ్ళుటకు క్రీస్తు బ్రెన్‌హామ్ దగ్గరకు రావలెననుకొంటిరి మంచిది. మీరు నిశ్చయముగా ఆశ్చర్య పడబోతున్నారు. ఎందుకంటే అది యెడతెగకుండా జరిగే ఒక యుద్ధము. నేను ఈ పోరాటములో గడచిన 31సం॥ ములుగాఉన్నాను. అవును ఆ విధముగానే ఇశ్రాయేలీయులు ప్రతి అంగుళస్తలాన్ని యుద్ధము చేసే పొందిరి. పాలస్తీనా వాళ్ళకు ఇవ్వబడినది. కాని దానిని వారు స్వతంత్రించు కోవడానికి ప్రతి అంగుళాన్ని యుద్ధము చేసి స్వాధీనము చేసుకొన్నారు. – ప్రశ్నలు జవాబులు 2:12 పేజి 57 పేరా 213

ఒక బోధకుడు అక్కడ లేచి నిలబడి వాక్యాన్ని ఒక ప్రధాన దూతవలె బోధించి పరిశుద్ధగ్రంథములోని మర్మములను గ్రహించి ఒక మంచి బోధకుడిగా ఉండి ప్రజలను కలుసుకొని తక్కిన కార్యములను చేసినప్పటికి, అతని యొక్క ఫలము ప్రతిసారి దానిని తెలియపరచును. సహోదరుడా చూడుము అతను ఎంతమంచి వాడయినప్పటికి అతని యొక్క జీవితములో అతను పరిశుద్ధాత్మను పొందియుండవలెను. –పేజి 96. పేర 509

పరిశుద్ధాత్మ గుర్తు వాటి ఫలములే, ఆత్మ ఫలములు. మంచిది, నేను ఒక కాండమే ఒక కాగిల్ బర్ గోధుమ కాండమువలే నేను ఒక కాండమే అని చెప్పవచ్చు. కాని ఏ విధమైన జీవము నీలో కలదు దానిలో ఉన్న జీవము ముళ్ళను ఉత్పత్తి చేసినది. ఎప్పుడూ పోట్లాడుకుంటూ, బోధించుచు, నీచముగానున్నది. నేను చెప్పుట అర్థమగుచున్నదా? అహంకారము చూడండి అది ఆత్మఫలము కాదు. ఆత్మ ఫలము సాత్వికము, నిరీక్షణ, ప్రేమ.. చూదండి.

**–సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**



ఎత్తుకొని పోవుటలో వెల్లలేదు. కాబట్టి దేవుడు ఎలాంటి మరకలేని ఒక సంఘాన్ని తనకొరకు తెలుసుకొని వుపయోగించుచున్నాడు.

ఎఫెస్సి పత్రిక 5:27 "అటువలె క్రీస్తుకూడా సంఘమును ప్రేమించి అది కళంకమైనను ముడత్తెనను అట్టిది మరి ఏద్దైనను లేక పరిశుద్ధమైనదిగాను, నిర్దోశమైనదిగాను, మహిమ గల సంఘము గాను, ఆయన తన ఎదుట నిలబెట్టు కొనవలెనని" దేవుడు అదే ఈ రోజులలో చేయుచున్నాడు. కాబట్టి ప్రియులారా ఈ లోక ప్రజల యందు **దేవుడు పోరాటము జరుపుట లేదు అక్కడక్కడ వున్న చిన్న మందతోనే పోరాటము జరుపుచున్నాడు.** ఎందుకు? ఎలాంటి మరకలేని సంఘాన్ని తనకొరకు నిర్మించడానికి యెషయా 35లో చదివేటప్పుడు అది పరిశుద్ధ మార్గము అనబడును. "అది అపవిత్రులు పోకూడని మార్గము అది మార్గమున పోవుటకు ఏర్పరచబడును. మూఢుడైనను దానిలో నడచుత్రోవ తప్పక యుండును". ఈ దినమున దేవుడు ఎలాంటి సంఘమును ఏర్పరచడానికి తన చిత్తము కలిగి యున్నాడంటే ఆత్మచేత నింపబడి నటువంటి సంఘము Word become fresh India trip అను సందేశములో క్రీస్తు బ్రెన్‌హాం ఈ విదంగా చెప్పుచున్నాడు – ఆ సంఘము తనయొక్క మార్గములో వచ్చుచున్నది.

క్రీస్తు ద్వారా పూర్తిగా కల్పివేయబడి, ప్రజలు ఈ లోక కార్యములనుండి పూర్తిగా తమను విడిపించుకొని వారు ఆత్మచేత కదిలింపబడి, ఆత్మలో జీవించి, ఆత్మలో కదిలింపబడి ఆత్మచేత నడిపింపబడి ఈ విధంగా క్రీస్తు యొక్క ప్రమాణాన్ని నెరవేరుస్తున్నారు. ఆత్మచేత జీవించి, నడువబడి మిమ్మును పిలిచిన వాడు పరిశుద్దుడగుట వలన మీ యొక్క సకల ప్రవర్తనయందు పరిశుద్ధులుగా నుండుడని వ్రాయబడియున్నదే!

అక్కడ చిన్న మందలో వున్నటువంటి అందరు పెళ్ళి కుమార్తె కారు. క్రీస్తు బ్రెన్‌హాం ఫోటో పెట్టుకుంటె పెళ్ళికుమార్తె కాదు. క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువు అని మన ఇంట్లో వ్రాసివుంటే పెళ్లికుమార్తె కాదు. క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువని

కాబట్టి అబ్రహామును తెలుసుకొని ఇస్సాకును తెలుసుకొని వారిద్వారా 12 గోత్రాలను తెలుసుకున్నాడు. దాన్ని మనము ఇప్పుడే చదివాము. "ప్రభువైన నేను పరిశుద్ధుడుగా నుండు ప్రకారము మీరు కూడా పరిశుద్ధులుగా నుండండి. మీరు నా వారుగా నుండునట్లు తక్కిన ప్రజల నుండి వేరుపరచాను". దేవుడు తక్కిన జనాలను వదలి ఇశ్రాయేలు జనాలను తెలుసుకొనడానికి, దేవునికి పరిశుద్ధులుగా నుండడానికి, దేవునికి పరిశుద్ధులుగా నుండునట్లు అన్యజాతి నుండి వారిని దేవుడు తెలుసుకున్నాడు. కాని వారు ఏమి చేశారు అప్పుడప్పుడు దారి మళ్లారు కాబట్టి దేవుడు వారిమీద న్యాయ తీర్పు పంపించి వారిని శిక్షించాడు. కాని వారు పరిశుద్ధంగా జీవించలేక పోయారు ఒకడు పాప పరిహారార్ధ బలి ఇచ్చికూడా పాపము చేత తిరిగి వెళ్ళాడు. పాప పరిహారార్ధబలి ఇచ్చినపుడు పాప క్షమాపణ పొందాడు కాని పాపపు మనసు అతని విడిచి వెళ్ళలేదు. యేసుక్రీస్తు వచ్చి రక్తాన్ని చిందించిన వెంటనే మనము చేసిన ప్రతి పాపము శుద్ధీకరింపబడినది క్షమింపబడినది. ఆ రక్తము ప్రతి పాపము నుండి మనలను ఎత్తుకొనబడుటలో వెళ్లేంత వరకు మనకు యేసుక్రీస్తు రక్తము మనకు కావలసియున్నది.


కాని అదే సమయములో దేవుడు ఏమి చేసియున్నాడు. దేవుడు మనలోకూడా ఆయన యొక్క జీవమైనటువంటి పరిశుద్ధాత్మను కుమ్మరించియున్నాడు. ఎందుకొరకు? మన ఆత్మ, శరీరము, జీవము పరిశుద్ధముగా వుంచుకోడానికి ఆయన పరిశుద్ధాత్మలో నింపి మనలను నడిపించుచున్నాడు. ఈ విధంగా నుండేటప్పుడు దేవుడు సంఘాన్ని ఒక క్రొత్త సృష్టిగా చేశాడు. మొదటి సృష్టి అయినటువంటి ఆదాము హవ్వను సాతాను శాపముగా మార్చిన దానివల్ల యేసుక్రీస్తు తన యొక్క రక్తముచేత తన సంఘాన్ని ఆయన సంపాదించుకొన్నాడు. కాని ఈ 2000సం॥ములుగా సంఘము ఏమయినది? ఎలాంటిది? అది గుడ్డివాడుగాను, దిగంబరుడుగాను, దరిద్రుడుగానుండు ఒక కార్యముగా నున్నది. ఈ సంఘము పూర్తిగా చీకటి లోనికి వెళ్లిపోయినది. లవొదికయ సంఘము





## అగ్ని స్థంభం

క్రీస్తు బ్రెన్‌హామ్ పుట్టినరోజున సహో॥ సాధూసుందర్ సింగ్ ఇంటిలో, (సూపర్ చర్చి, వెల్లూరు - 4) 6వ తేది ఏప్రిల్, 1990 దినమున అగ్ని స్థంభం సూచనగా కనబడినది.







సహో॥ థామస్ ఇంటిలో ఏప్రిల్ 13,1991 రోజునక్రీస్తుబ్రెన్‌హాం ఫోటోకు మేఘ స్థంభం ఆవరించినది. క్రీస్తు బ్రెన్‌హాంను సమాధిచేసిన మూడవ దినమున ఆయన పునరుథానుడై ఆరోహణమగుట కు ఇది సూచనగా ఉన్నది.

నేను పరిశుద్ధుడనుగా నుండు విధముగా మీరు పరిశుద్ధంగా నుండుడని వ్రాయబడియున్నదే!. ఈ విషయమే దేవుడు ఆది నుండి చేయిస్తూవస్తున్నాడు. ఈ యొక్క పరిశుద్ధతను మానవునిలో వుంచడానికి దేవుడు ఎలా మార్గాన్ని నిర్దేశిస్తు వస్తున్నాడంటే, ఆదాము దేవుని పరిశుద్ధతను కోల్పోయాడు. దాని తరువాత ప్రభువు ఏమి చేశాడంటే అబ్రహామును తెలుసుకొని, అబ్రహాముద్వారా ఇస్సాకును తెలుసుకొని, ఇస్సాకు ద్వారా యాకోబును తెలుకొని, యాకోబు ద్వారా ఆ 12 గోత్రాలను తెలుసుకొని దేవుడు వాల్లకు రాజుగా నుండి తన యొక్క ఆజ్ఞలను ఇచ్చి దేవుడు నడిపిస్తూ వచ్చాడు లేవీకాండమునందు " నా వలె మీరు పరిశుద్ధులుగా వుండండి. మీరు నా వారుగా నుండునట్లు తక్కిన ప్రజలనుండి వేరుపరచాను, తక్కిన జనాల నుండి వేరుపరచాను". చూశారా, ఆదాము హవ్వ పరిశుద్ధతను కోల్పోవడము ద్వారా దేవుడు తనకొరకు చిన్న మందను పరిశుద్ధముగా చేసి, దేవుడు వారిని తీసుకొన వలసి వచ్చింది. ఎందుకు? దేవుడు మానవునితో ఐక్యత పొందటానికి ఆయన ఇష్టపడ్డాడు.

దేవుడు పరిశుద్ధులైన దేవదూతలతో ఐక్యము పొందటానికి ఆయన ఇష్టపడలేదు. పరిశుద్ధమైన కెరూబులు, శెరాబుల, మద్య కూడా దేవుడు ఒంటరిగానే వున్నాడు. పరిశుద్ధ దూతలు ఆయన చుట్టు వున్నప్పటికి కూడా దేవుడు ఒంటరిగా వున్నట్లు ఆయన గ్రహించాడు. ఎందుకు దేవుడు దూతలకు తనను బయలుపరచలేదు? దేవుడు పరిశుద్ధ దేవదూతల మద్య ఐక్యత పొందడానికి ఆయన ఇష్టపడలేదు. దేవుడు వారిమద్య ఐక్యత పొందుకోలేదు. ఎందుకంటే వారు దేవుని యొక్క రూపములో లేరు కాబట్టి వారు పరిశుద్ధ దూతలు, కేవలము ఆత్మలు మాత్రమే కాని దేవుడు మానవున్ని తన యొక్క రూపములో సృష్టించాడు. దేవుని సృష్టిలోనే మానవున్ని మాత్రమే తనలోని ప్రతిదానిని మానవునిలో వుంచాడు. కాబట్టి మానవునితో మాత్రమే దేవుడు ఐక్యత పొందటానికి ఇష్టపడ్డాడు. కాబట్టి దేవుడు మానవుని సృష్టించాడు. మానవుడు పరిశుద్ధతను కోల్పోయిన వెంటనే దేవుడు కూడా ఐక్యతను కోల్పోయాడు. దానిని తిరిగి పొందడానికి దేవుడు ఇష్టపడ్డాడు.

సాతానును కట్టి వేయుట గొప్ప కార్యము కాదు
→ మనసును కట్టి వేయుట గొప్పకార్యము -

దావీదు రాజుగా వుండుటవల్ల అక్కడ కమాండర్లను పెట్టివుంటాడు. దావీదు వారియొక్క నిజాయితిని మెచ్చి బహుమతిని ఇచ్చి వుంటాడు. కాని వాల్లందరు మరణించారు. ఈ రోజు క్రీస్తు బ్రెన్‌హాం నీకు ఏమి పెట్టివున్నాడో తెలుసా? నీకు మరణము లేకుండా చేసివున్నాడు. త్వరలో మహిమలోకి తీసుకొని వెళ్ళబోవుచున్నాడు. మహిమ కొరకు నిన్ను పిలిచియున్నాడు ఓ సహోదరుడా నిన్ను పూర్తిగా దేవునికి సమర్పించు. పరిశుద్దముగా జీవించడానికి పరిశుద్ధాత్మ నీకు జీవము ఇచ్చివున్నాడు. యేసుక్రీస్తు రక్తము చేత కప్పబడియున్నావు. ఈ విధంగా దేవునియొక్క ఖడ్గాన్ని తీసుకొని వ్రాయబడి యున్నదే, వ్రాయబడియున్నదే అని చెపుతూ వెళ్ళు, సాతానుడు నీముందు నిలబడలేడు. ఈ విధంగానే క్రీస్తు బ్రెన్‌హాం కొరకు పరాక్రమవంతులుగా జీవించడానికి మనల్ని ఆయనకు సమర్పించవలెను. మన ప్రభువైన క్రీస్తుబ్రెన్‌హాం పరిశుద్దుడై యుండు విధంగా అతను కూడా పరిశుద్దుడుగా వుంటాడు, అతనే నిజమైన పెళ్ళి కుమార్తె కాబట్టి ఈ దినమందు పూర్తి మనస్సుతో మనము అప్పగించుకొనెదము. దేవుని కృప మనకు చాలినంతవున్నది.

ఇప్పుడు ప్రభువైన యేసుక్రీస్తు రక్తము ద్వారా మనలను కప్పి, ఆయన పరిపూర్ణతను మనయందు వుంచునట్లు పరిశుద్దమైన తెరను మనము కప్పుకొనవలెను. ఆ తెరను కప్పుకొని వుంటే మనయొక్క చూపు పరిశుద్దంగా వుంటుంది. మన యొక్క హృదయ తలంపు పరిశుద్దంగా వుంటుంది. కనుక నీముందు సాతానుడు కట్టబడి వుంటాడు. దేవుడు సాతానును కట్టి వేయడము గొప్పకార్యము కాదు. నీ మనసును స్వాదీనపరచుకొనునపుడు సాతానును కట్టివేయుచున్నావు. ఆ విధంగా ఒకరు తన మనసును స్వాధీన పరచుకొనునపుడు సాతాను అతని ముందు ఎలాంటి క్రియ చేయలేడు. సాతాను తన సామర్ధ్యాన్ని కోల్పోయి వుంటాడు. కాబట్టి సహోదరుడా, సహోదరీ, మనము పడిపోవుటకు కాక మనల్ని నిలబెట్టుటకే దేవుడు చేసివున్నాడు. అన్నీ ముగింపబడినవి. ఆఖరి ఘట్టముగా దేవుడు దీనిని చెప్పుచున్నాడు.



## 15. నిద్రలోనున్న పెండ్లి కుమార్తే! నీవు మేలుకో లేని యెడల ఈ బూర ధ్వని నిన్ను తీర్పుతీర్చును

" మనము దీనిని చేసితీరాలి! ఓ దయచేసి దీనిని చేయండి. చెవి యొగ్గండి మిగిలిన కార్యములన్ని రెండవదిగా ఉండనీ మీ యొక్క ఇల్లు, నీ యొక్క భర్త, నీ యొక్క, భార్య, నీయొక్క బిడ్డలు, ఏమైన ఉండనీ రెండవదిగా ఉంచండి. దేవున్ని మొదటి స్థానములో ఉంచండి. సహో॥ బ్రెన్‌హామ్ నా బిడ్డలకంటేనా? అన్నిటికంటే పైన దేవున్ని ప్రథమస్తానములో ఉంచండి. ఆయన మొదటి వాడుగా ఉండనీ.

-హెబ్రియులు పేజి -25

" నీ హృదయములో దేవునికి మొదటి స్థానము ఉండాలి. నీ జీవితములో మొదటి స్థానము, నీవు చేసే ప్రతి కార్యములో దేవునికి మొదటి స్థానముండవలెను. దేవుడు మొదటి స్థానములో ఉండవలెను. రెండవ స్థానము అతనికి తగినదికాదు. మనము పొందియున్న అన్నిటిలో శ్రేష్టమైనది, మొదటి స్థానములోనిదే ఆయనకు తగినది. ఆయన పరిశుద్దమైన నామమునకు స్తోత్రము కలుగునుగాక" -హెబ్రియులు పేజి. 53

".....జనులను క్రీస్తులోనికి తీసుకొనిరావడానికి మనము ప్రతి నిమిషము ఎక్కువగా ప్రయాసపడవలెను మనము జీవముగల రాళ్ళుగా ఉండవలెను. మనము ఇప్పుడున్న విధముగా నిర్లక్షముగా ఉండకూడదు. జీవితములో ప్రతిగంటా ఆయనను ఆరాధించవలెను". -హెబ్రియులు పేజి 30

"ఆత్మలోనిండిన సంఘము దానియొక్క పనికిరాని కార్యములను వదలివేసి ఆత్మలో ముందుకుసాగి, పరిశుద్ధాత్మ దానిద్వారా క్రియలు చేసే స్థితిని చేరుకొని దాని యొక్క ప్రభువును అంగీకరించుటకు సిద్దముగా నుండుట చూడండి.

-దేవుని యొక్క వాక్యమును విని దానిని గుర్తుపట్టిదాని ప్రకారము నడచుట (225)

ఓ! ఆ మహత్తరమైన పరిశుద్ధ సంఘము ఈ మహత్తరమైన కార్యములను చేయగల తన యొక్క శక్తిని గ్రహించగలిగితే. ఈ కార్యములు జరుగునా అని సిగ్గుపడుట దానిని గురించి సందేహించుట, భయపడుట, వణుకుట వంటి కార్యములు కలవు. ఈ విధమైన కార్యములు ఉన్నంతవరకు సంఘము నిర్భయముగా నిలబడదు. అన్ని విధములైన భయముతో కూడిన మాటలు, పరిశుద్ధాత్మ సంఘమును పూర్తిగా ఆవరించినపుడు అన్ని విధములైన భయము తొలిగిపోవును. సంఘము శక్తితో నింపబడి ఉండును. ఎందుకంటే పరలోకము పొందినవన్నియు వారికి వెనుకనుండును. వారు సింహాసనము యొక్క ప్రతి నిధులుగా ఉన్నారు నిశ్చయుముగా -హెబ్రియులు పేజి. 472

**-సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**

## 16. ఆకాశములకెగురు సంకుబుడి కొంగ

ఆకాశములకెగురు సంకుబుడి కొంగయైనను తన కాలము నెరుగును తెల్లగువ్వయు మంగళకత్తి పిట్టము. ఓదె కొరుకును తాము రావలసిన కాలమును ఎరుగును. అయితే నా ప్రజలు యెహోవా న్యాయవిధిని ఎరుగరు.

-యిర్మీయా 8:7

ప్రేమగల ప్రభువా మా యొక్క హృదయమును పరిశుద్ధముగా ఉంచుము. మా యొక్క హృదయమును, కంటిని ప్రపంచ కార్యములనుండి మురుగుపరచి కాపాడుము. ప్రఖ్యాతి పొందిన వ్యక్తిగా ఉండవలెనన్న డంబమును మాలో లేకుండా కాపాడుము. - సాతాను ఏదెను

“ ప్రభువు ఏదైన ఒక దానిని చేసేటప్పుడు దానిని పరిశుద్ధ గ్రంథముతో పోల్చిచూడండి” వెలుగును ప్రకాశింపజేయుము ప్రభువు మొట్టమొదట ఒక గుర్తును చూపకుండా ఏదీచేయరు. ప్రభువు ఆ విధముగా చేసి ఒక దోషిగా మారలేదు” -తూర్పున ఆయన నక్షత్రమును చూసి....

ప్రభువు యొక్క వెయ్యేండ్ల పరిపాలన ఆరంభమగు సమయము అతి సమీపములో ఉన్నదని మన నిరీక్షణ.వెయ్యేండ్ల పరిపాలన సమయంలో యెషయా 11వ అధ్యాయములో చెప్పిన ప్రకారము క్రూరజంతువులు సాదు జంతువులు ఒక్కటిగా జీవించెను.

తోడేలు గొఱ్ఱెపిల్ల యొద్ద నివాసము చేయును చిరుతపులి మేకపిల్ల యొద్ద పండుకొనును. దూడయు కొదమ సింహమును పెంచబడిన కోడెయు కూడు కొనగా.. యెషయా11:6

ఇప్పుడు దీనికి సంభందించిన (సాదృశ్యమును) గుర్తును దేవుడు లోకములో పలుచోట్ల జరుగునట్లు చేయుచున్నారు.



నుండి నీటిని ఏ విధంగా తెచ్చారు? ఒకసారి దావీదు బెత్లెహేము నీటిని త్రాగటానికి ఇష్టపడ్డాడు. ఆయనతోకూడా పరాక్రమశాలురు వుండిరి. సాధారణ ప్రజలుకూడా ఈ విధంగా నేను తీసుకొని రాలేనని చెపుతారు. అట్లు చెప్పడం మనం వింటున్నాము. ఆ యొక్క పరాక్రమ శాలురుఏమి చేశారంటే **దావీదు యొక్క చిన్న కోరికను కూడా ఒక ఆజ్ఞగా స్వీకరించారు.** అక్కడ బెత్లెహేము చుట్టు ఆ సమయంలో 7, 8 మైల్ల వరకు సైనికులతో (సేన) నింపబడియున్నారు. ఫిలిస్తీయుల సేన 7, 8 మైల్ల వరకు ఆవరించి వున్నారు. క్రీస్తు బ్రెన్‌హాం “దాహం” అనే సందేశమునందు చెప్పుచున్నాడు. - దావీదు బెత్లెహేము యొక్క నీటిని త్రాగడానికి నేను ఇష్టపడుచున్నాను-ఆ విధంగా చెప్పిన వెంటనే ముగ్గురు పరాక్రమ శాలురు 7 మైల్ల దూరమున గల బెత్లెహేము నీటిని తేవాలి. మామూలుగా తీసుకొని రావడమే కష్టము 7,8 మైల్ల వరకు ఫిలిస్తీయుల సేన నింపబడియున్నది. ఆ సేన మద్యనుంచి అక్కడ హెలికాప్టర్‌లో వెళ్ళలేరు. ఆయొక్క సేన మద్యలో 7,8 మైళ్ళు వెళ్ళవలసి వచ్చినది. క్రీస్తుబ్రెన్‌హాం దానిని వివరించి చెప్పుచున్నాడు. ప్రభువు దాని గురించిన ఒక దర్శణాన్ని క్రీస్తుబ్రెన్‌హాంకు ఇచ్చివున్నాడు. ముగ్గురు పరాక్రమ శాలురు ఏమిచేశారంటే కుడివైపుకు ఒకరు, ఎడమ వైపుకు ఒకరు ముందుకు ఒకరు దారిని తెరుచుకుంటూ వెళ్ళుచున్నారు. ఒకడు పదిమందితో యుద్ధం చేయడము గొప్పకాదు, సేన మధ్యలో వెళ్ళుచున్నారు. ఒకసారి వారి ఖడ్గము క్రింద పడిపోతే వీరియొక్క పరిస్థితి ఏమి? హస్తము పనిచేయకపోతే అపుడు పరిస్థితి ఏమిటి? సేన వీరిని నరికి వేస్తుంది. తమ యజమాని మాటకు తమ జీవితాన్నే వారు సమర్పించారు. వారే నిజమైనటువంటి పరాక్రమశాలురు. క్రీస్తుబ్రెన్‌హాం వీల్లగూర్చి చెప్పేటప్పుడు “దాహం” అనే సందేశము నందు 204వ పేరా, ఆయన వద్ద కొంతమంది సేవకులు వున్నారు. దావీదు యొక్క చిన్న కోరికను కూడా వారు ఒక ఆజ్ఞగా స్వీకరించారు. దావీదుకు బెత్లెహేమ్ నీటిని తాగాలని ఒక ఆలోచన వచ్చి వుంటుంది. ఆ ఆలోచనను కూడా ఆజ్ఞగా స్వీకరించి పరాక్రమశాలురందరు ముందుకు వెళ్ళారు. సైన్యాన్ని నరుకుతూ వెళుతున్నారు. ఏ వైపువారు ఆ వైపువారిని నరుక్కుంటూ ముందుకు వెళుతున్నారు. ఓ సహోదరుడా ఇది జరిగినటువంటి సంఘటన ఆ పరాక్రమశాలురు దావీదు కొరకు తమ జీవితాన్ని అప్పగించారు.

ముగించుచున్నాడు. మనము ఆఖరి ఘట్టమునకు వచ్చియున్నాము. ఆయన పరిశుద్ధముగా ఉండిన విధముగా మనము పరిశుద్ధముగా ఉండాలి. ఎందుకంటే పరిశుద్ధత లేకుండా ఆయనను మనము దర్శించలేము. **పరిశుద్ధమైన పెళ్ళి కుమారుడికి అపరిశుద్ధమైన పెళ్ళి కుమార్తె వుండలేదు.**

కాబట్టి నేను పరిశుద్ధుడనై యున్నవిధముగా మీరును పరిశుద్ధులై యుండుడి. మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తయందు పరిశుద్ధులైయుండుడి. దేవుడు ఈ దినములలో దీనినే ఇష్టపడుచున్నాడు. **కాబట్టి మన యొక్క నోరు, మన హృదయము ఎప్పుడు దేవుని యొక్క వాక్యముచేత నింపబడియుండవలెను.** మన యొక్క హృదయము నోరు ఎప్పుడు దేవుని వాక్యము చేత నింపబడి యుండాలి. ఆ విధముగా ఉన్నప్పుడు మన తలంపు (సాతానుడు ఎప్పుడు మన తలంపులో వుండటానికి ప్రయత్నిస్తున్నాడు) మన యొక్క హృదయము మననోరు వాక్యముచేత నింపబడి వుంటే మన తలంపును కట్టివేయవచ్చు. కాబట్టి మనము సామెతలను చూస్తే “పట్టణమును పట్టుకొనువానికంటే తన మనస్సును స్వాదీనపరచుకొనువాడు శ్రేష్టుడు”. కనుక పట్టణమును పట్టుకొనుట గొప్పకాదుకాని తన మనస్సును స్వాదీనపరచుకొనువాడే గొప్పవాడు. నీవు పేదవాడుగా నుండవచ్చు. నీయొక్క మనసును స్వాధీనపరచుకొనిన నీవంటి భాగ్యశాలి వేరొకడు వుండడు. తన మనసును స్వాదీనపరచుకోవాలి. ఎలా మన మనసును స్వాదీన పరచుకోవడము? ఈ విధంగా వ్రాయబడి వున్నదే, వ్రాయబడివున్నదే అని చెప్పి. సాతాను ఎక్కడ చూసినా ఇచ్చతో ఈ లోకాన్ని నింపియున్నాడు. ఇచ్చ లేకుండా ఈ లోకములో మనము ఎక్కడికి వెళ్ళలేము. ఇంటి నుండి బయటపడిన తరువాత ఇచ్చలేకుండా మనము ఇల్లు చేరలేము ఎక్కడ చూసినా ఇచ్చకు సంబందించిన దృష్యాలు, ఇచ్చకు సంబందించినటువంటి పాటలు, ఇది లేకుండా మార్కెట్‌కు వెళ్ళి తిరిగి రాలేవు. కాబట్టి సాతానుడు ఈ లోకాన్ని మోహముచేత నింపియున్నాడు. ఎక్కడ చూసినా మోహముతో నింపబడియున్నారు.

ఆరోజు దావీదుతో పరాక్రమ శాలురు ఏవిధంగా వెళ్ళారు? బెత్లెహేము



1) ఆఫ్రికాలో కెన్యా అనే చోట ఉన్న ఒక పార్కులో సింహము జింక కలసి జీవించుచున్నవి.
2) థాయ్‌లాండ్ దేశములో కోడి, పిల్లి ఆడుకుంటూ కలిసి జీవించుచున్నవి.
3) ఇదే విధముగా తిరున్నామలై అనేచోటు కోడి, పిల్లి కలసి జీవించుచున్నవి.
4) బ్యాంకాక్ అనేచోట పిల్లి, ఎలుక ఒకే పళ్ళెములో ఉన్న ఆహారమును తిని కలసి జీవించుచున్నవి.
5) అమెరికాలోని కొలొరాడో అనే చోట ఒక కుక్క, ఒక పిల్లి, ఆడుకొంటూ కలిసి జీవించుచున్నవి.
6) విదేశములో ఒక పార్కులో పులి కూన ఒక కుక్క దగ్గర పాలు త్రాగుచు కుక్క పిల్లలతోఆడుకుంటూ వాటితో కలసి జీవించుచున్నవి.

ఈ విషయములు ఫోటోతో సహ పత్రికలలో వచ్చాయి. (ఈ ఫోటోలు కావలసిన వాళ్ళు ఉత్తరము వ్రాస్తే జిరాక్స్ కాఫీ పంపబడును)

ఇప్పుడు పరలోక రాజ్యము ఈ లోకములో మిక్కిలి సాధారణముగా స్థాపింపబడి వెయ్యేండ్ల పరిపాలనకు సంభందించిన ఛాయలను గుర్తులుగ చూచుచున్నాము. నిజమైన విషయమైన వెయ్యేండ్ల పరిపాలనకు మనము వెళ్ళే సమయము అతి సమీపములో ఉన్నది. దానికి ముందు సంఘము ఎత్తుకొనబడుటలో వెళ్ళవలెను. లోక కార్యములను వదలివేసి సిద్ధపడండి. చరిత్రలో జరగనటువంటి కార్యములు జరుగుట చూచేటపుడు అదే ప్రభువు రాకడ సమయమని క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పియున్నారు.

**–సహో॥ఎన్.థామస్, 7వ దూత, వెల్లూరు**

## 17. ఆకాశమును, భూమిని కదిలించి క్రీస్తుబ్రెన్‌హాం నామమును పరలోకమునకు హెచ్చించి...

తేది : 11-04-2004

ఆకాశమును, భూమిని కదిలించి, క్రీస్తుబ్రెన్‌హాం నామమును పరలోకమునకు హెచ్చించి, సకలలోకమును క్రీస్తుబ్రెన్‌హాం పాదముల క్రింద వుంచుటకు హృదయములో ఆత్రుతతో ఉన్న క్రీస్తుబ్రెన్‌హాం యొక్క సైన్యంలోని పరాక్రమవంతులారా! మీరు ఇంకను ఎవరనియు, మీలో ఉన్నది ఏమిటనియు, మీలో ఉన్నటువంటి శక్తి ఏమిటనియు, మీ యొక్క అధికారము ఏమనియు, పరలోక రాజ్యములో మీ స్థానము ఏమనియు, మిమ్ము ఎదిరించు శక్తి ఈ లోకములో లేదన్న సత్యమును స్పష్టముగాను, నిశ్చయముగాను గ్రహించి, యుద్ధభూమిలో ఓడించబడని పరాక్రమవంతులుగా అడుగిడుటకు, మీరు ప్రకాశవంతమైన మనో నేత్రములను పొందుటకు ఈ చిన్న సందేశమును ఇప్పుడు మీకు వ్రాస్తున్నాను.

ఈ భాగ్యము ఏకాలములో ఏ మానివునికి పాత నిబంధన ప్రవక్తలకో, ఆది అపోస్థులులకో, సంఘపు దూతలకో ఏడు సంఘపు కాలములో నివసించిన ప్రజలకో ఇవ్వబడనటువంటి భాగ్యమని నీవు మొట్ట మొదటిగా గ్రహింపవలెను.

ఈ భాగ్యము క్రీస్తుబ్రెన్‌హామ్ రక్తము ద్వారా విమోచింపబడి, ప్రధాన యాజకుని స్థితికి తీసుకొనిరాబడి, క్రీస్తుబ్రెన్‌హామ్ రక్తము క్రింద, అతి పరిశుద్ధ స్థలములోనికి తీసుకొనిరాబడి, షెకీనా మహిమలో ఉన్నటువంటి మీకు మాత్రమే ఇది స్వంతముగానున్నది.

ఈ దినములందు వీటిని స్పష్టముగా గ్రహించి ధైర్యముతోను, పరాక్రమముతోను కార్యములను చేయుటకు క్రీస్తు బ్రెన్‌హామ్ The ever Present water from the rock " బండనుండి నిత్యము ఊరెడి నీరు" అనే సందేశమును నీకిచ్చి, పరిశుద్ధాత్మ ఆ సందేశముతో నిన్ను నడిపించుచున్నాడు. ఈ చిన్న సందేశమును ప్రతిరోజు అనేక సార్లు చదివి ప్రభువు నామమును



నిన్ను సర్దుకోవాలి-

నెరవేర్చుటకు దేవుడు ఇష్టపడుచున్నాడు. నన్ను చూచి ప్రభువా ప్రభువా అని పిలిచే ప్రతివాడు పరలోక రాజ్యము నందు ప్రవేశింపడు, పరలోకమందున్న నా తండ్రి చిత్తము ప్రకారము చేయువాడే పరలోకరాజ్యములో ప్రవేశించును. ఈ రోజు పరలోక తండ్రి చిత్తమేమిటి, పరిశుద్ధాత్మ మనలో నివాసముచేసి మనతో ఐక్యము పొందటానికే మనయొక్క శరీరాన్ని ఇవ్వవలెను. నిన్నునీవు పూర్తిగా దేవునికి సమర్పించు.

దేవుడు నీలోనివాసము చేయడానికి. నీలో పూర్తిగా దేవుడు దిగడానికి. ...ఇప్పుడు మనము ఒక ఆటోలో వెళ్ళుచున్నాము. ముగ్గురము మాత్రమే కూర్చో గలుగుతాము ఇంకొకరు కూర్చోవాలని అతను కూడా రావాలని కోరుకుంటున్నాడు. ఈ విధంగా 4వ వానికి మిగతా ముగ్గురు ముందు, వెనుక సర్దుకొని కొద్దిగా సీటును అతనికి ఇస్తారు. లిఫ్ట్‌లో వెళ్ళుచున్నాము. లిఫ్ట్‌లో అందరము వెళ్ళుచున్నాము. అపుడు ఒకరు వచ్చి నేను కూడా వస్తానండీ అంటే అంతకుముందే 6 లేక 7 మంది వుండి అతను కూడా వస్తానంటే అతను లోపలికి వచ్చునట్లు మనము సర్దుకుంటాము. ఆవిధంగా ప్రభువు నీలోకిరావాలనే కోరికతో ఉన్నాడు. దేవుడు నీలో సంపూర్ణముగా కుమ్మరించి నీలో నివాసము చేయుటకు ఇష్టపడుచున్నాడు.

ఓ సహోదరీ దేవుడు నీలో నివాసము చేయుటకు ఇష్టపడుచున్నాడు. నీవు ఏమి చేయాలి? నీవు సర్దుకోవాలి. నిన్ను నీవు సర్దుకోవాలి. సర్దుకొని ప్రభువా నీవు నాలోనికి రా, ఆ విధంగా సర్దుకొని వెళ్ళునప్పుడు నీవు ఈ లోకంలో నడవడంకాదు, దేవుడే ఈ లోకంలో నడయాడును. నీయొక్క రూపములో ఆయన నడయాడును. ఇప్పుడు నీ యొక్క రూపంలో దేవుడు ఈ లోకములో నడయాడుచున్నాడు. కాబట్టి యేసుక్రీస్తు రక్తములో శుద్ధీకరించి ఉండిన అభిషేకాన్ని పొందియున్నాము. కాబట్టి ఆయన పరిశుద్ధుడుగా ఉండిన విధముగా మనయొక్క ప్రవర్తన అన్ని విషయములందు పరిశుదంగా ఉండాలి జీవించాలి. ఎందుకంటే 2000 సం॥ ములుగా పేతురు దీనిని వ్రాశాడు ఈ అంత్య దినములందు దేవుడు దీనిని గురించి ఎక్కువగా చెప్పుచున్నాడు. ఎందుకంటే దేవుడు తనయొక్క విమోచన పథకమును

చేసుకోలేరు. అందువలన దేవుడు ఇంతగా ఆలస్యము చేయుచున్నాడు. కాబట్టి దేవుడు ఈ విధంగా చెప్పుచున్నాడు. మీ యొక్క ప్రవర్తన అంతటియందు పరిశుద్ధులుగా యుండండి. మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులుగా వుండుడి. ఇదే నిజమయిన ఒక పెళ్ళి కుమార్తె.

నీ యొక్క సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధునిగా వుండుము. ఆయన పరిశుద్ధుడు, ఆయన పరిశుద్ధుడుగా ఉన్న విధముగా మనము పరిశుద్ధులుగా వుండాలి. **పెళ్ళి కుమారుడు పరిశుద్ధముగా యున్న విధముగా పెళ్ళి కుమార్తె కూడా పరిశుద్ధముగా యుండాలి.** పరిశుద్ధుడైన పెళ్ళి కుమారుడు అపరిశుద్ధమైన పెళ్ళి కుమార్తెను వివాహమాడలేడు. ఆయనతో ఐక్యము పొందలేము పాపమే ఆయొక్క ఐక్యతను నాశనము చేసినది. కాని మరలా దేవుడు మనతో కూడా ఐక్యత పొందుటకు వచ్చియున్నాడు. ఆయన మనతోను, మనము ఆయనతోను కలుపబడుటకు దేవుడు మన మధ్యలో తిరుగుచున్నాడు. పరిశుద్ధులుగా మనల్ని ఆయనకు అప్పగించని ఎడల ఆయన మనతో ఐక్యత పొందలేడు.

దేవుడు ఈ విధముగా చెప్పుచున్నాడు. దేవుని సన్నిధి నుండి ఒకటి బయలుదేరి వచ్చుచున్నది. దేవుడు చెప్పుచున్నాడని నేను గ్రహించి యున్నాను. అది మీ ముందుగా వెల్లుతుంది గాని మీరు దానిని గమనించరు మీరు దానిని గ్రహించరు. అదే ఈ సమయము. కాబట్టి ఈ దినమునందు దేవుడు మన మధ్య చేయుచున్న కార్యములను మరచిపోవద్దు దానిని తిరస్కరింపవద్దు. దేవుడు ఈరోజున ఏమి చేస్తున్నాడు. ప్రతి ఒక్క మనిషి మీద దేవుడు కదలి ఆయనలో నిరంతరము ఎల్లకాలముండుటకు దేవుడు ఇష్టపడుచున్నాడు. ఆయనలో నివాసముండటానికి దేవుడు ఇష్టపడుచున్నాడు. అదే నిజమయిన పెళ్ళి కుమార్తె పావురమైనటువంటి పరిశుద్ధాత్మ గొర్రెపిల్ల అయినటువంటి మనమీద వచ్చి ఆ గొర్రెపిల్లలో నివాసము చేసి, తన యొక్క చిత్తాన్ని



మహిమపరచి దీనిని స్వతంత్రించు కొందురుగాక.

ఈ సందేశమును ఆంగ్ల పుస్తకమునుండి 1:53 పేరా నుండి 1:60 పేరా వరకు ప్రతి పంక్తిని తెలుగులో విశదీకరించెదను.

As much as your faith will be released, that is how much power you can have, because, in you dwells the power of the heavens and earth.

ఎంతకు ఎంత మీ విశ్వాసమును బయలు పరచెదరో అంతకు అంత శక్తిని పొందియుందురు ఎందుకంటే మీలో ఆకాశము మరియు భూమి యొక్క సామర్థ్యము నివాసముగానున్నది.

" God dwells in you "

దేవుడు మీలో నివసించుచున్నాడు

దేవుడు మీలో నివసించుచున్నాడు.

దేవుడు మీలో నివసించుచున్నాడన్న ఈ నిజమును ఏదో అని స్పర్శ జ్ఞానము లేని విధముగా తీసుకొకూడదు. ఈ వాక్యములను నిశ్చయముగాను, స్పష్టముగాను అర్థము చేసుకొనుటకు, పరిశుద్ధ గ్రంథములో కొన్ని గుర్తులను చెప్పుచున్నాను.

" యెహోవా నూను కుమారుడును మోషేపరిచారకుడైన యెహోషువకు ఈలాగు సెలవిచ్చెను నీవు బ్రతుకు దినములన్నిటను ఏ మనుష్యుడును నీ ఎదుట నిలువ లేక యుండును నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందును"

-యెహోషువా 1:1-15

ఏడు సంఘపుకాలములలో అపొస్తులులకు మరియు పరిశుద్ధులకు దేవుడు తన యొక్క సకల పరిపూర్ణతను సంఘములో కుమ్మరించకుండా, ఆత్మ యొక్క ప్రథమఫలమైన స్వాస్థ్యము యొక్క సంచకరువును మాత్రము కుమ్మరించియుండెను. కావుననే ఏడుసంఘపు కాలములో నుండిన పరిశుద్ధులు పరిపూర్ణ దేవుని కుమారులు కారు. వారు వొట్టి బిడ్డల ఆహారమును భుజించుచుండిరి.

ఉరుముల రహస్యమే దేవుని బలమైన ఆహారము. ఈ కోత సమయములోనే ఈ బలమైన ఆహారమును మనకు ఇచ్చి, బిడ్డలుగానున్న మనలను బలమైన ఆహారమును భుజించునట్లు చేసి, మనలను ముదిరిన గోధుమ గింజలుగా చేసి, మనలను పరిపూర్ణ క్రీస్తులుగా చేసి యున్నారు. మనమే పూర్ణ దేవుని కుమారులుగా ఉన్నాము.

నీవు పూర్ణ దేవుని కుమారునిగా ఉన్నావు. యేసుక్రీస్తులోనున్న అదే అభిషేకము అదే సామర్థ్యము అదే అధికారము నీలో పరిపూర్ణముగా కుమ్మరించ బడియుండుటను గ్రహించుకో!

పాత నిభందన ప్రవక్తలకు నీకు ఉన్న వ్యత్యాసమును అర్థముచేసుకో.
దేవుడు వాళ్ళతో కూడ నుండెను కాని ఇప్పుడు నీలో నివాసమైయున్నాడు.
యేసుక్రీస్తు మొదటి గోధుమ గింజ,అప్పుడు యేసురూపములో దేవుడు నడచెను.
క్రీస్తుబ్రెన్‌హామ్ కోత ప్రథమ ఫలమైన క్రీస్తుగా మార్చబడి వుండెను.
అప్పుడు దేవుడు క్రీస్తు బ్రెన్‌హామ్ శరీరములో నడిచెను.

**ఇవ్పుడు నీవు కూర్పు ఫలవైన గోధుమ గింజగా మార్చబడియున్నావు. కాబట్టి దేవుడు నీలోనివాసముగా నుండి నీ ద్వారా మాట్లాడి క్రియలుచేయును.**

నీవు మాట్లాడితే అది దేవుడు మాట్లాడినట్లుగాను, నీవు క్రియలు చేస్తే అది దేవుడు క్రియలు చేసినట్లుగా ఉండునని నీవు స్పష్టముగా గ్రహింపవలెను. ఈ కడవరి సమయములో ఏసుక్రీస్తు ఈ లోకములో పురుషుల, స్త్రీల రూపములో నడయాడునని క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పియున్నాడు. అదే ఇది ఇదే ఆ సమయము.



పరిశుద్ధాత్మ ఇవ్వమని అడుగవద్దు వాక్యానికి విధేయులై జీవించు

మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి. మీ యొక్క ప్రవర్తనయందు మీరు పరిశుద్ధులుగా వుండాలి. ప్రభువు నీకు కావలసినవన్నీ ఇచ్చివున్నాడు. ఒక పరిశుద్ధమయిన జీవితమును జీవించుటకు కావలసినవన్నీ నీకు ఇచ్చియున్నాడు. నీ పూర్తిమనస్సుతో నీ జీవితాన్ని దేవునికి అప్పగించాలి. దేవుడు చేయవలసిన కార్యములన్ని చేసి ముగించాడు. ఇప్పుడు నీవు చేయు కార్యాన్ని నీవు చేయాలి. ఆయన రక్తాన్ని మనకు వుంచివున్నాడు. ఆయన బలి కాబడిన రక్తాన్ని మనకు వుంచాడు. ఆయొక్క జీవము మనలో కుమ్మరించి యున్నాడు. మనమేమి చేయాలి. ఆయన జీవించిన ప్రకారము మనమూ జీవించాలి.

మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక రక్షణ పొందడానికి ముందు మన ఆశల ప్రకారము ప్రవర్తించాము. ఇప్పుడు మనమేమి చేయాలి? ఇప్పుడు ఆవిధంగా మనము నడువకుండ దేవునికి విధేయులై వుండి, ఆయొక్క మనసు ప్రకారము మనము నడువకుండ దేవునికి విధేయులై జీవించిన వారికి మాత్రమే దేవుడు తన యొక్క పరిశుద్ధాత్మను ఇస్తానని వాగ్దానము చేసియున్నాడు. అపో॥ 5వ అద్యాయము మీరు చదివారంటే దేవుని వాక్యానికి విధేయులైన వారికి మాత్రమే దేవుడు తనయొక్క పరిశుద్ధాత్మను ఇచ్చుచున్నాడు. వాక్యానికి విధేయులుగా జీవించు నీవు నాకు పరిశుద్ధాత్మ ఇవ్వమని అడుగవద్దు, దేవుడే నీకు పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తాడు. వాక్యానికి విధేయులై ఉంటే దేవుని యొక్క పరిశుద్ధాత్మ నీపై వస్తుంది. కాబట్టి దేవుని యొక్క వాక్యానికి విధేయులై జీవించాలి. మిమ్ములను పిలిచినవాడు పరిశుద్ధుడై వుండినట్లు మీరుకూడా మీ ప్రవర్తనయందు పరిశుద్ధులై జీవించండి. 7 సంఘ కాలములో జీవించిన ప్రజలు వారు దేవుని యొక్క కృపలో జీవించారు. ప్రజలు కృపను కోల్పోతున్నారు. ఈ దినము తలుపుపూర్తిగా మూయబడుచున్నది. దేవుడు తన కృపను తీసివేస్తున్నాడు. కాబట్టి ఈ దినము మనము పూర్తి మనస్సు అప్పగించి మనము మిక్కిలి జాగ్రత్తగా జీవించాలి. ఎందుకంటే తలుపు మూయబడిన తరువాత ప్రజలు తమను పరిశుద్ధులుగా

ఈ మూడింటిని కడగడానికి యేసుక్రీస్తు రక్తము మన మీద వున్నది. ఆదాము పోగొట్టుకున్న ఆ పరిపూర్ణతను దేవుడు మనలోవుంచాడు. యేసుక్రీస్తులో వున్న అదే అభిషేకము ఇప్పుడు చిన్న మందలో వున్నది. ఈ ఆఖరి దినములలో దేవుని యొక్క సామర్థ్యము భూమి మీద నడయాడును. ఈ రోజు దేవునియొక్క సామర్థ్యము నీద్వారా, నాద్వారా ఈ భూమి మీద నడయాడు చున్నది. యేసుక్రీస్తులో వున్నటువంటి అదే అభిషేకము ఈ రోజు క్రీస్తు బ్రన్హాంలో వచ్చియున్నది. కోత యొక్క ప్రథమ ఫలము ఇప్పుడు అదే యేసుక్రీస్తు ఒక చిన్న కూటమి ద్వారా నడయాడుచున్నాడు. పెండ్లి కుమార్తె అయినటువంటి స్త్రీ, పురుషుల రూపములో యేసుక్రీస్తు ఇప్పుడు నడయాడుచున్నాడు.

యేసుక్రీస్తు విత్తబడినటువంటి మొదటి గోధుమ గింజ. కోతయొక్క ప్రథమ ఫలము క్రీస్తుబ్రెన్హాం. మనము కోత యొక్క ఫలముగాయున్నాము. దేవుడు ఆయన యొక్క రక్తముచేత మనలను శుద్ధీకరించియున్నాడు. ఆయన యొక్క పరిపూర్ణత మనలో వుంచియున్నాడు. మనము ఆయనవలె పరిశుద్ధమయిన జీవితము జీవించాలి. వ్రాయబడి ఉన్నదే, వ్రాయబడి వున్నదే ఈ విధంగా మన జీవితంలో జయించి ముందుకు వెల్లాలి.

ఎత్తుకొనబడు వరకు మన యొక్క తలంపులో సాతానుడు మనచుట్టు తిరిగివచ్చి దాయబడి వున్నాడు. మనము క్రింద పడేటట్లు దారిమల్లేటట్లు వాడు చేయుచున్నాడు. " కాబట్టి మనము మిక్కిలి జాగ్రత్తగా వుండాలి. ఇప్పుడు చదివిన లేఖనము మనము చదివేటప్పుడు 1వ పేతురు పత్రిక 1:13-16 "కాబట్టి మీ మనసు అనునడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనపుడు మీకు తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి. **నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని** వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆజ్ఞలనను సరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి".



And you are sons and daughters of god amen ఇప్పుడు మీరు దేవుని పరిపూర్ణతను గ్రహించి దేవుని పూర్ణ కుమారులుగాను, పూర్ణ కుమార్తెలుగా ఉన్నారు.

But it is your faith Jesus said " According to your faith, be it unto you. If thou can't believe all things are possbile verily I say unto you, if you say unto this mountain "Be moved and can't doubt but believe that what you have said "

అయితే అది నీ యొక్క విశ్వాసముగా ఉన్నది. నీ యొక్క విశ్వాసము ప్రకారమే నీకు జరుగును అని యేసు చెప్పెను. నీవు విశ్వసించితే అన్ని కార్యములు జరుగును. ఈ కొండను చూచి పెకలింపబడునుగాక అని చెప్పి సందేహపడకుండా ఉంటే అది అదే విధముగా జరుగును.

కొండలు పెకలింపబడు సమయమే ఈ సమయము. ఆదియందు దేవుడు సృష్టించినపుడు ఆయన విశ్వాసము ద్వారా తనయొక్క వాక్యముద్వారా సృష్టించెను. ఇప్పుడు అదే దేవుడు నీలో నివాసమై ఆయన యొక్క విశ్వాసమును నీలోఉంచి నీ వాక్యము ద్వారా కొండలు పెకలింపబడునట్లుగా చేయుటకు నిన్ను పిలిచియున్నాడనుటను గ్రహించుకో!

"నీవు ఒక మాటను చెప్పుము నేను దానిని నెరవేర్చెదను ఇదే నేను నీతో చేసుకున్న నిబంధన ఇది ఎన్నటికి తప్పిపోదు అని వ్రాయబడి ఉన్నదే"

ఆ ఏడు ఉరుములు తమ ధ్వనిని ఆ చిన్న మందుకు ధ్వనించు వరకు కాచుకొని యుండండి. అప్పుడు నిజముగానే దేవుని వాక్యమును ఉపయోగించెదరు. ఇది శత్రువును నరుకునట్లుగాను, పొడుచునట్లుగాను ఉండును. వారు ఆకాశమును మూయుదురు. వారుదేనినైన మూసివేయుదురు లేదా వారు ఏదైన చేయుదురు వారు కోట్ల కొలది టన్నుల పురుగులను రప్పించెదరు. ఆమెన్. వారు ఏమి చెప్పుదురో అది అలాగే జరుగును ఎందుకంటె అది దేవుని వాక్యము దేవుని యొక్క నోటినుండి బయలుదేరి వచ్చుచున్నది.

“మరియలో వాక్యము ఉన్న విధముగా” పెండ్లి కుమార్తెలో కూడా వాక్యముండును **ఆయన ఆలోచనను ఆమె పొందియుండుట వలన ఆమె దేనిని చేయవలెనని దేవుడు ఇష్టపడుచున్నాడో దానిని ఆమె గ్రహించియున్నది.** ఆయన నామములో వాక్యము ద్వారా ఆమె ఆజ్ఞాపించినపుడు విత్తనము నీటిని గ్రహించి పెరిగి ఫలమిచ్చు విధముగా, వాక్యము ఆత్మద్వారా జీవింపబడి ఫలాన్ని ఇచ్చుచున్నది. (ఏడు సంఘపుకాలము)

నీవు మాట్లాడుట దేవుడు మాట్లాడినట్లుండును అని క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పినటువంటి నిజమును స్పష్టముగా ఖచ్చితంగా గ్రహించుకో!

Then what kind of People ought we to be having faith in this great readeeming christ, lives in us this smitten Rock that never leaves the church?

సంఘము నుండి ఇప్పుడు విడిపోని ఈ కొట్టబడిన బండరాయి అయినటువంటి మనలో నివాసము చేయు ఈ గొప్ప విమోచకుడు, క్రీస్తులో మనయొక్క విశ్వాసముంచిన ప్రజలైనమనము ఎలాంటి ప్రజలుగా ఉండవలెను?

ఈ విమోచకుడైన క్రీస్తు, యేసుక్రీస్తును సూచించడం లేదు ఎందుకంటే ప్రభువైన యేసుక్రీస్తు రక్షకుడుగా బయలుపరచబడెను. విమోచకుడైన క్రీస్తు అని చెప్పునప్పుడు ఇది క్రీస్తుబ్రెన్‌హామ్‌ను సూచించుచున్నది. ఆయన మన అన్యజాతి విమోచకునిగా మరణించెను. యేసుక్రీస్తు రక్తము ద్వారా మనము రక్షణ పొందియుంటిమి కాని ఇప్పుడు క్రీస్తు బ్రెన్‌హామ్ రక్తముద్వారా మనము విమోచింపబడి, పరిపూర్ణ క్రీస్తుగా మార్చబడి దత్త పుత్రత్వము యొక్క అధికారమైన పరలోకపు పూర్తి అధికారమును, సామర్థ్యమును, పొందిన పూర్ణదేవుని యొక్క కుమారులుగా ఉన్నామని నీవు నిశ్చయముగా గ్రహించుకో!

“ I am with you always, even to the end of the world”



పరిశుద్ధ దేవున్ని వారు ఎవరు అని కనుక్కోలేక పోయారు. **పరిశుద్ధ దేవున్నే ఈ లోకము కనుగొనలేక పోయినప్పుడు, పాపులైన మనలను ఈలోకం ఎలా కనుగొనబోతుంది.** అప్పుడు సాతాను ఏమి చేశాడు? అక్కడ పరిచర్య చేసే ప్రతి ఒక్కరు కూడా యేసయ్య రాబోతున్నాడు, యేసయ్య రాబోతునన్నాడు. అని చెప్పుచు వచ్చారు కాని, యేసయ్య వచ్చినపుడు హేళన చేశారు. ఆ కాలంలో సాతాను చూసి నీవు పరిశుద్ధుడవు, పరిశుద్ధుడవు అని చెప్పింది. కాని వారు పరిశుద్ధుడయిన దేవుని కనుగొనలేక పోయారు. అట్లే అపోస్తలుడైన పౌలు వెళ్లేటప్పుడు మాటకారి అని చెప్పి అతన్ని కించ పరిచారు. కాని ఒక జ్యోతిష్కురాలు మనకు జీవముగల దేవుని రక్షణ గురించి చెప్పడానికి వచ్చిన సేవకులని చెప్పింది. అదే విధంగా ఈ దినముల యందు క్రీస్తు బ్రెన్‌హాం ఈ లోకంలో వుండినప్పుడు ఆయనను గురించి చులకనగా మాట్లాడింది. కాని జ్యోతిష్కులు ఆయనను చూసినప్పుడు ఆశ్చర్యపడి నీపై ఒక గొప్ప వెలుగు వున్నది నీవు ఒక సూచన క్రింద జన్మించి వున్నావని చెప్పారు.

అదే విధంగా ఈ లోకము మనలను మాట్లాడిన సాతానుకు మనము ఎవరని తెలుసును కాబట్టి ఇప్పుడు సాతానుడు మనలను చూసి వణుకుచున్నాడు. కాబట్టి ప్రియులారా ఎందుకు దేవుడు మనలో నివాసము చేయుచున్నాడు? ఈ దినమున దేవుడు మనలను ఏదేనుకు తీసుకొని వచ్చియున్నాడు. ఆదాము హవ్వ ఏదేనునుండి బయటకు తరిమి వేయబడ్డారు. ఈ రోజు మనము దేవుని లోపలకు తీసుకొని రాబడినాము. ఆదాము ఆత్మ, శరీరము, జీవము మరక పడినది, కాని యేసుక్రీస్తు రక్తము మనల్నినిత్యము మనలను తుడుచుకుంటూ వస్తున్నది. కారులో, లేదా బస్సులో వెళ్లేటప్పుడు చూశారంటే వర్షము పడునపుడు వాటి అద్దాలను “వైపర్” తుడుచుకుంటూ వస్తుంది. సాదారణమైన వైపర్ అద్దమును తుడిచి దారి చూపిస్తుంది. అంటే యేసుక్రీస్తు రక్తము నిన్ను నన్ను నిత్యము కడిగి పాపమును పరిహరించు చున్నది. ఈ రోజు నీలో, నాలో ఎలాంటి పాపమును ఎవరు చూడలేరు. వారు చూడలేరు. యేసుక్రీస్తు రక్తము మనలను కప్పియున్నది.

ప్రియులారా యేసుక్రీస్తు రక్తము మనలను పూర్తిగా కప్పివేసియున్నది. మనము మిక్కిలి జాగ్రత్త కలిగిన వారమై జీవించాలి. ఆత్మ, శరీరము,జీవము



వచ్చియున్నాడు. దేవుని ఏదేనుకు మనలను తీసుకొని వచ్చియున్నాడు. ఆదాము, హవ్వ ఏదేనులో వున్నప్పుడు జీవవృక్ష ఫలాలను ఆరగిస్తూ వచ్చారు. ఏ దేనులో నున్న మనము కూడా జీవవృక్ష ఫలమైన క్రీస్తుబ్రెన్‌హాం యొక్క ఫలాలను భుజిస్తున్నాం. **జీవ వృక్షము క్రీస్తు బ్రెన్‌హాంను సూచించుచున్నది.** ఫలాలు వాక్యము. జీవముగల వాక్యము. ఆదాము హవ్వ జీవవృక్ష ఫలాలను భుజించు వరకు మరణము లేకుండా వారు జీవించిరి. అక్కడ నుండి వారు తిరస్కరింపబడిన తరువాత జీవవృక్ష ఫలాలను ఆరగించుట విడచిన తరువాత, మరణము వారిని ఆవరించినది. విశ్వాసము ద్వారా దేవుడు మరలా మనలను ఏదేను తోటకు తీసుకొని వచ్చి క్రీస్తుబ్రెన్‌హాం వాక్యమును భుజించునట్లు చేసివున్నాడు. తిరిగి ఆ జీవవృక్ష ఫలాలను భుజించుట ద్వారా మరణాన్ని జయించి వున్నాము. దేవుడు అన్ని సంకెల్లను పగులగొట్టి విడుదలను ప్రసాధించియున్నాడు. సకల శత్రువుల మీద, వ్యాధి, మరణము, పాతాళాన్ని దేవుడు మన యొక్క పాదాలక్రింద వేసియున్నాడు. ఓ సహోదరుడా దేవుడు నీకు ఇచ్చినటువంటి అధికారము నీకు తెలుసునా? సాతానుడు నిన్ను చూసి వణుకుచున్నాడు. 6 వేల సంవత్సరములుగా మానవుడే సాతానుని చూసి బయపడుతూ వచ్చాడు.

ఇప్పుడు సాతాను ఒక చిన్న మందనుచూసి వణుకుచున్నాడు. చిన్న మనిషి ఈ యొక్క ధ్వని వలన సాతాను అక్కడ వణుకుచున్నాడు. సహోదరుడా ఎప్పుడయినా సాతాను వణుకుట చూశావా? దేవుని యొక్క వాక్యము ఈ విధముగా చెప్పుచున్నది. – "నా యొక్క వాక్యమునకు మాత్రమే కాదు, మీ యొక్క ప్రతి వాక్యమునకు వాడు వణకుచున్నాడు". మరణము అక్కడ వణుకుచున్నది. సాతాను వణుకుచున్నాడు. కాబట్టి సహోదరుడా ఈ విధమైనటువంటి అధికారాన్ని దేవుడు ఇచ్చివున్నాడు. లోకములోని ప్రజలు, మన యొక్క బందువులుకూడా మనలను హేళనగా చూచుచున్నారు. వారు బ్రతక నేర్చిన వారు కారని చెప్పుచున్నారు. ఈ రోజు క్రైస్తవులు ఒక మానవుని క్రీస్తుగా చేసివున్నారని చెప్పుచున్నారు. పరిశుద్ధ గ్రంథాన్ని తారుమారు చేయుచున్నారని చెప్పుచున్నారు. క్రీస్తు ఈ లోకంలో వుండేటప్పుడు ప్రజలు ఏమిచేశారు, ఈయన ఎవరని మనకు తెలియదా? మరియ యొక్క బిడ్డ యేసేపు యొక్క కుమారుడు, కొంతమంది " బయల్జెబూబు" అన్నారు.



the ever presence of the great gusher of salvation and power that poured forth from calvery in to the church. the ever presence of the living God, great flowing smitten rock that goes with us in our Journey "

చివరి వరకు నేను మీతోనే ఉంటాను. ఇక్కడనే రక్షణను సామార్థ్యమును కల్వరి నుండి సంఘములో కుమ్మరించి ఆయన యొక్క నిత్య సన్నిధిని (ప్రత్యక్షత) సూచించుచున్నట్లుగా ఉన్నది. ఆ జీవము కలిగిన దేవుని నిత్య సన్నిధి (ప్రత్యక్షత) మన యొక్క ప్రయాణములో మనతో వెళ్ళుచున్న కొట్టబడిన బండగా ప్రవహించుచున్నది.

155 Para " Israel lost her faith they got off the path they begin to lust for the flesh pots"

ఇశ్రాయేలియులు తమ విశ్వాసమును కోల్పోయిరి. వారు మార్గము తప్పిరి వారు మాంస పాత్రలను చూచివాటి మోజులోపడిరి.

If they had stayed with faith and beliving that God was going to take them to the land there would been nothing hinder them.

వారు విశ్వాసములో నిలచి యుండి, దేవుడు వారిని వాగ్దానపు దేశానికి తీసుకువెళ్ళుచున్నాడని విశ్వసించియుండిన యెడల వారికి ఏది అడ్డమురాదు. అప్పటికే వాళ్ళు సముద్రమును రెండుగా వేరుచేసిరి. తమ శత్రువులపై తెగులునురప్పించిరి. తమ శత్రువులను నాశనము చేసియుండిరి. వారు రాజ్యములో ప్రవేశించుచుండిరి.

And still could not have faith to go unto the promise

కాని వాగ్దానపు దేశములో ప్రవేశించడానికి వారికి విశ్వాసము లేకపోయినది.

(156 Para) Joshua and caleb had faith they said "We are more than able to conquer any thing that would come before us"

యెహోషువా, కాలేబు విశ్వాసము కలిగియుండిరి. "తమకు విరోధముగా వచ్చు ప్రతిదానిని జయించుటకు మేము సామర్థ్యము కలిగియున్నామని చెప్పిరి".

That is the trouble with church -152
ఇదే సంఘములో ఉండే సమస్య అదే

We can conqur over disease we got the power in us. We are sons and daughters of God, nothing can stand before us.

మనము ప్రతి వ్యాధిని జయించవచ్చు మనలో సామర్థ్యము కలదు. మనము దేవుని యొక్క పూర్ణ కుమారులుగా, పూర్ణ కుమార్తెలుగా ఉన్నాము మన ఎదుట ఏదియు నిలువజాలదు.

Only thing he wants to find somebody who will believe it. We will believe what God has already done for you. Not we will be we are now.

దేవుడు మనకొరకు ఇప్పటికే చేసి ముగించిన కార్యములను విశ్వసించే వారిని చూచుటకు ఆశక్తి కలిగియున్నాడు.

Who will be live what God has already done for you. Not We will be we are now and the ever living Presence of the spirit is with us amen there you are.



శోధనను హిమాలయ పర్వతమంత పెద్దదిగా తీసుకొని రావచ్చును. నీవు దావీదు వలె చిన్న శరీరము కలిగిన వానివలె వుండవచ్చును. దావీదువలె దేవుడు నీకు చిన్న రూపాన్ని ఇచ్చి వుండవచ్చును. దావీదు కంటె గొప్ప విశ్వాసాన్ని దేవుడు నీలో వుంచివుండవచ్చును. దావీదు గొర్రెల యొక్క రక్తము క్రింద వున్నాడు. దేవుని యొక్క ఆత్మలో ఒక్క భాగమును మాత్రమే పొందియున్నాడు. యేసుక్రీస్తు రక్తముద్వారా నీవు కప్పబడి దేవుని యొక్క పరిపూర్ణతను పొందియున్నావు. అలాగయితే మనము వాక్యాన్ని తీసి వుపయోగించాలి. వాక్యముతో జయించాలి ఈ లోకములో వున్నవానికంటె నీలోవున్నవాడు గొప్పవాడు. కనుక మనము వెళ్లేటప్పుడు ఈ విధముగా వ్రాయబడి వున్నదే అని చేప్పేటప్పుడు ఆ యొక్క వాక్యానికి విరుద్ధముగా సాతానుడు నిలబడలేడు. తన్ను సమర్పించిన ఒక వ్యక్తి సాతాను ఎదురుపడినపుడు వాక్యాన్ని వుపయోగించి ఇలా వ్రాయబడి వున్నదే వ్రాయబడి వున్నదే, అని చెప్పేటప్పుడు సాతానుడు నిన్ను చూసి పరుగెత్తుకొని వెళ్లేవాడుగా వున్నాడు. అతడే జయించువాడు. ఈ విధముగా ఆత్మయొక్క ప్రథమ ఫలాన్ని దేవుడు 7 సంఘకాలపు ప్రజలలో వుంచి, ఈ కడవరి సమయంలో క్రీస్తుబ్రెన్‌హాంగా వచ్చి, రెండవ బండరాయిగా ఆయన కొట్టబడి, ఈ దినములలో దేవుని పరిపూర్ణతను మనలో కుమ్మరించి ఉన్నాడు. క్రీస్తుబ్రెన్‌హాం రెండవ బండరాయిగా కొట్టబడుట వలన ఆత్మయొక్క సంపూర్ణత మనలో నింపబడి యున్నది. పాత్ర నింపబడి పొర్లి పోవుచున్నది. పాత్ర నింపబడి పొర్లిపోవు విధముగా యున్నది.

7 సంఘ కాలములయందు ఆది సంఘములో ఈ విధముగా పరిపూర్ణత కుమ్మరింపబడలేదు. వారు ఆత్మయొక్క ప్రథమ ఫలము మాత్రమే పొందియుండిరి. యేసుక్రీస్తులో వున్నటువంటి పూర్తి అభిషేకము వారిలో కుమ్మరింపబడలేదు. కాని దేవుడు ఈ కడవరి దినములలో ఆ పరిపూర్ణతను నీలో వుంచియున్నాడు. ఈ రోజులలో ఆయొక్క పరిపూర్ణత మనలో కుమ్మరించి వున్నాడు. ఈ చివరి దినములలో సైతాను ఈ లోకాన్ని తన ఆదీనములలోనికి తెచ్చుకొన్నప్పటికి కూడా, దేవుడు మరలా మనల్ని దేవుని ఏదేనుకు తీసుకొని

ప్రతిరోజు మరణించుచున్నాను. ఎందుకంటే జయజీవితము జీవించుట కొరకు. మనము అన్నింటిని జయించే వారిగా జీవించాలి. అన్నింటిపై జయము పొందాలి. సైతాను ఈ లోకాన్ని మోహాముచేత నింపియున్నాడు. మోహము నిండినటు వంటి దృష్యాలు, సంగీతములతో ఏదేనుగా మార్చి వున్నాడు అయినప్పటికి దేవుడు తన యొక్క విత్తనములను లోకమునకు పంపించియున్నాడు. తాను జయము పొందిన విధముగా తమయొక్క బిడ్డలు కూడా జయము పొందాలని దేవుడు మనలను ఈ లోకమునకు జయించు వారిగాను, జయముపొందే వారిగాను పంపించియున్నాడు. దేవుడు నీకు ఆ యొక్క అధికారాన్ని, సామర్థ్యాన్ని యిచ్చివున్నాడు. అధికారాన్ని దేవుడు నీకు ఇచ్చివున్నాడు. దేవుడు నీకు ఆ యొక్క సామర్థ్యాన్ని ఇచ్చివున్నాడు. దేవుడు పరిశుద్ధాత్మను నీకు ఇచ్చివున్నాడు. నీకు దేవుడు వాక్యాన్ని ఇచ్చివున్నాడు. ఈ కాలములో మనము జయించలేని పాపము ఏదీలేదు. కాబట్టి మనము జయించలేని పాపము ఈ లోకంలో ఏదిలేదు. మనుష్యులు జయించలేని కార్యము ఈ లోకంలో ఏదీలేదు. అలా లేకపోతే నీవు జయించాలని చెప్పి వుండడు. దానిమీద జయము పొందామని దేవుడు గ్రహించి యున్నాడు. ఈ కాలంలో ఎత్తుకొన బడబోవు నటువంటి పెళ్ళికుమార్తె, వారు జయము పొందేవారిగా వారున్నారు.

తాను జయించిన విధముగా మనము జయముపొందాలి ఓ సహోదరుడా నీవు ఒంటరిగా వదిలివేయబడలేదు, ఓ సహోదరీ నీవు ఒంటరిగా వదిలివేయబడలేదు. దేవుడు నీలో వున్నాడు. జయము పొందు విధముగా జయించువాడు నీలో నివాసము చేయుచున్నాడు. లోకములో వున్నవానికంటే నీలోవున్నవాడుగొప్పవాడుగా వున్నాడు.

ఈ విదమైన మోహపు కార్యములు వచ్చినపుడు వాక్యము ద్వారా దానిని జయించవలెను. **ఓ సైతానా వెల్లు అంటే అది వెల్లదు వాక్యాన్ని తీసి ఉపయోగించాలి.** యేసుక్రీస్తు ఎలా జయించాడు? ఇలా వ్రాయబడి వున్నదే, వ్రాయబడి వున్నదే అని చెప్పాడు. సాతాను మోహమును, ఒక



ఇప్పుడు దేవుడు ఇప్పటికే మనకొరకు చేసిముగించిన కార్యములను విశ్వసించువారిని వెతుకుచున్నాడు. మనము ఎలా ఉండబోతున్నాము అని కాదు **ఇప్పుడు ఎలా ఉన్నాము.** మనతో కూడ ఉన్న ఆత్మ యొక్క నిత్య సన్నిధిని ఆమెన్ ఈ కార్యములను మీరు అర్థము చేసుకొనవలెను.

That is what I mean I spoke of the Subject this morning, the ever present water from the rock -158

బండనుండి నిత్యమూ ఊరెడి నీరు అను అంశము గూర్చి ఈ ఉదయాన నేను మాట్లాడిన దాని భావము అదే

The ever Present water from the rock is right here now.
బండనుండి నిత్యము ఊరెడి నీరు ఇప్పుడు ఇక్కడేయున్నది.

The ever Present water from is that smitten rock at calvary, when that holy ghost came out of him on calvary that came back on the church on the day of pentacost. that same holy ghost is present this morning and it is give us a promise.

కల్వరిలో ఆ బండ కొట్టబడినపుడు పరిశుద్ధాత్మ ఆయనలో నుండి బయలుదేరి పెంతెకోస్తు దినమున సంఘములో కుమ్మరించబడి అదే పరిశుద్ధాత్మ ఈ ఉదయము ఇక్కడయున్నది. అది మనకు ఒక వాగ్దానమును ఇచ్చుచున్నది.

That is the reason walking before the sick people when he commissioned me yonder I believe it. God said so that visions happen God promised it God can't lie. -159

పరిశుద్ధాత్మ కల్వరిలో కొట్టబడిన బండ నుండి కుమ్మరింపబడి పెంతెకోస్తు దినమున సంఘములో కుమ్మరింపబడి మనకు వాగ్దానములను ఇచ్చియున్నాడు.

అందువలననే రోగుల వద్దకు వెళ్ళేటప్పుడు ఆ దినము ఆయన నాకు ఇచ్చిన వాగ్దానములను నమ్ముచున్నాను. దేవుడు ఆ విధముగా చెప్పెను. అదే విధముగానే దర్శనములు సంభవించుచున్నవి. దేవుడు దానిని వాగ్దానము చేసియున్నాడు దేవుడు అబద్ధము ఆడజాలడు

Believe it you got to believe it got to something there. Open that domper open that thing let you in on it. -160
దానిని నమ్మండి.నీవు అందులో ప్రవేశించునట్లుగా దానిని తెరచునది ఒకటి ఉండవలసియున్నదని నీవు నమ్మవలసియున్నావు.

What we need today is not pray for the more power you got enough power to make news carth (what you need is faith to  is use that power)

ఈనాడు మనకు కావలసినది ఎక్కువ శక్తి కొరకు ప్రార్థించుటకాదు ఇంకొక క్రొత్త భూమిని సృష్టించే శక్తి నీలోఉన్నది ఆశక్తిని బయలు వరుచుటకు కావలసిన విశ్వాసముమనకు అవసరమైయున్నది.

What you need is control that life and live such a Godly, life, that when you ask got any thing you know we have confidence in God of that.

ఈ దినము నీ అవసరము ఏమిటంటే నీ జీవితమును అదుపులో ఉంచి, భక్తి గల జీవితమును నీవు జీవించిన యెడల నీవు దేవుని ఏది అడిగినా



చేతనే వెళ్ళుచున్నాడు. పాత నిబంధన కాలములో తన యొక్క ఆత్మను పూర్తిగా పెట్టలేదు. ప్రవక్తలు దేవునియొక్క ఆత్మను పొందియుండిరి. దేవుడు ప్రవక్తలను అభిషేకించి తన ఆత్మను వారియందు వుంచాడు. కాని ఆ ప్రవక్తల పరిచర్య ముగిసిన వెంటనే దేవుడు ఆ యొక్క అభిషేకాన్ని తీసివేశాడు. నిరంతరముగా వారిలో లేదు. ఎందుకంటే మొదటిగా యేసుక్రీస్తు లోకానికి వచ్చి తన యొక్క రక్తాన్ని మనకొరకు చిందించాడు. యేసుక్రీస్తు రక్తం సకల పాపము నుండి విముక్తి గావించి మనలను పరిశుద్ధులుగా చేయును. దేవుడు ఎలా మనలను ఆ యొక్క పరిశుద్ధ ఆత్మలో నడిపించుచున్నాడు? యేసుక్రీస్తు రక్తముద్వారా శుద్ధీకరించబడిన ప్రజలు ఆ యొక్క పెంతెకోస్తు దినమునందు 120 మంది వుండిరి. ఆ 120 మంది మీద పరిశుద్ధాత్మ కుమ్మరింపబడినది. ఆదాము పోగొట్టుకొనినటువంటి అభిషేకము తరువాత మనుషుల మధ్య కుమ్మరింపబడినది. ఎందుకు ఆత్మ, శరీరం, జీవం యేసుక్రీస్తు రక్తము ద్వారా శుద్ధీకరింపబడినవి? వారిలో కూడా పరిశుద్ధాత్మ సంపూర్ణత వుంచలేదు. పరిశుద్ధాత్మ భాగము మాత్రమే దేవుడు వుంచాడు. అదే మనము పొందబోయే స్వాస్థము యొక్క సంచకరువు. మనము పొందబోయే పరిపూర్ణతకు వారు సంచకరువును పొందారు. ఆత్మయొక్క ప్రథమ ఫలము సంచకరువని చెప్పబడుచున్నది. పాప క్షమాపణ పొందిఉన్నారు. ఆత్మ, శరీరము, జీవము పూర్తిగా శుద్ధీకరింపబడినది. వారు పరిశుద్ధాత్మ పొందియుండిరి. వారు పాపాన్ని జయించి జీవించారు. పాత నిబందనలోని ప్రజలవలె (కాకుండా) బలి ఇచ్చిన వెంటనే తిరిగి వెల్లుచున్నారు. ఆది క్రైస్తవులు ఆవిధంగా కాకుండా ఆత్మ, శరీరం, జీవం పరిశుద్ధులై వుండి జయజీవితమును వారు జీవించిరి.

దానిని వారు జయించారు పరిశుద్ధాత్మయొక్క సామర్థ్యము చేత యేసుక్రీస్తు రక్తము వారిని శుద్ధీకరించినది. పరిశుద్ధాత్మ సామర్థ్యము చేత వారు దానిని జయించారు. కాబట్టి జయించువాడు ఎవడో జయము పొందు వాడెవడో వాల్లందరు దానిని జయించారు. అపోస్తలుడైన పౌలు ఇలా చెప్పుచున్నాడు – "నేను క్రీస్తును పోలినడచుకొన్న ప్రకారము మీరు నన్నుపోలి నడచకొనుడని ప్రతిరోజు నేను శిలువలో మరణించుచున్నానని చెప్పుచున్నాడు".

ప్రయాసముతో నీవు బ్రతుకు దినములందు దాని పంటను తిందువు. నీ నిమిత్తము నేల శపించబడియున్నది. భూమి ముండ్ల తుప్పలను గచ్చ పొదలను నీకు మొలిపించునని చెప్పాడు. ఆ శాపము తరువాతే ముండ్ల తుప్పలు వచ్చినవి. దాని తర్వాత దేవుడు హవ్వను శపించాడు. నీవు వేదనతో పిల్లలను కందువు అని చెప్పాడు. దీనికి ముందు ఆదాము, హవ్వ ఇద్దరు ఒక స్థితియందు ఉన్నారు. తర్వాత శపించి నీ భర్త నీ జీవిత కాలమంతా నిన్ను ఏలును అని చెప్పాడు. హవ్వ నిమిత్తము అక్కడ పాపము వచ్చింది కాబట్టి హవ్వతో ఆదాము నిన్ను ఏలునని దేవుడు చెప్పాడు. నీభర్త నిన్ను ఏలును నీవు అతనికి లోబడి వుండాలి. ఆ స్థితికి దేవుడు తెచ్చాడు.

కాబట్టి ప్రియులారా మానవుడు, పోగొట్టుకొనిన వాటన్నింటిని తిరిగి పొందడమే దేవుని యొక్క విమోచన పథకము కాబట్టి యేసుక్రీస్తు దాని కొరకు వచ్చి తన రక్తాన్ని చిందించెను దీనికి ముందు పాత నిబంధన కాలములో వారు బలి అర్పించుచూ వచ్చారు. అక్కడ గొర్రెల యొక్క రక్తము మానవుని పాపాన్ని పూర్తిగా పోగొట్టలేదు. పాపాన్ని అది కప్పినది ఉదా:- నా చేతిమిద ఒక దెబ్బ తగిలితే దానిమిద పూర్తిగా గుడ్డకప్పివేస్తే అక్కడ గాయమున్నది. అది అక్కడే గుడ్డ లోపలవున్నది. దానిని అది కప్పుచున్నది అంతే దానిని పూర్తిగా తొలగించలేదు, కాని కప్పివుంచినది. పాత నిబంధన కాలంలో వారు పాప పరిహార బలి చెల్లించారు. అది పాపాన్ని కప్పివుంచినదే తప్ప పూర్తిగా తొలగించలేదు. అక్కడ ఒకరు గొర్రెను తీసుకొని వచ్చియున్నాడు ఎక్కడికి వెలుతున్నా వంటే నేను పాపము చేశాను, పరిహారము కొరకు ఈ బలిని అర్పించుచున్నాను అని చెప్పుచున్నాడు. ఎందుకంటే ఆ బలిని అక్కడ తీసుకొని వెల్లునప్పుడు తన చేతిని ఆ యొక్క గొర్రెపై పెట్టాలి. అందుచేత ఇతని పాపమంతా ఆ గొర్రెపై పడినది.

ఇతను మరణించు స్థానములో ఆ గొర్రె మరణించుచున్నది. పాప పరిహారార్ధ బలి ద్వారా అతని పాపము క్షమించబడినది గాని తిరిగి వెల్లి అదేపాపాన్ని చేస్తున్నాడు. పాపము నిర్మూలముగా పరిహారం కాబడలేదు. పాపం పూర్తిగా నివారింపబడలేదు. పాపము క్షమించబడినది. కాని పాపము



దానిని నీవు పొందెదవు అను నిశ్చయత నీలో కలిగియుందువు.

We know if we keep his commandments He'll with hold on good thing from us, if we walk with him God walking with us.

**మనమాయన ఆజ్ఞలను గైకొనినప్పుడు మనమడిగే ఏ మంచి పనిని మనకు ఇవ్వకుండ నిలిపి ఉంచడు. ఇదే మనమాయనతో నడుచుట ఆయన మనతోకూడా నడచుట (హనోకు దేవునితో నడిచిన విధముగా మనము దేవునితో నడచుట).**

**-సహో॥ఎస్. థామస్, 7వ దూత, వెల్లూరు**

## 18. పెండ్లి కుమార్తెకు ఇదే నా ఆఖరి హెచ్చరిక !

తేది : 08:10:1997

మొదట హెచ్చరిక తర్వాత తీర్పు!

ఈ ఆఖరి హెచ్చరిక వెంబడి దేవుని యొక్క కోపాగ్ని వచ్చుచున్నది! అతి త్వరలో నీవు దేవుని కలుసుకొంటావు లేదా దేవుని యొక్క తీర్పును కలుసుకుంటావు!

ఇపుడే నీవు దేనిని కలుసుకొంటావో తెలుసుకో! దేవుని యొక్క కోపాగ్నిని సంఘము ఇంకా చూడలేదు. ఇదే ప్రభువు దినము ఇప్పటికే దేవుని కోపము భూమిపై చూపబడుచున్నది. ప్రభువు యొక్క కోపము మిక్కిలి భయంకరముగా ఉండునని ప్రభువు చెప్పియున్నారు.

“ఓ ప్రభువా ఆ రానున్న ఆ భయంకరమైన సమయాన్ని తలంచి కొన్ని సమయాల్లో నేను వణకుచున్నాను. వచ్చుచున్న ఆ భయంకర సమయాన్ని ఆపడానికి ఎలాంటి మార్గము లేదు. ఆ సమయము వచ్చునని ప్రవచింపబడియున్నది. ఇపుడే జనులు వచ్చి ఎందుకు వినకూడదు? వాల్లు వచ్చి ఎందుకు దానిని అంగీకరింపకూడదు. అని నేను ఆలోచించే వాన్ని. దానిని వాల్లు అంగీకరించరు అని మీరు చెప్పియున్నారు. కావున దీనిని వాల్లు అంగీకరించరు అని నాకు తెలుసు. అయినప్పటికీ గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో పేర్లు వ్రాయబడిన వారు ఆ ముద్రలు విప్పబడినప్పుడు అక్కడ తమ పేర్లను చూచినప్పుడు పరిశుద్ధాత్మ వారితో మాట్లాడును. అప్పుడు వారు వచ్చెదరు.

2వ ముద్ర

ఇపుడు ఉన్న చిన్న మందలో అమోరీయుల అక్రమము పెరిగినది. కొంచెము కూడా ప్రభువు భయము లేకుండా, తమ పాపముల గురించి పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందకుండా, మూర్ఖత్వముతో సంఘానికి వచ్చుచున్నారు. ఇలాంటి వారు తీర్పును కలుసుకోవడం నిశ్చయము మరియు సత్యము.



ముగించబడు సమయములో మనము జీవించుచున్నాము. ఆదాము పోగొట్టుకొనిన దానినే మనము తిరిగి పొందాము. ఆదాము క్రైస్తవత్వమును కోల్పోయాడు. ఆ పరిశుద్ధాత్మను కోల్పోయాడు. ఆదాము, హవ్వ అక్కడ పాపము చేసిన వెంటనే దేవుని యొక్క అభిషేకం వారిలోనుండి తొలగింపబడినది. పరిశుద్ధమైన ఆ తెర తొలగింపబడినది. రెండవదిగా వారియొక్క ఆత్మ, శరీరము, జీవము, మూడు అక్కడ మరక పడినవి. మూడవదిగా దేవునియొక్క సన్నిధి నుండి దూరపరచబడినారు. దీనిని తిరిగి మానవునికి ఇవ్వడమే దేవునియొక్క విమోచన పథకము.

గత 6వేల సం॥ములుగా దేవుడు దానిని నెరవేర్చి ఈ కడవరి దినములలో ఈ చిన్న మందకు దేవుడు దానిని నెరవేర్చి ముగించాడు. మొదటిగా ప్రభువే యేసు క్రీస్తుగా వచ్చి రక్తాన్ని చిందించి మన కొరకు మరణించాడు. మన యొక్క పాప విమోచన కొరకు ఆయన క్రయాన్ని చెల్లించాడు మనలోని శాపాన్ని తొలగించడానికి. ఈ లోకము ఆదాము, హవ్వ ద్వారా శపించబడినది. ఆది కాండములో మీరు చదివితే మొదటగా సర్పాన్ని ఆయన శపించుచున్నాడు. శపించబడక ముందు ఆ యొక్క సర్పము మానవునివలె నడువగలిగిన జంతువుగా వుండినది. అది మనిషివలె నడయాడు జంతవువలె యున్నది. నేలను వారు చదును చేయునప్పుడు సర్పము వారికి సహాయపడుచుండెను అని వ్రాయబడియున్నది. మానవుని తరువాత స్థానము ఆయొక్క సర్పానిదై యున్నది. కాబట్టి సర్పమును సాతానుడు ఉపయోగించాడు. దేవుడు సర్పాన్ని శపించిన వెంటనే తనరూపాన్ని కోల్పోయి ఒక ప్రాకేప్రాణిగా మారినది. సర్పాన్ని శపించిన వెంటనే నిటారుగా నిలబడి తన రూపాన్ని పూర్తిగా కోల్పోయి ఒక ప్రాకెడు ప్రాణిగా మారినది. పొట్టతో ప్రాకి మట్టిని తిందువని శపించాడు. కాబట్టి ప్రాకెడు ప్రాణిగా మనము చూస్తున్నాము. కనుక సర్పము తనయొక్క రూపాన్నే కోల్పోయింది. క్రీస్తుబ్రెన్‌హాం ఒక్కడే సర్పముయొక్క రూపము ఏమిటని తెలియజేశాడు. రెండవదిగా ఆదామును దేవుడు శపించాడు. నేల తన యొక్క ఫలితాన్ని ఇవ్వదు, చెమట ద్వారా దానిని సాధిస్తావని తెలిపాడు. నీ వలన ఈ భూమి శపించబడినది. రెండవదిగా దేవుడు ఆదామును శపించాడు.

**సమయంలో వరలోకము, భూలోకము ఒక్కటిగా, క్రీస్తుద్వారా కలువబడుతుంది.** యేసుక్రీస్తు దీనిని చేయలేదు. ఆయన దినాలలో అది జరుగలేదు. ఆ సమయము నందు యేసుక్రీస్తు ఈలోకమునకు వచ్చినప్పుడు కాలము ముగింపబడలేదు. ఇప్పుడు కాలము నెరవేర్చబడినది. కాలముయొక్క పరిపూర్ణత సమీపించేటప్పుడు పరలోకము, భూలోకము క్రీస్తుద్వారా కలుపబడును. క్రీస్తు ద్వారా అది కలుపబడును. అదే ఈ సమయము. ఆదాము హవ్వ పాపము చేసిన వెంటనే పరిశుద్ధ తెర తొలగి పోయినది. పరిశుద్ధాత్మ అభిషేకము కోల్పోయారు. వారిలోని సమాధానము వెడలిపోయి, భయము దిగులు ఆవరించినది. వారు భయపడి పారిపోయి దాక్కున్నారు. దానికి ముందు దేవుడు వస్తున్నాడంటే ఎదురుగా వెళ్లి ప్రభువా రండి అని చెప్పేవాళ్లు, దేవుని ధ్వనిని విని వాళ్లు మరుగున దాక్కున్నారు. దేవుని ధ్వనిని వినిన వెంటనే దేవునికి ఎదురుగా వారు వెల్లలేక పోయారు. దానికి ముందు దేవుని ఆహ్వానించిన వారు, ఇప్పుడు దేవునికి ఎదురుగా వెల్లలేక చాటుగా దాక్కున్నారు. కాని దేవుడు తన కృపయొక్క ఐశ్వర్యము చేత వారిని వెదుకుతూ వచ్చాడు. పాపము చేయనటువంటి గొర్రెపిల్లయొక్క చర్మము తీసి వారికి చొక్కాలుగా ఇచ్చాడు. క్రీస్తుబ్రెన్‌హాం సందేశములో చదివేటప్పుడు అక్కడ ఆఫ్రికా దేశములో వెల్లి అడవిలో జీవించునటువంటి మనుష్యుల మధ్య ఆయన ఈ యొక్క పరిచర్యను చేశాడు. అక్కడ వున్నప్పుడు అనేక మంది ఆడవాల్లు వచ్చి దిగంబరంగా వుండుట గమనించాడు. ఆవిధంగా వుండుట తప్పని వారికి తెలియలేదు. ఆ కూటానికి వచ్చి పరిశుద్ధాత్మను అంగీకరించిన వెంటనే దిగంబరులని వారు గ్రహించి తమ చేతులు కప్పుకొని అక్కడనుండి వారు వెళ్ళిపోయారు. పరిశుద్ధాత్మ వచ్చి వారు దిగంబరులని గ్రహించునట్లు చేశాడు. ఈ విధంగా ఆదాము హవ్వ ఆ పరిశుద్ధతను కోల్పోయాడు. వారు నిత్యజీవము కోల్పోయిరి లేక మరణము వారిని ఆవరించినది.

మానవుడు పోగొట్టుకొన్నటువంటి ఆ పూర్వ స్థితిని తీసుకొని రావడమే దేవుని యొక్క విమోచన పథకం. కాబట్టి ఈ కడవరి దినములలో దేవుడు తనయొక్క విమోచనా పథకమును ఆయన నెరవేర్చి ముగించుచున్నాడు. విమోచన పథకము





**ఫలాలు ఇవ్వని చెట్లన్ని నరకబడి అగ్నిలో వేయబడును, పెండ్లి వస్త్రము ధరించకుండా విందు ఆరగించుచున్న వారిని బయటికి గెంటి వేయు సమయమిది,** సంఘము సక్రమముగా నడచు ఎన్నో కార్యములను మనము గ్రహించుకొనవచ్చు. సంఘమునకు సంబందించిన వరాలు, ఆత్మలు క్రియచేయబడును. అననీయ, సప్పీరాలు అన్ని చోట్ల పడిఉండడము మనము చూడవచ్చును. పాపము సంఘాన్ని వదిలి బయట ఉండును.

(విశ్వాసము ఆరవ ఇంద్రియము-5)

ఇక మీదట సున్నతి పొందని వాడొక్కడైనను, అపవిత్రుడైనను నీ లోపలికి రాడు పోవుడి.. పోవుడి అచ్చట నుండి వెల్లుడి. అపవిత్రమైన దానిని ముట్టకుడి. దాని యొద్ద నుండి తొలగిపోవుడి. యెహోవా సేవోపకరణములను మోయువారలారా మిమ్మును మీరు పవిత్రపరచుకొనుడి.

ఇది కృప యొక్క మార్గము పూర్తిగా మూయబడుచున్న సమయము. నోవహు కాలములో నావ మాత్రమే రక్షణ స్థలముగా ఉండినది. ఇప్పుడు "వాక్యము" మాత్రమే రక్షణ స్థలముగా (ఆశ్రయంగా) ఉన్నది. వాక్యమైనటువంటి నావలోపలనుండడం ఒక నిశ్చయమైన అనుభవము. దీనిని ప్రతి ఒక్కరు నిశ్చయముగా గ్రహించెదరు ప్రతి ఒక్కరి హృదయమునకు ఇది తెలుసు. నావలో లేని వాల్లు నావలోనికి పరుగెత్తిరండి. నావకు బయట ఎలాంటి రక్షణ లేదు.

"ఇపుడు ఆసమయం అతి సమీపములో వచ్చియుండుట వలన **ఎవరైన వచ్చి మిమ్ము లోనికి లాక్కొని పోతారని ఎదురుచూడకుండా, మీవల్ల ఎంతలోనికి నెట్టుకొని వెల్లడానికి వీలు అవుతుందో అంతగా నెట్టుకోని వెల్లండి. లోపలికి నెట్టుకొని వెల్లడానికి ప్రయత్నించండి.** "ప్రభువా నన్ను బయట వదిలి వేయకుము బయట నన్ను వదిలి వేయకుము. ప్రభువా ద్వారములు మూయబడుచున్నవి.

ఒక దినము దేవుడు ద్వారమును మూసివేయును నోవహుదినములలో ఆ విధంగా ద్వారమును మూసెను. అపుడు బయట ఉన్న వాల్లు వచ్చి తలుపును తట్టారు".

జూబిలి సంవత్సరము ముగియడానికి ఇంకా రెండు నెలలు మాత్రమే కలదు. ఈ దినములందు వాక్యము నెరవేర్చబడుటను, వాక్యము ప్రత్యక్ష పరచబడుటను, లోకములో అన్ని చోట్ల దేవుని చేవ్రాత వ్రాయబడి ఉండుటను చూచి సంఘము ఇక రెండు నెలల వ్యవధిలో ఎత్తుకొనబడుటలో వెళ్ళవలసినదిగా ఉన్నది. అందువలన ప్రభువు కొరకు వాక్యము ప్రకారము ఏమేమి చేయవలెనో అవి అన్నియూ చేసి రాకడ కొరకు సిద్ధపడండి. కావున ఈ దినములలో దేవుని గురించిన నిశ్చయత కలిగి ఉండండి. దేవుని యొక్క వాక్యము గురించిన నిశ్చయత లేకుండా దేవుని నుంచి నిశ్చయత కలిగియుండలేరు. విశ్వాసము ద్వారానే మనము దేవుని గురించి నిశ్చయత కలిగి ఉండగలము.

అబ్రహాము దేవుని గురించిన మిక్కిలి నిశ్చయత కలిగి ఉండెను కావుననే ఇస్సాకును బలిగా ఇవ్వడానికి వెళ్ళినప్పటికి మేము దేవున్ని ఆరాధించి తిరిగి వచ్చెదము - అని మిక్కిలి నిశ్చయముగా చెప్పెను. నోవహు దేవుని గురించిన నిశ్చయత కలిగి ఉండడం వలన లోకజనుల హేళన మధ్య కూడా నావను నిర్మించి ముగించెను.

షద్రకు, మేషాకు మరియు ఆబేద్నెగో దేవుని గురించిన నిశ్చయత కలిగి ఉండిరి. కాబట్టి మేము ఆరాధించు దేవుడు మమ్ము విడిపించడానికి సమర్థుడు అని ధైర్యముతో చెప్పిరి.

ప్రవక్తయైన దానియేలు కూడా తన దేవుడు తనను సింహము నోటనుండి రక్షించును అని నిశ్చయత కలిగి యుండెను.



వారిలోనున్న పరాక్రమము వెడలి పోవుటచేత భయముచేత పీడింపబడుచున్నారు. అదే ఈ సమయము ఓ ప్రియులారా దేవుడు ఈ సమయంలో మనకు సమాధానాన్ని ఇచ్చివున్నాడు. దేవునికి మహిమ కలుగునుగాక.

ప్రతి వస్తువుకు ఒక ధర వున్నది. గ్లాసుకు వాటికి ఒక రేటు వున్నది. ఫ్యానుకు, ప్రతి దానికి ఒక ధర వున్నది. కాని సమాధానానికి ఎవరూ వెల చెప్పలేరు. ఒక కోటి డాలర్లు ఇస్తే కూడా సమాధానము దొరకదు. అయితే ఇది ఒక కొనే వస్తువు కాదు. దేవుడు ఉచితంగా మనకుయిచ్చే ఒక బహుమానము. మానవుడు దేవుడు ఇచ్చే సమాధానాన్ని కోల్పోయాడు. ఇక్కడ కూర్చున్న మీకు దానిని దేవుడు దయచేసి వున్నాడు. క్రీస్తు బ్రెన్‌తహానంను విశ్వసించే ప్రజలు ఎక్కడెక్కడ వున్నారో భారత దేశమంతట (ప్రపంచమంతట) ప్రతి ఒక్కరికి దేవుడు ఈ యొక్క సమాధానాన్ని ఇచ్చివున్నాడు. ఈ చిన్న మందలో కూడా నీతిగా, నిజాయితిగా, లేనటువంటి వాల్లు ఆత్మయొక్క ఆధ్వనికి చెవి యొగ్గని వారు, ఆ ఆత్మయొక్క మాటకు చెవి యొగ్గనివారు ఇప్పుడు భయము చేత, దిగులుచేత వారు ఏడ్చే సమయము ఇప్పుడు ఆసన్నమయినది. ఎందుకంటే ఆత్మ ఇప్పుడు చెప్పుచున్న మాటను (వాక్యాన్ని) తిరస్కరించుట ద్వారా, ఇప్పుడు ఆత్మ చెప్పుచున్న ఈ వాక్యాన్ని వారు వినకుండా పోవుటద్వారా భయమచేత రాబోవుచున్నారు. వాక్యము ఆ విధముగా నెరవేర్చ బడవలసియున్నది. ఓ సహోదరుడా దేవుడు నీకు ఇచ్చినటువంటి దీనిని పోగొట్టుకొనకుండా దానిని కాపాడుకొనుము.

ఓ సహోదరీ దేవుడు నీకిచ్చిన దేనిని పోగొట్టుకోకుండా కాపడుకొనుము. నీయొక్క జీవితము కంటే అది గొప్పది. ఈ విధంగా ఆదాము హవ్వ పాపము చేసిన వెంటనే పరిశుద్ధాత్మ వారినుండి తొలగిపోయినది. పరిశుద్ధమైన తెర తొలగిపోయి వారు దిగంబరులని వారు గ్రహించారు. **ఆ దిగంబరత్వాన్ని వారు కప్పుకున్నారు. ఆ సమయంలో పరలోకము భూలోకము విడిపోయి రెండుగా విభజింపబడినవి. కాబట్టి ఈ ఆఖరి**

వుండండి. నేను పరిశుద్ధుడుగా నున్నట్లు మీరు పరిశుద్ధులుగా వుండండి ఎందుకంటే ఆ సమయము ఆసన్నమయినది. సంఘములో ఇవ్వబడిన సందేశము యొక్క శీర్షికను మీరు గమనిస్తే సంఘాన్ని గమనించమని చెప్పుచున్నాడు. ఆ సమయానికి మనము వచ్చి వున్నాము.

మొట్ట మొదటిగా దేవుడు ఆదామును సృష్టించినప్పుడు ఆదాము దేవుని యొక్క రూపములో సృష్టించబడ్డాడు. ఆదాము లోపల దేవుని పరిశుద్ధత ఉన్నది. ఆదాము, హవ్వ పరిశుద్ధంగా, పవిత్రంగా వున్నారు. ఎందుకంటే వారు పరిశుద్ధుడైన దేవునిచేత రూపింపబడ్డారు. ఎందుకంటే పరిశుద్ధుడైన దేవుడు సృష్టించి నందున వారు పరిశుద్ధంగా వుండిరి. ఒక పరిశుద్ధాత్మ తెర వారిని కప్పివున్నది. ఒక పరిశుద్ధమైన తెర వారిని మూసివేయుచున్నది. ఆ తెర కప్పివేయుట వల్ల ఆదాము హవ్వ దిగంబరులుగా వున్నప్పటికి కూడా అది తెలుసుకోలేకపోయారు. ఒక పరిశుద్ధమైన తెరచేత వారు కప్పబడియుండిరి. కాబట్టి వారు దిగంబరులుగా వున్నప్పటికి కూడా వారు గ్రహించలేక పోయిరి వారు పరిశుద్ధులుగా వుండిరి. పరలోకము, భూలోకము ఒక్కటిగా కలుపబడి యున్నది. పరలోకము, భూలోకము అప్పుడు ఒక్కటిగా కలుపబడియున్నది. అప్పుడు దేవుడు పరలోకమునుండి భూలోకానికి అప్పుడప్పుడు వచ్చిపోయెడి వాడు ఈ లోకానికి వచ్చి ఆదాము హవ్వతో కూడా ఐక్యత పొందాడు. ఈ విధంగాఉన్న ఆదాము హవ్వ పాపము చేసిరి. వెంటనే వారిలోనుండి పరిశుద్ధాత్మ అభిషేకము వారినుండి వదిలిపోయినది. పరిశుద్ధాత్మ అభిషేకము వారినుండి వెడలిన వెంటనే వారిపై కప్పబడినటువంటి పరిశుద్ధ తెర తీయబడినది. తెర తొలగింపబడిన వెంటనే దిగంబరత్వాన్ని గమనించి వారు చెట్టుచాటుకు వెళ్ళి ఆకులచేత తమ్మును కప్పుకున్నారు. ఆ యొక్క పరిశుద్ధతెర వారినుండి తొలగిపోయినది. తరువాత వారిలో నుండిన సమాధానము వారినుండి వెడలి పోయినది. వారిని భయము దిగులు ఆవరించినది. భయము, దిగులు ఈ లోకంలో ఆవరించి వుండుటను మనము చూస్తున్నాము. పరాక్రమ వంతులు కూడా



గ్రుడ్డి వారైన జాన్‌రైన్ ప్రభువు మీద మిక్కిలి నిశ్చయత కలిగి యుండడం వల్లనే అపహాసకుల మధ్య ప్రభువు తనకు చూపునిచ్చాడు. కాబట్టి ప్రభువును స్తుతియించుడి అని చెప్పెను.

మెక్సికోస్ట్రీ ప్రభువు యొక్క ప్రవక్త మీద మిక్కిలి నిశ్చయత కలిగి ఉండడం వల్లనే ఒక దినమంతా వర్షములో మరణించి ఉన్న తన బిడ్డను చేతిలో ఉంచుకొని సాయంకాలం వరకు కూటము జరుగు మైదానములో కాచుకొని యుండెను.

ప్రభువును పూర్తిగా విశ్వసించు వారు మాత్రమే ప్రభువు మీద మిక్కిలి నిశ్చయత కలిగియుందురు. “ప్రభువు తన ప్రవక్త ద్వారా చెప్పిన ఒక పదమైనా నెరవేరనీయకుండా విడువలేదు అనియు, ఏడు ఉరుములు ఎవరికి ధ్వనింపబడునో వాళ్లు చెప్పినవన్నియు జరుగునని వ్రాయబడి ఉన్నదిగదా! అనియు, -నీవు మాట్లాడుము నేను దానిని నెరవేర్చెదను ఇదే నేను చేసుకొన్న నిబంధన అది ఎన్నటికిని తప్పిపోదు అనియు వ్రాయబడి ఉన్నదిగదా!” -అని ప్రతి గంట మనము ప్రకటించి ప్రతి గంట మన విశ్వాసమును నూతన పరచుకొన్న వారముగా ఉందాము.

**ఈ దినములందు ప్రభువు ప్రతి వ్యక్తితో ఏకాంతముగా మాట్లాడటానికి ఇష్టపడుచున్నాడు.** అందువలననే మనము దేవుని సన్నిధియందు వేచియుండి ఆయన యొక్క నిమ్మళమైన స్వరమును వినుటకు ప్రయత్నించెదము. **ఆయన నిర్మళమైన స్వరమే మనలను ఈలోక సంబందమైన కార్యముల నుండి వేరుపరచి దేవుని రాకడ కొరకు సిద్ధముచేయును.**

మనము దేవుని యెడల భయభక్తి లేకుండా ఎత్తబడుటలో వెల్లడానికి సిద్ధము కాలేము. ప్రభువు ఒక కార్యమును చెప్పినపుడు నిశ్చయముగా దానిని నెరవేర్చునని, నిశ్చయముగా నెరవేర్చితీరునని ఈ దినములందు మనము ప్రభువు మీద, ప్రభువు వాక్యము గురించిన మిక్కిలి నిశ్చయత కలిగి డెస్పిరేషన్‌కు

వచ్చి దేవుని సన్నిధికి వెళ్ళి ఆయన యొక్క నిమ్మళమైన స్వరమును విని, దేవుని రాకడ కొరకు సిద్ధపడుదుముగాక, ఇప్పుడు సిద్ధముగా లేని వారు అపుడు సిద్ధముగా ఉండలేరు అని ప్రభువు చెప్పియున్నారు గదా! “యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు. వారు పక్షిరాజు వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు” అనే ఈ వాక్యము మీ ప్రతి ఒక్కరి అనుభవముగా ఉండును గాక!

నిజమైన సంఘమొకటి తన మార్గములో వచ్చుటను క్రీస్తుబ్రెన్‌హామ్ ఒక దర్శనములో చూచి ప్రవచనముగా పలికిన ఆ నిజమైన సంఘము ఇపుడు లోకములో నడయాడుచున్నది. ఆయన అదృష్యమును చూచునపుడు క్రమశిక్షణగా నడచి వెళ్ళుచున్న వారిలో కొందరు వాక్యము యొక్క సంగీతానికి వ్యతిరేకంగా అడుగు పెట్టినపుడు క్రీస్తు బ్రెన్‌హామ్ వారిని సరిదిద్దుకొమ్మని అరచి హెచ్చరిస్తాడు. అదే ఇపుడు సంఘములో జరుగుచున్నది.

హఠాత్తుగా ప్రవాహము వచ్చునప్పుడు, భూకంపము రావడానికి ముందు, హఠాత్తుగా అగ్ని ప్రమాదము సంభవించినపుడు లేక ఒక అపాయకరమైన పరిస్థితి కలిగినపుడు వచ్చుచున్న అపాయమును ప్రకటించుటకు హెచ్చరిక పంపెదరు. అదేవిధంగా ఇపుడు లోకమునకు అతి భయంకరమైన, చరిత్ర ఎరగనటువంటి ఆపద వచ్చియున్నది. అందుకే ఇప్పుడు పరిశుద్ధాత్మ తనయొక్క హెచ్చరికను ఈ చిన్న సందేశము ద్వారా మీకు పంపించు చున్నాను. పరిశుద్ధాత్మ హెచ్చరికకు విధేయులుగా ఉండుట మంచిది.

వచ్చిన ఆపద గురించిన హెచ్చరిక జనులను డెస్పిరేషన్ లోనికి నడిపించును. ఇపుడు చరిత్రలో చూడనటువంటి ఆపదవచ్చుటను జనులు గ్రహించునట్లు పంపించుచున్న **పరిశుద్ధాత్మ యొక్క హెచ్చరిక మీలో డెస్పిరేషన్‌ను కలుగజేయలేక పోతే, నీవు ఆత్మకు సంబంధించిన జ్ఞాపక శక్తిని కోల్పోయిన వాడిగా ఉన్నావని** గ్రహించి ఇప్పుడే వెంటనే ఉపవాసము



క్రీస్తుబ్రెన్‌హం అగ్ని కళ్ళతో సంఘ ముందుకు వచ్చాడు.

విధంగానే వెళ్ళిపోవాలి. పరిశుద్ధత చేసుకొని రావటానికి మళ్ళి సమయము లేదు. ఇక్కడవుండి అమెరికా వెళ్లి, అక్కడినుండి రష్యా వెళ్లొచ్చి అక్కడ నీవు పరిశుద్ధముగా వుండటానికి ఎలాంటి అవకాశము లేదు. ఎందుకంటే దేవుడు తన యొక్క రక్తాన్ని పూర్తిగా తొలగించి వుంటాడు. ఇప్పుడే నిన్ను నీవు పరిశుద్ధదవుగా చేసుకో. ఇప్పుడు మీరు సిద్ధముగా లేకపోతే ఆ సమయంలో మీరు సిద్ధముగా వుండరని బ్రెన్‌హాం చెప్పుచున్నాడు.

కాబట్టి సమయము ఆసన్నమైనది మీ యొక్క ప్రార్థన అంగీకరింపబడని సమయము ఆసన్నమైనది. ప్రజలు క్రీస్తుబ్రెన్‌హాం నామమున ప్రార్థన చేస్తే కూడా అంగీకరింపబడని ఒక సమయము ఆసన్నమైనది. **నావకు దూరముగా వుండి క్రీస్తుబ్రెన్‌హాంను అంగీకరించినప్పటికి కూడా ఎలాంటి కృప వుండదు.** కాబట్టి ప్రియులారా సమీపములో ఒక సహోదరుడు నాకు ఒక ఉత్తరమును వ్రాశాడు. ఆ యొక్క స్వప్నాన్ని చూసి భయపడి ఆ యొక్క ఉత్తరాన్ని వ్రాశాడు. అక్కడ చేతిలో కడ్గము కలిగి నిలబడి యుండటాన్ని ఆయన చూశాడు. వారు కృప కొరకు అక్కడ ప్రార్థిస్తున్నారు. ఆ సమయమే ఇది అదేసమయము ఇది బిల్లిపాల్ ఒక కలవచ్చింది (వెలుగును ప్రసరింపజేసే ఒకాయన కలదు అనే సందేశములో) బిల్లిపాల్ చెప్పుచున్నాడు. – “అక్కడ అందరు ఒక కూటములో కూర్చొని వున్నారు క్రీస్తు బ్రెన్‌హాం కొరకు ఎదురుచూస్తున్నారు. కాని అప్పటికి ఆయన రాలేదు. ఆయన సంఘానికి ఆలస్యంగా వచ్చాడు. ఆయన సంఘానికి వచ్చిన వెంటనే ఆయనను చూసినప్పుడు ఆయన కళ్ళలో నుండి అగ్ని జ్వాల భయటకు వస్తున్నది. ఆయన వచ్చిన వెంటనే బిల్లీ బయలుదేరు, సమయము ఆసన్నమయినది. ఇప్పుడే వున్న ఫలంగా వెల్లాలని చెప్పుచున్నాడు”. ఆ సమయమే ఈ సమయము. **క్రీస్తుబ్రెన్‌హాం కళ్ళలో అగ్నిజ్వాల బయటకు వచ్చినటువంటి సమయమిది. అది దేనిని సూచించుచున్నది. దేవుని యొక్క ఉగ్రమైనకోపాన్ని చూపించుచున్నది.** పక్షపాతములేదు, అక్కడ కృపలేదు, కృపను పోగొట్టుకున్న సమయమది సమాధానము ఈ లోకమునుండి తీసివేయబడు సమయమది దేవుడు ఈ సమయమందు ఇక్కడున్న కొంతమంది మీదే తన కృపయొక్క ఐశ్వర్యాన్ని చూపించుచున్నాడు. కాబట్టి మీరు పరిశుద్ధులుగా

ప్రజలపై ఈ యొక్క వాక్యము నిందను మోపుచున్నది. కాబట్టి క్రీస్తుబ్రెన్‌హాం 7 సంఘకాలములలో ఒక వాక్యము చెప్పియున్నాడు. వాక్యాన్ని ఎదిరించిన వాల్లు, వాక్యము వారికి విరోధముగా యుద్దము చేయడాన్ని వారు చూడబోవుచున్నారు. వాక్యము దృష్య ములోనికి వచ్చినటువంటి కాలమిది దృష్యములోనికి వచ్చినటువంటి సమయమిది. అతి త్వరలో ఆకాశము భూమి కదిలింపబడబోవుచున్నది. అతి త్వరలో ఆకాశము, భూమి, సముద్రము, కదిలింపబడే సమయము ఆసన్నమయినది. ఎందుకు? ఎందుకంటే వాక్యము దృష్యములోనికి వచ్చియున్నది. కాబట్టి ప్రతి కార్యము సంఘములో ప్రారంభము కావలసియున్నది. తీర్పు కూడా సంఘములో పడబోవుచున్నది. వాక్యము రావడము కూడా నిజ సంఘములోనికి రావలసియున్నది. దేవునియొక్క వాక్యము సంఘములోవున్నటువంటి సమయములో మనము జీవించుచున్నాము. **మనము సంఘమునకు వచ్చునపుడు మనలను విధేయులుగా చేసుకొని మనయొక్క పాప క్షమాపణను పొంది దేవుని ప్రార్థించి సంఘములో అడుగు పెట్టాలి. ఇది మిగుల భయానికి భక్తికి సంబందించిన సమయమిది ఏదో ఒక విధంగా సంఘానికి రాకూడదు. భయము చేత భక్తిచేత సంఘమునకు రావలయును.**

ఒక వారము ఎలాగోలా జీవించి ఏదేదో మాట్లాడి సంఘానికి రావాలని ప్రయత్నించ వద్దండి. భయము చేత వణుకుచేత సంఘానికి రండి. దేవుని యొక్క భయము మనలో కనబడవలెను. కాబట్టి చిన్న మందలోని మనలను చూసి దేవుడు నేను పరిశుద్దుడుగా నుండినట్లు మీరును పరిశుద్దులుగా వుండుడని వ్రాయబడి వున్నదని చెప్పుచున్నాడు. అది దేవునియొక్క ఆజ్ఞగాయున్నది. దేవుడు మనకు ఒక ఆజ్ఞగా యిచ్చి వున్నాడు. నేను పరిశుద్దడను గనుక మీరును పరిశుద్దులుగా వుండుడని వ్రాయబడి వున్నదని చెప్పుచున్నాడు. దేవుడు ఈ హెచ్చరికను మనకు ఎందుకు ఇచ్చుచున్నాడంటే పరిశుద్దత లేకుండా ఒక్కడూ దేవుని దర్శించలేడు. పరిశుద్దత లేకుండా ఒక్కడూ కడవరి వర్షాన్ని పొందలేడు. తలుపు పూర్తిగా మూసిన తరువాత నేను పరిశుద్దంగా వుంటాను అని చెప్పలేవు. నీవు వెలితే ఆ



ఉండి, మారుమనస్సు పొందు. ఆత్మకు సంబందించిన జ్ఞాపకము మిలోనికి వచ్చును. లోతు భార్యవలె నీ హృదయము లోక సంబంద కార్యకలాపములో చిక్కుకొనకుండా నిన్ను కాపాడుకో!

జాన్‌రైన్ మరియు మెక్సికో స్త్రీ వలె నీయొక్క విశ్వాసములో దృఢంగా ఉండి దేవుని యొద్ద మిక్కిలి నిశ్చయత కలిగి ఉండండి.

పరిశుద్ధాత్మ పెండ్లి కుమార్తెకు చెప్పడం చెవిగలవాడు వినునుగాక ఆమెన్

**-సహో॥ఎస్. థామస్, 7వ దూత, వెల్లూరు**

**19. క్రీస్తుబ్రన్‌హాం ఇచ్చిన నిత్య వాగ్దానములపైన, ఎన్నడూ మారనటువంటి ఆయన సన్నిధి యందు ఎల్లప్పుడు విశ్వాసము కలిగి యుండుడి. చివరి దినములలో తమ దేవున్ని గ్రహించి యున్న జనులు తామే పరాక్రమవంతులుగా రూపించి, స్థిరముగా నిలబడి దేవుని కొరకు చాలా గొప్ప సాహసకార్యములను చేయుదురు.**

దానియేలు (11:32)
"ఓ! ఆ యొక్క గొప్ప పరిశుద్ద సంఘము.

ఈ యొక్క గొప్ప కార్యములను చేయునటువంటి తమ యొక్క శక్తిని గ్రహించి నట్లైతే ఇటువంటికార్యములు జరుగునా! అని దానిని గురించి సందేహించుట, భయపడుట వణకుట, మున్నగు కార్యములున్నవి. ఇటువంటి కార్యములు ఉన్నంత వరకు సంఘము స్తిరముగా నిలబడదు. అన్ని రకముల భయపడునటువంటి మాటలు తీసివేసి, పరిశద్దాత్మ సంఘమును పూర్తిగా ఆవరించుకొన్నప్పుడు అన్నిరకముల భయములు తొలగిపోవును. సంఘము శక్తి వంతమైనదిగా యుండును. ఎందుకనగా పరలోకములో యున్నవన్నియు వారికి వెనుకగా నిలబడును. వారు సింహాసనమునకు ప్రతి నిధులుగా ఉందురు. నిశ్చయముగా, క్రీస్తు యొక్క ఒక ప్రతినిధి అధికారమును గల వాడుగా ఉ న్నాడు. క్రీస్తు కలిగి యున్నవన్నియూ ఆ యొక్క ప్రతి నిధికే చెందినదిగా వున్నది. పరలోకము యొక్క సంపూర్ణమైన శక్తి ముందుగానే నీ హస్తములో వున్నది. ఓ మనము ఎందుకు వృధాగా కూర్చొనిఉన్నాము. సంఘము ఎటువంటి క్రియ యూ చేయకూడనిదిగా మనము చీకటిలో వున్నాము ఎందుకనగా మనము కార్యములను గ్రహించనటువంటి వారమైయుంటున్నాము."

హెబ్రి. పేజి - 427

దేవుని యొక్క భయభక్తి లోనికిరా లేకపోతే ఈ లోకంతోనే నశించి పో!

ప్రభువు మీతో మాట్లాడు వరకు మీరు దేవుని భయం పొందలేరు. ఓ! సంఘమా లేచి నిన్ను కదిలించు కొనుము! నీ మనస్సాక్షి నిన్ను పొడవనివ్వు!



నిజమైన దేవునియొక్క బిడ్డలు దీనిని ప్రకటించుచూ వచ్చారు. క్రీస్తుబ్రెన్‌హాం దీనిని చెప్పుచూ వచ్చాడు మనము దానినే చెప్పుచూ వచ్చాము. ఇప్పుడు తలుపుపూర్తిగా మూయబడుచున్నది. తరువాతి ఘట్టము ఏమి? దేవుని సన్నిధినుండి ఆయొక్క సామర్థ్యము బయలుదేరుచున్నది. కాబట్టి మనము సిద్దపరచబడి యుంటాము. ఈ సమయమందు చదువబడిన పరిశుద్దగ్రంథ వాక్యాన్ని, పలుకబడినటువంటి ఆ వాక్యాన్ని మీరు గమనించారంటే ఈ దినము పరిశు ద్దాత్మ మనకు ఇచ్చి వున్నటువంటి ఈ యొక్క సందేశము ఏమిటంటే "నేను పరిశుద్దుడుగా నుండునట్లు మీరు పరిశుద్దులుగా వుండుడని వ్రాయబడి యున్నదే". నేను పరిశుద్దుడుగా నుండునట్లు మీరు పరిశుద్దులుగా వుండుడని వ్రాయబడియున్నది. కాబట్టి ప్రభువు ఆ విధంగా చెప్పియున్నాడు. దానినే ప్రభువు ఈ దినము మనలో ఎదురుచూస్తూ ఆయన చూచుచున్నాడు. దేవుడు తన యొక్క ధ్వనిని ఈ లోకమునకు ధ్వనించకుండా, క్రీస్తు సంఘానికి ధ్వనించకుండ, క్రీస్తుబ్రెన్‌హాంను విశ్వసించుచున్నామనే ప్రజలకు కూడా శబ్దాన్ని ధ్వనించకుండ ఈ దినము నందు క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువు, దేవుడు అని తెలిపే మనకు మాత్రమే తన శబ్దమును ధ్వనించుచున్నాడు. క్రీస్తు బ్రెన్‌హాం ఈ లోకంలో వుండేటప్పుడు సంస్థాగత సంఘము లన్నీ చీకటిలో వెళ్లిపోయినవి. ముద్రను వారు ధరించారు. క్రీస్తు బ్రెన్‌హాం ఈ లోకంలో వుండేటప్పుడు వాల్లు వాల్ల యొక్క సంస్థాగత సంఘములు తిరస్కరింపబడి మృగము యొక్క ముద్రను వారు పొందారు.

దేవుడు అప్పుడు ఈ యొక్క సంస్థాగత సంఘముపై ఆయన నిందను మోపాడు **ఇప్పుడు వాక్యమైవున్నటు వంటి దేవుడు క్రీస్తుబ్రెన్‌హాంమే ప్రభువు అని విశ్వాసించే వారిపై కూడా నిందను మోపుచున్నాడు.** ఎందుకంటే తమకు అనుకూలమైనటువంటి కొద్ది వాక్యాలను తీసుకొని మిలిగిన వాక్యాలను వారు తీసుకొనుటలేదు. అదే సంస్థాగత సంఘము యొక్క ఆత్మ. నేను ఈ రహదారి గుండా మల్లీ ప్రయాణించుచున్నాను, అనే సందేశములో జనాల పైనే ఆయన నిందను మోపుచున్నాడు. ఈ యొక్క వాక్యము ప్రజలపై ఆయన నిందను మోపుచున్నాడు. ఈ యొక్క వాక్యము ప్రజలపై నిందను మోపుచున్నది. ఈ కడవరి కాలములో క్రీస్తుబ్రెన్‌హాంకు చెందినటువంటి ఆ యొక్క సంఘములోని

అందరు మొదలుకొని సామాన్య ప్రజలవరకు ప్రతిఒక్క హృదయము క్రీస్తుబ్రెన్‌హాం నామముచేత భయముచేత పీడింపబడి, ప్రతి మోకాలు భయము చేత మోకరిల్లబడి ప్రతి నాలుక క్రీస్తు బ్రెన్‌హాం ప్రభువని, దేవుడని అంగీకరించును గాక. ఈ విధముగా మనము ప్రకటించుచున్నాము. ఈ విధముగా సందేశములను బయటకు పంపించుచున్నాము. అతి త్వరలో ఈ యొక్క వాక్యము చరిత్రగా మార్చబడుచున్నది. ప్రతి ఒక్కరి హృదయము క్రీస్తుబ్రెన్‌హాం నామముచేత పీడింపబడి, క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువులకు ప్రభువుగాను, రాజులకు రాజుగాను అభిషేకింపబడినాడు. ఆయన ఈ లోకాన్ని పరిపాలించే సమయము ఆసన్నమయినది. అందువల్ల ఈ యొక్క ఆఖరి సమయము నందు చేతితో తీయబడిన ఆ పెద్దరాయి వచ్చుచున్నది. ప్రతి రాజ్యము వచ్చి పడగొట్టబడవలసినదే. ఈ లోకానికి సంబంధించిన రాజ్యము, ఆత్మకు సంబంధించిన రాజ్యము మొత్తము ఈ లోకంలోని ప్రతి రాజ్యము పడగొట్టబడ వలసిఉన్ననది. లోకంలోని రాజ్యాలు అని చెప్పేటప్పుడు "సంఘాలు", సంఘము కూల్చబడునటువంటి సమయము, వారు క్రీస్తును, వాక్యమును తిరస్కరించిరి. క్రీస్తుబ్రెన్‌హాం నామము హెచ్చింపబడవలసిన సమయమిది. క్రీస్తుబ్రెన్‌హాం ప్రభువులకు ప్రభువుగాను, రాజులకు రాజుగాను అభిషేకించబడినాడు. ఆయన ఈ లోకాన్ని పరిపాలింప బోవుచున్నాడని ప్రకటింపబడవలసియున్నది. ఇన్ని రోజులుగా దీనిని ప్రకటించుచున్నాము. దానిని ఇప్పుడు కూడా ప్రకటించుచున్నాము. ఇంత కాలముగా మనుష్యులమైన మనము ప్రకటించుచున్నాము. ఇప్పుడు పరలోకము దానిని ప్రకటింప బడవలసిన సమయము ఆసన్నమయిది. పరలోకము దీనిని ప్రకటించే సమయమున ఆకాశము భూమి కదిలింపబడి ఈ వాక్యము నిరూపించబడును.

కాబట్టి ప్రియులారా మనము ఆయొక్క ఆఖరి సమయములో జీవించుచున్నాము. సామర్థ్యాన్ని పొందుటకు మనము వేచియున్నాము. సామర్థ్యము కుమ్మరించబడే సమయములో జీవించుచున్నాము. **సామర్థ్యము ఎప్పుడు కుమ్మరింపబడునని చెప్పియున్నాడు. తలుపు పూర్తిగా మూయబడిన తరువాత, తలుపు పూర్తిగా మూయబడుటను మనము ఇప్పుడు అనుభవించుచున్నాము.** తలుపు మూయబడుతుందని 2వేల సం॥ల నుండి చెప్పుచూవచ్చారు.



ఈ ఘడియ సమయములోనే నిద్రనుండి మేల్కొనుము. మనము దేవుని భయము పొందవలెను, లేనిచో నశించి పోవలయును! ఏదో ఒకటి దేవుని యొద్ద నుండి వచ్చుచున్నది. అది " ప్రభువు ఇలా సెలవిచ్చుచున్నాడు. " అని తెలియుచున్నది ఏదో ఒకటి వచ్చుచున్నది. మనము దేవుని భయం పొందుట మంచిది. అది మరణమునకును, జీవమునకును మధ్యవున్న ఒకటి అది మన మధ్యనుండి వెల్లును మనము దానిని చూడలేము. – డెస్పిరేషన్-100

దేవుని భయము
అదే ఇది
ఇదియే ఆ సమయం!

క్రీస్తుబ్రెన్‌హం గారి నిజమైన పెండ్లి కుమార్తె సంఘమును జాగ్రత్తగా గమనించు అని క్రీస్తు బ్రెన్‌హాం గారు చెప్పియున్నారు కదా. ఈ రోజులలో సంఘములో జరుగుచున్న కార్యములు గమనించి దాని ద్వారా ప్రభువుయొక్క సమయమును, కాలమును గ్రహించి వాక్యము లోనికి రావలయును. నీవెందుకు నశించిపోవలయును.

నిజమైన పెండ్లి కుమార్తె (నీ కలము తీసుకొని వ్రాయుము) ఆ గడియను సమయములను గుర్తించి వాక్యములోనికి వచ్చి తనకు గల స్తానములోకి వచ్చి నిలబడు సమయము ఇదే.

ప్రభువు యొక్క రెండవ రాకడ ఇప్పటివరకే అలస్యమైనది. అని క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పియున్నారు. ప్రభువు రాకడ అలస్యమైన దానికి కారణము. పెండ్లి కుమార్తె సంఘము తన స్తానము నందు నిలబడలేదని క్రీస్తుబ్రెన్‌హమ్ గారు చెప్పియున్నారు. ప్రభువు యొక్క రాకడ ఇలాగే ఆలస్యమైపోతు ఉంటే ఒక్క మనిషి కూడా రక్షింప బడదు అని ప్రభువైన ఏసుక్రీస్తు చెప్పియున్నారు. "ప్రభువు ఆదినములను తక్కువ చేయనియెడల ఏ శరీరియు తప్పించుకొనక పోవును ఏర్పరచబడిన వారి నిమిత్తము అనగా తాను ఏర్పరచుకొనిన వారి నిమిత్తము ఆయన ఆ దినములను తక్కువ చేసెను". (మార్కు 13:20)

మనము ఇప్పుడు ఎటువంటి సమయములో ఉన్నాము. క్రీస్తు బ్రెన్‌హామ్ వాక్యాను సారముగా ఇది దత్త పుత్రత్వ సమయము. దేవుడు దత్త పుత్రుత్వ సమయములో తన సంఘములో మూడు కార్యములను కుమ్మరించుదునని వాగ్దానము చేసియున్నాడు - అని క్రీస్తు బ్రెన్‌హామ్ గారు చెప్పియున్నారు. (ఎందుకు పరిశుద్దాత్మ ఇవ్వడినది అను సందేశములో) మొదట దేవుడు తన **సంపూర్ణతను** రెండవదిగా తన యొక్క **శక్తిని** మూడవదిగా తన యొక్క **పునరుథానమును** కుమ్మరించుదునని వాగ్దానము చేసియున్నాడు. ఈ చివరి దినములలో దేవుడు తన యొక్క నిజమైన తొలకరి వర్షమును నిజమైన కడవరి వర్షమును ఆయొక్క చిన్న మందపై కుమ్మరించబడును - అని చెప్పియున్న క్రీస్తు బ్రన్‌హమ్ గారి వాక్యాను సారముగా దేవుడు తన నిజమైన తొలకరి వర్షమును గత 20సం॥లకు పైగా ఇండియాలో తమిళనాడులో కుమ్మరించుచున్నాడు. తొలకరి వర్షం అనగా బోదింప బడు వర్షము అని హెబ్రి బాషలోని అర్థముగా యున్నది అని చెప్పియున్నాడు.

గత 1980వ సంవత్సరం నుండి తన యొక్క బోదింపబడు వర్షము ద్వారా మరుగైయుండిన మర్మములను (ఉరుముల మర్మములను) కొంచెం కొంచెముగా ప్రత్యక్షపరచుచున్నాడు.

ఈ ఉరుముల మర్మము యొక్క ప్రత్యక్షత ద్వారా దేవుడు తన యొక్క సంపూర్ణతను కొంచెం కొంచెముగా పెండ్లి కుమార్తెలో కుమ్మరించి, ఇప్పుడు 20సం॥రాలలో తన యొక్క సంపూర్ణతను వధువులో కుమ్మరించి పెండ్లి కుమార్తెగా యున్నవారిని **సంపూర్ణమైన క్రీస్తులుగా మార్చియున్నాడు.**

కోత సమయములో విత్తబడియున్న గోధుమ గింజలోని యావత్తు కోత యొక్క ఫలమగు గోధుమ గింజలోకి వచ్చియున్న విధముగా యేసుక్రీస్తులోని అదే జీవము అదే అభిషేకము అదే అధికారములు ఇప్పుడు వధువు నందు కుమ్మరించ బడియున్నది. వీరే కోత యొక్క గోధుమ గింజలు



ఆ మన్నాను ప్రతిరోజు బుజించుచున్నాడు. ఆ మన్నా ఇక తగ్గిపోదు. ఆయనకు ఈ లోకం గురించిన ఒక్కబాధైనా లేదు. ఎందుకంటే దేవుడు ఆయన యొక్క కార్యములను గమనించూచునడు. దేవుడు అతనికి పైన వుండి అతని ప్రార్థన వినుచున్నాడు. అతను దేవునియొక్క సన్నిధిలోను, రాజుల యొక్క సన్నిధిలోను జీవించుచున్నాడు. అతడు దేవునియొక్క సన్నిధిలో వుండుట వలన అతని యొక్క ప్రార్థన అంగీకరించబడుచున్నది. ॥ఆమెన్॥

ప్రార్థన చేసుకుందాం. ఓ మా మంచి ప్రభువా మా బలమైన దేవుడా! నిన్న నేడు మారని ప్రభువా పరలోకపాత్రుడా మేము నిన్ను స్తుతించుచున్నాము. ఈ కొద్ది సమయము కొరకు మేము స్తుతించుచున్నాము. ఈ యొక్క వాక్యాన్నిచ్చిన దేవుడవు మామధ్యలో వున్నావు. వాక్యాన్ని ఆశీర్వదించి ఇమ్ము. ఈ వాక్యాన్ని మేము అర్థము చేసుకొనునట్లు కృపను ప్రసాధించుము. ఈ వాక్యము జీవము, సామర్థ్యముతో నిండియున్నది. కాబట్టి ఆ వాక్యము మేము వినునపుడు మాలో నూతన ఉత్సాహాన్ని క్రొత్త బలాన్ని ప్రసాధించమని వేడుకుంటున్నాము. మీరు మా మీద ఆధారపడి యున్నారు. మేము నీకోసము జీవించునట్లు మమ్మల్ని మీకు సమర్పించి యున్నాము. మా యొక్క జీవితాలు ఇంకా సరిదిద్ద బడవలెనని వేడుకొనుచున్నాము. మాలో వున్నటువంటి కొరతలన్నిటిని తీసివేసి మేము ఎప్పుడూ మీకు విధేయులై జీవించునట్లు మాకు కృపను ప్రసాధించుము. దేవుని ఎదుటను, మానవుల ఎదుటను మేము విధేయులై యుండునట్లు మాకు కృపను ప్రసాదించుము. మేము ఎక్కడ జీవించినను క్రీస్తును మాలో చూపించునట్లు కృపను అనుగ్రహించుము. క్రీస్తుబ్రెన్‌హాం నామమున వేడుకుంటున్నాము తండ్రి ॥ఆమెన్॥ కూర్చుందాం జీవము గల దేవుడైన క్రీస్తుబ్రెన్‌హాం నామమునకు స్తోత్రం కలుగును గాక క్రీస్తుబ్రెన్‌హాం నామమున నా యొక్క పరిశుద్దులందరికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. ఈ సమయమున మనము ఇంకొక గీతాన్ని పాడెదము.

క్రీస్తు బ్రెన్‌హాం నామానికి స్తోత్రం కలుగునుగాక. ఈ ప్రపంచములోని ప్రతి ఒక్కరి హృదయము దేశాన్ని పరిపాలించు రాజులు, అధికారులు, రాణులు,

మనలో కనబడుచున్నవి. దేవుని ఆరాధించుటకు పరిశుద్ధ గ్రంథన్ని తీసుకొని రండి. పాటల పుస్తకాన్ని తీసుకొని రండి ఈ సమయమందు మనము ఆత్మచేత నిజాయితిగా దేవుని ఆరాధిద్దాము. "నేను ప్రేమించే క్రీస్తు బ్రెన్‌హాం జీవించుచున్నాడు." అనే పాటను పాడుదాం. ఆయన జీవించుట ద్వారా ఆయన యొక్క ఆత్మ మన మధ్యలో వచ్చి ఇక్కడ మనమధ్యలో ఆయన వున్నాడు. "నేను జీవించుచున్నాను కాబట్టి మీరును జీవించండి". ఆయన జీవించుట ద్వారా ఆయొక్క జీవాన్ని మనము పొంది మనము మరణాన్ని జయించివున్నాను. ఈ విధముగా మనము ఎత్తుకొనబడుటలో వెళ్ళబోవు చున్నాము. "పాట"

పేతురు వ్రాసిన మొదటి పత్రిక 1వ అధ్యాయము 13వ వచనము నుండి "కాబట్టి మీ మనస్సు అను నడుముకట్టు కొని నిబ్బరమైన బుద్ధి గలవారై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనపుడు మికు తేబడు కృప విషయమైన సంపూర్ణ నిరీక్షణ కలిగి ఉండుడని వ్రాయబడి యున్నది. కాగా మిరు విధేయులైన పిల్లలై మీపూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండండి. "ఆమేన్"

ప్రభువైన క్రీస్తుబ్రెన్‌హాం వ్రాసినటువంటి బాగము నుండి "లోపలితెర" అనే సందేశము నుండి, కాని తెర లోపలికి వెళ్లి ఈ లోకానికి పూర్తిగా మూయబడిన శైరాబుల యొక్క రెక్కల మధ్యలో, ఆ యొక్క షెకీన మహిమలో ప్రవేశించిన ఆ యొక్క మానవునికి వెలుగు ఎప్పుడు మసక బారదు. ఆ వెలుగు ఆరిపోదు.తెర లోపల దేవుని యొక్క సన్నిధిలో జీవించుచున్నటువంటి మనిషి షెకీన లోపల జీవించుచున్నాడు. తుఫాను వీచినను, మేఘాలు ఆవరించినను, చంద్రుడు, నక్షత్రములను , దీపాల వెలుగు ఇవ్వనప్పటికి కూడ , దాని గురించి ఆయనకు ఎలాంటి భయము లేదు. ఎందుకంటే పరిశుద్ధ ఆత్మ ద్వారా దేవుని యొక్క షెకీనా మహిమ లో జీవించుచున్నాడు. ఆ యొక్క వెలుగు ఒక వినోదమయిన వెలుగు గాయున్నది. తెరలో వున్నటువంటి ఆ విశ్వాసి చుట్టూ షెకీనా మహిమ ఉండుట వలన ఆ వుండే చోట షకీనా మహిమలో మన్నా కనబడుచున్నది.



క్రీస్తుబ్రెన్‌హామ్ యొక్క వాక్యానుసారముగా క్రీస్తు యొక్క సంపూర్ణత వధువులో కుమ్మరించబడినది. క్రీస్తును మరణమునుండి జీవములోనికి తెచ్చిన అదే శక్తి ఇప్పుడు పెండ్లి కుమార్తెలో కుమ్మరించి, పెండ్లి కుమార్తెలో నుండి ఇప్పుడు ప్రవహించుచున్నది - అనే క్రీస్తు బ్రన్‌హామ్ యొక్క వాక్యము నెరవేర్చబడినది.

మరియు మీ మనో నేత్రములు వెలిగింపబడినందున ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ ఎట్టిదో పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమును బట్టి విశ్వసించు మన యందు ఆయన చూపు చున్న తన శక్తి యొక్క అపరిమితమైన మహాత్మమెట్టిదో మీరు తెలుసుకొనవలెనని మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క దేవుడైన మహిమ స్వరూపి యగు తండ్రి తనను తెలుసుకొనుట యందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు నేను నా ప్రార్థనలయందు మిమ్ములను గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను. (ఎఫెస్సీ 1:17-19)

ఇప్పుడు క్రీస్తు యొక్క నిజమైన వధువు "దేవుని పరిపూర్ణతయను" మొదటి భాగమును దాటి రెండవ భాగము అగు "దేవుని శక్తిలోనికి" ప్రవేశించుచున్నది. గత 20సం॥ రాలుగా దేవుడు తన యొక్క ఉరుముల మర్మములను బయలు పరుచుటకు గాను పెండ్లి కుమార్తెను మూడవ ఈడ్పులోనికి నడిపించి ఆయొక్క గుడార దర్శనము నెరవేర్చు నట్లు చేసెను. పెండ్లి కుమార్తె యొక్క ఈ మూడవ ఈడ్పు అను ఈ గుడారదర్శనం అది ఒక బహిరంగమైన కార్యముగా ఉండదు- అని చెప్పియున్నాడు.

" The tent vision will not be a Public Show "

అనే వాక్యాను సారముగా ఇది అతి సాధారణముగా ముగించబడినది. ఏర్పరచబడిన వారు మాత్రమే దీనిని గ్రహించి దీనిలోపల ప్రవేశించునట్లు ప్రభువు కృపను అనుగ్రహించెను. ఇది గుడారపు దర్శనము యొక్క నెరవేర్పుగా రక్షింప బడిన మానవుడు ఒక పరిపూర్ణమైన క్రీస్తుగా మార్చబడియున్నాడు.

ఇప్పుడు ఆ క్రీస్తుయైన మానవుని పూర్తిగా దేవుని కుమారునిగా చేసి దేవుడు తన యొక్క దత్త పుత్రత్వమును అతనికి ఇచ్చియున్నాడు. అతనిలో నుండి క్రీస్తు యొక్క జీవించు శక్తి వెలువడబోవుచున్నది. ఇతడే విమోచింపబడిన మనిషి వధువు ఇప్పుడు పరలోకములోని సింహాసనము యొక్క ప్రతినిధిగా ఉన్నది.

- మానవుడు క్రీస్తు యొక్క ప్రతినిధిగా అధికారమును పొందియున్నాడు.
- క్రీస్తుకు సంబందించిన ప్రతి దానికి స్వతంత్రము గల వాడుగాయున్నాడు.
- పరలోకము యొక్క సంపూర్ణమైన శక్తియూ అతని చేతిలోయున్నది.

అతడు భూమిమీద మాట్లాడునప్పుడు ఆకాశములో అది మెరుపు వలెమెరియు నట్లు ఉండును. అతని వాక్యము సాతానుని ముడివేసి బందించునని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పెను. ఇప్పుడు విమోచించబడిన మానవుడు సాతాను కన్నా ఎక్కువ బలవంతుడుగాయున్నాడు. అందువలననే పెండ్లి కుమార్తెను చూచి సాతాను వణుకు చున్నాడు.

సాతాను సర్వశక్తి మంతుడు కాదు. వాని శక్తికి కొంత వరకు మాత్రమే హద్దు ఉన్నది. సాతాను సర్వ వ్యాప్తుడు కాదు. వాడు ఒక సమయములో ఒక చోట మాత్రమే ఉంటాడు. వాని దూతలగు చెడు ఆత్మలు భూమి అంతటా వ్యాపించి యున్నవి. క్రీస్తు బ్రెన్‌హామ్ ఒక్కడు మాత్రమే సర్వశక్తివంతుడును, సర్వ వ్యాప్తుడును, సర్వజ్ఞాని.

వధువు దత్త పుత్రత్వమును పొందినందు వలన పెండ్లి కుమార్తె కూడ సర్వ శక్తిమంతురాలుగా మార్చబడియున్నది. దేవుడు తన యొక్క విమోచనపథకమును తన యొక్క పెండ్లి కుమార్తె ద్వారా పూర్తిగావించునట్లు తీర్మానించినందున పరలోకములోని సంపూర్ణ శక్తియూ అధికారమును పెండ్లి కుమార్తెకు ఇచ్చియున్నాడు. ఇప్పుడు పెండ్లి కుమార్తె తన యొక్క సేవయగు **రెండవ భాగం శక్తితో** ప్రవేశించుచున్నది. ఇప్పుడు పెండ్లి కుమార్తెలో దేవుని సంపూర్ణత కుమ్మరించబడినందున ఆమె మాట్లాడు స్థానమునకు వచ్చియున్నది. పెండ్లి కుమార్తెలోని ఆ శక్తి ద్వారా సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు ఇంకా దేనినైనా సృష్టించగలదు.



లేకుండా వచ్చుచున్నారు. భక్తసింగ్ కూటములలో ఏమి జరుగుతుందో తెలుసునా? ప్రతి ఒక్కరు పరిశుద్ధగ్రంథం తీసుకొని పాటపాడాలి. పరిశుద్ధ గ్రంథము ప్రతి ఒక్కరి దగ్గర వుండాలి. ఈ గ్రంథముతో మీరు సంఘానికి రండి. గ్రంథము లేకుండా సంఘానికి రావద్దండి. పరిశుద్ధ గ్రంథము అది దేవుడు వ్రాయబడినటువంటి దేవుడు. ఇంకొక మారు మీరు సంఘానికి వచ్చుచున్నారా సిద్ధపడిరండి. బైబిల్‌తోను, పాటల పుస్తకముతోను, ఒక నోట్‌బుక్‌తోను రండి అది నీకు దేవునికి సంబందించినటువంటి విషయము మనము పొందినటువంటి ఈ భాగ్యాన్ని ప్రపంచములో ఎవ్వరూ పొందలేదు. హిందువులను చూడండి వారు వీధులలోఎలా గంతులు వేసుకుంటూ వెళు ళ్ళచున్నారో అబద్ధపు వాక్యము కొరకు వారు నిజంగానే అక్కడ పాడుచున్నారు. వారిలో వున్నటువంటి నీతి, నిజాయితీ మనలో లేదు. చిన్న కార్యాలలో మనము నీతి, నిజాయితీగ, వుంటేనే పెద్ద కార్యాలలో కూడా నీతి నిజాయితీగ వుండగలగుతాము. వచ్చేసారి వచ్చేటప్పుడు పరిశుద్ధ గ్రంథముతోను, చిన్న నోట్‌బుక్ తోను రండి. చాలామంది ప్రజలు కృపను కోల్పోవుచునారు. సంతోషంతో మరల మీరు వచ్చినప్పుడు ఉత్సాహముతో పాడండి. పాడేటప్పుడు చాలా ఉత్సాహముతో పాడాలి. **ఆత్మతో నింపబడిన వారై ఈ సయమమందు మనము ఒక పాట పాడెదము.**

క్రీస్తుబెన్‌హాం ఎలాంటి వాడు? జీవముగల దేవుడు. క్రీస్తుబ్రెన్‌హాం బిడ్డలు కూడా ఏంచేస్తున్నారంటే తమ తండ్రి మరణించాడు అనేసి వారు ఆ యొక్క సమాదివద్దకు వెల్లి ప్రార్థన చేయుచున్నారు. క్రీస్తుబ్రెన్‌హాం సమాధిలో లేడు క్రీస్తుబ్రెన్‌హాం దేవుని యొక్క సన్నిధిలో యున్నాడు. దేవుని యొక్క సింహాసన స్థానానికి తీసుకొని వెళ్ళబడ్డాడు. నమ్మకానికి పాత్రుడైన దేవుని సింహాసనములో కూర్చొని యున్నాడు. **ఆయన యొక్క బిడ్డలు మనవలు అందరు భయముతో ఇండియాకు రాబోవుచున్నారు. ఆ సమయము ఆసన్నమైనది. వారు వచ్చేటప్పటికి తలుపు పూర్తిగా మూసివేయబడి వుంటుంది.** నీవు సిద్దముగా ఉండు. ఇదంతా నేను చెప్పవలసిన కార్యము కాదు మీరు ముదిరిన గోధుమ గింజలుగా యున్నారు. అనేక కొరతలు

## 21. నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుండి

తేది : 03-10-1992

నేను పరిశుద్ధుడుగా వున్నట్లు మీరును పరిశుద్ధులుగా వుండుడి. అనే ఈ యొక్క సందేశము 7వ దూతద్వారా 1992 సం॥ము ఇవ్వబడినది. పరలోక దేవుడు మనమధ్యలో వున్నాడు. ప్రపంచములో కోట్లాది కోట్ల ప్రజలు జీవించుచున్నారు. అనేక చోట్ల ఆరాధించుచున్నారు. దేవుడు తన యొక్క సన్నిధిని అక్కడ వుంచకుండ సామాన్యమైన చోటయిన ఇక్కడ ఉంచి ఉన్నాడు. మనము ఎందుకు ఇక్కడికి వచ్చియున్నాము. దేవునిని ప్రేమించుచున్నామని చెప్పడానికే ఈ యొక్క సంఘానికి వచ్చుచున్నాము. దేవున్ని ప్రేమించుట అనేది ఏవిధంగా చూపించాలి? పరిశుద్ధ గ్రంథము చదువుట ద్వారా ప్రార్థన చేయుట ద్వారా మనము దేవుని ప్రేమించుచున్నాము. ప్రార్థన చేయుట ద్వారా పరిశుద్ధ గ్రంథము చదువుట ద్వారా దేవుని ప్రేమలో ఎదుగుచున్నాము. మనము ఎందుకు పాడుచున్నామంటే నేను నిన్ను (దేవుని) ప్రేమించుచున్నామని చెప్పడానికే పాడుచున్నాము. ఇక్కడ నేను అనేక మంది దగ్గర పాటల పుస్తకము చూడుటలేదు. కొంతమంది మాత్రము తీసుకొని వచ్చియున్నారు. వచ్చే వారము వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరు పాటల పుస్తకము తీసుకొని రండి.

చేయవలసిన కార్యానికే నాకు సమయము చాలుటలేదు. పాడేటప్పుడు కొంతమంది యవ్వనస్తులు పాడకుండ అలా కూర్చొనివున్నారు. మనము సంఘానికి వచ్చేటప్పుడు సంతోషంతో పాటపాడాలి. **సంఘానికి ప్రార్థించుటకు వచ్చేటప్పుడు సిద్ధపడి రండి.** సిద్ధపడి మీరు ఈ యొక్క ఆరాధనకు రండి. బిడ్డలు పాఠశాలకు వెళ్ళుటకు సిద్ధపడివెళ్ళుచున్నారు. బిడ్డలు ఇంటిపని అంతాముగించుకొని వెళ్ళుచున్నారు. పాఠశాలకు అన్ని పుస్తకములు తీసికొని వెళ్ళుచున్నారు.

కాని ఇక్కడకు వచ్చేటప్పుడు యవ్వనస్తులు పరిశుద్ధగ్రంథము



ఆదియందు దేవుడు సర్వ సృష్టియందును అధికారము కలిగి యుండెను. అధికారమును ఆదాముకు ఇచ్చెను. ఆదాము దానిని పోగొట్టుకొనెను. మానవుడు విమోచించబడి దేవుని చిత్తములో నిలబడి ప్రభువుపై ఆధారపడియున్నప్పుడు ఆ అధికారము ఆ మానవునికి తిరిగి ఇవ్వబడును అని క్రీస్తుబ్రెన్‌హామ్ చెప్పెను. ఈ వాక్యం ఇప్పుడు మన అనుభవముగాయున్నది. దేవుడు ఒక వాగ్దానము ఇచ్చినప్పుడు దానిని నెరవేర్చ బడుట కొరకే ఇచ్చుచున్నాడు. దేవుడు తన యొక్క వాగ్దానములను తన యొక్క నిజమైన విశ్వాసుల ద్వారా పూర్తి చేయును. దేవుడు ఎవరి ద్వారా వాగ్దానమును పూర్తి చేయునో ఆ వ్యక్తికి ఆ వాక్యము నిరూపించబడుతుంది. వాక్యము నిరూపించబడినప్పుడు ఆ వాక్యము ఆ వ్యక్తికి సత్యమని తెలియబడుతుంది.

వాక్యము సత్యమైనప్పుడు ఆ వాక్యము అతనికి అనుభవము అవుతుంది. **వాక్యము అనుభవముగా మారినప్పుడు మనము దేవుని అనుభవము ద్వారా గ్రహించుచున్నాము.** అందువలన మనము దేవుని వాక్యము ద్వారా అనుభవము ద్వారాను గ్రహించ వలయునని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పియున్నారు.

"ఈ చివరి దినములలో తమ దేవుని గురించి తెలుసుకొని యున్న జనులు తమ్మును తామే శక్తిమంతులుగా నిరూపించుకొని వాక్యములో స్థిరముగా యుండి తమ దేవుని కొరకు అతి గొప్ప సాహస కార్యములు చేయుదురు" .

ఇదియే పెండ్లి కుమార్తె యొక్క శక్తి వంతమైన సేవను చూపుచున్నది.

ఈ దేవుని వాక్యమును నెరవేర్చుటకు గాను పెండ్లికుమార్తె మొదట దేవుని గూర్చి తెలుసుకొనుటకు గాను గత 20సం॥రాలకు పైగా నిజమైన తొలకరి వర్షమును కుమ్మరించి, ఉరుముల మర్మములను కొంచెం కొంచెముగా బయలుపరిచి, ఆ ప్రత్యక్షత ద్వారా తన యొక్క సంపూర్ణతను, పెండ్లి కుమార్తెలో కుమ్మరించి, ఆమెను పరిపూర్ణమైన క్రీస్తుగా చేసి దేవుని వాక్యము యొక్క ప్రత్యక్షత ద్వారా గ్రహించు జనులుగా వుంచియున్నాడు. ఇప్పుడు ఆమెను మాట్లాడు స్థానమునకుతెప్పించి, శక్తిలోనికి నడిపించుచున్నాడు. **నీవు ఒక వాక్యము చెప్పు నేను దానిని నెరవేర్చుతాను.**

**ఇదియే నేను నీతో చేయుచున్న నిబంధన ఇది ఎప్పుడును తప్పిపోదు** ఆ ఏడు ఉరుముల శబ్దము ఆ చిన్న మంద విను వరకు వేచియుండండి. వారు నిజముగానే వాక్యమును తీసుకొని ఉపయోగించుదురు. అది శత్రువులను నరుకును, పొడుచునట్లుగా నుండును. వారు ఆకాశమును మూయగలరు. దేనినైనా చేయగలరు. కోట్లాది టన్నుల బరువు గల ఈగలను కూడా రప్పించుదురు. వారు ఏమేమి చెప్పినను అవి అన్నియూ అలాగే జరుగును, ఎందుకనగా అది దేవుని యొక్క వాక్యము దేవుని నోటి నుండి వచ్చుచున్నది.

మరియలో వాక్యము ఉండిన విధముగా ఇప్పుడు వాక్యము పెండ్లికుమార్తెలో యున్నది. ఆమె క్రీస్తు యొక్క తలంపులను కలిగియున్నది. దేవుడు తన యొక్క వాక్యము ద్వారా చేయు కార్యము ఎటువంటిది అని గ్రహించునదిగా వాక్యము యొక్క ఆజ్ఞలను క్రీస్తు బ్రెన్‌హామ్ నామములో నెరవేర్చును. ఎందుకనగా ఆమెకు "ప్రభువు సెలవిచ్చుచున్నాడు." అను అధికారము గలదు.

క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క ఈ వాగ్దానములు ఇప్పుడు పెండ్లి కుమార్తెలో నెరవేర్చబడి తమ యొక్క అధికారము గ్రహించునట్లుగా చేయుటకు గాను ఈ విషయములను పెండ్లి కుమార్తెకు తెలుపవలసియున్నది.

ప్రతియొక్క పెండ్లి కుమార్తెయూ స్పృహలోకి వచ్చి తమ అధికారములను తీసుకొని క్రీస్తుబ్రెన్‌హామ్ నామములో ఆజ్ఞలు ఇచ్చి గొప్ప కార్యములను చేయాలని దేవుడు ఎదురు చూచుచున్నాడు. **పెండ్లి కుమార్తె కొంచమైనను భయపడక సందేహింపక తమ యొక్క అధికారము తీసుకొని ఉపయోగించి కార్యములు నెరవేర్చ బడునప్పుడు వాక్యము ఆమెకు నెరవేర్చబడి, ఆ వాక్యము ఆమెకు అనుభవముగా మారుతుంది.** 20సం॥రాలుగా తమ దేవుని వాక్యము యొక్క ప్రత్యేక్షత ద్వారా గ్రహించిన పెండ్లి కుమార్తె, ఇప్పుడు అనుభవముద్వారా గ్రహించి, దేవుని వాక్యము సత్యమని దేవుని స్తుతించుచున్నది.



క్రింది విధముగా వ్రాశాడు.

" ఈ బోధ గురించిన వర్తమానములపై నాకెలాంటి ఇష్టమూ లేదు" కాబట్టి పరలోకము నుండి ఇవ్వబడిన అధికారము చేత సహో॥ డొనిరీగన్ను వక్రీకరించు బోధనను నిలిపివేయుమని మరియు తన తప్పుకు క్రీస్తుబ్రెన్‌హాం యొక్క పరిపూర్ణ వాక్యమును వక్రీకరించుట వలన ఏర్పడిన నష్టమునకు పశ్చాత్తాపపడి, తీర్పు ఆయన మీద పడక ముందే మనుష్యుల తోను దేవుని తోను సరిదిద్దుకొనుమని ఆదేశిస్తున్నాను. ప్రజలందరును, సుంకరులును యోహాను బోధ విని అతడిచ్చిన బాప్తీస్మము పొందినవారై దేవుడు న్యాయవంతుడని ఒప్పుకొనిరి. కాని పరిసయ్యులును, ధర్మ శాస్త్రోపదేశకులును అతని చేత బాప్తీస్మము పొందక తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించిరి.

–లూకా 7:29,30.

120. అన్య జాతికి ఇవ్వబడిన ఆఖరి ప్రవక్త తన చేతిలో ఖడ్గముతో క్రీస్తుబ్రెన్‌హాం వేసిన కదిలింపబడని పునాది మీద నిలబడియున్నాడు. కాని చివరి దినపు ప్రవక్త రంగము మీదికి వచ్చినపుడు అతడు నిజముగా ప్రవక్తగా ఉంటే మీరు వాక్యము యొద్దకు రావలెను. లేని యడల నశించెదరని బిగ్గరగా అరచును. అతడు సొంత వాక్యము మీదగాని, సొంత ప్రత్యక్ష్యత మీదగాని కట్టడు. వాక్యము మీదనే కట్టును ఆమెన్ -- ఆమెన్! –ఏడు సంఘకాలాలు 84.

ఈ లేఖనము ఈ దినమున నెరవేరినది.

**–సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**

సొంత పెండ్లి కుమార్తెను స్వీకరించును. అది వాని సొంత ఆచారము. వారు తన సొంత పెండ్లి కుమార్తెను తీసుకొని తన శాఖను తయారు చేయును.

- ముద్రలు319.

శాఖా సంఘమును ముద్రించుట అనునది పశువు ముద్రగా ఉన్నది -

-God of this evilage 35

క్రీస్తుబ్రెన్‌హాం యొక్క పరిపూర్ణ వాక్యము సహో|| డొనిరీగన్ మరియు అతని అనుచరులు పశువు ముద్రను ఇప్పటికే ధరించియున్నారని వారి మీద నేరము మోపుచున్నది. సహో|| డొనిరీగన్ మరియు అతని అనుచరులు క్రీస్తుబ్రెన్‌హాం యొక్క ప్రత్యక్షతను విశ్వసించ లేదు. కాబట్టి వారి హృదయము తండ్రుల హృదయము వైపుకు త్రిప్పబడలేదు. కాబట్టి వారు నాశనము వైపుకు వెల్లుచున్నారు.

**118. ఒకడు విశ్వాసిగా వుండవచ్చు లేదా అవిశ్వాసిగా వుండవచ్చు ఇక పై వేషధారులు లేరు :**

ప్రారంభములో మూడు రకాల విశ్వాసులు అక్కడ ఉండిరి. కాని ఈ ముగింపు సమయములో రెండు రకముల విశ్వాసులు మాత్రమే ఉన్నారు. వారు విశ్వాసి మరియు అవిశ్వాసి.

"అంత్య దినములలో రెండు రకముల జనులుందురని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది. ఒకరు దేవుని ముద్రను ధరింతురు మరొకరు పశువు ముద్రను ధరింతురు. ఇది సరియేనా? ఎంత మందికి తెలుసు? దేవుని యొక్క ముద్రపరిశుద్ధాత్మ అయితే పరిశుద్ధాత్మ లేకుండుట పశువు యొక్క ముద్ర.

ఆ రెండు ఆత్మలు మరింత దెగ్గరిగా ఉండి వీలైతే ఏర్పరచబడిన వారిని కూడా మోసగించును అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది.

-పుత్ర స్వీకరం 1116

చూడండి రెండు కార్యములు నీకు ఇవ్వబడినవి. ఒకటి దానిని స్వీకరించి దేవుని ముద్రను ధరించు లేదా దానిని తిరస్కరించి పశువు ముద్రను ధరించు

- Is your life worthing of the Gospel 63.

119. సహో|| డొనిరీగన్ ఆత్మీయ చీకటిలో చాలా లోతుగా వెల్లుట వలన ఆయనకు వెలుగు ఎంత మాత్రమూ అవసరము లేదు. కావున ఆయన ఈ



ఇప్పుడు ఈ వాక్యము పెండ్లి కుమార్తెను, సియోను పర్వతబల పరీక్ష కొరకు పరిశుద్ధాత్మ ద్వారా సిద్ధపరచబడియున్నది.

ఇప్పుడు దేవుడు నిరూపించు సమయము వచ్చియున్నది. ఇప్పుడు మనం మాట్లాడుచున్న కార్యములు. **జనుల కండ్ల ముందర, నెరవేర్చబడుటను, జనులు చూచేటప్పుడు మనము వారికి దేవుడిని నిరూపించిన వారముగా యున్నాము.** అప్పుడు అవిశ్వాసులైన లోకస్తులు అందరు తమకున్న జ్ఞానము ద్వారా దేవున్ని గ్రహింతురు. ఆవిధముగా దేవుడు జనుల మధ్య నిరూపించబడునప్పుడు మిగిలిన అన్ని రకాల ఆరాధనలు, వారు ఆరాధించు దేవతలు అపద్దములు అని నిరూపించినప్పుడు, లోక ప్రజలందరు, శక్తి వంతమైన దేశ అధ్యక్షుడి నుండి దారిలో వెళుతున్న బిక్షగాడి వరకు ప్రతి ఒక్కరు మోకరించి క్రీస్తుబ్రెన్‌హామ్ ప్రభువు అని అంగీకరించుదురు.

ఇది 2004వ సంత్సరము యొక్క ఆరంభముగాయున్నది. దేవుని యొక్క గణితములో 4 అను సంఖ్య విమోచనను సూచించుచున్నది. ఈ సంవత్సరము క్రీస్తు బ్రెన్‌హామ్‌ను విశ్వసించు నిజమైన విశ్వాసులకు ఒక విమోచన సంవత్సరముగాయున్నది. "యెహోవా విమోచించిన వారు సంగీత నాదములతో సియోనునకు తిరిగి వచ్చుదురు. నిత్య సంతోషము వారి తలమీద యుండును. వారు సంతోష ఆనందము గల వారగుదురు దు:ఖము నిట్టూర్పును తొలగిపోవును

(యెషయ 51:11)

ఈ వాక్యము ఇప్పుడు పెండ్లి కుమార్తెలోని వారికి నెరవేర్చబడి, నిరూపించబడి, సత్యముగా చేయబడి, అనుభవముగా మార్చబడు సమయముగా యుండును. అని ప్రభువు యొక్క నామములో ఆజ్ఞ ఇచ్చుచున్నాను. ఇప్పుడు కడవరివర్షము అగు దేవుని శక్తి పెండ్లి కుమార్తైపై కుమ్మరించు సమయము ఆసన్నమైనందున గత 20సం||రాలకు పైగా దేవుడు తన యొక్క తొలకరి వర్షము ద్వారా నిరూపించబడిన పెండ్లికుమార్తెపై తన యొక్క కడవరి వర్షమును కుమ్మరించి, ఆకాశమును భూమిని కదిలించి, క్రీస్తు బ్రెన్‌హామే రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు అని నిరూపించు సమయము ఇప్పుడు వచ్చియున్నది.

ప్రత్యక్ష పరచబడిన మర్మములను గ్రహించు జనులు ఈ **లోకమును తన్ని వేయుదురని క్రీస్తుబ్రెన్‌హామ్ "క్రీస్తు ప్రత్యక్ష పరచబడిన గొప్ప మర్మముగా యున్నాడు" అను సందేశములో చెప్పెను. అప్పుడే పెండ్లి కుమార్తె తాను ఎవరు అనునది పూర్తిగా గ్రహించుకొనును. అప్పుడు ఎత్త బడుట జరుగును అనియు అదే సందేశములో చెప్పియున్నాడు.** ఇప్పుడు మనము అదే సమయములోయున్నాము. ఇప్పుడు వాక్యమును ఈ లోక ప్రజల ముందు నిరూపించబడు సమయము ఆరంభమైనది. "నేను అత్యధికమైన వర్షము వచ్చినటువంటి శబ్దమును వినుచున్నాను. అనేక జనులు దానిని వంకరగా చేయుచున్నారు. అయితే పరిశుద్ధాత్మ యొక్క అభిషేకమును పూర్తిగా కుమ్మరించబడి, శక్తితోను గుర్తులతోను, అద్భుత కార్యములతోను నెరవేర్చ బడి ఈ అన్యజాతి లోకమును కదిలించును. దేవుని వాగ్దానము దేవుని వాక్యముగాయున్నది. అది జరిగి తీరును ఎందుకంటె దేవుడు అలా చెప్పాడు".

(ఆది కాండముపై ప్రశ్నలు జవాబులు. పేజి 217)

తొలకరి వర్షములో ఎటువంటి బహిరంగములుగా గుర్తులు లేకుండా దేవుడు పెండ్లి కుమార్తె యొక్క తలంపును తెరచి, వాక్యము యొక్క ప్రత్యక్షతను పెండ్లి కుమార్తె గ్రహించునట్లుగా చేసి, మనస్సు నూతన పరచుట ద్వారా రూపాంతరం చెందునట్లు చేసెను. ఇప్పుడు సంపూర్ణత పూర్తియై దేవుని శక్తి సామర్థ్యములో ప్రవేశించుచున్నాము. సామర్థము కుమ్మరించబడిన ఈకాలము కార్యములు ప్రత్యక్షముగా జరుగుటను ప్రజలు చూసి క్రీస్తుబ్రెన్‌హమ్ యొక్క వాక్యము సత్యము అని అంగీకరించు సమయమునకు వచ్చి యున్నాము.

ఈ శక్తి బయలుపరుచు సమయమున వాక్యము నెరవేర్చ బడుటను జనులు చూచినప్పుడు కొరతలు చెప్పు చుండిన వారి నోర్లు మూయబడును. (తగ్గిపోవును) మనలను చులకనుగా మాట్లాడిన వారు భయపడి పారిపోయి దాక్కుందురు అని క్రీస్తుబ్రెన్‌హామ్ చెప్పియున్నారు.

అటువంటి గొప్ప కడవరి వర్షము కుమ్మరించబడు సమయము సమీపించి నందున దేవుడు ప్రతి పెండ్లి కుమార్తెలోని ప్రతి ఒక్కొక్కరిని వారి



మనము ఆయనవలె ఉన్నాము. ఇప్పుడున్న దానికంటె ఆయన మనకు బంధువు కంటే ఎక్కువగా యుండును (Mother Day). "...అదే విధమైన ఆధారముతో వారు యేసుక్రీస్తును తిరస్కరించిరి. వారు శాఖా సంఘముతో పరిశుద్ధ యాజకులతో, పరిశుద్ధ భవనముల మరియు పరిశుద్ధ ఆలయములతో చుట్టబడుట వలన మానవుడి శరీరములో వచ్చిన దేవుని చూచుటకు తప్పి పోయిరి. నీవు మనిషిగా వుండి దేవునిగా చేసికొంటున్నావా? చూడండి దానిలో ఆవిధంగా చుట్టబడిరి. ఈ మానవులు ఈ విధముగా చుట్టబడుట వలన సాతాను మరియు వాని సంబందికులు తప్పిపోవుదురు. అది ఎల్లప్పుడు అదే విధముగా నుండును. వారు యేసుక్రీస్తు శరీరములో నుండుటను కనుగొనుటకు తప్పిపోయిరి. దేవుడు శరీర ధారుడయ్యెను".

-Why I am against organised Relegion

116. అదే యేసు ఈ చివరి సంతతిలో సంఘమునకు కోత ప్రథమ ఫలముగా మానవ శరీరములో క్రీస్తుబ్రెన్‌హాంగా వచ్చి యుండుటను సహో॥డొనీ రీగన్ మరియు అతని అనుచరులు కనుగొనుటకు తప్పి పోయిరి.
ఈ అబద్ధ బోధకులు క్రీస్తుబ్రెన్‌హామే మన నిజమైన రక్త సంబంధికుడు అనే సత్యమును తిరస్కరించుట ఎలా వుంది అంటే ఒక వ్యక్తి ఒక భవనమునకు అడుగునకు వెల్లి తలుపులు కిటికీలు మూసుకొని సూర్యుడే లేడని చెప్పే విధముగా వున్నది.

పెండ్లి కుమార్తె యొక్క బోధన క్రీస్తు బ్రెన్‌హాం యొక్క ప్రత్యక్షత మీద ఆధారపడి యున్నది. క్రీస్తుబ్రెన్‌హాంను గూర్చిన ఈ ప్రత్యక్షతయే నిజమైన అంత్యకాల సందేశము. ఈ ప్రత్యక్షతయే పిల్లల హృదయములను వారి తండ్రుల హృదయము వైపుకు త్రిప్పి పెండ్లికుమార్తెను ఎత్తబడుటకు విశ్వాసము కలిగించినది.

117. సహో॥ డొనిరీగన్ అతని అనుచరులు పెండ్లి కుమార్తె బోధనను తిరస్కరించుట, వారిలో పనిచేయుచున్న ఆత్మ పరిశుద్ధాత్మ కాదు, క్రీస్తు విరోధి ఆత్మ అని బహిర్గతము చేయుచున్నది. చూడండి, క్రీస్తుబ్రెన్‌హాం విరోధి నిజమైన పెండ్లి కుమార్తె యొక్క నిజమైన బోధనను తిరస్కరించును కాబట్టి వాడు తన

113. "---జీవగ్రంథములో చివరి పేరు విమోచింపబడినపుడు ఆ గొఱ్ఱెపిల్ల ముందుకు వచ్చి ఆ గ్రంథమును తీసికొనెను. **ఆ కార్యమును చేసినది నేనే**

-చెరలో వున్న ఆత్మలు 25

"--- వధింపబడినట్లుండిన గొఱ్ఱెపిల్ల నిలచియుండుట చూచితిని --- ఆయన వచ్చి ఆ గ్రంథమును తీసికొనెను ప్రకటన 5:6,7

యేసుక్రీస్తు మనకొరకు వధింపబడిన గొఱ్ఱెపిల్ల కాని గ్రంథమును తీసికొనుటకు ముందుకు వచ్చిన గొఱ్ఱెపిల్ల వధింపబడినట్లున్న గొఱ్ఱెపిల్ల. ఆ గ్రంథమును తీసికొనిన గొఱ్ఱెపిల్ల వధింపబడినట్లుండెను.

ఈ గ్రంథమును తీసికొన్న గొఱ్ఱెపిల్ల తన దుస్తులను యేసుక్రీస్తు రక్తము చేత కడుగబడియుండిన ఒక మానవుని సూచించుచున్నది.

114. చారిత్రాత్మక సాక్షము గొప్ప ప్రవక్త బ్రెన్‌హాం ముద్రలను విప్పెనని చెప్పుచున్నది. కాబట్టి ఆ గ్రంథమును తీసుకొన్న గొఱ్ఱెపిల్ల క్రీస్తుబ్రెన్‌హామే అని స్పష్టమగుచున్నది.

"జీవ గ్రంథములో చివరి పేరు విమోచింపబడిన పుడు గొఱ్ఱెపిల్ల ముందుకు వచ్చి ఆ గ్రంథమును తీసుకొన్న గొఱ్ఱెపిల్ల క్రీస్తుబ్రెన్‌హామే అని స్పష్టమగుచున్నది.

"జీవగ్రంథములో చివరి పేరు విమోచింపబడినపుడు గొఱ్ఱెపిల్ల ముందుకు వచ్చి ఆ గ్రంథమును తీసుకొనెను. **ఆ కార్యము చేసినది నేనే.**

-చెరలోని ఆత్మలు 29

**యేసుక్రీస్తు మానవునికి ఒక నిజమైన రక్త సంబంధిగా (బంధువు) ఉండవలెనని ఆశించెను. కాబట్టి తనను సంపూర్ణముగా క్రీస్తుబ్రెన్‌హాంలో కుమ్మరించుకొనెను ఈ విధముగా క్రీస్తుబ్రెన్‌హాం శరీరమును తీసికొనుట వలన ప్రభువు మానవుని నిజమైన రక్త సంబంధికుడాయెను.**

115. ఆ గొప్ప వెలుగు విస్తరింప ప్రారంభించినపుడు --- మేము చుట్టు చూచినపుడు ఆ గొప్ప గుండ్రని వెలుగు పెద్దదైపోతూ వచ్చెను. అది యేసుక్రీస్తు రాకడను ప్రతిబింబింప చేస్తున్నది. ఆ పాటలోచెప్పిన విధంగా చివరికి నేనే యేసుక్రీస్తును చూచెదను --- ఇప్పుడు ఆయనను మనమెక్కువగా ప్రేమించుటకు తెలిసికొని ఉన్నాము. మనము బయముతో వెనకడుగు వేయము. ఏందుకంటె



యొక్క స్థానములోనికి లాగి నిలబెట్టుచున్నాడు. యోనా దేవుని చిత్తము చేయకుండా వేరే మార్గమున వెళ్ళుటకు ప్రయత్నించినప్పుడు దేవుడు భయంకరమైన తుఫానును, సముద్రపు అలలను లేపి, ఓడను మునుగు నట్లు చేసినప్పుడు, యోనా సముద్రములో ఎత్తి పడవేయబడి చేపకడుపులోనికి వెళ్ళి తన తప్పులను దేవుని వద్ద అంగీకరించి దేవుని చిత్తమునకు అప్పగించుకొనెను.

దేవుని చే ఏర్పరచబడినది ఎన్నడూ తప్పిపోదు. ఈ శక్తి కుమ్మరించు సమయము వచ్చి యున్నందున దేవుని ద్వారా నియమించిన స్థానమునకు రాని వారి జీవితములో, దేవుడు తుఫానును, సముద్ర అలలను పంపి వారు మారు మనస్సు పొందునట్లుగా చేసి తమ స్థానములోకి వచ్చి నిలబడునట్లుగా చేయుచున్నాడు. ఇటువంటి కార్యములు సంఘములో అనుభవముగా మారియున్నది. గత శనివారమున వెల్లూరు సంఘములో అనుభవముగా మారియున్నది. గత శనివారమున వెల్లూరు సంఘములో యుండు సోదరి కస్తూరి ఆమె పెద్దకూతురు రెబెకా వీరు చాలా బాధతో మా ఇంటికి వచ్చినారు. అప్పుడు సుమారు 11-00గం॥లుగా యుండినది సోదరి రెబెకా తన జీవితములో సమాధానము లేకుండా యుండినది. దాని గురించి ప్రార్థించమని అడిగినారు.

1982వ సంవత్సరము నుండి సోదరి కస్తూరి కుటుంబస్తులు మాకు తెలుసును. తమ పిల్లలను చిన్న వయసునుండి ప్రభువు యొక్క వాక్యానుసారముగా బోధించి పెంచుచు వచ్చినారు. పిల్లలకు చెవులు కూడా కుట్టక ఆడపిల్లలను నగలతో అలంకరించకుండా తలపై పూలు పెట్టి అలంకరించకుండా అతి సాధారణముగాను నడిపించుచుండిరి.

రెబెకా కాలేజిలో ఎమ్.సి.ఎ చదివినప్పుడు కూడా చెవులు కుట్టుకోకుండా నగలు వేసుకోకుండానే వుండినది. ఆడ పిల్లల వివాహము చేయు సమయము వచ్చినప్పుడు వాక్యము నుండి విడిపోవునటువంటి పరిస్థితి ఎర్పడినది. ఆడపిల్లలకు చెవులు కుట్టి నగలు వేయుటకు తమ యొక్క కూతురు చదువుకు సమానమైన చదువుగల వరున్ని వెతుకుటకు ఆరంబించిరి. అందువలన

ఒక అవిశ్వాసియగు మనిషిని తన కూతురుకు వివాహము గావించిరి "ఒక విశ్వాసికి అవిశ్వాసికి వివాహం చేయకూడదనియు, భేదమైన వివాహము ఎప్పుడును సరిగా యుండదు." అని క్రీస్తుబ్రెన్‌హామ్ చెప్పియున్నారు.

సోదరి కస్తూరితోను, కూతురితోను వాక్యానుసారముగా పిల్లలను పెంచుతు వచ్చి యుండిరి వివాహ సమయమున వాక్యమును వదిలి విడిపోయిరి. మీరు విశ్వాసుల స్తానం నుండి విడిపించుకొనిరి (కోల్పోయిరి) అందువలన దేవుడు ఇటువంటి పరిస్థితులను అనుమతించి ప్రభువ వైపుగా ప్రార్థించునట్లు తీసుకొని వచ్చియున్నాడు- అని చెప్పాను. వాక్యము నుండి విడిపోయిన మీ కుటుంబస్తుల కొరకు నేను ప్రార్థించుట నిలిపి యుంటిని. ఈ సంత్సరము నేను దైవ ప్రేమతో నింపబడి ఒక్కడును చెడి, నశించుట దేవుని చిత్తము కాదు అని గ్రహించి మిమ్ములను దేవుని వాక్యములోనికి తిరిగి రిప్పించునట్లుగా మీ కొరకు ప్రార్థించుచున్నాను - అని చెప్పాను. మీరు దేవుని వదిలి వెళ్ళిపోయినను దేవుడు మిమ్మల్ని విడిచి పెట్టకుండా మీ కొరకు శ్రద్దగలవాడుగా ఉన్నాడు. అందువలన ఈ సమయమున మిమ్ములను దేవుడు తన యొక్క సాధారణ సేవకుని వద్దకు నడిపించియున్నాడు. ఇప్పుడు మీరు మీయొక్క పాపములను కొరతలను దేవుని సన్నిదియందు అంగికరించి దేవునితో సరిచేసుకొనండి అని వారికి ఆలోచన చెప్పినాను. వారు ఇరువురును ఏడ్చి, మూలుగుతూ తమ పాపములను అంగీకరించి దేవునితో సరిచేసుకున్నారు. మీరు నిజమైన దేవుని విత్తనములుగాయున్నందు వలన కడవరి వర్షము కుమ్మరించే ముందుగానే మీరు మీ స్తానములో నిలబడవలెను అని దేవుడు నడిపించినాడు. గత 10వ తేది నా యొక్క పుట్టిన రోజున నేను ఇచ్చిన సందేశము ద్వారా దేవుడు నాకు ఇచ్చిన అధికారము ఎటువంటిది అని గ్రహించి యున్నాను. దేవుడు నాకు ఇచ్చిన అధికారము ఎటువంటిది అనియు గ్రహించి యున్నారు దేవుడు నన్ను పరిపూర్ణ దేవుని కుమారుడిగా చేసి పుత్ర స్వీకారమును (దత్తపుత్రత్వము) నిచ్చి పరలోకము యొక్క పూర్తి అధికారమును నా హస్తమునకు ఇచ్చియున్నాడు. దేవ దూతలు కూడా నా యొక్క వాక్యమునకు విధేయులుగా చేసి, విమోచనా పథకమును ముగించునట్లు బాధ్యతను అధికారమును నా హస్తమునకు ఇచ్చియున్నాడు ఇప్పుడు నా యొక్క వాక్యము పరలోకమును స్థిరపరచుచున్నది అని చెప్పినాను.



కావాలని పిలుపు ఇవ్వవలసిన అవసరం లేదు.

3. సిలువ మీద యేసుక్రీస్తు ఎటువంటి పునరుద్దరణ కార్యమూ చేయలేదు. తాను ముందుగా నిర్ణయించిన వారినెల్లరినీ సంపూర్ణముగా విమోచించువరకు ఆయన సిలువ యందు రక్షించుట కాదు, గాని గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము నందు ముందుగానే తాను ఏర్పరచుకొన్న **వ్రాయబడిన ప్రతి దానిని విమోచించు వరకు ఆయన ఆ మద్యవర్తి స్థానము విడిచి పెట్టక, ఆ గ్రంథ మందు కడవరిగా పేరు వున్న వ్యక్తి విమోచింపబడు వరకు తన మద్యవర్తిత్వపు పనిని కొనసాగించుచూనే యుండును.** ఆయనకు మహిమ కలుగును గాక!

4. ఏడు సంఘపు కాలమంతటా జనులు రక్షణను మాత్రము పొందిరి. విమోచన పొందలేదు. " అంతే కాదు ఆత్మయొక్క ప్రథమ ఫలముల నొందిన మనము కూడ దత్తపుత్రత్వము కొరకు అనగా మన దేహముయొక్క విమోచనకొరకుకని పెట్టుచూ మనలో మనము మూలుగుచున్నాము. రోమా 8:23

5. అంత్యకాలమందు మాత్రమే విమోచనకు సంబందించిన కార్యము జరుగును!

"---ఇక్కడ విమోచన గ్రంథమున్నది. ఇక్కడ విమోచన యొక్క పథకమున్నది. నీవు విమోచింపబడుటకు ఇదియే మార్గము భూమ్యాకాశముల విమోచనకు మూల పత్రము ఇచ్చుటయున్నది ... అతడు ముందుకు వచ్చి ఆ గ్రంథమును తీసుకొనవలెను దానికి యోగ్యుడెవరు". - ముద్రలు - 93

"---బైబిలు యొక్క మర్మమంతయూ ఈ ముద్రలలోనే యున్నది. ఆ కాలము వరకు ముద్రలు విప్పబడవు - ముద్రలు 92

ఓ! అది లోతుగా ఉన్నది. మనకు సాద్యమైతే దానిని పరిశుద్దాత్మ సహాయముతో పరిష్కరించ ప్రయత్నించెదము. ఇది అంత్యకాలము కాలము గతించుచున్నది -- గొఱ్ఱెపిల్లయే దానికి అర్థము చెప్పును --- దానిని గొఱ్ఱెపిల్లయే చెప్పును గమనించండి సంఘకాలము ఆ శాఖల యుగములు అంతరించు వరకు ఆ గ్రంథము బయలుపడదు. ఇక సమయము లేదు. దానిని చూశారా? సంఘ కాలము శాఖల యుగములు గతించిన తర్వాతే అది బయలు పరచబడును... -ముద్రలు 76

"కాని అంత్యకాలములో ఈ మర్మములన్నీ విప్పబడును. అవి పరిష్కరింపబడును. గొఱ్ఱెపిల్ల ద్వారా ముద్రలు విప్పబడును. అప్పుడు ఇంక

పలుకబడిన వాక్యము వైపుకు చూడకుండా అబద్ధపు ముందు దూత సందేశముతో సహో॥ఎడ్‌బిస్కల్‌తో పాటు ఇతను ప్రపంచమంతటా తిరుగుచున్నాడు. అతను తన యొక్క ప్రత్యుత్తరములో ఈ క్రింది విధముగా వ్రాసాడు. "---నిజమైన అన్య జాతి విమోచకుని గురించి, సహోదరుడా నేను చెప్పుట ఏమనగా - క్రీస్తుబ్రెన్‌హాం అన్యజాతి విమోచకుడని నేను నమ్మను. యేసుక్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెకు ఒకే ఒక విమోచకుడు మాత్రమే కలడు. ఆయన ప్రభువైన యేసుక్రీస్తు.

112. దీనికి నేను జీవముగల దేవుని నామమున బదులు ఇవ్వదలచుకున్నాను. ఈ క్రింది కారణముల వలన మొదటిగా యేసుక్రీస్తు నిజమైన అన్యజాతి విమోచకుడు కాడు.

1. యేసుక్రీస్తు మానవునిగ ఉన్నప్పటికి అతను మన బందువు (అన్యజాతి) కాదు. ఎందుకంటే ఆయన పరిశుద్ధాత్మ ద్వారా జన్మించెను. మనము మన తల్లిదండ్రులకు జన్మించాము. "ఆన్యజాతి విమోచకుడు మానవ జాతిలో పుట్టుట అవసరము--దేవునికి ఒక అన్యజాతి విమోచకుడు కావలసి వచ్చెను. అతడు మానవుడై వుండవలెను. ఓ! ఇప్పుడు మీరు ఏమి చేయుదురు? చట్టమునకు ఒక అన్యజాతి విమోచకుడు అవసరము. ఒక దూతను ఆయన తీసుకొన లేడు. ఒక మానవుడే కావలెను. మనకు దేవదూతలు బందువులు కాదు. మనము ఒకరికొకరము బందువులము (రక్త సంబందం) కాని చట్టరీత్యా అన్యజాతి (రక్త సంబంది) విమోచకుడు అవసరము. భూమిమీద ప్రతి వ్యక్తి శరీరేచ్ఛ వలన జన్మించిన వారే. రక్త సంబంధమైన విమోచకుడు మానవ జాతి నుండి యే రావలెను. ఇది చిక్కుగా నున్నది. కాని చెప్పవలెను. -ముద్రలు 88

2. యేసుక్రీస్తు పునరుథానము చెందిన 60 సంవత్సరముల తర్వాత క్రీస్తు శకము 96లో ప్రకటన గ్రంథము వ్రాయబడినది. ప్రకటన గ్రంథములో చెప్పబడినటు వంటి ప్రవచనములు ఇంకా నెరవేరలేదు. ప్రకటన గ్రంథము 5వ అద్యాయములో ఒక దూత "ముద్రించబడిన పుస్తకమును తీసికొనుటకు మరియు దానిని విప్పుటకు ఒక అన్యజాతి విమోచకుడు ప్రత్యక్షముకావలెనని" దేవదూత పిలుపు నిచ్చుచున్నాడు. "--రక్త సంబంది యగు విమోచకుడు (ఆన్యజాతి విమోచకుడు) ప్రత్యక్ష్యమగుటకు దేవదూత పిలుపునిచ్చెను ---ముద్రలు 93.

యేసుక్రీస్తే మన నిజమైన ఆన్యజాతి (రక్త సంబంది) విమోచకుడైతే ఆ దూత ముద్రింపబడిన పుస్తకమును తీసికొనడానికి అన్యజాతి విమోచకుడు ప్రత్యక్ష్యము



ఈ విధముగా మాట్లాడుకొను చుండగా నా చిన్నకుమారుడు బయటికి వెళ్ళియుండి ఇంటికి వచ్చునప్పుడు తన తల్లిని పిలిచి ఇంటి పై మేఘము ఎత్తుస్థంభము వలె నిలబడి యున్నదని చెప్పినాడు. వెంటనే మేము వెలుపలకు వెళ్ళి చూశాము. అప్పుడు తెల్లని మేఘ స్థంబము మా ఇంటికి వెనుక, పర్వతము పైన నిలబడియున్న దానిని చూశాము. దాని ఎత్తు సుమారు 100 అడుగులకు పైన యుండి యున్నది. వీధులలో వెళ్ళు చుండిన కూరగాయలు అమ్మెవారు వారు కూడా ఏమి ఇది? మీ ఇంటి పై ఇంత ఎత్తుగా నిలబడి యున్నదే అని ఆశ్చర్యపోయారు దీనిని ఫోటో తీయాలని ఆశించి ఫోటో గ్రాఫర్‌ను పిలవమని పంపిచాము ఆరోజు సంక్రాంతి పండుగ దినముగా యుండినందున అన్ని స్టూడియోలు మూయబడి యుండినవి. ఒక ఫోటో గ్రాఫర్‌ను వెదకి తెచ్చినప్పుడు ఆ మేఘ స్థంబము మరుగైపోయినది.

సోదరి కస్తూరి ఆమె కూతురును ఆ యొక్క మేఘ స్తంభమును చూచి ఆశ్చర్యముతో దేవుని స్తుతించారు.

ఈ మేఘ స్తంభము ఈ రోజుల్లో పంపబడినది మీ కొరకే. మీరు దానిని చూచిన వెంటనే అది పంపబడిన ఉద్దేశ్యము నెరవేర్చబడి ముగిసినది. నేను దేవుని సేవకుడననియు నేను చెప్పే వాక్యము సత్యము అనియు, మీరు సంపూర్ణ నిశ్చయముతో నమ్మకము కలుగునట్లు ఈ మేఘ స్థంభము మీకు ఒక గుర్తుగా పంపబడి యున్నది.

మొదటి యాత్రలో అగ్ని స్థంభము పంపబడినది అది మోషే యొక్క వాక్యము సత్యము అని నిరూపించుటకు. ఇప్పుడునూ నా యొక్క వాక్యము సత్యము అని నిరూపించుటకు దేవుడు ఈ మేఘ స్థంభమును పంపియున్నాడు.

ఇప్పుడు మనము శక్తి సామర్థ్యములోనికి ప్రవేశించుచున్నాము అని నేను చెప్పిన వాక్యమును ఇది నిరూపించుచున్నదిగా యున్నది.

"దేవుడు అతనికి ఇచ్చుచున్న ఆ చిన్న మంద ప్రభువు వైపు తిరిగి ప్రార్థించిన ప్పుడు ఏమి జరుగునో చూడుము అప్పుడు సర్వ లోక బలపరీక్ష జరుగును. వారు

అంతకు ముందెన్నడు చూడనటువంటి శక్తి బయలు పడును. ఇది ఇతరులకు చాలా ఆలస్యము అయివుండును ఎందుకంటే ద్వారము మూయబడి వుండును" -ఉపేక్షించబడిన ఆ నిజమైన సూచన.

ఈ ప్రవచనము నెరవేర్చబడుటకు ఆరంబమైనది. ఎలీషా ప్రవక్త కాలములో షూనే మీయురాలు యొక్క బిడ్డ చనిపోయినప్పుడు ఆమె భయములోనికి వచ్చి ప్రవక్త వద్దకు పరుగిడినది. ఆమె యొక్క భయము ప్రవక్తను కూడ భయము (డెస్పిరేషన్) లోనికి నడిపించినది.

ఇరువురి బయమునూ దేవుని ప్రత్యక్ష పరచునట్లు చేసినది. సోదరి కస్తూరి, ఆమె కూతురు ఇరువురు భయముతో నావద్దకు వచ్చినప్పుడు వారి భయము నన్ను కూడ భయము లోనికి నడిపించినది. మా యొక్క అందరి భయము జీవముగల దేవున్ని ప్రత్యక్షములోనికి తెచ్చినది. లోక ప్రజలును చూచి ఆశ్చర్యపడే విధముగా మహత్యముగా తెల్లని మేఘస్థంభములో దిగి వచ్చెను.

ఈ గొప్పదైన మేఘ స్థంభము మనము కండ్లార చూచుట ఇదియే మొదటి సారిగా యున్నది. దీని ద్వారా దేవుడు ఇంకొక కార్యమును బయలుపరచుచున్నాడు. మోషే ఇశ్రాయేలు ప్రజలను మొదటి యాత్రలో ప్రయాణమునకు సిద్ధమైనప్పుడు అగ్ని స్థంభము వారికి ముందుగా ప్రత్యక్షమై వచ్చి దిగినది. ఇప్పుడు అగ్ని స్థంబము ప్రత్యక్షముగా చూచి నందువలన మూడవ యాత్రకు సిద్ధముగా యున్నాము అని అది చూపించుచున్నది.

"గమనించుడి ఈరోజు యొక్క అమోరీయుల అక్రమము నిండి పోర్లునట్లుగా దేవుడు వేచి యున్నాడు. కలత చెందకుందుము. అప్పుడు దేవుడు మోషేను సిద్ధముగా ఉంచి వుండెను అప్పుడు వాగ్దాన దేశమునకు ఒక యాత్ర ఏర్పడును అప్పుడు అక్కడ ఒక మోషే వచ్చి పిల్లల హృదయమును తండ్రుల వైపు త్రిప్పి ఒక గుంపు జనులను మూడవ యాత్ర కొరకు సిద్ధపరచును. ఈ రోజులలో ఒక రోజున ఇది జరుగును అని క్రీస్తుబ్రెన్‌హాం "ఈచెడు కాలపు



"--- ఆ నిజమైన సందేశము వచ్చినపుడు వర్తమానికుడు వచ్చి దానిని చీల్చివేయును. అది నిజము ఒక ముద్ర విప్పబడినపుడు మత కల్లోలము జరుగును ఇప్పుడు అదే జరిగినది. ముద్రలు - 13.

"---ముందుగా వచ్చినవాడు అనగా మార్గమును సరాళము చేయవచ్చిన వాడు అతడే. ఈ సంగతి అతనికి తెలియును. అందుకే అతను వారిని కుదిపెను"-ముద్రలు 497.

**110. ఇదే అది!**

**దానిని ఎదుర్కొన వద్దు వివేకముతో ప్రవర్తించు:**

"పరిశుద్ధాత్మచేత అభిషేకించబడి ప్రభువు వాక్యముతో అది ప్రభువు సెలవిచ్చినదిగా వున్నది (Thus saith the Lord). ఒక వ్యక్తి వచ్చినపుడు ఆయనను ఎదుర్కొనుట కంటే వివేకముగా ప్రవర్తించు. ఎందుంకంటే జీవముగల దేవుని బలమైన హస్తము అక్కడుండుట చూచెదవు". -మరొక్కసారి ప్రభువా(ఇంకొకమారు)

అన్య జాతికి పంపబడిన ఆఖరి ప్రవక్త, చేతిలో ఖడ్గముతో క్రీస్తుబ్రెన్‌హాం వేసిన కదిలింపబడని పునాది మీద నిలబడియున్నాడు.

**111. క్రీస్తుబ్రెన్‌హాం పుట్టిన రోజైన ఏప్రిల్ 6వ తేదిన నిజమైనక్రిస్మస్ శుభాకాంక్షలను సహో॥ డొనిరీగన్ గారికి పంపినపుడు, దానికి ఆయన ఇచ్చిన బదులుకు బదులు:**

మేము పంపిన గ్రీటింగ్స్ (శుభాకాంక్షలు)లో ఇలా వ్రాయబడి ఉండినది. "ఈ రోజు (ఏఫ్రిల్ 6) సంతోషించి ఆనందిచెదము ఎందుకంటే మన నిజమైన అన్యజాతి విమోచకుడైన క్రీస్తుబ్రెన్‌హాం ఈ రోజు జన్మించాడు. (యోహాను16:16-21)

సహో॥డొని రీగన్ ఉత్తరము మర్యాద పూర్వకముగా ఉన్నప్పటికి అతని అహంకారపు ఆత్మను తెలియజేయుచున్నది. మరియు సత్యాన్ని గూర్చిన అలక్షము అంత్యకాల సందేశమును గూర్చి అతనికున్న పాండిత్యము లేని తెలివి బహిర్గతమగుచున్నది. అతను విమోచనా పథకమును (పునరుద్ధరణ) అసలు అర్థము చేసుకొనలేదు. బెరయ పట్టణ వాసులకున్న నిజమైన క్రైస్తవ ఆత్మ అతనికి లేదు. "--- వీరు థెస్సలోనికలో ఉన్న వారి కంటే ఘనులై యుండిరి గనుక ఆసక్తితో వాక్యము నంగీకరించి పౌలును, సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవోలేదో అని ప్రతి దినమును పరిశోధించుచూ వచ్చిరి" (అపో(17:11)

క్రిందివరుసలో లెక్కపెట్టినపుడు క్రీస్తుబ్రెన్‌హాం ఒక వర్తమానికుడు మరియు అతని సంఖ్య ఒకటి. (ఈ సందేశములో పూజ్యసమయ వర్తమానికుడు పేజి చూడండి) సున్నను లెక్కబెట్టటానికి ఇంకొక్కసారి లెక్కపెట్టవలెను. ఈ విధముగా ఇంకొక వర్తమానికుడు రావలెను. **అతడే సున్నా సమయ వర్తమానికుడు. ఈ సున్నా సమయ వర్తమానికుడే చివరి వర్తమానికుడు.**

107. సంఘములో రెండవ సారి ఏలియా ఆత్మ మరలా కుమ్మరింపబడును. అని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పియున్నారు. (Count down)

మొదటి ఏలియ మరియు రెండవ ఏలియా (ముద్రలు -32) ఇద్దరు ఒక్కటే అని సహో॥ ఎడ్‌బిస్కల్ అనుకున్నారు. అది ఎలా అవుతుంది? "ఇప్పుడు గమనించండి ఇది మిమ్ములను ఊపిరి ఆడకుండునట్లు చేయకుండా చూడండి. గమనించండి ముద్రలను ఎవరు విప్పారు. ప్రవక్తలు. ఆమెన్! మీరిక్కడ ఉన్నారు. ఓ! మన మిచ్చట పక్షిరాజు కాలములో జీవించుచున్నాము". ముద్రలు 484.

సహో॥ ఎడ్‌బిస్కల్ ప్రపంచ మంత తిరుగుటవలన ఈ ముఖ్యమైన విషయమును గ్రహించకుండా పోయి ఉండవచ్చును.

108. సమయము మించిపోకముందే సహో॥ ఎడ్ బిస్కల్ పశ్చాత్తాపపడి వాక్యముతోతనను సరిచేసికొనవలెను. పరలోకము ఇచ్చిన అధికారముతో సహో॥ ఎడ్‌బిస్కల్‌ను వక్రీకరించు బోధనలు నిలిపి వేయమని ఆదేశించుచున్నాను. అతను తాను చేసిన తప్పుకు మరియు క్రీస్తుబ్రెన్‌హాం యొక్క పరిపూర్ణ వాక్యమును వక్రీకరించుట వలన ఏర్పడిన గొప్ప నష్టమునకు పశ్చాత్తాపపడి దేవునితోను మనుష్యులతోను తీర్పు అతనిపై పడక ముందే సరిదిద్దుకొనవలెనని అదేశించుచున్నాను.

109. "అహంకారముతో ఫరో తనను ఇక మీదట చూడవద్దని మోషేతో అనెను అదే అహంకారపు ఆత్మ సహో॥ ఎడ్ బిస్కల్‌లో వున్నారు. "కాబట్టి మా కార్యాలయములో ఇకపై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరము కొనసాగించవద్దని" వ్రాసారు. అంత్యకాల వర్తమానికుడు వచ్చినపుడు ఆయన ఏమిచేయునో దానిని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పియున్నారు.



దేవుడు God of this evil Age అను సందేశములో చెప్పెను. ఈ రోజులలో ఈ ప్రవచనము మనకు నెరవేర్చబడి, నిరూపింబడి, సత్యముగా నిరూపించబడినది. ఈ విధముగా ఈ చివరి కాలములో అనేక వాగ్దానములు త్వరగా నెరవేర్చబడును. అని క్రీస్తుబ్రన్‌హాం చెప్పియున్న వాక్యానుసారము దేవుడు తన యొక్క వాగ్దానములను నెరవేర్చుకొనుచున్నాడు. ఈ వాక్యమును నెరవేర్చుట చూచిన మనము అనేక భాగ్యవంతులము (ధన్యులము). మనము ఇప్పుడు దేవుని వాక్య ప్రత్యక్షత ద్వారాను, అనుభవము ద్వారాను గ్రహించియున్నందువలన, దేవుని కొరకు గొప్ప కార్యములను, సాహస కార్యములను చేయునటువంటి సీయోను పర్వత బలపరీక్ష కొరకు సమయము ఇప్పుడు వచ్చియున్నది.

ప్రతి ఒక్కరూ భయభక్తిలోనికి వచ్చి దేవునితో సరి చేసుకొని కడవరి వర్షమును పొందునట్లు సిద్ధ పడవలెనని హెచ్చరించుచున్నాను.

దేనిని కోల్పయిన కడవరి వర్షము యొక్క అభిషేకమును కోల్పోకుండా ఉండునట్లు మిమ్ముల్ని కాపాడుకోండి.

ఈ సంఘటన తర్వాత నేను ప్రభువును వెదకుట ప్రారంభించితిని. అప్పుడు కొన్ని కార్యములను దేవుడు నాకు బయలు పరచెను. దానిని మీతో పంచుకొనుచున్నాను. "బండ నుండి నిత్యమూ ఊరెడి నీరు " అను సందేశము వైపు నేను నడిపించబడినాను. ఈ శక్తి సామర్థ్యము కుమ్మరించబడిన కాలములో మనము ఎవరు అని, మనలో యుంటున్న శక్తి ఎటువంటిది అనియు, ఆ శక్తి మనలో నుండి ఎలా బయలు దేరి వెళ్ళి ఆకాశమును, భూమిని కదిలించును అని దేవుడు ఈ సందేశము ద్వారా మాట్లాడెను.

ఈ సందేశములో ఎంత విశ్వాసము మనలో నుండి బయలు వచ్చునో, అంత శక్తి మీలో నుండి వెలువడును అని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పియున్నాడు.

ఆకాశమును, భూమిని సృష్టించగల శక్తి మీలో ఉన్నది. దేవుడు మీలో యున్నాడు. మీరు దేవుని యొక్క కుమారులు గాను, కుమార్తెలుగాను యున్నారు.

ఈ రోజుల్లో మనకు ఏమి అవసరమనగా అధికమైన శక్తి కొరకు ప్రార్థించుట కాదు. ఎందుకంటే ఒక నూతన భూమిని సృజించు శక్తి ముందుగానే మీలోయున్నది.

**మీకు అవసరమైనది ఆ శక్తిని ఉపయోగించగల విశ్వాసమే.**

మీ యొక్క జీవితమును ఒక అదుపులోకి తీసుకొని వచ్చి ఒక దైవత్వమైనటువంటి జీవితమును, మీరు జీవించునపుడు, అప్పుడు మీరు దేవున్ని దేనిని అడిగిననూ దానిని పొందుదుము అను నిశ్చయత మీలో ఉండును. దేవుని పై యున్న ధైర్యము బట్టి ఒక స్థిరమైన నమ్మకము కలుగును. ఇదే ఈ రోజుల్లో మీకు అవసరముగాయున్నది.

మనము ఆయన యొక్క ఆజ్ఞలను అనుసరించి మనము ఆయనతో కూడా నడిచినపుడు ఆయన మనతో కూడా నడచును.

అప్పుడు మనము అడిగే ఎటువంటి మంచి కార్యములనైనా, మనకు తప్పకుండా అనుగ్రహించును.

ఇచ్చట మనము మూడు కార్యములను తెలుసుకొనుచున్నాము. మనము ముందుగానే ఆకాశము భూమిని సృజించు శక్తిని పొందియున్నాము. మనము దేవుని అణు బాంబువలే యున్నాము.

ఒక బాంబులో అనేక ప్రకారములు గల పెద్ద పెద్ద మేడలు గల కట్టడములను నేలమట్టము చేయు శక్తియున్నది. ఆశక్తి బయలు పడవలసియున్నది. దాని కొరకు సిద్ధ పరచిన యంత్రమును ఉపయోగించునపుడు ఆ గొప్ప శక్తి బయలుపడును. లేనిచో ఆ యొక్క గొప్ప శక్తి బాంబులోపలనే దాగి యుండును.

అదే విధముగా క్రీస్తుబ్రెన్‌హాంపై విశ్వాసము వచ్చునట్లుగా **ప్రతి రోజు దేవుని వాక్యమును చదువవలెను.** ఎందుకంటే విశ్వాసము వినుట వలన



చూపుచున్నది. నిజమైన అంత్యకాల సందేశమును అర్థము చేసికొనలేక తాను అంత్యకాల వర్తమానికుడు అని చెప్పడము మిక్కిలి హాస్యాస్పదముగా ఉన్నది.

104. ముద్రలు విప్పబడిన ఈ తరుణములో శాఖా ఆత్మ మరియు లోక తెలివి కలిగిన మనిషికి. 7 సంఘకాలములు మరియు 7 సంఘపు వర్తమానికులు 7 సంఘకాలములు మరియు 7 సంఘపు వర్తమానికులు మాత్రమే కలరు. కాని ఏడు ముద్రల ప్రత్యక్షత కలిగిన మనిషికి **లవొదికయ సంఘపు కాలములో మరొక ఎఫెసు సంఘకాలము కలదు. అదే ఎనిమిదవ సంఘకాలము. అన్యజాతి సంఘమునకు పంపబడిన రెండవ ఏలియయైన (ముద్రలు 32) చివరి వర్తమానికుడే ఇంకొక సంఘ కాలపు వర్తమానికుడు.**

105. క్రీస్తుబ్రెన్‌హాం రెండవసారి కుమ్మరింపబడిన ఏలియా ఆత్మతో చివరి వర్తమానికుడు వచ్చునని పదేపదే చెప్పియున్నాడు. మరియు తాను ఆ ఖడ్గమును చివరి వర్తమానికునకు చేర్చవలెనని చెప్పియున్నారు. మరియు చివరి వర్తమానికునికి తాను పునాది వేస్తున్నానని చెప్పియున్నాడు.

చివరి వర్తమానికుని గూర్చి "సర్పము యొక్క అడుగుజాడ-2"లో క్రీస్తుబ్రెన్‌హాం యొక్క సందేశము నుండి కావలసినంత సాక్షములు కలవు. సహో॥ ఎడ్‌బిస్కల్ శాఖా సంఘ ఆత్మలో చుట్టబడి యుండుట వలన నర్సరీ తరగతులలో నేర్పుచున్న పై వరుసలో ఎంచుట క్రింది వరుసలో ఎంచుటను అర్థము చేసికొనుటకు కూడా అతని బుద్ధి మందగించినది. 4 వర్తమానికులు.

106. క్రీస్తుబ్రెన్‌హాం పెండ్లి కుమార్తె వృక్షము **నలుగురు పునరుద్ధరణ వర్తమానికుల** చేత పునరుద్ధరించబడును అని చెప్పియున్నారు.

-వధువు వృక్ష పునరుద్ధరణ

1. మార్టిన్ లూథర్ - మొదటి పునరుద్ధరణ వర్తమానికుడు.
2. జాన్ వెస్లీ - రెండవ పునరుద్ధరణ వర్తమానికుడు.
3. క్రీస్తుబ్రెన్‌హాం - మూడవ పునరుద్ధరణ వర్తమానికుడు.

4. ఇంకొక వర్తమానికుడైన నాల్గవ వర్తమానికుడు రావలెననియు. అతడు వచ్చి బిడ్డల విశ్వాసాన్ని తండ్రుల విశ్వాసము వైపుకు త్రిప్పుట సత్యముగా నున్నది. **ఈ నాల్గవ పునరుద్ధరణ వర్తమానికుడే అన్య జాతికి ఇవ్వబడిన ఆఖరి వర్తమానికుడు.**

క్రీస్తుబ్రెన్‌హాం యొక్క జీవముగల వాక్యము వారిని దోషిగా నిర్ధారించి వారిని నిత్యముగా దేవుని నుండి వేరుపరచి యున్నది. ఇప్పుడు వీరు తమ అనుచరులతో పాటు సర్వనాశనము వైపుకు వెళ్ళుచున్నారు.

**102. సూపర్ చర్చ్ వేలూరు, ఇండియా, విశ్వాసి అయిన సహో॥ అశోక్ వివాహ ఆహ్వానమునకు సహో॥ ఎడ్ బిస్కల్ ఇచ్చిన బదులుకు :**

కోత యుగ సమాప్తి

యుగసమాప్తి యుగములో నున్న నియమములకు ముగింపు

సంఘకాలములకు ముగింపు

సంఘకాలపు ముగింపు విమోచనకు ముగింపు

విమోచనకు ముగింపు విశ్వాసమునకు ముగింపు

విశ్వాసము ముగింపు అవిశ్వాసమునకు ముగింపు

క్రీస్తుబ్రెన్‌హాము మరణము తర్వాత దేవుడు ఇప్పుడు ఏమి చేయుచున్నాడో సహో॥ఎడ్ బిస్కల్ అనుచరులు విశ్వాసము (ప్రత్యక్షత) ద్వారా అర్థము చేసికొనక ఇప్పుడు చరిత్రగా మార్చబడిన క్రీస్తుబ్రెన్‌హాం యొక్క ఎన్నడూ తప్పిపోని వాగ్దానమును అలక్షము చేసిరి.

**103. ఇప్పుడు అన్నియు ముగింపబడినది!**

దేవుడు ఇంతవరకు ఏమి చేశాడో సహో॥ ఎడ్‌బిస్కల్ తన బుద్ధి చేత అర్థము చేసికొన వలెనని యు తనయొక్క పరితాపకరమైన స్థానము గ్రహించి పశ్చాత్తాపపడి దేవుని వద్దకు పరుగెత్తికొని వెళ్ళి సమయము ఆలస్యము కాక ముందే దేవుని కృప ఏదేని మిగిలి యున్నదా అని తెలిసికొనుటకు ఈ బదులుకు బదులు ఇచ్చుచున్నాను.

సహో॥ ఎడ్‌బిస్కల్ తనయొక్క ఉత్తరములో సహో॥ విల్లియం మారియన్ బ్రెన్‌హాం అన్యజనులకు పంపబడిన ఆఖరి ప్రవక్త అని చెప్పిరి. మరియు ఏడు సంఘపు వర్తమానికులు మాత్రమే అని నీవు (సహో॥ థామస్ గారు) వారిలో ఒకడు కాడని పరిహాసముతోచెప్పెను.

ఈ పరిహాస కరమైన వాక్యములు క్రీస్తుబ్రెన్‌హాం యొక్క సందేశములో అతనికి పాండిత్యము లేని తెలివిని బహిర్గతము చేయుచున్నది. మరియు అతను విమోచనా పథకమును సరియైన విధముగా అర్థము చేసికొన లేదు అని



వచ్చును. వినుట క్రీస్తును గూర్చిన మాటల వలన వచ్చును-అని రోమా 10:17లో చెప్పియున్నాడు. రెండవదిగా మనలో వున్న విశ్వాసము వృద్ధిపరచుకొనవలెను. విశ్వాసము ఎలా వృద్ధి పరచుకోవాలి. **కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట యందు** విశ్వాసము విస్తరించుకోవచ్చును (వృద్ధి పరచుకోవచ్చును) అని కొలొస్సీ 2:7 చెప్పుచున్నది. మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమునందు స్థిరపరచబడుచూ కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట యందు విస్తరించుచూ ఆయన యందుండి నడచుకొనుడి.

అబ్రహాము "అతను విశ్వాసములో బలహీనము పడలేదు. అతను సుమారుగా 100సం॥ గల వాడుగా యుండినపుడు, తన శరీరము పని చేయకుండినా శారా యొక్క గర్భము మృతతుల్యమైనను దానిని లెక్క చేయలేదు.

దేవుని వాగ్దానమును గూర్చి విశ్వాసముతో సందేహింపకుండా, దేవుడు వాగ్దానము చేసిన దానిని నెరవేర్చు శక్తిమంతుడుగా యున్నాడు అని పూర్తి నిశ్చయతను కలిగి, దేవుని మహిమ పరచి విశ్వాసముతో బలము పొందెను. రోమా 4:19,21

అబ్రహాం ఎలా దేవున్ని మహిమ పరిచెను?

(స్తోత్రము చెల్లించి) స్తుతి యాగము అర్పించువాడు నన్ను మహిమ పరచుచున్నాడు. (కీర్తన 50:23)

దేవుని నామమును పాటలతో స్తుతించి, ఆయనను స్తోత్రములతో మహిమ పరచుదును. (క్రీర్తన 69:30)

అందువలన అబ్రహాం దేవునికి స్తోత్రము చెల్లించి తన విశ్వాసమును విస్తరించుకొనెను. (వృద్ధి పరచుకొనెను)

మనము కూడా వాక్యము ద్వారా పొందిన విశ్వాసమును, దేవునికి స్తోత్రము చెల్లించి వృద్ధి పరచుకొందము.

మూడవదిగా విశ్వాసమును వాక్యము ద్వారా పొంది, స్తోత్రముల ద్వారా విస్తరించుకొనియున్నాము. మన యొక్క విశ్వాసమును ఎలా బయలుపరచి, మనలో సమృద్ధిగా యున్న శక్తిని బయలు పడునట్లు చేయాలి?

బాంబు పగిలి దానిలోని శక్తి బయలు పడునట్లుగా, బాంబును పేల్చే యంత్రమును ఉపయోగించు విధముగా, మనము **మన యొక్క జీవితమును వాక్యము యొక్క అదుపులోనికి తీసుకొచ్చి ఒక పరిశుద్ద జీవితము జీవించునపుడు, అదే మన యొక్క విశ్వాసమును సమృద్ధిగా బయలు పరచి, మనము ఏమి చెప్పుచున్నామో అది అలాగే జరుగునట్లుగా చేయును.**

ఓ పెండ్లి కుమార్తె! నీవు ఆకాశమును, భూమిని కదిలించు సమయము ఆసన్నమైనది. నీవు మేల్కొని ఈ మూడు కార్యములను ప్రతి రోజు నీ జీవితములో అభ్యాసము చేసికొని ఆకాశమును భూమిని కదిలించి, క్రీస్తుబ్రెన్‌హామే రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు అని ఈ లోకానికి నిరూపించి లోక మంతటిని క్రీస్తుబ్రెన్‌హాం ముందర మోకరించునట్లు చేయుదువు గాక!

మొదటిదిగా అగ్ని స్తంభము ప్రత్యక్ష్యమైనది. అది దేనిని చూపించుచున్నది అనగా, సంఘము బయలు దేరు సమయము ఆసన్నమైనది అని చూపుచున్నది అనగా పెండ్లి కుమార్తె ఎత్తబడు సమయము అతి దగ్గరలో వచ్చి యున్నది – అని చూపుచున్నది.

ఇశ్రాయేలు జనులు మొదటి యాత్రలో ఐగుప్తు నుండి బయలు దేరి వెళ్ళు టకు ముందు అగ్నిస్తంభము ప్రత్యక్షమైనది. పిమ్మట ఇశ్రాయేలు జనులు బయలు దేరిరి, అదే విధముగా మనము మూడవ యాత్రలో యున్నాము. 2004 వ సం॥ విమోచన సం॥గా యున్నది (విడిపించు సంఖ్య 4) విడిపించు సం॥గా యున్నది. అందువలన మనలను ఈ లోకమును విడచివెల్లు సమయము ఆసన్నమైనది అని తెలుపునట్లు ఈ అగ్నిస్తంభమును దేవుడు పంపియున్నాడు.

తరువాతది నా యొక్క చిన్న కుమారుడు చూచిన దర్శనము స్వప్నమందు సింహము, ఏనుగులు, ఎలుగుబంట్లు, గాడిద ఇంకా అనేక మృగములు



ఒక క్రొత్తనామమును పొందెను. అందుకే వారాలాగు కేకలు వేసిరి అది ఉరుములలో బయలుపరచబడును - ముద్రలు - 158

ఈ సహోదరులు బయలు పరచిన క్రొత్త నామము ఏమిటి? జీవముగల పరలోకపు ప్రభువు నామమున సహో॥ ఎడ్‌బిస్కల్ సహో॥ డొనిరీగన్‌లను ప్రభువు కొత్త నామము ఏమిటి? ప్రకటించమని సవాల్ ఇచ్చుచున్నాను.

**100. ఇది గొప్ప వేషధారణ:**

గత 20సం॥గా ప్రభువు భారత దేశములో తొలకరి వర్శమున కుమ్మరించుచున్నాడు. ప్రభువు సహో॥థామస్‌ను చివరి కాల వర్తమానికునిగా లేపి క్రీస్తుబ్రెన్‌హాం వేసిన స్థిరమైన పునాదిపై నిలబెట్టియున్నాడు. ప్రభువు సహో॥ థామస్ ద్వారా 7 ఉరుముల మర్మములను ప్రభువు యొక్క క్రొత్తనామమును బయలుపరచి ఇప్పటికే ప్రభువు కొరకు ఒక మందను సిద్ధపరిచి యున్నాడు. ప్రభువు సహో॥ థామస్‌ను తన ముందు దూతగా నియమించి ఆయన ద్వారా ముందు దూత పరిచర్యను నెరవేర్చియున్నాడు. అయితే ఈ ఇద్దరు సహోదరులు సహో॥ ఎడ్‌బిస్కల్ సహో॥ డొనిరీగన్ తమయొక్క స్వంత ముందు దూత సందేశముతో తిరుగుచున్నారు. ఇది వీళ్ళను వేషధారకులుగా చేసియున్నది.

**వేషధారణ మరణము:**

ఎవరైనా మోషే వలె వేషధారణ చేయుటకు ప్రయత్నించితే అది మరణము. అదే విధముగా ఈ రోజు వేషధారణకు ప్రయత్నించితే అది మరణము. అదే విధముగా ఈ రోజు వేషధారణకు ప్రయత్నించితే అది ఆత్మీయ మరణము

-The mighty God Unveiled 18

**101. వాక్య పరీక్ష – 7**

"––– ఒక సందేశకుడు పంపబడినపుడు అతని వాక్యమును తప్పుగా అర్థము చేసుకోవడము లేక ఒక్క వాక్యమునైనను సందేహించిన ఎడల అది దేవుని వద్ద నుండి నిత్యముగా వేరుపరచి నాశనమునకు దారితీయును.

– అంత్యకాల సువార్త 71

**తీర్మానము:**

సహో॥ ఎడ్‌బిస్కల్ మరియు సహో॥ డోనిరీగన్ క్రీస్తుబ్రెన్‌హాం యొక్క పరిపూర్ణ వాక్యమునకు ధైర్యముతో తప్పు అర్థమిచ్చి ప్రజలను తప్పు దారి పట్టించిరి.

98. దేవుడు నిర్ణయించిన కాలములో చివరి దినపు వర్తమానికుడు ప్రత్యక్ష్యమగును --- చాలా మంది అతనిని అపార్థము చేసుకొందురు. ఎందుకనగా వారికి వాక్యము వేరే విధముగా నేర్పింపబడియున్నది. వారు సత్యమును మరోవిధముగా గ్రహించుచున్నారు. అతడు వచ్చి దానిని వివరించును వారందుకే నమ్మరు. ఆ వర్తమానికుని కొందరు నిజమగు సేవకులు కూడా అపార్థము చేసికొందురు. ఎందుకనగా మోసగాండ్రు వేరే దానిని దేవుని సత్యమని చెప్పిరి.

కాని ఈ ప్రవక్త వచ్చును. మొదటి రాకడకు ముందుగా వచ్చి ఎట్లు కేక వేసెను "ఇదిగో లోక పాపమును మోసికొని పోవుచున్న దేవుని గొఱ్ఱపిల్ల." నిస్సందేహముగా ఆవిధంగానే అతడు కేకవేయును. "మహిమలో వచ్చుచున్న దేవుని గొఱ్ఱపిల్లను చూడండి." ఈ లాగు అతడు చేయును. అతడు సత్యమును బోధించెను. ఈవిధముగానే ఏర్పరచబడిన వారి కొరకును వాక్యము ద్వారా జన్మించిన పెండ్లి కుమార్తె కొరకును వచ్చు ఈ చివరి వర్తమానికుడును ఉండును".

-ఏడు సంఘకాలాలు 176

1. బాప్తీస్మమిచ్చు యోహాను ఒకే ఒక ముందు దూత అది ఒకే ఒక వ్యక్తి పరిచర్య. ఇప్పుడు ఇక్కడ ఇద్దరు మనుష్యుల ముందు దూత సందేశముతో ప్రపంచమంతా తిరగడం హాస్యాస్పదమైనది.
2. ప్రజలందరూ ముందు దూత వద్దకు వచ్చిరి. కాని ఇక్కడ ఆ ఇద్దరు మనుష్యులు ముందు దూత సందేశముతో ప్రజల వద్దకు ప్రపంచమంతా తిరుగుచున్నారు.
3. మొట్టమొదట బాప్తీస్మమిచ్చు యోహాను అపరిచిత వ్యక్తి వలె నిలబడి యుండిన మెస్సియను గుర్తించి ఆ తరువాత అతను మెస్సియా అని ప్రజలకు పరిచయము చేసెను.

99. ముందు దూత సందేశముతో వెల్లుచున్న ఈ ఇద్దరు మనుషులు ఏ మెస్సియాను ప్రజలకు పరియచము చేసెదరు? యేసే మెస్సియా అని బాప్తీస్మమిచ్చు యోహాను ప్రకటించెను. ఆసమయములో ప్రభువు యొక్క క్రొత్త నామము యేసుక్రీస్తు. ఈ చివరి సమయములో కూడ ముందు దూత ప్రభువు యొక్క క్రొత్త నామమును బయలు పరచవలెను. " -- యేసుకు భూమి మీద విమోచకునిగా పేరుండెను. ఆయన భూమి మీద ఉండినపుడు విమోచకుడు అది నిజము, కాని ఆయన



ప్రహరీ గోడను దాటి నా ఇంటి యందు వచ్చుచున్నవి. అవి ఎవరికిని కీడు చేయకుండా, ఒకదానితో ఒకటి పోట్లాడకుండా నెమ్మదిగా నా ఇంటి యందు ఉన్నవి. ఈ విధమైన ఒక స్వప్నమును చూచియున్నాడు.

"నేను స్వప్నములను నమ్ముచున్నాను. దేవుడు జనులతో స్వప్నముల ద్వారా మాట్లాడును అని నేను నమ్ముచున్నాను. " అని క్రీస్తుబ్రెన్‌హాం బండ నుండి నిత్యమూ ఊరెడి నీరు అను సందేశములో చెప్పియున్నాడు.

తర్వాత నేను సర్వ జనుల మీద నా ఆత్మను కుమ్మరింతును మీ కుమారులును, మీకుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు. మీ ముసలి వారు కలలు కందురు. మీ యవ్వనులు దర్శనములు చూతురు" అని యోవేలు 2: 28 చెప్పుచున్నది.

అపోస్తు 10:9-16లో వీటిని చదువెదము. 16వ వచనము లో "ఇలాగు ముమ్మారు జరిగెను. వెంటనే ఆ పాత్ర ఆకాశమునకు ఎత్తబడెను".

ఇదే ఆ సమయము. అదే నా కుమారుడు చూచిన స్వప్నము. స్వప్నములో చూచిన క్రూర మృగములు ఒక దాని నొకటి చంపి తినకుండా, ఐక్యముగా ఉన్నది. అది దేనిని చూపుచున్నది అనగా, అనేక స్వభావములు (గుణములు)గల పెండ్లి కుమార్తె దేవుని ప్రేమతో నింపబడి ఏక మనస్సు కలిగి ఎత్తబడుటకు సిద్ధముగాయున్నది అని చూపుచున్నది. పేతురు చూచిన పాత్ర తిరిగి ఆకాశమునకు ఎత్తబడిన విధముగా, పెండ్లి కుమార్తె సంఘము కూడా ఇప్పుడు ఆకాశమునకు ఎత్తబడు సమయము వచ్చిందని దేవుడు స్వప్నము ద్వారా, వాక్యము ద్వారాను హెచ్చరించుచున్నాడు.

చివరికాలపు వర్తమానికుడు End time messenger.
సాయంకాలపు వర్తమానికుడు The Evening messenger son
చివరికాలపు వర్తమానము The first begotten son.

" చివరి కాలపు వర్తమానము" అను సందేశములో సందేశమును, సందేశమిచ్చు వాడును చాలా బలహీనుడగుటకు అనుమతించిన తర్వాత దేవుడు ప్రత్యక్షమగును అని క్రీస్తు బ్రెన్‌హాం చెప్పియున్నాడు.

గత 10వ తేది నా యొక్క జన్మదినము పూర్తిగా రాత్రి 11-00గంటల వరకు నేను సందేశము ఇచ్చుచుంటిని. ఆ రోజు ఉదయమున నేను అధిక బలహీనము కలిగి యుండి నేను షేవ్ కూడా చేయలేదు. ఎప్పుడు అటువంటి పరిస్థితి నాకు ఏర్పడలేదు.

ఆ తర్వాత ఒక వారం రోజులు రాత్రింబవళ్ళు పడకలోనే పరుండియుంటిని. తర్వాత శనివారం సోదరి కస్తూరి సోదరి రెబెకా వచ్చినపుడు కూడా నేను పడక లోనే యుంటిని. నా జీవితములో ఇంత బలహీనుడుగా ఎప్పుడునూ నేను ఉండలేదు. ఈ విధమైన స్థితిలోనే దేవుడు ఆ రోజు తెల్లని మేఘ స్తంభంలో ప్రత్యక్షమయ్యాడు.

ఈ దైవ వాక్యము ఇప్పుడు పూర్తి గావించబడినది.

తర్వాత తిరుచ్చిలో యున్న సోదరుడు పిచ్చయ్య ఫోన్ ద్వారా మాట్లాడు తుండగా దేవుడు ఇంకొక వాక్యమును బయలు పరచేను. "నీ కలమును తీసుకొని వ్రాయము" అను సందేశములో 9వ పేరా "... దేవుడు తన స్వంత నిర్ణయ కాలము వచ్చువరకు ఇశ్రాయేలును వాగ్దాన దేశములోనికి కదలనీయకుండా వుంచెను. నాయకుడగు యోహోషువా మీద జనులు ఒత్తిడి చేసియుందురు- "ఆ దేశము మనది. వెళ్ళి స్వాదీన పరచుకొందము, యెహోషువా నీ పని అయిపోయినది, నీ ఆజ్ఞను నీవు మరచి పోయినట్లు యున్నావు, ఇంతకు ముందు నీ కుండిన శక్తి ఇప్పుడు లేదు, ఇంతకు ముందు నీవు దేవునితో మాట్లాడెడి వాడవు, దేవుని యొక్క చిత్తమును తెలిసికొనెడివాడవు త్వరగా పనిచేసేడివాడవు ఇప్పుడు ఏదో పొరపాటు జరిగియున్నది అనిరి" - కానీ యోహోషువా దేవుని చేత పంపబడిన ప్రవక్త గనుక దేవుని యొక్క వాగ్దానములను ఎరుగును. కాబట్టి అతడు ఎదురు చూచెను. దేవుని వద్ద నుండి స్పష్టమగు నిర్ణయము వచ్చు వరకు అతడు ఎదురు చూచెను. కదలవలసిన సమయము వచ్చినపుడు, దేవుడు తన సంపూర్ణ నాయకత్వమును యెహోషువా చేతులలో ఉంచెను ఎందుకనగా అతడు వాక్యముతో నిలచియుండెను యోహోషువాను దేవుడు నమ్మగలడు కాని ఇతరులను నమ్మలేడు. ఈ అంత్య దినము కూడా అదియే తిరిగి జరుగును.



" ఆ దినమున ఈ కార్యములు జరుగునప్పుడు వేషదారులైన ఆ ఎన్నె మరియు ఎంబ్రె మరలా ప్రత్యక్షమగుదురు. మోషే నిజమైన కార్యముతో ప్రత్యక్షమైనపుడు వారు మోషేకు చేసిన విధముగా వారు వేషదారులుగా ప్రత్యక్షమగుదురు.

-అంత్యకాల అభిషక్తులు 260, 262

**తీర్మానము:**

ఇప్పుడు పైన చెప్పబడినటువంటి క్రీస్తుబ్రెన్‌హాం యొక్క ప్రవచనములు నెరవేర్చబడినది. క్రీస్తుబ్రెన్‌హామే నిజమైన విత్తనము ఎన్నే మరియు ఎంబ్రేమోషేను ఎదిరించిన విధముగా సహో॥ ఎడ్ బిస్కల్ మరియు సహో॥ డోని రీగన్ ఈ సత్యమును ఎదిరించుట వలన ఆధునిక ఎన్నె మరియు ఎంబ్రేగా మార్చబడి యుండుట స్పష్టమగుచున్నది.

**96. వేషధారులు**

ఈ చివరి కాలములో మనుష్యకుమారుడైన క్రీస్తుబ్రెన్‌హాంను ఈ లోకమునకు బయలు పరచుటకు దేవుడు సహో॥ థామస్‌ను లేపెను. దేవుని యొక్క రెండవ రాకడను నిజమైన ముందు దూత సహో॥ థామస్. అతడు ఏడు ఉరుముల మర్మములను గత 20 సం॥ లుగా బయలు పరచి దేవుని కొరకు ఒక మందను సిద్దపరచుచున్నాడు. సహో॥ ఎడ్ బిస్కల్ మరియు సహో॥ డోని రీగన్ మద్రాస్ వచ్చినపుడువారు కరపత్రముల ద్వార మేమే ముందు దూత సందేశములను తీసికొని వచ్చుచున్నామని ప్రకటించిరి. ఇది మిక్కిలి హాస్యాస్పదమైనది. ముందు దూత పరిచర్య అంటే ఏమిటని తెలియకుండనే ముందు దూత సందేశముతో వచ్చిన సామర్ధ్యముగల విదేశ బోధకులకు ఇది గొప్ప సిగ్గు చేటు.

97. బాప్తీస్మమిచ్చు యోహాను పరిచర్య ముందు దూత పరిచర్యకు ఉదాహరణ ఈ అంత్యకాలములో కూడా రెండవ రాకడకు ముందు దూత పరిచర్య యోహను పరిచర్య వలె ఉండును.

"--- యెహాను వర్తమానము అందించుచున్న సమయములోనే మెస్సియ వచ్చెను. ఆయనను చూసెదనని యోహాను అనుకొనెను. ఎందుకనగా ఆయనను పరిచయము చేయు వాడు ఆయనే మలాకి 4లో యెహాను, అనగా ఏలియాను చూచెదము. ఆయన యొద్దకు దేవుని వాక్కు వచ్చెను. పరిశుద్దాత్మ ద్వారా ఆయన దేవుని మర్మములను బయలుపరచెను. పిల్లల విశ్వాసమును అపోస్తలుల తండ్రుల విశ్వాసము తట్టుకు అతడు త్రిప్పును"

-ముద్రలు 74

విషయములో నీవు వివాదపడు చున్నావు. నీవు చల్లగా నైనను వెచ్చగా నైనను వుండిన మేలని హెచ్చరించుచున్నాను. నీవు చల్లగా వుండి దానిని నిరాకరించినట్లైతే దానిని నేను సహించెదను. నీవు బహు వెచ్చగా వుండి దానిని సత్యమని యెరిగి ఆ ప్రకారము జీవించినట్లైతే అందుకొరకు నిన్ను నేను పొగడెదను. నీవు కేవలము నా వాక్యమును తీసుకొని నీవు వాక్యమును ఘనపరచని ఎడల నేనునూ నిన్ను ఘనపరచను. నీ వలన నాకు వాంతి కలుగునట్లున్నది గనుక నానోటి నుండి నిన్ను ఉమ్మి వేయుదును - ఏడు సంఘకాలములు 340

**తీర్మానము :**

సహో॥ ఎడ్ బిస్కల్ సహో॥డొని రీగన్ మరియు వారి అనుచరులు క్రీస్తుబ్రెన్హాం యొక్క పరిపూర్ణ సందేశమును నమ్మలేదు. వారు క్రీస్తుబ్రెన్హాం గారి సందేశములో కొంత భాగమును మాత్రము తీసుకొని మిగిలిన భాగమును తిరస్కరించిరి. కాబట్టి దానికి బదులుగా ప్రభువు వారినందరినీ తిరస్కరించి నోట నుండి ఉమ్మివేసెను.

"ఆకాలములో వాక్యమైనటువంటి మోషేను ఎన్నె మరియు ఎంబ్రె ఎదిరించినట్లు ఈ మనుష్యులు మనుష్యుడు కాదు మనుష్యులు, అభిషిక్తులు సత్యాన్ని ఎదిరించెదరు "

"దూత మనుష్య కుమారుడు కాడు. కాని వర్తమానికుడు. మనుష్యకుమారుని బయలు పరచుచున్నాడు. దీనిని విడదీసి చూస్తున్నారా? అక్కడే మీరు దానిని గ్రహించడానికి చాలా కష్టముగా యున్నది. మీరు చూడండి మనుష్యకుమారుడు తన్ను తాను బయలు పరచుకొనలేదు. కాని ఏడవ దూత ఏడవ వర్తమానికుడు ప్రజలకు మనుష్యకుమారుని బయలు పరచుచున్నాడు. అది తొక్క నుండి బయటపడినది. అది మరలా అదే విత్తనమే. ఆ దినములలో ఎన్నె, ఎంబ్రె అభిషిక్తులను వేశధారులను, అవిశ్వాసులను, నామకార్ధపు సంఘమును, పెంతెకోస్తులను ఎదిరించి, నిజమైన విత్తనమునకు విరోధముగాలేచి నిలబడెను కాని వాళ్ళను అలాగే వదిలేయండి. వారి తప్పులు బయలు పరచబడును".



ముందుగానే 10వ తేది నా జన్మదినమున "దేవుడు నాకు పూర్తి అధికారమును ఇచ్చియున్నాడు" అని సందేశము ఇచ్చియుంటిని. దానిని దేవుడు ఇప్పుడు స్థిరపరచియున్నాడు.

మేఘ స్తంభము ద్వారా దేవుడు ప్రత్యక్షమై నా యొక్క సేవను రుజువు పరచి సంఘము బయలు దేరుటకు సిద్ధమై యున్నదని రుజువు పరచి, సంఘమును నడపించుటకు దేవుడు నాకు ఇచ్చిన పూర్తి అధికారమును ఇప్పుడు బయలు పరచియున్నాడు.

ఇంత వరకు ప్రతి సేవకుడు, విశ్వాసులు నన్ను 7-వ దూత అనియు, నాయకుడు అనియు చెప్పి నా వాక్యమునకు విధేయులు గాక జీవించుచుండిరి.

నేను కూడా దానిని గూర్చి అడుగకుండా, వారిపై అధికారము చేయకుండా ఉంటిని అయితే ఇంక అలా వుండదు. సంఘమును నడపించుటకు పూర్తి అధికారమును దేవుడు నాకు ఇచ్చియున్నాడు దేవుడు ఒక మానవున్ని (పెద్దగాను) నాయకుని గాను, విడిపించు వాడుగాను (One Man Leader Ship) ఉంచి యున్నాడు.త ఇప్పుడును ఆ యొక్క మూడవ యాత్రలో పెండ్లి కుమార్తెను నడిపించుటకు గాను 7వ దూతను నాయకుని గాను, మార్గదర్శి గాను ఉంచియున్నాడు.

దేవుని చిత్తమును గ్రహించి, ఆయన విమోచనా పథకమునకు విధేయులగు వారు మాత్రమే 7వ దూత హృదయముతో నిష్కళంకమైన హృదయము గల వారుగా యుందురు. ఇటు వంటి వారు మాత్రమే ఎత్తబడుట లోనికివెళ్ళుదురు.

అప్పుడు వారు, నీవు మాకు ఆజ్ఞాపించినదంతయు మేము చేసేదము. నీవు మమ్ము నెక్కడికి పంపుదువో అక్కడికి పోదుము మోషే చెప్పిన ప్రతి మాట మేము వినినట్లు నీ మాట విందుము. నీ దేవుడైన యెహోవా మోషేకు తోడై యుండిన విధముగా నీకును తోడై యుండును గాక! నీవు వారికి ఆజ్ఞాపించు

ప్రతి విషయములో నీ మాట వినని వారందరు మరణ శిక్షనొందుదురు. నీవు నిబ్బరము కలిగి ధైర్యము తెచ్చుకొనవలెనని యెహోషువాకు ఉత్తరమిచ్చిరి .

(యెహోషువ 1:16-18)

- దీనిని కూడా ప్రభువు వాక్యముతో కలిపి చూపించుచున్నాడు.
- 2004వ సం॥ విడిపించు సంవత్సరము అని చెప్పియున్నాడు.
- వర్తమానికుడు బలహీనమైన సమయమున దేవుడు మేఘస్తంభములో ప్రత్యక్షమయ్యెను.
- మేఘస్థంభములో దేవుడు ప్రత్యక్షము అయి సంఘము బయలుదేరు సమయము ఆసన్నమైన దానిని రుజువు పరచెను.
- మేఘ స్థంభము ద్వారా దేవుడు ప్రత్యక్షతగావించి ఈ రోజులలో ఉన్న యెహోషువాకు ఇవ్వబడిన పూర్తి అధికారమును రుజువు పరచియున్నాడు.
- చివరి దినములలో అనేకమైన ప్రవచనములు త్వరగా జరుగును అని క్రీస్తుబ్రెన్‌హాం చెప్పియున్నాడు.

**-సహో॥ఎస్.థామస్, 7వ దూత, వెల్లూరు**



" -- యేసు మరియు తండ్రి ఒకే వ్యక్తి నాలోనున్న పరిశుద్ధాత్మవలె"

ముద్రలు- 520

" కాబట్టి అది దేవుడు ప్రవక్త అని పిలువబడే మానవునిగా రూపొందింపబడెను --- ప్రవక్త ముసుగుగాయుండి వాక్యము దేవుడిగా యున్నది -- ఆయన నిన్నా నేడు నిరంతరమూ మారని వాడుగా యున్నాడు. అని హెబ్రీయులు 13:8 చెప్పుచున్నది. -- ఆయన ఇక్కడ వచ్చినప్పుడు తన స్వభావమును మార్చుకొనలేదు. అతను ఎల్లప్పుడు అదే ప్రవక్తగా యున్నాడు. యుగా యుగములుగా అదే వాక్యము. వాక్యము గానే యున్నది. ఆయన తన స్వభావమును మార్చుకొన లేదు. కాని తన రూపాన్ని మాత్రము మార్చుకొన్నాడు. ఆయన నిన్నా నేడు నిరంతరము మారని దేవుడని హెబ్రీయులు 13:8 చెప్పుచున్నది. ఆయన తన ముసుగును మాత్రము మార్చుకొన్నాడు. యెహోవా తనను యేసుక్రీస్తులో కుమ్మరించుకొనెను. యేసుక్రీస్తు ఇప్పుడు తనను క్రీస్తుబ్రెన్‌హాంలో కుమ్మరించుకొనెను. ఒకే దేవుడు ప్రతి యుగములోతన శరీరాన్ని మార్చుకొనుట.

"---ఒక మనుష్యుడు నిలువబడి తానొక పరిచారకుడు అనియు, ఎచ్చటనోగల ఒక సంఘమునకు సేవకుడు (Pastor) అని చెప్పుచూ యేసుక్రీస్తు ప్రతి ఒక్క విషయములోను మాంస శరీరము తప్ప ఒకే రీతిగా ఉన్నాడు. ఆయన నిన్నా నేడు మరియు యుగ యుగములు ఒకే రీతిగా ఉన్నాడని నమ్మనిచో అది బేధమైన విత్తనమే. -బేధమైన విత్తనము 30

**తీర్మానము :**

సహో॥ ఎడ్ బిస్కల్, సహో॥ డొనిరీగన్ మరియు వారి అనుచరులు క్రీస్తుబ్రెన్‌హాం యొక్క ప్రత్యక్ష్యతను నమ్మ లేదు కాబట్టి వారందరూ బేధమైన విత్తనముగా ఉన్నారు అని సూచించుచున్నది.

**95. వాక్య పరీక్ష -- 5**

" ఇప్పుడాయన చివరి కాలములో మాట్లాడు చున్నాడు. నీకు వాక్యమున్నది. ఎక్కువ బైబిలులున్నవి. కాని వాక్యము గూర్చి నీవు ఏమియూ చేయుటలేదు దానిని నీవు నరికి ముక్కలు చేయుచున్నావు. నీకిష్టమైన దానిని తీసికొనుచున్నావు. దానిలో జీవించవలె నన్న ఆశక్తి నీకు లేదు. దాని

పరచినపుడు వారు తమ తప్పుకు పశ్చాత్తాపడి సత్యమును విధేయతతో అంగీకరించి మనుష్యులతోను, దేవుని తోను సరిదిద్దుకొనవలెను. ఈ కార్యములను చేయుటకు బదులు వీరు కయీను వలే సత్యాన్ని ఎదిరించి తిరస్కరించుచున్నారు. ఇది వారి ఆహంకారపు ఆత్మను బహిర్గత పరచుచున్నది.

పైన చెప్పిన విషయములు పలుకబడిన వాక్య సందేశములో చాలా ముఖ్యమైన విషయములు అంత్యకాల సందేశము ఈ ముఖ్యమైన విషయముల మీద ఆధారపడియున్నది. వీరు తమ్ము అంత్యకాల సందేశములను ప్రచురించువారు అని చెప్పుచున్నారు. కాని వాళ్ళకు అంత్యకాల సందేశము తెలియక పోవడము గొప్ప సిగ్గుచేటు. వీరు సాయంకాల వెలుగు సందేశమును మాత్రమే ప్రచురించుచున్నారు. ఈ నిజమైన అంత్యకాల సందేశము పలుకబడిన వాక్య సందేశములో దాచబడియున్నది. సాయంత్రము అనునది ఆ దినపు అంతము కాదు. మధ్యరాత్రి మాత్రమే ఆ దినపు అంతముగా ఉన్నది. తూర్పున భారత దేశములో పరిశుద్ధాత్మ సహో॥ థామస్ ద్వారా ఈ మద్య రాత్రిలో ఇచ్చుచున్న " సందేశములలో ఉన్న సందేశమే" "నిజమైన అంత్యకాల సందేశము".

ఈ సేవకులు పెండ్లి కుమార్తె బోధను తిరస్కరించిరి. ఇది వాళ్ళలో వున్న అంత్య క్రీస్తు (వ్యతిరేక) ఆత్మను బహిర్గతము చేయుచున్నది.

"-- కాని క్రీస్తు విరోధి యుక్తి పరుడు. క్రైస్తవ్యమునకు సమానముగా నున్న వాటినే వారు తీసుకొని వచ్చును. ఐతే అవి ప్రక్క త్రోవను పట్టించును. మూల బోధకు అది పూర్తి విరోధముగా ఉండును. అందువలననే వాడు క్రీస్తు విరోధి అనబడును -ముద్రలు 356

" -- చూడండి క్రీస్తు విరోధి నిజమగు పెండ్లి కుమార్తె యొక్క బోధను తిరస్కరించును. కాబట్టి ఇప్పుడు వాడు తన స్వంత పెండ్లికుమార్తెను స్వీకరించును. అది వాని యొక్క స్వంత ఆచారము. వాడు తన స్వంత పెండ్లి కుమార్తెను తీసికొని తన శాఖను తయారుచేయును.

**94. వాక్య పరీక్ష -- 4**

" -- పాత నిభందనలో నున్న యెహోవాయే క్రొత్త నిభంధనలో యేసుక్రీస్తు ఈ దినములలో పరిశుద్ధాత్మగా ఉన్నాడు అదే దేవుడు మూడు పదవులలో బయలు పరచబడెను. -We Would See Jesus 80



## 20. సర్పము యొక్క అడుగు జాడ

1. "గొఱ్ఱెల చెర్మము లోపల ఉన్న క్రూరమైన తోడేళ్ళ గురించి జాగ్రత్తగా ఉండండి" (మత్తయి 7:15,16; అపో 20:29,30)
2. "సర్పము యొక్క అడుగు జాడ ఎక్కడ ఉందని, ఎక్కడ ముగింపబడునని మీరు చూచెదరు" న్యాయకత్వం - 214
3. "త్వరలో నేను సర్పము యొక్క అడుగు జాడ సందేశమును ఉపదేశించెదను మృగము ఆరంభము మరియు మృగము అంతము" -I have hard but now I see.33
4. "సర్పమని పిలువబడిన ఒక జంతువులో సాతాను అను వ్యక్తి ద్వారా ఒక్క మాటను తప్పుగా వాక్యార్థము చెప్పబడినది. ఈ వ్యక్తిలో సాతాను మాట్లాడగలిగి హవ్వకు వాక్యార్థము చెప్పినది. ఆమె నశించినది. చూశారా? ప్రతి మాటయూ అనుసరించవలసి యున్నది." -God of this evil age
5. సర్పము యొక్క అడుగు జాడలో సర్పము ఆరంభములో ఒక జంతువుగా ఉండినది.

ఇప్పుడు ఈ అంత్య కాలమందు కడవరి కాల సందేశములో నున్న సేవకులు క్రీస్తు బ్రెన్హాం యొక్క పరిపూర్ణ వాక్యమును వక్రీకరించండం వలన "సర్పము యొక్క అడుగు జాడ" అంతములో వీరు "మృగములుగా" మార్చబడి యున్నారు. ఇది ప్రభువు సెలవిచ్చినదిగా ఉన్నది.

" బబులోను నుండి బయటకు రండి !"

" మీరు ఎందుకు నాశనము కావలెను?"

" ఓ సంఘమా! లెమ్ము నిన్ను నీవు కదిలించుకొనుము. నీ యొక్క ఆత్మను గిచ్చి చూడుము. మనము భక్తి వైరాగ్యములో ఉండాలి లేదా నాశనము కావాలి. దేవుని నుండి ఏదో ఒకటి వచ్చుచున్నది. నాకు తెలుసు అది దేవుడు పలికినట్లు. ఏదో ఒకటి వచ్చుచున్నది. మనము దేవుని భక్తి వైరాగ్యములో ఉండాలి.

అది జీవమునకు మరణమునకు మధ్య ఉన్నది. అది మన మధ్య వెళ్లును కాని దానిని మనము చూడము"... -డెస్పిరేషన్ 100

**6. " దేవుని ప్రజలు ఒబులోనులో ఎలా ప్రవేశించిరి"**

అంత్యకాల సందేశమును బోధించు సేవకులు ప్రపంచ మంతటా తిరుగుతూ తమడబ్బును విరివిగా చల్లుచూ, తమకు గ్రూపులను ఏర్పరచుకొనుచూ, క్రీస్తు బ్రెన్‌హాం యొక్క పరిపూర్ణ వాక్యమును వక్రీకరించి, అసంఖ్యాకులను భ్రమ (మాయ) లోనికి నడిపించుచున్నారు. మోసపుటాత్మ దయ్యమునకు చెందినది. అవిధేయులగు పిల్లలలో ఇప్పుడు దయ్యము కార్యము చేయుచున్నది. దేనికి అవిధేయత? దేవుని నిజమైన వాక్యమునకు, జనులు బలమగు మోసము ద్వారా అబద్దమును నమ్మి దానికే నశించి పోవుచున్నారు. దానిని 2 థెస్సలో 2:11లో చదువగలరు.

-God of this evil age 62,59

"…. దేవుని వలే ఆరాధింపబడ వలెనను కోరిక సాతానుకున్నది" "…. దీనిని తప్పిపోకండి అతను కోట్లాదికోట్ల ప్రజలవలన ఆరాధింపబడు ఈ దుష్టమృగము దేవుడు గా జనులు తమకు తెలియకుండానే దానిని ఆరాధించుచున్నారు."

"…. ఇప్పుడు వినండి తప్పిపోకండి, ఈ గడియకు చెందిన బయలు పరచబడిన దేవుని వాక్యము కంటే ఎక్కువగా, సాతాను యొక్క తెలివి హెచ్చింపబడి పూజింపబడుచున్నది మానవులే …. విధేయులు తమ దేవుని ఆరాధించుదురు"

-God of this evil age 74,78,86,142

"…మనము సువార్తను వినుచున్నాము అది సత్యమని మనకు తెలుసు. కాని దాని ప్రకారము చేయుటకు గాని వినుటకు గాని మనము నిరాకరించి మరియూ తిరస్కరించి యున్నాము. మనము పశువు ముద్ర ధరించియున్నాము."

-Is Your life worthy of the Gospel, 61

**7. గొప్ప నాశనము :**

అంత్యకాల సందేశము అను పేరు క్రింద నున్న గొప్ప సేవకులు మరియు వారి అనుచరులు తమకు తెలియకుండానే ఒక గొప్ప నాశనమునకు కారకులుగాయున్నారు.

1. వారు గొప్ప భ్రమ (మాయ)లో పడి బబులోనులో ప్రవేశించియున్నారు.
2. వారు పశువు ముద్ర ధరించియున్నారు.



**92. వాక్య పరీక్ష -- 3**

"-- మనము యేసుక్రీస్తును అదే శరీరములో మేకుల గాయపు గుర్తులతో చూడలేము -- సంఘములో క్రీస్తు జీవము మరలా క్రీస్తును ఉత్పత్తి చేయును ఆ విధముగా మనము క్రీస్తును చూచెదము".

-We would see Jesus 180

మూడవ ఈడ్పు ఎల్లప్పుడును అదే తీరున ఉండును. మూడు పరిపూర్ణమైనది. క్రీస్తు మరలా స్వాభావిక మానవుల మధ్య తెలియపరచుకొన్నప్పుడు సేవ సంపూర్ణతకు రాగలదు.

-చెరలో వున్న ఆత్మలు 50

"-- మూడవ ఈడ్పు జరుగుటకు ప్రారంభమైనది చూడండి! **అది ఇప్పుడు నాలో ఉన్నది".** -How can I over come 31

సంఘములో పరిశుద్ధాత్మ ఉన్న వర్తమానికుడు అదే కార్యములను చేయుటవలన ఆయనను నిన్నా నేడు నిరంతరమూ మారని క్రీస్తుగా చేయుచున్నది. అది ఏమిటి? **దేవుడు మానవ శరీరములో మీమధ్య నివశించుచున్నాడు.**

-We would see Jesus 167

ప్రవక్త బ్రెన్‌హాం ఆ పరిశుద్ధాత్మతో ఉన్న వర్తమానికుడని మనము సులభముగా అర్థము చేసికొన వచ్చును. మరియు మూడవ ఈడ్పు ఆయనలో ఉండుట వలన ఆయన అదే కార్యములను చేసెను కాబట్టి ఇది ఆయనను నిన్నా నేడు నిరంతరము మారని క్రీస్తుగా చేసినది.

-We would see Jesus 107

**తీర్మానము:-** ఇది సహో॥ ఎడ్బిస్కల్ సహో॥ డాని రీగన్ మరియు వారి అనుచరులకు ఒక గొప్ప సిగ్గు చేటు. వీరు ముద్రించిన పుస్తకములలో ఉన్న ముఖ్యమైన సందేశమును విడిచిపెట్టిరి. ఈ విషయములు పలుకబడిన వాక్యసందేశములలో ముఖ్యాంశముగా ఉన్నది.

వ్యాపారరీత్యా ప్రచురించు వారు ప్రచురించుచున్న విషయములను కొంచెము తెలుసుకొని ఉండవలెను. ఆత్మీయ రీతిగా ప్రచురించువారు వారు ప్రచురించుచున్న విషయముల గురించి ఎంత ఎక్కువగా తెలిసికొని యుండాలి?

ఈ కార్యములను లేఖనములు మరియు సందేశము సాక్ష్యముగా తెలియ

సమయములో సూపర్ చర్చి సంఘములోని నా విశ్వాసులలో కొందరు సహో॥ ఎడ్ బిస్కల్ చేసిన గొప్ప పనులైన పలుకబడిన వాక్య సందేశములను భారతీయ భాషలలో మనకు పంపిణీ చేయడానికి ఆయనకు తమ ప్రేమనూ, గౌరవమునూ తెలుపడానికి ఒక పుష్పగుచ్ఛమును ఆయనకు బహూకరించడానికి ఆకూటములకు వెళ్ళిరి. ఆ సమయములో మా విశ్వాసులు క్రీస్తుబ్రెన్‌హాం గురించి సందేశములను కరపత్రముల ద్వారా వారికి ఇచ్చిరి.

అప్పుడు వారి సభ్యులలో ఒకరు క్రీస్తుబ్రెన్‌హాం గురించా? అని ప్రశ్నించగా అందుకు మా విశ్వాసులు అవును క్రీస్తుబ్రెన్‌హాం గురించి అని సమాధానము చెప్పిరి.

వెంటనే ఆ అమూల్యమైన సహోదరుడు ఆ సందేశముల ప్యాకెట్టును క్రిందకి విసరివేసెను.

**91. వాక్య పరీక్ష - 1**

"--- లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచూ వాటిని పరిశోధించుచున్నారు. అవేనన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి" యోహాను 5:39

" సమస్తమూ పరీక్షించి మేలైన దానిని చేపట్టుడి " - 1 థెస్స 5:21

" వీరు థెస్సలోనికయ వారిలో ఉన్న వారి కంటే ఘనులై యుండిరి. కనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి పౌలును సీలయును చెప్పిన సంగతులు అలాగున్నవో లేవోయని ప్రతి దినమూ లేఖనములను పరిశోధించుచూ వచ్చిరి". అపో 17:11

తీర్మానము:- వాళ్ళకు గౌరవమర్యాదలు గల క్రైస్తవ ఆత్మ లేదు. వారు లేఖనములను పరిశోదించి నిజాన్ని గ్రహించలేకపోయిరి.

**వాక్య పరీక్ష - 2**

ఎందుకొరకు సాయంకాలపు వెలుగువచ్చినది? ఈ సాయంకాలపు వెలుగు దేనికొరకు? పునరుద్దీకరించుట కొరకే... దేవుడు సాయంకాలపు వెలుగు ప్రకాశింపజేయుట వలన ఆయన పునరుద్దరింప జేయుచున్నాడు. ఈసంఘములో ఆయన పూర్తి స్వరూపము ఏర్పడియున్నది. -వధువు వృక్ష పునరుద్దరణ-74

**తీర్మానము :-**

సహో॥ ఎడ్ బిస్కల్ సహో॥ డోనిరీగన్ మరియు వారి అనుచరులు సంఘములో క్రైస్తవత్వము పునరుద్దరింపబడి, సంఘములో మానవుడు దానిని పొందడం అనే దేవుని సాధనను వారు నమ్మలేదు. లేదా పునరుద్దరణ అంటే వాళ్ళకు అర్థము కాలేదు.



3. వారి అలక్ష్యము చేత సాతానును ఆరాధించుచున్నారు.
4. వారి ఫలము మంచి చెడు అన్న మిశ్రమ చెట్టు నుండి వచ్చినది.

" ... అది మిశ్రమ వృక్షము. నేడు మనము జీవించుచున్న దినము చూడండి. ఆయన వధువును బయటకు పిలుచునప్పుడు వాక్యమును నిరాకరించుచూ చెడ్డగానున్న సంఘము కూడా మంచి చేయునట్లుగా చెప్పుకొనును"

-God of this evil age.115

**8. బబులోను నుండి బయటకు రమ్మని పరలోకమిపుడు ఆర్భటించుచున్నది:**

"... అటు తరువాత మహాధికారము గల వేరొక దూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని అతని మహిమచేత భూమి ప్రకాశించెను... మరియు ఇంకొక స్వరము పరలోకము నుండి ఇలా చెప్పగా వింటిని ప్రక 18:14 ఇప్పుడు ఈ స్వరము ఈ లోకమంతటా వెళ్లి బబులోను లోఉన్న జనులను బయటకు రమ్మని పిలచుచున్నది.

**9. క్రీస్తుబ్రెన్‌హాంకు ఈ దూత గురించి కలిగిన దర్శనము.**

**ఈ లోకములో అతి త్వరలో మన యొద్దకు ఒక గొప్ప వెలుగు దూత వచ్చి మనలను యేసుక్రీస్తు వద్దకు నడిపించును. గొప్ప పరిశుద్దాత్మ మనలను యేసువద్దకు నడిపించును.** దానిని గురించి ఆయనకు తెలియదు కాని ఈ దినములలో ఒక దినమున ఆయన ఇక్కడ ఉండును. దేవుడు ఆయనను తెలియజేయును. ఆయన తనను తెలియజేయవలసిన అవసరముండదు. దేవుడే ఆయనను తెలియజేయును. -Pergamean Church age.182

"…. నేను పైకి చూచినపుడు వేరొక దూత వచ్చెను. (ఎల్లపుడూ నాతో మాట్లాడే అతను నాప్రక్కన నిలబడియుండెను) వేరొక దూత పరలోకము నుండి దిగి వచ్చెను. అతని వద్ద వెలుగుచున్న ఒక దీపము ఉండెను. నా ప్రక్కన నిలబడిన దూత నన్ను తూర్పు వైపు త్రిప్పెను. నేను పైకి చూచినప్పుడు ఆ గొప్ప దూత చేతిలో ఆదీపము ఊపుచుండెను. ఆ వెలుగులో నేను చూచినప్పుడు గొప్ప జన సమూహము తప్ప వేరేదియూ కనబడలేదు." - South African trip experiences

**10. బబులోను నుండి బయటికి రమ్మని పిలచుచున్న ఈ గొప్ప వెలుగు దూత ఎవరు? అతడు నిజమైన బూరతో ఉన్న ఈ 7వ దూతా?**

"....లవోదికయ కాలముతో ఆ7వ దూత లేచినప్పుడు నిజమైన బూర ఊదుటకు మొదలు పెట్టును ... అతడు యుద్ధము ప్రకటించినపుడు వారు అబద్ధమును పలుకుచున్నారని వారితో చెప్పును. అది సత్యము కాదని చెప్పును. వారు మనుష్యులను మోసగించుచున్నారని చెప్పును. అతడు దానిని చెప్పినపుడు మీరు తప్పి పోకూడదు. అది తప్పిపోదు ఎందుకనగా అతడు (ఆదూత) దేవుని వాక్యముతో నిరూపించబడును. అది ఏమిటో మీరు ఖచ్చితంగా ఎరిగియుండ వలసి యున్నది. అతడు బబులోను నుండి వెలుపలికి రండని పిలిచినపుడు "నా ప్రజలారా దాని పాపములో పాలివారు కాకుండునట్లు దానిని విడిచి రండి" -అని చెప్పును దేవుడు అతని పంపెను దానిని తప్పి పోకండి". -Sir is this the time. 39

"... చివరి దినములలో ఏడవ కాలాంత మందు వర్తమానికుడు వచ్చినపుడు ఈ సంగతులు జరుగునని ఆయన వాగ్దానము చేసెను. ఆ ముద్రలు విప్పబడును. ఇప్పుడు వాటిని చూచు చున్నాము. అది ప్రభువు నామములో ఉన్నది. స్నేహితులారా నమ్మండి. బబులోను నుండి బయటకు రండి". - ముద్రలు. 223

**11. ఈ 7వ దూత ఏది మంచో, ఏది చెడో చెప్పడానికి దేవుని వలన ఏర్పరచబడి ఉన్నాడు.**

ఏది మంచో, ఏది చెడో చెప్పడానికి, ఈ కడవరి కాలములో సర్పముయొక్క అడుగు జాడ ఎక్కడ ఉన్నదో బయలు పడడానికి, అంత్యకాల సందేశమును ప్రసంగించుచున్న సేవకులలో దాగియున్న సర్పమును బయలు పరచడానికి, దేవుడు ఒక్కడినే ఏర్పరచియున్నాడు. ఆయన ఈ 7వ దూత.

"... ఈ ప్రత్యేకతను జరిగించుటకై ఒక దూత వచ్చుచున్నది, మంచి, చెడులను వేరు పరచునది ప్రభువు దూత తప్ప మరెవ్వరూ దానిని చేయలేరు. ఆయన ఒక్కడే ఏది మంచి ఏది చెడు అని చెప్పగలుగును. కడవరి కాలములో (ఆయన) దూతలను పంపునని దేవుడు చెప్పెను. ఇప్పటివరకూ పంపబడిన దూతలు కాదు కాని, కడవరి కాలములో పంపబడు దూత వాటిని వేరు చేయుటకు కూర్చును. ఇదే వచ్చుచున్న "కోత సమయమని" మనమెరుగుదుము. వాస్తవముగా దూత



87. "నా యందు విశ్వాసముంచు వాడు నేను చేయు క్రియలను చేయును" అని ఆయన చెప్పెను. ఈ సంగతులు చివరి దినములలో నెరవేరునని ఆయన వాగ్దానము చేసెను. ఇప్పుడు ఆయన ఈ సంగతులు బయలు పరచు కాలములో యున్నాడు. వచ్చి భోజనము చేయుడి సహోదరుడా దానిని తప్పి పోవద్దు. విందుకు ఇవ్వబడిన ఆహ్వానమును తిరస్కరించుట ద్వారా ఈ బోధకులు ఇప్పటికే " పశువు ముద్రను" ధరించి యున్నారు''. "--- నేను దీనిని మనిషికి (సంఘమునకు) వర్తింపజేయుచున్నాను. "--- మనము సువార్తను వినుచున్నాము. అది సత్యమని ఎరిగి యున్నాము. కాని దానిని మనము తిరస్కరించి దాని ప్రకారము నడవ దానికి నిరాకరించుచున్నాము. కాబట్టి మనము పశువు ముద్రను ధరించుకొనుచున్నాము".

-Is your life worthy of Gospel 39, 61

88. ప్రజలు పశువు ముద్రను ధరింతురు...చాలా యోగ్యులైన ప్రజలు. వారు ఏమి చేయుచున్నారో వారికే తెలియకుండా వారు ఆ పశువు ముద్రను వెంబడించెదరు. -Turn on the light 8

"మరియుఈ నవీన సంఘటనలు త్వరత్వరగా మనముందు నుండి తొలగిపోవుచుండును. ఒక దినము మనము ఏమియూ పొందకుండగనే పశువు ముద్రలో ముద్రించబడెదము. -Modern events made clear by Prophocy 11

క్రీస్తుబ్రెన్‌హాం యొక్క పరిచర్య ఏమిటంటే యేసుక్రీస్తు నిజమైనవాడు. ఆయన వాక్యము సత్యము అని నిరూపించుట. ఇప్పుడు సహో॥ థామస్ పరిచర్య ఏమిటంటే క్రీస్తుబ్రెన్‌హాం జీవముగల క్రీస్తు, ఆయన వాక్యము సత్యము అని నిరూపించుట ...ఆమెన్...ఆమెన్.

**89. గమనించండి మరియు జాగ్రత్తగా ఉండండి.**

"---ఈ కాలములో క్రీస్తువిరోధి అభిషేకము చాలా పరిపూర్ణముగా ఉండుట వలన ఏర్పరచబడిన వారిని కూడ మోసగించును.

అబద్ధ బోధకులైన సహో॥ ఎడ్బిస్కల్ మరియు డోని రీగన్ గురించి జాగ్రత్తగా ఉ ఒండండి!

**90. ఆధునిక సంఘటనలు ప్రవచనముల ద్వారా స్పష్టమైనవి.**

రెండు సంవత్సరాల క్రితము మద్రాసులో కూటములు జరపడానికి సహో॥ ఎడ్బిస్కల్ మరియు డొనిరీగన్ సేవకుల తోను, సహాయకుల తోను వచ్చియుండిరి. ఆ

కుమార్తెను మోసము చేయుటకు అతడు ప్రయత్నించును ఆచారముల ద్వారా ఆమెను సంకరము చేయుటకు వాడు ప్రయత్నించును.

-ఏడు సంఘకాలాలు 175

ఇప్పుడు వాక్య పరీక్ష చాలా స్పష్టముగా ఏమి చెప్పుచున్నదంటే అంత్య కాల సందేశమును బోధించు బోధకులు సర్పము యొక్క అడుగు జాడ చివరిలో మృగములుగా మార్చబడిరి. మరియు వారు దుష్టులుగా ఉన్నారు.

85. అడుగు జాడ ప్రారంభములో సర్పము ఒక మృగముగా ఉండినది. ఈ మృగము ద్వారా సాతాను మాట్లాడి దేవుని వాక్యమును వక్రీకరించి హవ్వను మోసపరిచినది. ఇప్పుడు చివరి కాలములో అంత్య కాల సందేశములో నుండు అనేకులు అడుగు జాడ అంతములో మృగములుగా మార్చబడియున్నారు. వీరి ద్వారా సాతాను మాట్లాడి క్రీస్తుబ్రెన్‌హాం యొక్క పరిపూర్ణ వాక్యమును వక్రీకరించి అనేకులను భ్రమలోనికి నడిపించుచున్నాడు.

86. ఈ సంపుటికలో సహో॥ ఎడ్బిస్కల్ మరియు సహో॥ డోనీరీగన్ ఇచ్చిన అధికార పూర్వకమైన వివరణపై వాక్య పరీక్ష జరిపి, వాక్య పరీక్ష్య తీర్మాణమును ఇక్కడ వ్రాయుచున్నాము.

వచ్చే సంపుటికలో ఈ క్రింద తెలిపిన అంత్యకాల సందేశ బోధకులు ఇచ్చిన అధికార పూర్వకమైన వివరణపై జరిపిన వాక్య పరీక్షను వ్రాసెదము.

1. సహో॥ ఇవాల్డ్ ఫ్రాంక్ --- పశ్చిమ జర్మని
2. సహో॥ లియోన్ లాంగ్ --- ఇంగ్లాండు
3. సహో॥ ఆండి స్టెవెన్స్ --- ఇంగ్లాండు
4. సహో॥ లోని జెంకిన్స్ --- అమెరికా
5. సహో॥ జార్జిస్మిత్ Belivers International USA
6. సహో॥ రాయ్ మహాదియో Voice of God Newyark USA

ఇంకా చాలా మంది బోధకులు క్రీస్తుబ్రెన్‌హాం యొక్క సంపూర్ణ వాక్యమును వక్రీకరించండం వల్ల దేవుని తీర్పునకు వరుసలో నిలబడియున్నారు.

ఈ అంత్యకాల సందేశ బోధకులు క్రీస్తుబ్రెన్‌హాం పరిపూర్ణ వాక్యమును వక్రీకరించడానికి అధికార పూర్వక వివరణలు ఇవ్వడమే కాకుండా వారు దేవుని రాజ్యములో ఇచ్చు గొప్ప విందుకు క్రీస్తుబ్రెన్‌హాం ద్వారా ఇవ్వబడిన ఆహ్వానము తిరస్కరించిరి.



అని చెప్పబడిన దానికి " వర్తమానికుడు" అని అర్థము. -బేధమైన విత్తనము. 19

**12. దేవుని వలన పంపబడిన దూత ఏది మంచి ఏది నిజము, ఏది అబద్ధమైనది అని చెప్పుచున్నపుడు ఈ శ్రేష్ఠమైన సహోదరుల గురించి జాగ్రత్తగా ఉండమని నిజమైన దేవుని విత్తనములను హెచ్చరించుచున్నాను.**

సహో॥ ఎడ్బిస్కల్ మరియూ సహో॥ డొనీ రీగన్, నాకు ఎవరి మీద ఎలాంటి చేదు లేదు. ఈ సహోదరుల మీద నాకు గౌరవము మర్యాద కలదు ఎందుకంటే వారు అంత్యకాల సేవకులు కాబట్టి వాళ్ళు రెండేళ్ల క్రితం మద్రాసుకు కూటములు జరుపుటకు వచ్చినపుడు మా ఉన్నత సంఘ విశ్వాసులు దేవుని ప్రేమను, గౌరవమును ప్రదర్శించుటకు మరియు క్రీస్తుబ్రెన్‌హాం సందేశమును భారతీయ భాషలో ముద్రించుటకు సహో॥ ఎడ్‌బిస్కల్ గారికి ఒక పూల గుత్తిని బహూకరించిరి.

13. కానీ వాక్య పరీక్ష ఏమి చూపిస్తున్నదంటే వారి ఫలము మిశ్రమ చెట్టు అయిన మంచి, చెడు చెట్టు నుండి వచ్చినది.

"...గమనించండి మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షములో హవ్వ పాలి భాగము పొందినట్లు గా సాతాను అది మిశ్రమ (కలగూర) వృక్షము.

నేడు మనము జీవించుచున్న దినము చూడండి. ఆయన వధువును బయటికి పిలిచినపుడు, వాక్యమును నిరాకరించుచు చెడ్డగా ఉన్న సంఘము కూడా మంచి చేయు చున్నట్లుగా చెప్పుకొనును. మిశ్రమ చెట్టు ఇక్కడ చూడండి ఒకే ఒక వాక్యము నిరాకరించుచున్నారు. చనిపోవుటకు నీవు చేయునదంతా అదే, ఒకే ఒక్క వాక్యము మార్చబడుట వలన మొత్తము పథకము నాశనమగుచున్నది" -God of this evil age.115

14. "... అయిననూ అది మిశ్రిత వృక్షమే సాతాను చెట్టు మిశ్రమ చెట్టు నుంచి మంచి చెడులను ఆమె సాతాను నుండి తీసికొన్నది. మేము నిశ్చయముగా వాక్యము నమ్ముతాం కాని అంతాకాదు "హవ్వకూడా వాక్యము నమ్మింది సాతాను తనచెట్టును తీసికొని దానిని కొద్దిగా వక్రీకరించింది దానికిని ఒక మాట చేర్చినా, అందులో నుండి ఒకటి తీసివేసినాగాని" అన్న మాట అందుకొరకే. గుర్తుంచుకొనండి బైబిలులో క్షమింపబడని పాపము మూడు సార్లున్నది. అది సత్యమని నిరూపించబడిన తరువాత దాని అర్థమునకు ఒకటి చేర్చినా గాని క్షమించబడదు. ఏదేను తోటలో ఒక్క మాట చేర్చినందుకు మరణము సంభవించెను. బిలాము కూడ

ఆ విధముగానే ఒక్కమాటను కలిపెను. దానికై ఎన్నడూ ఇశ్రాయేలును దేవుడు క్షమించ లేదు. అందరూ అరణ్యములో నశించి పోయిరి. ఇద్దరు మాత్రమే దేవునిచే బయటకు రాగలిగిరి. వారు నిత్య ఎడబాటు పొందిరి. అది క్షమించబడని పాపము. మరెన్నడూ క్షమించబడలేదు. సాయంకాల వెలుగు పిల్లలారా! దాని నుండి పారి పొండి. ఒక శాఖగుర్తును ధరించుట మృగపు ముద్రయే.

-God of this evil age.115,142 -145.

15. ఈ సహోదరులు సహో॥ ఎడ్విస్కల్ మరియు సహో॥ డోనీ రీగన్ అంత్య కాల సందేశమును పేరు క్రింద, క్రీస్తుబ్రెన్హాం యొక్క వాక్యమును వక్రీకరించి సందేశములో కొంత బాగాన్ని నిరాకరించి ప్రజలను గొప్ప భ్రమ (మాయ) లోనికి నడిపించి, బబులోనుకు వెళ్ళునట్లు చేయుచున్నారు. వీరు ప్రజలను పశువు ముద్ర ధరించునట్లు చేయుచున్నారు. ప్రజలను దేవుని నుండి నిత్యముగా వేరు పరచి సర్వనాశనము చేయుచున్నారు. ఈ విధంగా ఈ సహోదరులు అనేక మంది రక్తాన్ని తమచేతుల్లో తీసుకొనుచున్నారు. ఇప్పుడు పరలోకము దానిని వారి నుండి తీసికొన బోవుచున్నది.

"... ఒక వర్తమానికుడు పంపబడినపుడు అతని ఒక్క వాక్యమును సందేహించడం లేక అపార్థం చేసుకొంటే అది దేవుని వద్ద నుండి నిత్యముగా వేరుపరచి సర్వనాశనము చేయును. వర్తమానికుని వాక్యమును అపార్థం చేసికోవడం వల్ల."

-అంత్యకాల సువార్త 71

16. **సర్పము యొక్క అడుగు జాడ సందేశము యొక్క ఉద్దేశము:**

**సర్పము యొక్క అడుగు జాడ పైన సందేశము ఇవ్వడానికి కారణము:**

1. దేవుడు నన్ను దూతగా ఏది మంచి ఏది చెడు అని చెప్పడానికి మరియు మాయ (భ్రమ)ను సాధారణమైన రీతిలో వివరించుట వలన, ప్రతియొక్కరూ దానిని సులభముగా అర్థము చేసికొనుటకు పంపిఉన్నాడు.

2. రెండవది అంత్యకాల సందేశ సేవకులు మరియు విశ్వాసుల మధ్య ఉన్న సర్పము యొక్క అడుగుజాడను బయలు పరచడానికి.

3. మూడవది. అంత్యకాల సందేశ ప్రసంగీకులు మరియు వారి అనుచరుల మధ్య దాగియున్న సర్పము యొక్క అడుగు జాడను బయలు పరచడానికి.

4. నాల్గవది నిజమైన విత్తనములను బబులోను నుండి బయటకు లాగి వారిని ఎత్తుకొనబడుటకు సిద్ధముగా వున్న ఇంకొక ఎఫెసు సంఘమైన సీయోనుకు నడిపించడానికి.



వారు ఒక నిజ ప్రత్యక్షతను పొందిన యెడల దానిని వారు దేవుని ఆత్మ ద్వారా వివేచించి క్రీస్తు విరోధి ఆత్మను ఎదిరించును. **ఆమె ముందు సాతాను శక్తి హీనమగును.** - ఏడు సంఘకాలములు 15,16

82. ---- ఒక్కొక్కప్పుడు అది వాడియైన కత్తి అంచువలె మంచికి చెడుకు వ్యత్యాసముండును. దేవుని యొక్క ప్రతి వాక్యముగా వుండవలెను. ఇంచుమించు ప్రతి వాక్యము కాదుగాని ప్రతి వాక్యము... ఈ కాలములో క్రీస్తు విరోధి ఆత్మ అభిషేకము చాలా సంపూర్ణముగా ఉండుట వలన అది ఏర్పరచబడిన వారిని కూడా మోసము చేయును. వారు చెడు వైపుకు పడిపోయెదరు. దానిని వారు గమనించరు జాగ్రత్తగా ఉండండి. -Trying to do God a revice

83. "--- ఈ ప్రత్యేకతను జరిగించుటకై ఒక దూత వచ్చుచున్నది. మంచి చెడులను వేరుపరచుటకు ప్రభువు దూత తప్ప మరెవరును దానిని చేయలేరు. ఆయన ఒక్కడు మాత్రమే ఏది సరైనది ఏది సరికానిది తెలియజేయబోవుచున్నాడు. కడవరి కాలములో తన (ఆయన)దూతలను పంపుదునని దేవుడు చెప్పెను. ఇప్పటి వరకు పంపిన దూతలు కాదు. కాని కడవరి కాలములో పంపబడిన దూత వాటిని వేరు చేయుటకు కూర్చును. ఇదే వచ్చుచున్న కోత సమయము అని మనమెరుగుదుము. వాస్తవముగా దూత అని చెప్పబడిన దానికి "వర్తమానికుడు" అని అర్థము

**84. అసత్యము నుండి సత్యమును అబద్ద బోధకుని నుండి నిజమైన బోధకున్ని - క్రూరమైన తోడేళ్ళను ఈ అంత్య కాలమున ఎలా వేరు పరచడం?.**

దేవుడు దానిని గూర్చి హెచ్చరించి యున్నాడు. మత్తయి 24లో చెప్పబడిన విధముగా ఆ రెండు ఆత్మలు ఒకదానికొకటి చాలా దగ్గరగా ఉండును. ఏర్పరచబడిన వారు మోసపోరు కనుక వారు దానిని వేరుపరిచి చెప్పెదరు.

ఈ రెండు ఆత్మలను ఎట్లు మీరు గ్రహించెదరు? వాటికి వాక్య పరీక్షను ఇవ్వండి. వారు ఆవాక్యమును చెప్పని యెడల దుష్ట సంబంధులే. దుష్టుడు మొదటి ఇద్దరు పెండ్లి కుమార్తెలను మోసము చేసెను. ఈ చివరి పెండ్లి

"దేవుని మర్మము, దేవుడనగా ఏమిటి? దేవుడెవరు?

- సాయంకాల వర్తమానికుడు 78

ముద్రింపబడిన గ్రంథమును తీసుకొన్న వధింపబడినట్లుండిన గొఱ్ఱెపిల్ల ముద్రలను విప్పిన క్రీస్తుబ్రెన్‌హాంను సూచించును.

" -- ఆ గ్రంథ మందు చివరగా ఎవరిపేరు ఉండెనో ఆ వ్యక్తి విమోచింపబడిన వెంటనే ఆ గొఱ్ఱె పిల్ల ముందుకు వచ్చి గ్రంథమును తీసికొనెను. **ఆకార్యమును నేనే చేసితిని.**

- చెరలో వున్న అత్మలు 25

ఇప్పుడు క్రీస్తుబ్రెన్‌హాంను. దేవుడు తెలిసికొన్న స్థలము మరియు నిత్యం ఆరాధించు స్థలము.

**80. ఓ! పెండ్లి కుమార్తె అంత్యకాల సందేశ విశ్వాసుల మధ్య లేచిన ఆకలి గొన్న తోడేళ్ళ గురించి జాగ్రత్తగా ఉండండి.**

అంత్యకాలము గొప్పభ్రమ కాలము -- మత్తయి 24 ప్రకారము అన్ని కాలములలో అది మిక్కిలి మోసగించు కాలము. ఏదేను నుండి అన్ని కాలములు మోసగించు కాలములుగా వున్నవి కాని ఈ కాలము వలే మోసమైన కాలము వేరొకటి లేదు

-God of this evil age 34.

దుష్టుడు మొదట ఇద్దరు పెండ్లి కుమార్తెలను మోసము చేసెను. ఈ చివరి దినపు పెండ్లి కుమార్తెను మోసము చేయుటకు ప్రయత్నించును ఆచారముల ద్వారా ఆమెను సంకరము చేయుటకు వాడు ప్రయత్నించును.

81. పడిపోనటువంటి పెళ్ళి కుమార్తె క్రీస్తు బ్రెన్‌హామ్ సందేశము ద్వారానే ఎత్తుకొనబడుటకు విశ్వాసము కలుగును. మరియు ఆకలి గొన్న తోడేళ్ళు కూడా అంత్యకాల సందేశ విశ్వాసులలో కలరు. వీరు క్రీస్తుబ్రెన్‌హాం సందేశమును వక్రీకరించి వారిని మానవుడు చేసిన సిద్ధాంతము ద్వారా సంకరము చేయుచున్నారు. "--క్రీస్తు విరోధి యొక్క ఆత్మ సంఘములోనికి వచ్చి దానిని ఎట్లు చేసెనో అది నులి వెచ్చగాను శక్తి హీనము గాను, నామకార్థముగాను ఎట్లుమారునో ప్రకటన గ్రంథము చూపించుచున్నది. అది సాతానును బయట పెట్టి వాని క్రియలను తెలియజేయును. (దేవుని జనులను నాశనము చేయుటకు కుట్రపన్ని దేవుని వాక్యమును విలువ లేనిదని చెప్పుటకు ప్రయత్నించును) -- క్రైస్తవ సంఘము యొక్క నిర్మాణములో యున్న ఈ రెండు ఆత్మల యొక్క ఉనికిని వారు గుర్తించి



5. చివరిగా అంత్యకాల సందేశములో ఉన్న సేవకులను యధార్థమును గుర్తించునట్లు చేసి, వారు క్రీస్తుబ్రెన్‌హాం యొక్క పరిపూర్ణమైన వాక్యమును వక్రీకరించడం వల్ల వారి మీద వచ్చిన కోపాగ్నిని వారు గ్రహించునట్లు చేసి దేవుని తీర్పు వారిని తాకక ముందే వారిని హెచ్చరించుచున్నాను.

**17. నేను వాక్య పరీక్షను మరియు దాని తీర్మానము వివరించుటకు ముందు ఈ సహోదరుడు థామస్ ఎవరనియు, దేవుని గొప్ప విమోచన పథకములో అతని అధికారమేమిటనియు తెలియచేయాలనుకొంటున్నాను.**

ఇప్పుడు అన్నీ ముగించ బడినవి!

ఇప్పుడు ఇది అగ్నిపడు సమయము!

ఇప్పుడు నా సందేశము ప్రకారము పరలోకము నుండి అగ్ని పడినపుడు దేవుడు తన రెండవ ఏలియాను భారత దేశ తూర్పు భాగాన తమిళనాడు, వెల్లూరు సంఘములో ఉంచియున్నాడని ఈలోకము గ్రహించుకొనును.

**18. ఇప్పుడు దేవుని కోత ముగించబడినది.**

"కోత యుగ సమాప్తి"

కోత యుగములో యున్న "నియమములకు" ముగింపు !

కోత దేవుని యొక్క విమోచనకు ముగింపు!

కోత సంఘ కాలములకు ముగింపు!

సంఘ కాలముల ముగింపు విశ్వాసమునకు ముగింపు!

విశ్వాసమునకు ముగింపు, అవిశ్వాసమునకు ముగింపు!

19. ఇప్పటివరకు విశ్వాసము కలిగిన దేవుని జనులు దేవుని అర్థము చేసికొనిరి. ఇప్పుడు విశ్వాసము ముగింపబడినది. కావున ఈ లోకములో ఉన్న ప్రతి ఒక్కరు దేవున్ని ఆయన పథకమును అర్థము చేసికొనునట్లు దేవుడు తనను ఈ లోకమునకు ప్రకటించ బోవుచున్నాడు.

**20. ఇప్పుడు ఇది ఎత్తుకొనబడుటలో వెళ్ళు సమయము.**

ఎత్తికొనబడుటకు ముందు దేవుడు సమాధి కావింపబడి మూడవ దినమున క్రీస్తుబ్రెన్‌హాం యొక్క సాయంకాల సమయపు పునరుథానమును, సీయోను కొండ బలపరీక్ష ద్వార ఈ లోకమునకు నిరూపించి మరియు క్రీస్తు బ్రెన్‌హాం మే

రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు అని ఈలోకమునకు ప్రకటించ బోవుచున్నాడు.

**21. ఇప్పుడు సంఘమునకు పంపబడిన ఏలియా ఈ లోకమునకు తనను బయలు పరచు సమయమాసన్నమైనది.**

ఏలీయా ఏవిధంగా కర్మేలు పర్వత బల నిరూపణకు ముందు తనను బయలు పరచు కొనెనో అదే విదముగా సంఘమునకు పంపబడిన రెండవ ఏలియాను సీయోను కొండ బలపరీక్ష ద్వారా ఈ లోకమునకు బయలు పరచును.

-The mountain show down

..... దేవుడు నిర్ణయించిన కాలములో చివరి దినపు వర్తమానికుడు ప్రత్యక్షమగును.... మలాకీ ప్రకారము ఏ సమయము లోనైనా ఆయన రావచ్చును. అతడు వాక్యమునకు అంకితమై యుండుటను మనము చూచెదము. అతడు ఖచ్చితముగా కనబడును (వాక్యములో చూపబడిన ప్రకారం ప్రకటన 10:7) అతని యొక్క పరిచర్యను దేవుడు నిరూపించును. ఏలియావలె అతడు సత్యమును బోధించి సీయోను కొండ బలనిరూపణకు సిద్దముగా యుండును.

**22. ఈ ఏలియా క్రీస్తుబ్రెన్‌హాంగా వుండలేదు.** ఎందుకంటే క్రీస్తుబ్రెన్‌హాం పరిచర్యలో బలనిరూపణ జరుగలేదు. ఈ ఏలియా సంఘమునకు పంపబడిన రెండవ ఏలియాను సూచించుచున్నది, ఇతని గూర్చిన వివరములు-మలాకి 4:5,6; ప్రకటన 10:1-7లో నున్నది.

23. ప్రభువైన యేసుక్రీస్తు కూడ ఏలియా గూర్చి చెప్పియున్నాడు.

యేసు క్రీస్తు వారికి ఇలా చెప్పెను" ఏలియా వచ్చి సమస్తమును చక్కబెట్టుట అను మాట నిజమే"

-మత్తయి 17:11

క్రీస్తుబ్రెన్‌హాం పరిచర్యలో సంఘము చక్కబెట్టుకొనునను కార్యము జరుగలేదు. అతడు సంఘములో తన్ను తాను బయలుపరచు కొన్నపుడు.... **ఈ గొప్ప ఏలియా, ఏలియా వలె తన్ను తాను బయలు పరచు కొన్నప్పుడు సంఘము విముక్తి పొందుటకు సిద్దముగా ఉండును**... అతను అక్కడకు వచ్చి దేవుడెవరని నిరూపించెదము" అనెను. ఏలియా సంఘమును విడిపించెను. -లవ్వదికయ సంఘ కాలము. 104

24. బాప్తీస్మమిచ్చు యోహను యేసుక్రీస్తు ముందు దూతగా వచ్చినపుడు లేఖనములో తన యొక్క గుర్తు నెరిగియుండెను.



76. "ఇప్పుడు మనము చివరి దినములందు జీవించుచున్నాము ఈ సమయమునకు వాగ్దానము చేయబడిన కార్యములను గమనించండి.

"గమనించండి ఈ నాయకత్వము ఈ దినము మన ప్రతి ఒక్కరిని ఎదుర్కొనుచున్నది-- అదే కార్యము ఈ రాత్రికి నిన్ను ఎదుర్కొనును"

"నిత్య జీవపు నాయకత్వము ను తిరస్కరించుట మరణానికి సంబందించిన కార్యము. -న్యాయకత్వం 268, 152, 147

77. ఈ అబద్ద బోధకులు క్రీస్తుబ్రెన్‌హాంతో ఉన్న సంభంధము మరియు దగ్గర స్నేహితము మరియు ఆయనతో పాటు వేటకు వెల్లడం ఈ కార్యముల ద్వారా వీరు తమకు అధికారము కలదని అనుకునుచున్నారు.

ఈ అబద్ద బోధకులకు దేవుని పిలుపు లేదు మరియు వారిలో పరిశుద్దాత్మ లేదు. పరిశుద్దాత్మ క్రీస్తుబ్రెన్‌హాం ద్వారా మాట్లాడిన తన స్వంత వాక్యమును తిరస్కరించదు లేక వక్రీకరించదు.

క్రీస్తుబ్రెన్‌హాం యొక్క పరిపూర్ణ వాక్యమును వక్రీకరించడం ద్వారా ఈ అబద్ద బోదకులు ప్రజలను **విరిచి మరియు ఆఖరి దేవుని కదలికను** చూడనివ్వకుండా గ్రుడ్డివారిగా చేయుచున్నారు.

78. ఆదికాండం నుండి ప్రకటన వరకు బైబిలులో సహో॥ థామస్ గురించిన గురుతు అనేక చోట్ల కలదు. కానీ సమయము మరియు స్థలము తక్కువగానున్నది. ఆది కాండములో ఎలియాజరు సహో॥ థామస్‌ను సూచించుచున్నాడు. సహో॥ థామస్ ఉరుముల రహస్యములను బయలు పరచిపెండ్లి కుమార్తెను పెండ్లి కుమారుడైన క్రీస్తుబ్రెన్‌హాం కు సిద్దము చేసి ఒక్క చోటికి చేర్చెను.

ఇస్సాకు వాగ్దానపు కుమారుడైన క్రీస్తుబ్రెన్‌హాంను సూచించుచున్నాడు.

ప్రకటన గ్రంథములో అపోస్తలుడైన యోహాను ఎత్తబడు సంఘమును సూచించుచున్నాడు.

యోహాను ఎత్తబడు సంఘమునకు మాదిరి (ప్రకటన అద్యా 4)

79. యోహానుకు ప్రకటన గ్రంథమును బయలు పరచి, ఆరాధించబడుటను తిరస్కరించి -- దేవుని ఆరాధించు (ప్రకటన 19:10, 22:8,9) అని చెప్పిన ప్రవక్త, దేవుని రహస్యములను పెండ్లి కుమార్తెకు బయలు పరచిన సహో॥థామస్‌ను సూచించుచున్నాడు.

నియమింపబడిన వాడు. ఇప్పుడు భారత దేశములో తూర్పున దేవుడు సామాన్యమైన రీతిలో మనుష్యకుమారుడైన క్రీస్తుబ్రెన్‌హాం ను బయలు పరచుచున్నాడు.

**73. దేవుడు గడచిన కాలములో ఏమిచేసెనో దానినే ప్రజలు నమ్మెదరు వారు భవిష్యత్తులో జరుగబోవు కార్యములను ఎదురు చూసెదరు. కానీ ఇప్పుడు ఏమి జరుగుచున్నదో దానిని అర్థము చేసుకొనుటకు తప్పి పోవుదురు.**

ఆయన తన్ను బయలు పరచుకొనుతీరును బట్టియే అనేకులు తప్పి పోవుదురు. మానవులకు దేవుని గూర్చి స్వంత అభిప్రాయములు ఉండును. దేవుడు ఎట్లుండునో, ఏమి చేయునో వారు ఊహించెదరు. నేను చాలా సార్లు చెప్పినట్లు మానవుడు మానవుని గానే వున్నాడు. దేవుడు చేసిన దానిని గూర్చి మానవుడు ఎల్లప్పుడు దేవుని స్తుతించును. ఆయన చేయ బోవు దాని కొరకు ఎదురుచూచును. కాని ఇప్పుడు చేయుచున్న దానిని అలక్ష్యము చేయును. - ముద్రలు - 20

74. ఈ అబద్ద బోధకులు తమ యొక్క ఆహంకార ఆత్మ వలన సహో॥ థామస్ ద్వారా దేవుని యొక్క కడపటి మరియు చివరి కదలికను గ్రహించలేకపోయిరి.

--- మీ చివరి అడుగు మీరు వేయునపుడు ఎవరో ఒకరు మిమ్మును నడిపింతురు. ఎవరో ఒకరు నడిపించవలెను. -నాయకత్వము 4.

ఈ అబద్ద బోధకులు దేవుడు ఏర్పరచిన నాయకత్వమును అలక్షము చేయడము వలన వారు చేసిన గొప్ప పనులు వ్యర్థముగా వున్నవి. దేవుడు చేస్తున్న దానిని గుర్తింపక పోవడము వలన దేవుడు వారిని తిరస్కరించెను.

75. "--- ఆయన మానవులు కల్పించిన పద్దతులు దేవోపదేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుదురు" అనెను. ఇప్పుడు ఆలోచించి చూడండి! దేవునికి నిష్కపటమైన ఆరాధన చేయబడినా కూడా (నిష్కపటమైన హృదయముతో) అది వ్యర్థముగా వున్నది. అది ఏదేను తోటలో కయినుతో ఆవిధముగా ఆరాధింపబడినది. నిష్కపటమైన ఆరాధన, కానీ తిరస్కరింప బడినది. మిక్కిలి దైవికమైన ఆరాధన కాని తిరస్కరింపబడినది. దేవుని చిత్తము లేకుండా ఆయనకు సేవ చేయుట ..... ఇది వింతగా కనబడుచున్నది. కాని దేవుడు ఇచ్చినమార్గములో, దేవుడు దానిని చేయు రీతిలో మనలను మనము అర్పించవలెను... అది సరిగ్గా ఉన్నదని మనకు కనబడితే కూడా అది దేవుని యొక్క వాక్యము ప్రకారము లేకుంటే అది వ్యర్థము" -న్యాయకత్వం111, 112.



1. ...అందుకతడు ప్రవక్తయైన యెషయా చెప్పినట్లు నేను ప్రభువు త్రోవను సరాళము చేయుడి అని అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము.
-యోహాను 1:23 ; యెషయ 40:3.

2. ...నేను క్రీస్తును కాను ఆయన కంటే ముందుగా పంపబడిన వాడను.
-యోహాను 3:28: మలాకి 3:1.

25. బాప్తీ స్మమిచ్చు యోహాను లేఖనములో తన గుర్తును ఎరిగియున్న విధముగా, పరిశుద్ద గ్రంథములో ఆదికాండము నుండి ప్రకటన వరకు నా గుర్తును ఎరిగి యున్నాను. మరియు క్రీస్తుబ్రెన్‌హాం తన సందేశములో నా గురించియు నా పరిచర్య గురించి చెప్పియున్నారు. నా యొక్క పరిచర్యను తప్పిపోకండి అని హెచ్చరించి యున్నాడు. క్రీస్తుబ్రెన్‌హాం నా పరిచర్యకు పునాది వేసియున్నాడు.

26. "...ఓ నేను వాటిని ప్రజలకు కొని పోవలెనని ఆసించుచున్నాను ఖచ్చితముగా... తప్పిపోకండి. ఈ సమయములో దయచేసి తప్పిపోకండి. నేను మిమ్మును విడిచి పెట్టు సమయము వచ్చినది. తప్పిపోవద్దు. మీరు ముందు వినుచుండినట్లే దీనిని వినండి. ఈ ముద్రలు ఆగ్రంథ మందు వ్రాయబడిన మర్మములన్నియూ పూర్తి చేయబడును. అతడెవరైనను కావచ్చును. అదేమైననూ కావచ్చును దేవుని వాక్యము తప్పిపోదు".
-అయ్యలారా ఇదే నా ఆ సమయము. 38.

28. ...ఎలాంటి అవకాశము తీసుకోకండి స్నేహితులార ఒకటి జరుగనై యున్నది. ఎందుకో ఎప్పుడో నాకు తెలియదు. ఏమి జరుగనై యున్నదో నాకు తెలియదు. కాని అది జరుగవలసి యున్నది. ఎందుకనగా ఇప్పుడే ఆయన దానిని బయలు పరచుచున్నాడు. చివరి దినములలో ఏడవ సంఘకాలాంత మందు వర్తమానికుడు వచ్చినపుడు ఈ సంగతులు జరుగునని ఆయన వాగ్దానము చేసెను. ...విప్పబడిన ముద్రలు బయలు పరచబడి ఉండును. -ముద్రలు223

29." నా యందు విశ్వాసముంచు వాడు నేను చేయు క్రియలు చేయును అని ఆయన చెప్పెను ... ఇప్పుడాయన సంగతులను బయలు పరచు కాలములో యున్నాడు "వచ్చి భోజనము చేయుడి" సహోదరుడా! దానిని తప్పిపోవద్దు "
-ముద్రలు112

30. "మూడు కార్యములు నాకు సంభవించ వచ్చును. ఇది నా మార్గము అంతముగా నుండి ఇంకొకరు భాద్యత తీసుకొనవచ్చును. ఆయన దానిని తీసికొనుటకు నేను ఆయన కొరకు మార్గము తెరచియున్నాను. ప్రసంగించుటకు వచ్చు అతడు వాక్యములో స్థిరముగా ఉండి "పిల్లల విశ్వాసమును తిరిగి తండ్రుల వైపుకు త్రిప్పును" ...రాబోవు ప్రవక్తకు పునాది వేయుటకు దేవుడు నన్ను ఉపయోగించుకొనుచున్నాడని నేను నమ్ముచున్నాను"

-Take side with Jesus 62,64

**31. ఈ సమయములో క్రీస్తుబ్రెన్‌హాం ఇక్కడ ఉన్నట్లైతే :**

అతను సంఘానికి నన్ను చూపిస్తూ ఇలా చెప్పే వాడు "గమనించండి భారత దేశము తూర్పు వైపున తమిళనాడులో వెల్లూరుకు చెందిన సహో॥ థామస్సే ప్రవక్త అతని గురించే నా యొక్క అనేక సందేశములలో చెప్పియున్నాను ఆయన కొరకే నేను పునాది వేసియున్నాను. మీరు ఎత్తికొనబడుటలో వెళ్ళుటకు ఆయనకు చెవి యొగ్గండి.

ఇప్పుడు అతని జీవము కలిగిన వాక్యము నన్ను చూపించుచున్నది... నేను వేచియుంటిని. నేను ఆసించితిని. ఏదైనను ఒకరోజు నేను చెప్పిన ఆ గొప్ప ప్రవక్తయైన ఏలియా వచ్చును అని ఎదురు చూపులతో విశ్వసించుచున్నాను. నేను ఎల్లప్పుడూ విశ్వసించి రంగములో వచ్చు ఆ వ్యక్తిని చూచుటకు నేను బ్రతికి యుందునని తలంచేవాడిని. అప్పుడు నా చిన్న సంఘముతో "సహోదరులారా మనము ఎదురుచూచిన వ్యక్తి ఈయనే అని చెప్పుదును. ఆయన కోసం కాచుకొని ఉంటిని. అది ఇప్పటికి జరిగి పోయి ఉంటే నేను ఇక్కడి నుండి - " సహోదరులారా ఇదే ఆయన" అని చెప్పెదను. చూడండి సంఘము ఆ విదమైన స్థితిలో ఉండుటను చూచుటకు నేను ఆశించుచున్నాను".

-Take side with Jesus 35.

**32. సబీలోకనియాన్‌లో క్రీస్తుబ్రెన్‌హాం స్వీకరించిన ఖడ్గము ఇప్పుడు సహో॥ థామస్ చేతిలో ఉన్నది.**

" ప్రభువా నాకు సహాయము చేయమని ప్రార్థించుచున్నాను. ప్రభువా నా ఆయుష్షు తరిగి పోవుచున్నది. ఇంకా నాదినములు ఎన్నో లేవని నేనెరగుదును... నేను నిద్రించు సమయము వచ్చును... ఓ దేవా! ఈ పాత ఖడ్గమును మరొకరికి



దీనిని అర్థము చేసుకొనుటకు ఎలాంటి ప్రత్యక్షత గాని విద్యగాని అవసరములేదు.
70. తొక్క (పొట్టు) కోత కాలము నందు మాత్రము కనబడును కాబట్టి తొక్క నుండి బయటపడిన మనుష్యకుమారుడు యేసుక్రీస్తు కాదు. ఎందుకంటే భూమిలో (వెళ్ళిన) పాతబడిన మనుష్యకుమారుడు యేసుక్రీస్తు.

"--అతడు తన్ను తాను బయలు పరచుకొనెను ఏమిటి? మనుష్యకుమారుడు భూమిలో వెల్లిన విత్తనము" సందేశము అర్థము చేసుకొన్నారా? గ్రీకులు "యేసును చూసెదమని" ఆయనతోఅనిరి. ఆయన "విత్తనము భూమిలో నాటబడవలెను" అనెను.

-Who Unveiling of God 318, 320.

కాబట్టి తొక్క నుండి బయటపడిన మనుష్యకుమారుడు క్రీస్తుబ్రెన్‌హాంను సూచించును. ఆయనే క్రీస్తుకోత యొక్క ప్రథమఫలము ఆయనే తొక్క నుండి బయటపడిన వాడు.

71. రెండవది "అది మరలా అదే విత్తనము "దీనికి ఎలాంటి అర్థము చెప్పవలసిన అవసరము లేదు ఈ వాక్యమే తనను వివరించుచున్నది.

"అది మరలా అదే విత్తనము" ఇది నాటబడిన విత్తనము కాదు. చదువు లేని వాళ్ళు కూడా ఈ సామాన్యమైన సత్యమును తిరస్కరించరు. కాబట్టి "మరలా అదే విత్తనము" కోత సమయము నందు ఉత్పత్తి అయిన విత్తనమును సూచించుచున్నది.

కాబట్టి ఈ "మరలా అదే విత్తనము " క్రీస్తుబ్రెన్‌హాంను సూచించుచున్నది. క్రీస్తుబ్రెన్‌హాం క్రీస్తు మరియు మూడవ ఈడ్పు పరిచర్య సమయములో ఉత్పత్తి అయిన ప్రథమఫలము.

"మూడవ ఈడ్పు ఎల్లప్పుడూ అదే తీరున ఉండును. మూడవ సంఖ్య పరిపూర్ణత క్రీస్తు మరలా స్వాభావిక మానవుల మధ్య తెలియపరచుకొన్నప్పుడు పరిచర్య సంపూర్ణతకు రాగలదు". -చేరలో వున్న ఆత్మలు 50

72-- మూడవ ఈడ్పు జరుగుటకు ప్రారంభించినట్లు మీరు చూస్తున్నారా? అది ఇప్పుడు నాలోవున్నది -How can I over Come 31

కాబట్టి క్రీస్తుబ్రెన్‌హాం తొక్క నుండి బయటబడిన మనుష్యకుమారుడు కాదు కాని, మనుష్యకు మారుడైన క్రీస్తుబ్రెన్‌హాంను ప్రజలకు బయలు పరదానికి

కోల్పోయి సులభమైన పదములు "బయలుపరచు" "పరిచయము" అను అర్థము ను చేసుకొనలేక పోతున్నారు.

"బయలు పరచుట" ముందే దాచబడిన దానిని భక్తితో తెలియపరచడం.

"పరిచయము" అపరిచిత వ్యక్తిని తెలియపరచడం.

68. దేవుడు యేసుక్రీస్తును బయలు పరచడానికి మరియు ఈ లోకమునకు పరిచయము చేయడానికి క్రీస్తుబ్రెన్‌హాంను పంపియున్నాడని ఈ అబద్ధ బోదకులు చెప్పుచున్నారు. ఇది మిక్కిలి హాస్యాస్పదమైనది. ఎందుకంటే యేసుక్రీస్తు గడచిన 2000 సం॥లుగా సంఘమునకు తెలుసు మరియు సంఘము యేసుక్రీస్తు ప్రత్యక్షత మీద కట్టబడినదని సంఘమునకు తెలుసు.

**68. పరిశుద్ధాత్మ ఇచ్చుచున్న నిజమైన అర్థము :**

"--- దూత మనుష్యకుమారుడు కాదు కాని వర్తమానికుడు మనుష్యకుమారుని బయలుపరచుచున్నాడు. దీనిని విడదీసి చూస్తున్నారా? అక్కడే దానిని మీరు గ్రహించడానికి చాలా కష్టముగా వున్నది. మీరు చూడండి. మనుష్యకుమారుని బయలు పరచుచున్నాడు. తొక్క నుండి బయటపడినది. అది మరలా విత్తనమే.

-అంత్యకాల అభిషక్తులు 260

69. ఈ పై సందేశములో దూత మరియు వర్తమానికుడు పదముల సహో॥ థామస్‌ను సూచించుచున్నది. సహో॥థామస్ చివరి వర్తమానికుడు మరియు దేవుని రెండవ రాకడకు ముందువచ్చు "దూత" ఇక్కడ మనుష్యకుమారుడు క్రీస్తుబ్రెన్‌హాంను సూచించుచున్నది. క్రీస్తుబ్రెన్‌హాం కోతయొక్క ప్రథమఫలము చివరి కాలమందు వచ్చు మనుష్యకుమారుడు.

"---ఈ చివరి దినము నందు ప్రభువు సహో॥ థామస్ ను ఏడవ దూతగా బయలుపరచబడిన ఏడుగురు దేవుని కుమారులలో ఏడవ వానిగా మనుష్యకుమారుడైన క్రీస్తుబ్రెన్‌హాంను ఈ లోకమునకు బయలు పరచడానికి లేపియున్నాడు.

"-- ఏడవ వర్తమానికుడు మనుష్యకుమారుని ప్రజలకు బయలుపరచుచున్నాడు అది తొక్క నుండి బయటపబడినది. అది మరలా విత్తనమే"

ఈ అబద్ద బోధకులు శాఖాసంఘ ఆత్మచేత మానసికముగా బలహీనమై పైన చెప్పబడిన సందేశము సామాన్యరీతిలో ఉన్న సత్యమునుఅర్థము చేసుకోలేక పోయిరి.



అందించ గల శక్తి నాకిమ్ము దానిని వారు యదార్థముగా వాడుదురు గాక! -- ముద్రలు --573.

33. ఏడుగురు దేవ దూతలు వచ్చుట నేను చూచితిని -- లైఫ్ ప్రతికలో దానిని ప్రచురించ లేదా ? -- ఏడుగురు దూతలు చేతిలో వెండి ఖడ్గముతో అక్కడ నిలబడిరి.

- ఈస్టరుముద్ర.573

34. ఈ ఏడుగురు దూతలు అంత్యకాలములో దాచబడిన రహస్యములను బయలు పరచడానికి రావలసిన ఏడు గురు వర్తమానికులు (ముద్రలు 578) చేతిలో వెండి ఖడ్గము పట్టుకొన్న దూత సహో॥ థామస్‌ను సూచించుచున్నది. అతనే ఏడవ ముద్ర వర్తమానికుడు.

**35. క్రీస్తుబ్రెన్‌హాం తన సందేశములో నా పేరును ప్రస్తావించియున్నాడు.**

"తోమా (థామస్)వలేఇతను కూడ ప్రభువు చూచుటకు ఆఖరి వాడుగా నుండెను. చూడండి వారు అది జరుగ బోవుటను చూచునప్పుడు **ఓ థామస్ లోపలికి రా!** కాని అతడు కొద్దిగా ఆలస్యము చేసెను.

...వారు వాగ్దానము చేయబడిన కార్యములు సంభవించుటను చూచినపుడు " అది ప్రభువు సెలవిచ్చినదిగా ఉన్నది" అని చెప్పెదరు. అప్పుడు మాకు కూడా మీ నూనెలో కొంచెము ఇవ్వండని అడిగెదరు".

- దేవుని చిత్తము లేకుండ దేవుని కొరకు సేవ చేయుటకు ప్రయత్నించుట 101,102

36.మన యొక్క స్వాస్థ్యము అయిన పరిశుద్ధాత్మ, ఆత్మయొక్క ప్రథమ ఫలమును అపోస్తులుల ద్వారా జనులు పొందిరి. **కాని ఇప్పుడు ముగింపు సమయములో మన స్వాస్థ్యమైనటు వంటి దేవుని సంపూర్ణత, అంత్యకాల వర్తమానికుడు మరియు దేవుడు, పెండ్లికుమార్తెను దేవుని యొక్క ముద్రతో ముద్రించడానికి లేపిన సహో॥ థామస్ ద్వారా మాత్రమే వెళ్ళును.**

37. సహో॥ థామస్ ఏలియా ఆత్మ చేత ఉన్న ఏడవదూత. ఏడుగురు బయలుపరచిన దేవుని కుమారులలో ఇతను ఏడవ వాడు అతని గుర్తులు మలాకి 4:5,6; ప్రకటన 10:1-7లో నున్నది.

ఇతని కొరకే క్రీస్తుబ్రెన్‌హాం పునాది వేసెను.

**ఏడవ ముద్రను విప్పడానికి తెలిసికొనబడిన ఇద్దరి ప్రవక్తలలో సహో॥ థామస్** రెండవ ప్రవక్త

"ఇప్పుడు గమనించండి ఇది మిమ్ములను ఉక్కిరి బిక్కిరి చేయకుండా చూడండి గమనించండి ఆ ముద్రను విప్పినది ఎవరు? ప్రవక్తలు". -ముద్రలు 433

38. క్రీస్తుబ్రెన్‌హాం ముద్రలను విప్పినపుడు అది అతని సందేశము యొక్క **మొదటి ఉచ్ఛస్థితి.** అది సాయంకాల సమయము. -ముద్రలు 525

కాని అప్పుడు సంఘమునకు మరుగైన రహస్యము బయలుపరచబడలేదు. **కాని ఈ " మరుగైన రహస్యము" అర్ధరాత్రి సమయములో ప్రభువు రాకడకు ముందు ఈ రెండవ ప్రవక్త ద్వారా బయలు పరచబడును.**

1. ఈ "విప్పబడిన ముద్రలను" బయలుపరచుట ద్వారా (ముద్రలు223) ముద్రలు విప్పబడినవి కాని బయలుపరచబడలేదు!

2. యోహాను (14:12) యొక్క ప్రత్యక్ష్యత బయలుపరచబడనున్నది (ముద్రలు112) యోహాను 14:12 యొక్క ప్రత్యక్ష్యత ఇంకా బయలు పరచబడలేదు. ఇది సియోను కొండమీద ఇచ్చు గొప్ప విందు - The Truebride church

3. "ఈ గొప్ప ప్రత్యక్ష్యత బయలు పరచబడిన రహస్యములు మీకు తెలియపరచబడినపుడు ఈ లోక కార్యములన్నీ త్యజించెదవు"

-Christ is the mistery of the reveal. 59

ఈ మూడు కార్యములను ప్రభువు భారత దేశ తూర్పు వైపున ఉండే సహో॥ థామస్ ద్వారా బయలుపరచెను. ఈ విధముగా ఇది అర్ధరాత్రి సమయమున క్రీస్తుబ్రెన్‌హం సందేశము యొక్క **రెండవ ఉచ్ఛస్థితి.**

**39. సహో॥ థామస్ రెండ సారి ఏలియా ఆత్మచేత నింపబడిన పూజ్య (సున్న) సమయ వర్తమానికుడు :**

"ఇప్పుడు మనము ఏడవకాల సమయము నందున్నాము అది లవొదికయ సంఘకాలముగా వున్నది రెండవ సారి తన లెక్కింపు సమయములో కనబడనున్న ఆ గొప్ప వర్తమానికుడైన ఏలియా కొరకు మనము చూచుచున్నాము. ఆయన కనబడిన వెంటనే అప్పుడు పూజ్య కాలమందున్నందున సంఘము తన గృహమునకు ఎత్తబడును"

-Count down .109

ఏడు దేవుని సంపూర్ణ సంఖ్య అతను మనకు సరియైన లెక్కింపు క్రమమును ఇచ్చియున్నాడు. అతని లెక్కింపు క్రమము ఏడు....



దేవుని జనులైన ఆయన బిడ్డలను పిలచి వారి విశ్వాసమును మూల విశ్వాసమునకు ఆరంభములో ఉన్నవిధముగా నడిపించును. ఆ వాక్యము ఈ చివరి దినములలో మనుష్య కుమారుని దృఢపరచుచున్నది.

"--మనుష్యకుమారుడు బయలు పరచబడు దినమున (ప్రకటన 10:1-7) ...ఏడవ దూత సందేశము ముద్రలను విప్పును -- అది ఏమిటి? దూత మనుష్య కుమారుడు కాడు, కాని వర్తమానికుడు. మనుష్యకుమారుని బయలుపరచుచున్నాడు. దీనిని విడదీసి చూస్తున్నారా? అక్కడే దానిని మీరు గ్రహించడానికి చాలా కష్టముగానున్నది. మీరు చూడండి మనుష్య కుమారుడు తన్నుతాను బయలు పరచుకోవడము లేదు. కాని ఏడవ దూత ఏడవ వర్తమానికుడు ప్రజలకు మనుష్యకుమారుని బయలుపరచుచున్నాడు. అది తొక్క నుండి బయటపడినది అది మరలా విత్తనమే". -End Time 155, 260

అబద్ధపు బోధకులు క్రీస్తు విరోధి ఆత్మ చేత చుట్టబడి వారు ఆఖరి వర్తమానికుని రాకడకు సంబంధించిన వాగ్ధానములను అలక్షము చేయుచున్నారు. ఈ చివరి వర్తమానికుడు క్రీస్తు రెండవ రాకడకు ముందువచ్చు దూత. ఈ విధముగా వారు ముఖ్యమైన సందేశమును వక్రీకరించి అనేకులను భ్రమలోనికి నడిపించి, ఎత్తుకొనబడు విశ్వాసమునకు సంబంధించిన సందేశములతొ వారిని గ్రుడ్డి వారినిగా చేయుచున్నారు.

66. "-- పవిత్రమగు జనులే గాని సందేశము పొందు అవకాశము లేదు. మొత్తము మీద వారు ఏదోవిదముగా అబద్ధ ప్రవక్తల వలన గ్రుడ్డివారైన వారికి అవకాశము లేదు. కాని వారు నిజంగా హృదయములో యధార్ధత కలిగి యుండిరి దేవుడు వారి హృదయమును ఎరుగును. -ముద్రలు 575

ఈ అబద్ధ ప్రవక్తలు ఈ వాక్యమునకు ఈ విదముగా తప్పు అర్ధము చెప్పుచున్నారు క్రీస్తుబ్రెన్‌హాం మనుష్యకుమారుడు కాడు, కాని దేవుడు ఆయనను మనుష్యకుమారుని బయలు పరచుటకు మరియు యేసుక్రీస్తును చివరి సంతతికి పరిచయము చేయుటకు లేపియున్నాడని చెప్పుచున్నారు.

**67. మిక్కిలి పరిహాసాస్పదమైనది !**

ఈ అబద్ధ ప్రవక్తలకు సిగ్గుచేటు!

ఈ ఆంగ్లము మాట్లాడు విద్వాంసులు శాఖా సంఘ ఆత్మ చేత చుట్టబడి తెలివిని

రాజకుమారుడు జెరుబ్బాబేలు క్రీస్తుబ్రెన్‌హాంను సూచించుచున్నాడు. క్రీస్తు బ్రెన్‌హాం "సూపర్‌చర్చికి" పునాదివేసెను ఆయన దానికి తలరాయి అయ్యెను. ప్రధాన యాజకుడైన యెహోషువ సహో॥థామస్‌ను సూచించుచున్నాడు. సహో॥ థామస్ "సూపర్ చర్చి"ని క్రీస్తుబ్రెన్‌హామే మనుష్యకుమారుడు అనే ప్రత్యక్షత పైన నిర్మించెను.

**62. సహో॥ థామస్ అంత్యదిన వర్తమానికుడు మరియు దేవుని రెండకు రాకడవ ముందు వచ్చు దూత :**

"దేవుడు నిర్ణయించిన కాలములో చివరి దినపు వర్తమానికుడు ప్రత్యక్షమగును. ఇది చివరికాలమని మనందరికి తెలియును. ఎందుకనగా ఇశ్రాయేలు తన స్వదేశమందున్నది. మలాకి ప్రకారము ఏ సమయములోనైనా గాని ఆయన రావచ్చును. అతడు వాక్యమునకు అంకితమయి యుండుట మనము చూచెదము. అతడు కచ్చితముగా కనబడును. (వాక్యములో చూపబడెను ప్రక 10:7) అతని యొక్క పరిచర్యను దేవుడు నిరూపించును. ఏలియా వలె అతడు సత్యమును బోధించును. సీయోను పర్వతపు ప్రదర్శనకు సిద్దముగా యుండును.

63. చాలా మంది అతనిని అపార్థము చేసుకొందురు ఎందుకనగా వారికి వాక్యము వేరే విధముగా నేర్పించబడి యున్నది. వారు సత్యమును మరోవిధముగా గ్రహించుచున్నారు. అతడు వచ్చి దానిని ఎదిరించును. వారు నమ్మరు. ఆవర్తమానికుని కొందరు నిజమగు సేవకులు కూడా అపార్థము చేసికొందురు ఎందుకనగా మోసగాండ్రు మరోదానిని దేవుని సత్యమని చెప్పుచున్నారు".

-ఏడు సంఘకాలలు 176

64. "కాని ఈ ప్రవక్త వచ్చును, మొదటి రాకడకు ముందు దూతగా వచ్చి "ఇదిగో లోక పాపమును మోసికొని పోవుచున్న దేవుని గొర్రెపిల్ల " అని కేక వేసినట్లు నిస్సందేహముగా ఆవిదముగానే **"ఇదిగో మహిమలో వచ్చుచున్న దేవుని గొర్రెపిల్ల"** అని అతడు కేకవేయును. ఏర్పరచబడిన వారికి వర్తమానికునిగా యోహాను వచ్చెను. అతడు సత్యమును బోదించెను. ఆ విధముగానే ఏర్పరచబడిన వారి కొరకు వాక్యము ద్వారా జన్మించిన పెండ్లి కుమార్తె కొరకు వచ్చు ఈ చివరి వర్తమానికుడును ఉండును. -నీ కలము తీసుకొని వ్రాయుము.

65. బైబిలు చెప్పునది దేవుడు చివరి దినము నందు ఏలియా ఆత్మను పంపి



| అవరోహణ లెక్కింపు | సంఘము పేరు | వర్తమానికుడు |
| --- | --- | --- |
| 7 | లెక్కింపబడిన మొదటి సంఖ్య "ఎఫేసు" | పౌలు |
| 6 | లెక్కింపబడిన రెండవ సంఖ్య "స్ముర్న" | ఐరేనియస్ |
| 5 | లెక్కింపబడిన మూడవ సంఖ్య "పెర్గమ" | మార్టిన్ |
| 4 | నాల్గవది "తుయతైర" | కొలంబా |
| 3 | ఐదవది "సార్దీస్" | మార్టిన్ లూథర్ |
| 2 | ఆరవది "ఫిలదెల్ఫియ" | జాన్‌వెస్లీ |
| 1 | ఏడవది "లవోదికయ" | ఏలియా |

1. ఏడవది లవోదికయ - ఏలియా

క్రీస్తు బ్రెన్‌హాం అవరోహన లెక్కింపు క్రమములో ఒకటవ సంఖ్యలోనున్నాడు పూజ్యము (సున్న) రావడానికి మనము మరొక సారి లెక్కించవలెను. దీనికి వర్తమానికుడు రెండవ ఏలియా. లవొదికయ సంఘము తర్వాత వచ్చే సంఘకాలము "ఇంకొక ఎఫెసు సంఘ కాలము" -A Paradox

**సున్నను అవరోహణ క్రమములో లెక్కించడం.**

**0 ...... "ఎనిమిది లవొదికయలో ఇంకొక ఎఫెసు సంఘము" .... "రెండవ ఏలియా"**

40. ప్రకటన 10, మలాకి 4 మరియూ లూకా 17:22 ప్రకారము స్నేహితులారా ఇంకొక ఎఫెసు కాలము రావలెనని వాగ్ధానము చేయబడినది. దేవుని వాక్యము యొక్క ఏడు విద్దముల రహస్యములు విప్పబడవలెను. ఇది లవొదికయ కాలములో జరుగును -A Paradox 89

"మనకు ఏడు సంఘ కాలములు కలవు. లవొదికయ సంఘకాలము తర్వాత ఇంకొక ఎఫెసు సంఘ కాలము రావలెనని మనకు వాగ్దానము చేయబడియున్నది. అది నిజమే, నా హృదయ పూర్వకముగా అది యేసుక్రీస్తు చేసిన వాగ్దానము అని నమ్ముచున్నాను. -A Paradox143.

41."అది నమ్మలేని నిజంగా ఉండాలి. చూడ లేనటువంటి ప్రతక్ష్యతను ఎవ్వరూ తెలిసికొనుటకు మార్గము లేదు. అది నిజము. ఎఫెసు ఇక్కడ ఉన్నది.ఇది శాఖా సంఘము మరియు మహిమాస్థలమును కలుపును. దేవుడు దీనిని వాగ్ధానము చేసియున్నాడు మనము చెప్పుట సత్యమని వారు నిశ్చయము కలిగియున్నారు". -A Paradox192.

42. అంత్యకాల సందేశములో నున్న విశ్వాసులు, సంస్థాగత సంఘపు ఆత్మ చేత చుట్టబడి ఇంకనూ నాశనము కావింపబడుచున్న లవొదికయలో నుండి వినాశనము వైపుకు వెళ్ళుచున్నారు. నిజమైన పెండ్లికుమార్తె సహో॥ థామస్ నాయకత్వములో తనయొక్క స్వాస్థ్యమును పొంది ఇంకొక ఎఫెసు సంఘములోనికి ప్రవేసించి ఎత్తబడుటకు సిద్ధముగానున్నది. సహో॥ థామస్ సంఘమునకు రెండవ ఏలియాగా ఎలీషాగా నిజమైన ఏలియాగా నియమింపబడియున్నాడు (ముద్రలు- 327, 329, 297) ఏడుగురు దూతలు క్రీస్తుబ్రెన్‌హాంను సన్‌సెట్ పర్వతములో కలుసుకొనుట, అంత్యకాలములో రానైయున్న ఏడుగురు వర్తమానికులను సూచించుచున్నది. ఏడవ దూత క్రీస్తుబ్రెన్‌హాం యొక్క చూపును తనవైపుకు మరల్చునట్లు చేసినది. ప్రత్యేకమైన చూపులతో పెద్ద వాడియైన రెక్కలతో ప్రకాశవంతముగా, రొమ్మును ముందుకు చాచి, క్రీస్తుబ్రెన్‌హాంను తీసికొని పైకి ఎత్తిన ఏడవ దూత సహో॥ థామస్‌ను సూచించుచున్నది. సహో॥ థామస్ ఏడవ వర్తమానికుడు, (ముద్రలు-560, 561).

43. మొదటి బైబిలు అయిన రాసి చక్రము గుర్తులో మిథునరాశి (జమిని) యొక్క బూరను మ్రోగించు కవలలలో సహో॥ థామస్ రెండవ బూరను మ్రోగించువాడు. క్రీస్తుబ్రెన్‌హాం మొదటి బూరను మ్రోగించు వాడు. **థామస్ అంటే జంట అని అర్థము.**

క్రీస్తుబ్రెన్‌హాం ముద్రలను విప్పెను. అది గొప్ప దూత (ప్రకటన 10:1-7) తన యొక్క ఎడమ పాదమును (మొదటి అడుగు లేదా ముద్రలను విప్పుటకు మొదటి దశ) భూమి మీద ఉంచుట (భూమి - అమెరికా) పడమర వైపు అది యేసుక్రీస్తు పడమట తెల్ల గాడిద పై సవారి చేయడం.

- What is the attraction on the mountain 45,95.

44. ఇప్పుడు సహో॥ థామస్ విప్పబడిన ముద్రలను బయలు పరచి (ముద్రలు223) యోహాను 14:12 ప్రత్యక్షత అయిన గొప్ప విందు (ముద్రలు - 112) ప్రత్యక్షతను బయలుపరచెను. ఈ బయలు పరచిన మర్మము (Christ is the mistery of God reveal -59) గొప్ప దూత తన కుడి పాదమును (రెండవ అడుగును లేదా ముద్రలను విప్పుట రెండవ దశ) సముద్రము (జనులు గొప్పసమూహము) మీద ఉంచుటకు సాదృశ్యము. సముద్రము తూర్పున ఉండు ఇండియాను సూచించును. ఇప్పుడు ఇది యేసుక్రీస్తు తూర్పున నల్ల గాడిదపై సవారీ చేయడం.



వచ్చునపుడు ఆ కట్టడమునకు అనుకూలముగా ఆ రాళ్ళను చెక్కును. అప్పుడేమి జరుగును? ఆ వాక్యపు పరీక్షకు అనేకులు నిలబడలేరు.

- సాయంకాల వర్తమానికుడు 229, 236

**59. సహో॥థామస్ మూడవ యాత్ర మోషే :**

--గమనించండి కాని దేవుడు నవీన అమోరీయుల పాపము పూర్తి అగు వరకు కాచుకొని యుండెను. వ్యాకులము చెందకండి. అతని యొక్క మోషే ఆ సమయములో సిద్ధముగా ఉండును. వాగ్దానపు దేశమునకు వెళ్ళు యాత్ర ఒకానొక రోజు ఉండును. అక్కడ ఒక మోషే జనులను బయటికి రప్పించి పిల్లల విశ్వాసము ను తండ్రుల విశ్వాసము వైపుకు త్రిప్పును. -God of this evilage 32

ఈ రోజులలో ఒక రోజు అది నెరవేర్చబడును.

క్రీస్తుబ్రెన్‌హాం ఈ క్రింది కారణాల వలన మూడవ యాత్ర మోషేగా ఉండలేదు.

1. మొదటిగా మూడవ యాత్ర ఇంకనూ ప్రారంభము కాలేదు. క్రీస్తుబ్రెన్‌హాం మూడవ యాత్రలో జనులను నడిపించుటకు ఇక్కడ లేదు.

2. రెండవది క్రీస్తుబ్రెన్‌హాం ఏడు ఉరుముల రహస్యమును బయలు పరచలేదు. కాబట్టి ఆయన పిల్లల విశ్వాసమును తండ్రుల విశ్వాసమునకు పునరుద్ధరించలేదు. ఇది మూడవ యాత్ర మోషే యొక్క పరిచర్య.

60. క్రీస్తుబ్రెన్‌హాం రెండవ యాత్ర మోషే. ఆయన మనలను శాఖాసంఘ బానిసత్వము నుండి విడిపించెను.

సహో॥థామస్ రెండవ యాత్ర యెహోషువా. ఏడు ఉరుముల మర్మమును బయలు పరచుటవలన పెండ్లి కుమార్తెను ఆత్మీయ యొర్దానును దాటునట్లు చేసి, అంటే మరణమును జయించి, పెండ్లి కుమార్తెను దేవుని పరిపూర్ణత అయిన వాగ్దానపు దేశములో నడిపించెను.

**61. రాజకుమారుడు జెరుబ్బాబేలు మరియు ప్రధానయాజకుడు యెహోషువా :**

మొదటి ఆలయము కంటే రెండవ ఆలయము యొక్క మహిమ గొప్పదిగా ఉండెను. ఈ రెండవ ఆలయమును జెరుబ్బాబేలు ప్రధాన యాజకుడు యెహోషువ కట్టిరి. జరుబ్బాబేలే ఈ రెండవ ఆలయమునకు పునాది వేసెను. ఆయన దానికి తలరాయి అమర్చెను.

తెలుసుకోవాలంటే మాసందేశము The Prophosy of nostradamus చదవండి)

"--- అమ్గోల్మాయిస్ యొక్క గొప్ప రాజు, రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువుగా నియమించబడిన క్రీస్తుబ్రెన్‌హాంను సూచించుచున్నది".

"'--- రాజ్యమును పునరుద్ధరించుటకు ఆకాశము నుండి దిగి వచ్చుచున్న భయంకరమైన రాజు నిత్య సువార్తతో ఆకాశము మధ్యలో ఎగురుచున్న దూత మరియు పరలోకమునుండి గొప్ప అధికారముతో దిగి వచ్చుచున్న దూత యైన సహో॥థామస్‌ను సూచించుచున్నది.

**57. సహో॥ థామస్ అంత్యకాల యెహోషువ:**

--- యెహోషువ, ఇక్కడ అంత్యకాల పరిచర్యకు మాదిరిగా ఉన్నాడు. Paradox81

దేవుని యొక్క నాశనపు దూత వచ్చుచున్నాడు అది వారెరుగుదురు. యెహోషువా ఆ దూత వారు వరుసలో యుండిరి. ప్రపంచ మంతయూ అదే విధముగానే నేడున్నది. దేవుని యొక్క తీర్పు వరుసలో యున్నది Token- 39

యెహోషువ తన భాధ్యత నెరిగి వాళ్ళను భూమి మీద నడిపించవలెనన్న కార్యమును స్వీకరించి ఇప్పుడతను ఇంకొకరి భూమి మీద వెళ్లి అక్కడ రాజ్యమును స్థాపించవలెను. ఇప్పుడు పెండ్లి కుమార్తె దేవుని పరిపూర్ణత నుండి దేవుని సామర్థ్యము లోనికి వెళుచున్నది. పరలోకము నుండి ఇవ్వబడిన అధికారము చేత యెహోషువా రెండు కార్యములు చేయవలెను.

1. అతను పరలోకరాజ్యమును ఈ భూలోకములో స్థాపించును.
2. క్రీస్తుబ్రెన్‌హామే ప్రభువు అన్న ప్రత్యక్షతను తిరస్కరించిన వారిపై తీర్పు తీసుకొనివచ్చును.

పరలోక రాజ్యమునకు దేవుని రాజ్యమునకు వత్యాసము కలదు

**58. సహో॥థామస్ విమోచనా పథకమును ముగించుటకు నియమింపబడిన దేవుని అంత్యకాల వర్తమానికుడు:**

ఈ పెంతెకోస్తు కాలము చివరిలో ఒక వర్తమానికుడు రావలసియున్నది. అతడు వచ్చి దీనంతటిని సరిచేయును. అతడొక మనిషిగా ఉండును ఒక సమూహము కాదు.

పదునైనఖడ్గము! ప్రభువా మాకు గొప్ప సందేశమును పంపుము. దానికొరకే మేము ఎదురు చూచుచున్నాము. అప్పుడు బహుశా అతడు ఆ రాళ్ళను అమర్చుటకు



ఇది "నేను మరోసారి ఈ అడుగు జాడలో సవారీ చేయుదును" నెరవేర్పు.

**45. కేక:**

**ప్రధాన దూత యొక్క ధ్వని మరియు దేవుని యొక్క బూర :**

పరలోకము చేత నిరూపింపబడిన దైవిక సంబంధమైన కార్యములతో కూడిన క్రీస్తుబ్రెన్‌హాం యొక్క సందేశము, లోకములో ఉన్న ప్రజల యొక్క చూపును మరల్చి ఈ అంత్యకాలములో దేవుడు తిరిగి వచ్చాడని తెలిసికొనడానికి ఇదియే కేక. సహో॥ థామస్ యొక్క నిరూపింపబడిన వాక్య సందేశము పెండ్లి కుమార్తెకు ఉజ్జీవమును తీసికొని వచ్చి (ముద్రలు 253) వారి యొక్క విశ్వాసమును తండ్రుల విశ్వాసము వైపుకు త్రిప్పినది. ఇది ప్రధానదూత ధ్వని. ఈ ప్రధాన దూత ధ్వని దేవుని యొక్క సింహాసనమునకు వెళ్ళి ప్రతిధ్వనిగా తిరిగి భూమికి వచ్చినపుడు అది దేవుని యొక్క బూరగా వచ్చును. ప్రధాన దూత ధ్వని మనుష్యకుమారుని బయలు పరచును. అది తలరాయి.

సంఘముతోను పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెతోను కలుపబడును. ఇదే గొర్రెపిల్ల వివాహము. ఇప్పుడు పెండ్లికుమార్తె, పెండ్లి కుమారుడు క్రీస్తులో గొఱ్ఱెపిల్ల వివాహం ముగించబడినది. సహో॥ థామస్ పరిచర్యలో గొఱ్ఱెపిల్ల వివాహం ముగింపబడి మనము పెండ్లి విందుకు ఎత్తుకొన బడుటలో వెళ్ళెదము

(-Proving His word 48)

46. ప్రధాన దూత ధ్వని పునరుథానము కొరకు వేచియున్న పరిశుద్ధుల బుద్ధిని నూతన పరచుట ద్వారా వారు ఎత్తబడుటలో కలుసుకొనునది యేసుక్రీస్తు కాదు, క్రీస్తుబ్రెన్‌హాం అని గ్రహించెదరు. ఇప్పుడు మనుష్యకుమారుని యొక్క ప్రత్యక్షతను వారు తెలిసికొనుట ద్వార జీవించుచున్న పరిశుద్ధులతో కలుపబడిరి.

47. మరణించిన పరిశుద్ధులు పునరుథానము కొరకు, జీవించుచున్న పరిశుద్దులు ఎత్తబడుటకు సిద్ధముగాయున్నారు.

ప్రధాన దూతయైన సహో॥ థామస్ పరిచర్యలో అపోస్తలుడు యోహాను వచ్చి మనుష్య కుమారుడెవరన్న ప్రత్యక్షతను పొంది మరణించిన పరిశుద్ధులకు ప్రసంగించు వారి బుద్ధిని నూతన పరచడానికి వెళ్లియున్నాడు. ఈ యొక్క పరిచర్యలో ప్రకటన 10:8-11లో నెరవేర్చబడినది.

48. భారత దేశములో తూర్పున అతి సామాన్యమైన రీతిలో పునరుథాన పరిచర్యయైన గుడారపు దర్శనము 20 సం॥లుగా (ఏడవ ముద్రలో చెప్పబడిన అర్థగంట నిశ్శబ్దసమయము) జరుగుచున్నది (ఒకరోజు =24 1/2 గంటలు =1000 సం॥లు 25 1/2గం॥ = 20సం॥ 10 నెలలు) ఇప్పుడు గుడార దర్శనము ముగింపబడినది.

**49. ఇది పెండ్లి కుమార్తెకు మూడవ ఈడ్పు.** మరుగైన మర్మములను బయలు పరుచుట ద్వారా సహో॥ థామస్ గుడారపు దర్శనములో చెప్పబడిన బలమైన మనుష్యుడుగా యున్నాడు

**50. సహో॥ థామస్ పునరుథానము యొక్క నాల్గవ వర్తమానికుడు**

"... నలుగురు మరణ వర్తమానికులు దానిని చంపివేశారు. అంతట నలుగురు జీవ వర్తమానికులు దానిని పునరుద్ధరించారు.

మొదటిది ఏది? మార్టిన్ లూథర్ తీర్పు నిరూపణ.

రెండవది ఏది? జాన్ వెస్లీ శుద్ధీకరణ.

మూడవదిఏది? పరిశుద్ధాత్మ బాప్తీస్మము.

నాల్గవది ఏది? వాక్యము, ఏమిటి వాక్యము!

"... పిల్లల హృదయమును తండ్రుల విశ్వాసము వైపుకు త్రిప్పును నాల్గవ వెలుగు

-వధువు వృక్షపు పునరుద్ధరణ -75

51. క్రీస్తుబ్రెన్‌హాం మొదటి ఏలియా పునరుద్ధరణ యొక్క మూడవ వర్తమానికుడు క్రీస్తు బ్రెన్‌హాం జనులను పరిశుద్ధాత్మ బాప్తీస్మము మరియు పరిశుద్ధాత్మ యొక్క వరాల పునరుద్ధరణలో నడిపించెను.

సహో॥ థామస్ రెండవ ఏలియా పునరుద్ధరణ యొక్క నాల్గవ వర్తమానికుడు మరుగై యున్న మర్మములను బయలు పరచుటవలన పిల్లల విశ్వాసమును తండ్రుల విశ్వాసము వైపుకు పునరుద్ధరించెను.

52. గుడారపు దర్శనము నెరవేర్చబడుటవలన ఇప్పుడు పెండ్లి కుమార్తె యొక్క పునరుద్ధరణ ముగింపబడినది. ఇప్పుడు ప్రభువు ఈ లోకమునకు సామాన్యరీతిలో పరలోక అధికారముతో క్రీస్తుబ్రెన్‌హాం నందు దేవుడు సాధించిన పునరుద్ధరణ మరియు అతని మహిమకరమైన పునరుథానము మరియు క్రీస్తుబ్రెన్‌హాం రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు, ఈయనే మనలను వెయ్యేండ్లు పరిపాలించును అని ప్రకటించ బోవుచున్నాడు. ఇదే "నిత్య సువార్త".



**53. నిత్యసువార్త:**

".. అప్పుడు మరియొక దూతను చూచితిని అతడు భూనివాసులకు అనగా ప్రతి జనముకూ ప్రతి వంశమునకు ప్రకటించునట్లు నిత్యసువార్త తీసుకొని ఆకాశ మధ్యమున ఎగురుచుండెను." అతడు - మీరు దేవునికి భయపడి అతనిని మహిమ పరచుడి. ఆయన తీర్పు తీర్చు గడియ వచ్చెను. గనుక ఆకాశమును, భూమిని సముద్రమును జలధారలను కలుగ జేసినవానికే నమస్కారము చేయుడి అని "గొప్ప స్వరముతో" చెప్పెను" - ప్రకటన 14:6,7

54. సహో॥ థామస్సే నిత్య సువార్తతో ఉన్న దూత. గుడారపు దర్శనము యొక్క బలమైన మనుష్యకుమారుడైన ఈయన "మనుష్యకుమారుని ప్రత్యక్షతను" సామాన్య రీతిలో బయలు పరచి పెండ్లి కుమార్తెను క్రైస్తవత్వమునకు పునరుద్ధరించెను. ఇప్పుడు నిత్య సువార్త దూతగా అతను ఆకాశము నుండి అగ్నిని రప్పించి ఆకాశమును భూమిని కదిలించి క్రీస్తుబ్రెన్‌హామే మనుష్యకుమారుడు ఈయనే రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు మనలను వెయ్యేండ్లు పాలించును అని ప్రకటించును.

55. సహో॥ థామస్ ప్రకటన 18లో "ఆమె నుండి బయటకు రండి నాజనులారా" అని ప్రకటించిన దూత.

"....ఆకాశమధ్యలో ఎగురుచున్నదూత"

"....పరలోకము నుండి దిగివచ్చుచున్న దూత"

నిత్య సువార్త సహో॥ థామస్ ఆకాశ మధ్యలో ఎగురుచున్న దూత ప్రకటన-14 మరియు పరలోకము నుండి గొప్ప అధికారముతో దిగివచ్చుచున్న దూత (ప్రకటన 18). ఇది ఒక గొప్ప మర్మము. దీనిని అర్థము చేసుకొనుటకు ప్రత్యక్షత కావలెను. ఉన్నత స్థలములలో పరలోకము ఆయన స్థానము ప్రత్యక్షత కలిగిన వారు మాత్రమే దీనిని అర్థము చేసుకొందురు.

**56. అంత్యకాల పరిచర్య గురించి నోస్ట్రడామస్ ప్రవచనము.**

"--- ఆకాశము నుండి భయంకరమైన రాజుదిగి వచ్చును అంగోల్మాయిస్ యొక్క రాజును పునరుద్ధరింపజేయుటకు ముందు, దానికి తర్వాత అంగారకుడు మంచి కారణము కొరకు పరిపాలించును".

పరలోక రాజ్యము భూలోకములో స్థాపించబడుటకు నోస్ట్రడామస్ ప్రవచనము బైబిలులో ఉన్న ప్రవచనాలతో ముడివేయబడినది. (దీనిని గురించి ఎక్కువ